

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న విసి జగన్నాథరావు

## 6న ప్లేస్‌మెంట్ డ్రైవ్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్‌లో ఈ నెల 6న ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నామని విసి మొక్కా జగన్నాథరావు తెలిపారు. సోమవారం విశ్వవిద్యాలయంలో దీనికి సంబంధించిన బ్రోచర్‌ను విసి ఆవిష్కరించి మాట్లాడారు. ఉభయగోదావరి జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన అభ్యర్థులు ఈ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. 10వ తరగతి నుంచి డిగ్రీ, ఐటిఐ, ఎంబిఎ వంటి అన్ని కేటగిరీల విద్యార్థులకు ఉపయోగపడే విధంగా డ్రైవ్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ట్రైనీ కెమిస్ట్ అండ్ జూనియర్ కెమిస్ట్ పోస్టులు 250కి పైగా ఉన్నాయని తెలిపారు. 2016 నుంచి 2020 మధ్య బి.ఎస్‌సి కెమిస్ట్రీ పూర్తి చేసిన విద్యార్థులు దీనికి అర్హులని తెలిపారు. కెమిస్ట్ అండ్ సీనియర్ కెమిస్ట్స్ 75 పోస్టులు ఉన్నాయని తెలిపారు. బిఎస్‌సి కెమిస్ట్రీ పూర్తి చేసి ఒకటి నుండి మూడు సంవత్సరాల అనుభవం ఉన్న అభ్యర్థులు దీనికి అర్హులని చెప్పారు. హెచ్.ఆర్/మార్కెటింగ్ 60 పోస్టులు ఉన్నాయని ఎంబిఎ పూర్తి చేసినవారు దీనికి అర్హులన్నారు. 30 ఫిట్టర్స్ పోస్టులకు ఐటిఐ ఫిటర్ పూర్తి చేసిన వారు అర్హులని తెలిపారు. అలాగే హెల్పర్స్‌గా పని చేసేందుకు 10వ తరగతి పాస్/ఫెయిల్ అభ్యర్థులను తీసుకుంటారన్నారు. హాజరయ్యే విద్యార్థులు రెండు పాస్‌పోర్టుసైజు ఫొటోలు, రెజ్యూమ్, గుర్తింపుకార్డు, విద్యార్హతల సర్టిఫికెట్లు, వాటి జిరాక్సుకాపీలతో హాజరవ్వాలన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్ ప్రత్యేకాధికారి ఆచార్య కొట్టే శ్రీరమేష్ దీన్ని పర్యవేక్షిస్తారన్నారు. 9494908090, 9492244455 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

Tue, 05 January 2021
epaper.prajasakti.com/c

## ఇంజినీరింగ్ అప్లికేషన్స్‌పై నేషనల్ వెబినార్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఇంజినీరింగ్ అప్లికేషన్స్‌పై యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ హ్యూమనిటీస్ విభాగం ఆధ్వర్యంలో 6, 7 తేదీల్లో రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహిస్తున్నామని నన్నయ యూనివర్సిటీ విసి మొక్కా జగన్నాథరావు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను ఆయన సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. 'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ మ్యాథ్మెటికల్ సైన్సెస్ అండ్ ఇంజినీరింగ్ అప్లికేషన్స్' అనే అంశంపై ఈ వెబినార్ జరుగుతుందన్నారు. దీనికి అధ్యక్షులుగా ప్రిన్సిపల్ డాక్టర్ వి.పెర్సిస్, కన్వీనర్‌గా డాక్టర్ జి.వెంకటరావు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రధాన వక్తలుగా భువనేశ్వర్ ఐఐటి స్కూల్ ఆఫ్ బేసిక్ సైన్సెస్ హెడ్ ఆచార్య టివిఎస్.శేఖర్, గణితశాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కుర్మయ్య తమ్మినాన, రూర్కెలా ప్రొఫెసర్ ఆచార్య మధుజైన్, డాక్టర్ నీతు కమారి హాజరవుతున్నారని తెలిపారు. యూనివర్సిటీ వెబ్ సైట్ ద్వారా ఫ్రీగా రిజిస్ట్రేషన్ చేసుకుని వెబినార్‌లో పాల్గొనొచ్చన్నారు. సదస్సులో పాల్గొన్న అభ్యర్థులకు ఈ-సర్టిఫికెట్‌ను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, ప్రిన్సిపల్ డాక్టర్ వి.పెర్సిస్, కోర్సు కో-ఆర్డినేటర్ ఎం.బాలకష్ణ పాల్గొన్నారు.

Tue, 05 January 2021
epaper.prajasakti.com/c/575173

## గూడెం క్యాంపస్‌లో రేపు ప్లేస్‌మెంట్ డ్రైవ్

రాజానగరం: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్‌లో బుధవారం ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను విశ్వవిద్యాలయంలో సోమవారం ఆయన ఆవిష్కరించారు. వీసీ మాట్లాడుతూ పదో తరగతి నుంచి డిగ్రీ, ఐటీఐ, ఎంబీఏ వంటి అన్ని కేటగిరీల విద్యార్థులకు ఉపయోగపడేలా ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని వివరించారు. ఇందులో ఉభయ గోదావరి జిల్లాలు, ఇతర ప్రాంతాల అభ్యర్థులు పాల్గొనవచ్చన్నారు.

సాక్షి
Tue, 05 January 2021
https://epaper.sakshi.com/c/5751

# విశ్వజనీనమైన విజ్ఞానాన్నందించడమే వర్శిటీల విధి

**రాజానగరం, ప్రభన్యూస్** : ప్రపంచ వ్యాప్తంగా ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారి అనుభవాలను ఆన్ లైన్ లెక్చర్స్ రూపంలో విద్యార్థులకు అందించి వారిలో విశ్వజనీనమైన విజ్ఞానాన్ని నింపాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ను మంగళవారం వీసీ పరిశీలించారు. ఇంజనీరింగ్ అడ్మిషన్లు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన వసతులు, వనరులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధ్యాపకులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వీసీ మాట్లాడుతూ విశ్వజనీనమైన విజ్ఞానాన్ని విద్యార్థులకు అందించడమే విశ్వవిద్యాలయాల విధి అని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న నేటి కాలంలో విద్యార్థులు ఎంతో అప్ డేట్ గా ఉంటున్నారని దానికి తగిన విధంగా అధ్యాపకులు మరింత మేథోస్సును సంపాధించుకోవాలని చెప్పారు. అధ్యాపకుడు నిరంతర విద్యార్థిగా సాధన చేయాలని ప్రతీ రోజు తరగతిగదిలో గురువు కొత్త విషయాలను విద్యార్థులకు తెలియజేయాలని వాటిపై విద్యార్థులకు ఎస్సైన్మెంట్లు ఇవ్వాలని తెలిపారు. ప్రిపరేషన్ లేకుండా ఏ అధ్యాపకుడు క్లాసుకి రాకూడదని స్పష్టం చేసారు. ప్రపంచ వ్యాప్తంగా ఇంజనీరింగ్ లో నిష్ణాతులైన అధ్యాపకులు,



సైంటిస్టులు, మేథవులు అనేమంది ఉన్నారని వారి విజ్ఞానాన్ని, అనుభవాలను ఆన్ లైన్ ద్వారా విద్యార్థులకు అందించాలని తెలిపారు. నన్నయ విశ్వవిద్యాలయంలో విద్యాబోధనలో నాణ్యత మరింత పెరగాలని అన్ని విభాగాలను ఎప్పటికప్పుడు ప్రిన్సిపాల్ పర్యావేక్షిస్తూ ఉండాలని చెప్పారు. విద్య పరమైన అంశాలపై తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని ఎక్కడా రాజీపడకుండా నాణ్యమైన విద్యను అందించాలని తెలియజేసారు. తరువాత క్యాంపస్ లో నూతనంగా నిర్మిస్తున్న ఇంజనీరింగ్ కళాశాల భవనాన్ని వీసీ పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేయాలని ఇంజనీర్లుకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్, విభాగాధిపతులు, విభాగాధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Wed, 06 January 2021
https://epaper.prabhanews.com/c/57542688

# కాలానుగుణంగా మేధోసంపత్తి



**ఇంజనీరింగ్ ఫ్యాకల్టీలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు**

**రాజానగరం:** విశ్వజనీననమైన విజ్ఞానాన్ని విద్యార్థులకు అందించడమే యూనివర్సిటీల బాధ్యతని ఆదిక వి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం. జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో అడ్మిషన్లు ప్రారంభమైన నేపథ్యం లో ఇంజినీరింగ్ ఫ్యాకల్టీ సభ్యులతో మంగళవారం సమావేశ మయ్యారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందు తున్న నేటి కాలంలో మేధోసంపత్తిని అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. అధ్యాపకుడు నిరంతర విద్యార్థిగా ఉంటేనే తరగతి గదిలో కొత్త విషయాలను నేర్పడగలుగుతాడన్నారు. ప్రిపరేషన్ లేకుండా తరగతుల కు రాకూడదని స్పష్టం చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి. పెర్సిస్, వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

సాక్షి Wed, 06 January 2021
https://epaper.sakshi.com/c/57543404

# విశ్వజనీనమైన విజ్ఞానాన్ని అందించాలి

## నన్నయ వీసీ జగన్నాథరావు

దివాన్‌చెరువు, జనవరి 5: విద్యార్థులకు విశ్వజనీనమైన విజ్ఞానాన్ని అందించడమే విశ్వవిద్యాలయాల విధి అని నన్నయ వీసీ మొక్కా జగన్నాథరావు అన్నారు. వర్శిటీలోని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌ను మంగళవారం వీసీ పరిశీలించారు. ఇంజనీరింగ్ అడ్మిషన్లు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన వసతులు, వనరులను వీసీ పరిశీలించి అధ్యాపకులతో సమావేశమయ్యారు. ప్రిపరేషన్ లేకుండా ఏ అధ్యాపకుడు తరగతులకు రాకూడదని స్పష్టం చేశారు. వర్శిటీలో బోధనలో నాణ్యత పెరగాలన్నారు. అన్ని విభాగాలను ఎప్పటికప్పుడు ప్రిన్సిపాల్ పర్యవేక్షించాలని చెప్పారు. రాజీ పడకుండా నాణ్యమైన విద్యనందించాలన్నారు. అనంతరం క్యాంపస్‌లో నిర్మిస్తున్న ఇంజనీరింగ్ కళాశాల భవనాన్ని పరిశీలించి పనులు త్వరగా పూర్తిచేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.పెర్సిస్ పాల్గొన్నారు.

**వీసీకి పూర్వవిద్యార్థుల అభినందనలు..** నన్నయ విశ్వవిద్యాలయం ఐఎస్‌వో సర్టిఫికేషన్ సాధించిన సందర్భంగా వీసీ జగన్నాథరావును విశ్వవిద్యాలయ స్పృహ సైకాలజీ పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షుడు సుంకరనాగేంద్ర కిషోర్, వైశ్య సేవా సదనం నూతన అధ్యక్షుడు గాదె కిషోర్ సత్కరించారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు. సమాజహితం కోసం ఆయా సంస్థలు చేస్తున్న కార్యక్రమాలను వీసీ ప్రశంసించారు.

ఆంధ్రజ్యోతి Wed, 06 January 2021
https://epaper.andhrajyothy.c

అధికారులు పాల్గొన్నారు.

## నన్నయ్య వర్సిటి క్యాంపస్‌లో ప్లేస్‌మెంట్ డ్రైవ్

**తాడేపల్లిగూడెం, జ వరి 5, ప్రభాతవార్త:**

పట్టణంలోని ఆదికవి ్నయ్య యూనివర్సిటీ క్యాంపస్‌లో ఈ నెల 6వ తేదిన ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తు ్నట్టు వర్సిటి ఉపకులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. స్థానిక క్యాంపస్ ఆవరణలో ప్లేస్‌మెంట్ డ్రైవ్ బ్రోచర్ ు ఆయ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ జగన్నాథరావు మాట్లాడుతూ పదవ తరగతి, ఐటీఐ, డిగ్రీ, ఎంబీఏ విద్యార్హతలు కలిగి వారందరికీ ఉపయోగకరంగా ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్ జరుగుతుందన్నారు. 2016 -2020 మధ్య బీఎస్సీ కెమిస్ట్రీ, ట్రైనీ కెమిస్ట్, జూనియర్ కెమిస్ట్ పోస్టులు 250, కెమిస్ట్, సీనియర్ కెమిస్ట్ 75 పోస్టులు, మార్కెటింగ్ (హెచ్‌ఆర్) 60 పోస్టులు, ఫిట్టర్ పోస్టులు 30, హెల్పర్ పోస్టులు ఉన్నాయని వివరించారు. రెండు ఫొటోలు, విద్యార్హత పత్రాలు జిరాక్స్ కాపీలు, రెజ్యూమ్, గుర్తింపు కార్డులతో ఆ రోజు ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు 9494908090, 9492244455 నెంబర్లకు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, ప్రత్యేకాధికారి ఆచార్య కొట్టి శ్రీరమేష్, క్యాంపస్ అధ్యాపకులు జె.కృష్ణంరాజు, ఎంఎస్ఎన్.అప్పాజీ

వార్త
Wed, 06 January 2021
https://epaper.vaartha.com/c/57542778

ఈనాడు
epaper.eenadu.net

## విశ్వజనీన విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి : వీసి

**రాజానగరం:** ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో నిపుణుల అనుభవాలను పాఠాల రూపంలో విద్యార్థులకు అందించి వారికి విశ్వజనీనమైన విజ్ఞానాన్ని అందించాలని నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఎం.జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీలోని ఇంజినీరింగ్ కళాశాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధ్యాపకుల సమావేశంలో మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న నేటికాలంలో విద్యార్థులు ఎంతో అప్‌డేట్‌గా ఉంటున్నారని, దానికి తగిన విధంగా అధ్యాపకులు మరింత మేధస్సును సంపాదించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి.పెర్సిస్, విభాగాధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. వర్సిటీ ఐఎస్ఓ సర్టిఫికేషన్‌ను సాధించిన సందర్భంగా వీసీని పూర్వ విద్యార్థులు సుంకర నాగేంద్ర కిషోర్, గాదే కిషోర్ మంగళవారం సన్మానించారు.

Date : 06/01/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 08

epaper.eenadu.net

**ANDHRA PRADESH**
**STATE COUNCIL OF HIGHER EDUCATION**
(A Statutory Body of the Government of A.P)

Noti.No.APSCHE/AC-Online admns/2020-21 Dt: 06-01-2021

**Notification for admission into UG Programmes in the State of A.P for 2020-21**

Online applications are invited for admission into Non-professional UG programmes (B.A, B.Sc, B.Com, B.B.A, B.C.A, B.Voc etc.) in Government/Aided/Private Unaided Degree Colleges, Including Autonomous Colleges for the academic year 2020-21.

Eligible candidates can apply by logging on to https://oamdc.ap.gov.in from 06.01.2021. For detailed notification, visit https://oamdc.ap.gov.in

Place: Mangalagiri
Sd/-
CONVENOR, OAMDC-2020-21

Date : 06/01/2021 EditionName : ANDHRA PRADESH PageNo : 02

## నన్నయలో రాజనీతి, పాలనపై సదస్సు

కాకినాడ రూరల్: మండల పరిధిలోని తిమ్మాపురం పంచాయతీ అచ్చంపేట జంక్షన్ వద్ద ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ పీజీ సెంటర్‌లో రాజనీతిశాస్త్రం, ప్రభుత్వ పాలన విభాగంపై బుధవారం జాతీయ సదస్సు జరిగింది. ప్రత్యేక అధికారి ప్రొఫెసర్ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ జమ్మూ సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గంటా దుర్గారావు హాజరయ్యారు. ఆర్టికల్ 370 పరపతిని కాశ్మీర్ అంశానికి ఉద్దేశించి ఎలా అమలు చేశారో ఆయన వివరించారు. కాశ్మీర్ భూ భాగ విషయమై పాకిస్తాన్, భారత్‌దేశం మధ్య ద్వైపాక్షిక సంబంధాలు గురించి, ఆర్టికల్ 370 రద్దు అనంతరం భారత రాజకీయాలు కాశ్మీర్ రాష్ట్రంలో ఎటువంటి మార్పులు తీసుకువచ్చాయో వివరించారు. ఈ సందర్భంగా దుర్గారావు, బిన్ని శర్మ దంపతులను అశోక్ సత్కరించారు. సదస్సుకు ప్రోగ్రామ్ కన్వీనరుగా డాక్టరు స్టీఫెన్ జోసఫ్ వ్యవహరించగా విభాగాధిపతి నానిబాబు, తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గంటా దుర్గారావును సత్కరిస్తున్న ప్రత్యేకాధికారి అశోక్

సాక్షి Thu, 07 January 2021
https://epaper.sakshi.com/c/57567917

## గణితశాస్త్రంలో పట్టు ఉండాలి

- నన్నయ ఉపకులపతి జగన్నాథరావు

దివాన్‌చెరువు, జనవరి 6: సాంకేతిక విజ్ఞానాన్ని పూర్తిగా సంపాదించు కోవాలంటే గణితశాస్త్రంలో పట్టుఉండాలని ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు అన్నారు. గణితశాస్త్రాలు, ఇంజనీరింగ్ అనువర్తనాలలో అభివృద్ధి చెందుతున్న ధోరణులు అనే అంశంపై రెండురోజుల జాతీయ వెబినార్‌ను బుధవారం ప్రారంభించారు. ప్రిన్సిపాల్ వి.పెర్సిస్ అధ్యక్షుడిగా, కన్వీనర్‌గా జి.వెంకట్రావు వ్యవహరించిన ఈ సదస్సుకు వీసీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అన్నిశాస్త్రాలలోనూ గణితశాస్త్రానికి అధిక ప్రాధాన్యం ఉంటుందన్నారు. ముఖ్యంగా ఇంజనీరింగ్‌కు మూలస్తంభం గణిత శాస్త్రమని చెప్పారు. ఇంజనీరింగ్ డిగ్రీ కోర్సును అభ్యసించడానికి గణితంలో ప్రావీణ్యం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ప్రధానవక్తలుగా భువనేశ్వర్‌లోని ఐ.ఐ.టీలో స్కూల్ ఆఫ్ బేసిక్ సైన్సెస్ హెడ్ ఆచార్య టీవీఎస్ శేఖర్, తాడేపల్లిగూడెం ఎన్.ఐ.టి. గణితశాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కూర్మయ్య రూర్కీ, ఐ.ఐటీలో స్కూల్ ఆఫ్ బేసిక్ సైన్సెస్ ఆచార్యుడు మధుజైన్, మండి ఐఐటీ స్కూల్ ఆఫ్ బేసిక్ సైన్సెస్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నీతూకుమారి, సదస్సు అంశానికి సంబంధించి వివిధ విషయాలను వివరించారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, ప్రిన్సిపాల్ వి.పెర్సిస్, కన్వీనర్ జి.వెంకట్రావు, కోర్సు కోఆర్డినేటర్ ఎం.బాలకృష్ణ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 07 January 2021
https://epaper.andhrajyothy.com/c

## ఉద్యోగమేళాలో 42 మంది ఎంపిక



నియామక ఉత్తర్వులను అందజేస్తున్న ప్రత్యేకాధికారి శ్రీరమేష్

దివాన్‌చెరువు, జనవరి 6: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధి తాడేపల్లిగూడెం క్యాంపస్‌లో నిర్వహించిన ఉద్యోగమేళాలో 42మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు క్యాంపస్ ప్రత్యేకాధికారి కె.శ్రీరమేష్ తెలిపారు. బుధవారం జరిగిన ఈ ఉద్యోగమేళాకు 90 మంది హాజరయ్యారన్నారు. వీరిలో 10వ తరగతి, ఇంటర్మీడియట్‌కు చెందిన 24మంది, 2016నుంచి 2020 మధ్య బీఎస్సీ కెమిస్ట్రీ పూర్తిచేసిన 24 మంది అభ్యర్థులు ఆయా ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. వారికి నియామక ఉత్తర్వులు అందించామన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 07 January 2021
https://epaper.andhraj

## ఇంజినీరింగ్‌కు గణితమే మూలం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

అన్ని శాస్త్రాలలోను గణితశాస్త్రానికి అధిక ప్రాధాన్యత ఉంటుందని ముఖ్యంగా ఇంజనీరింగ్ యొక్క మూలస్తభం గణిత శాస్త్రమేనని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. 'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ మాథ్మెటికల్ సైన్సెస్ అండ్ ఇంజనీరింగ్ అప్లికేషన్స్' అనే అంశంపై రెండు రోజుల నేషనల్ వెబినార్‌ను ఆయన బుధవారం ప్రారంభించారు. ప్రిన్సిపల్ డాక్టర్ వి.పెర్సిస్ అధ్యక్షులుగా, డాక్టర్ జి.వెంకటరావు కన్వీనర్‌గా వ్యవహరించిన ఈ సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రధాన వక్తలుగా ఆచార్య టివిఎస్.శేఖర్, డాక్టర్ కుర్మయ్య, ఆచార్య మధుజైన్, డాక్టర్ నీతు కుమారి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, ప్రిన్సిపల్ డాక్టర్ వి.పెర్సిస్, కన్వీనర్ డాక్టర్ జి.వెంకటరావు, కోర్సు కో ఆర్డినేటర్ ఎం.బాలకృష్ణ విభాగాధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి Thu, 07 January 2021
epaper.prajasakti.com/c/57568264

## ఈనాడు

epaper.eenadu.net

### ఇంజినీరింగ్‌లో గణితానిది కీలక పాత్ర

రాజానగరం: ఇంజినీరింగ్ రంగాల్లో గణితం కీలకపాత్ర వహిస్తుందని నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ మ్యాథమెటికల్ సైన్సెస్ అండ్ ఇంజినీరింగ్ అప్లికేషన్స్ అంశంపై రెండు రోజుల జాతీయ వెబినార్‌ను బుధవారం ప్రారంభించారు. ప్రధాన వక్తలుగా ఆచార్య టి.వి.ఎస్.శేఖర్, హెడ్ (ఐఐటీ భువనేశ్వర్), కురుమయ్య తమ్మినాన (ఎన్ఐటీ, తాడేపల్లిగూడెం), ఆచార్య మధుజైన్ ( ఐఐటీ రూర్కీ), నీతుకుమారి (స్కూల్ ఆఫ్ బేసిక్ సైన్సెస్ మండి) మాట్లాడారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, ప్రిన్సిపల్ వి.పెర్సిస్, కన్వీనర్ జి.వెంకట్రావు, కోర్సు కో ఆర్డినేటర్ ఎం.బాలకృష్ణ పాల్గొన్నారు.

Date : 07/01/2021 EditionName :
ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 02

## విసికి ఘన సన్మానం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నన్నయ విశ్వవిద్యాలయాన్ని ఉన్నత ప్రమాణాలు, విలువలతో అభివృద్ధి చేస్తూ ఐఎస్ఓ సర్టిఫికెట్ సాధించినందుకుగానూ విసి మొక్కా జగన్నాథరావును వైశ్య సేవాసదనం నూతన అధ్యక్షులు జి.కిషోర్ తదితరులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కిషోర్, క్రీడాపరిశోధకులు సుంకర నాగేంద్ర కిషోర్, సుంకర భాస్కరరావు క్రీడాపరిశోధనాభివృద్ధి కేంద్రం తరపున విద్యార్థుల్లో శారీరక, మానసిక సమతుల్యత, ఆరోగ్యకర జీవన విధానం పెంపుదలకు చేపట్టిన కార్యక్రమాలను విసికి వివరించారు.

ప్రజాశక్తి Thu, 07 Januar
epaper.prajasal

# మేనేజ్‌మెంట్ విభాగంలో బిందుమాధవికి పీహెచ్‌డీ

దివాన్‌చెరువు, జనవరి 7:

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మేనేజ్‌మెంట్ విభాగం నుంచి డి.బిందుమాధవి పీహెచ్‌డీ పూర్తి చేశారని ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాధరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో గురువారం ఆమెకు పీహెచ్‌డీ పట్టాను అందజేశారు. మేనేజ్‌మెంట్ విభాగం ఆచార్యులు ఎస్.టేకి పర్యవేక్షణలో కొబ్బరిపీచు పరిశ్రమ-ఆర్థిక నిర్వహణ అనే అంశంపై బిందుమాధవి పరిశోధన చేశారన్నారు. ఆమె జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్నారని ఆచార్య టేకి తెలిపారు.



బిందుమాధవికి పీహెచ్‌డీ పట్టా ఇస్తున్న వీసీ

ఆంధ్రజ్యోతి Fri, 08 January 2021
https://epaper.andhrajyothy.com/c/57591447

ఈనాడు
epaper.eenadu.net

## ఇంజినీరింగ్‌లో స్కిల్ కోర్సులు

**నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం):** ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచి ఇంజినీరింగ్‌లో ఫ్యూచర్ స్కిల్ ప్రైమ్ రూపొందించిన స్కిల్ కోర్సులు ఉంటాయని వీసీ ఆచార్య ఎం.జగన్నాధరావు తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, నస్కామ్, ఫ్యూచర్ స్కిల్ ప్రైమ్ సంయుక్త ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలో శుక్రవారం స్కిల్ కోర్సులపై ఆన్‌లైన్ అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య హేమచంద్రారెడ్డి, అన్ని విశ్వవిద్యాలయాల ఉప కులపతులు, ప్రిన్సిపాళ్లు హాజరయ్యారు. నూతన స్కిల్ కోర్సుల విధివిధానాలను సంధ్య, వెంకట్ వివరించారు. ఆచార్య టేకి, పెర్సిస్, రమణేశ్వరి పాల్గొన్నారు.

Date : 09/01/2021
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

## ఇంజినీరింగ్‌లో స్కిల్ కోర్సులు

**రాజానగరం:** ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి ఇంజినీరింగ్‌లో ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ రూపొందించిన స్కిల్ కోర్సులను కూడా నిర్వహించనున్నామని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. యూనివర్సిటీలో మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ – నస్కామ్, ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ సంయుక్త ఆధ్వర్యంలో స్కిల్ కోర్సులపై ఆన్‌లైన్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఏపీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ డాక్టర్ కె.హేమచంద్రారెడ్డి, రాష్ట్రంలోని ఇతర యూనివర్సిటీల వీసీలు, ప్రిన్సిపాల్స్ కూడా పాల్గొన్నారు.

సాక్షి Sat, 09 January 2021
https://epaper.sakshi.com/c/5761460

## బోధన, బోధనేతర సిబ్బంది రెండు కళ్లు

దివాన్‌చెరువు, జనవరి 8: విశ్వవిద్యాలయ అభివృద్ధిలో బోధన, బోధనేతర సిబ్బంది రెండు కళ్లు వంటివారని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి మొక్కా జగన్నాథరావు అన్నారు. ఉపకులపతిగా ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా బోధనేతర సిబ్బంది శుక్రవారం వీసీని సత్క రించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, పొరుగు సేవల సంఘం కార్యవర్గ గౌరవ అధ్యక్షురాలు జక్కంపూడి విజయలక్ష్మి, నూతన కార్యవర్గ అధ్యక్షురాలు దుర్గాంబ, రాష్ట్ర విశ్వవిద్యాలయ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ సంఘం అధ్యక్షుడు మల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 09 January 2021
https://epaper.andhrajyothy.co

ఈనాడు
epaper.eenadu.net

### వర్సిటీ అభివృద్ధిలో బోధనేతర సిబ్బంది పాత్ర కీలకం

**రాజానగరం:** విశ్వవిద్యాలయ అభివృద్ధిలో బోధన, బోధనేతర సిబ్బంది రెండు కళ్ల వంటివారని నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జగన్నాథరావు పేర్కొన్నారు. ఉప కులపతిగా ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా బోధనేతర సిబ్బంది శుక్రవారం వీసీని సత్కరించారు. జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ పొరుగుసేవల సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

Date : 09/01/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

### ఇంజనీరింగ్‌లో స్కిల్ కోర్సులు

ప్రజాశక్తి–రాజమహేంద్రవరం

ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి ఇంజనీరింగ్‌లో ఫ్యూచర్ స్కిల్ ప్రైమ్ రూపొందించిన స్కిల్ కోర్సులుంటాయని విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, నస్కామ్ (NASSCOM), ఫ్యూచర్ స్కిల్ ప్రైమ్ సంయుక్త ఆధ్వర్యంలో స్కిల్ కోర్సులపై ఆన్‌లైన్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి, అన్ని విశ్వ విద్యాలయాల ఉపకులపతులు, ప్రిన్సిపల్స్ హాజరయ్యారు. ఫ్యూచర్ స్కిల్ ప్రైమ్ వారు రూపొందించిన స్కిల్ కోర్సులు ఈ విద్యాసంవత్సరం నుంచి ఇంజనీరింగ్‌లో పొందు వ ంా స్మా వం న్నా ంా . ఈకార్యక్రమంలో స్కిల్ సంస్థల అధికారులు సి.సంధ్య, వెంకట్, యూనివర్సిటీ ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్.టేకి, డాక్టర్ వి.పెర్సిస్, డాక్టర్ కె.రమణేశ్వరి పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **UDAYA BHASKAR POLUGU** have changed my name to UDAYA BHASKAR PULUGU vide affidavit dated 05.01.2021, S.No.7806, Advocate Name K.V. JAGANNADHARAO Prathipadu, East Godavari, Andhra Pradesh. 533432.

**దస్తావేజు పోయినవి**

రావులపాలెం మండలం, గోపాలపురం గ్రామానికి చెందిన పులిదిండి మాణిక్యంకు చెందిన పొలం, సర్వే నెంబరు 462-3లో ఉన్న దస్తావేజు రావులపాలెం బస్టాండ్‌లో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన యెడల క్రింది అడ్రస్సుకి తెలియజేయగలరు.

అడ్రస్: పులిదిండి విజయబాబు
గంటి శివారు, పల్లిపాలెం
కొత్తపేట మండలం.
సెల్: 81067 89606

ప్రజాశక్తి Sat, 09 January 2021
epaper.prajasakti.com/c/57615199

## 'నన్నయ' ప్రగతికి సమష్టిగా కృషి



**'నన్నయ' వార్షికవాణిని ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు తదితరులు**

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్రగతికి సమష్టిగా కృషి చేద్దామని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. '2020లో పురోగతి, 2021లో వ్యూహాలు' అనే అంశంపై యూనివర్సిటీలోని కన్వెన్షన్ సెంటరులో శనివారం వర్క్‌షాప్ నిర్వహించారు. వార్షిక ప్రగతిని తెలియజేస్తూ ప్రత్యేకంగా ముద్రించిన 'నన్నయ వాణి' సంచికను, యూనివర్సిటీ నివేదిక బుక్‌లెట్‌ని ఆవిష్కరించారు. గత ఏడాది కోవిడ్ 19 కారణంగా తరగతులు నిర్వహించలేకపోయామని, ఎక్కువగా ఆన్‌లైన్‌కే పరిమితం కావలసి వచ్చిందన్నారు. ఈ ఏడాదిలోనే ఐఎస్ఓ గుర్తింపును సాధించామని, అదే స్ఫూర్తితో 2021లో 'న్యాక్' గుర్తింపును కూడా సాధిద్దామన్నారు. ఈ సందర్భంగా వీసీగా ఏడాది కాలం పూర్తి చేసుకున్న ఆచార్య జగన్నాథరావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, ప్రిన్సిపాల్స్, డీన్స్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Sun, 10 January 2021
https://epaper.sakshi.com/c/57639299

## 'నన్నయ' ప్రగతికి సమష్టి కృషి

### వీసీ జగన్నాథరావు.. వర్సిటీ వార్షిక నివేదిక ఆవిష్కరణ



నన్నయ వర్సిటీ వార్షిక నివేదికను ఆవిష్కరిస్తున్న వీసీ

దివాన్‌చెరువు, జనవరి 9: ఉభయగోదావరి జిల్లాలకు విద్యాపరంగా తలమానికమైన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రగతికి సమష్టిగా కృషి చేయాలని ఉపకులపతి మొక్కా జగన్నాథరావు అన్నారు. '2020 సంవత్సరంలో విశ్వవిద్యాలయ పురోగతిపై సమీక్ష-2021లో విద్యాపరమైన అభివృద్ధి వ్యూహాలు, లక్ష్యాలు' అనే అంశంపై విశ్వవిద్యాలయంలో శనివారం వర్క్‌షాపును నిర్వహించారు. ఉపకులపతిగా జగన్నాథరావు బాధ్యతలు స్వీకరించి ఏడాది గడిచిన సందర్భంగా వార్షిక ప్రగతి నివేదికను వీసీ ఆవిష్కరించి, 2021 సంవత్సరంలో లక్ష్యాలను తెలిపారు. కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్‌ల ప్రత్యేకాధికారులు ఈ ఏడాది సాధించిన ప్రగతి నివేదికలను తెలిపారు. అనంతరం పలువురు సిబ్బంది వీసీని సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఈసీ సభ్యులు ఆచార్య కె.రమేష్, ఆచార్య టి.అశోక్, బి. జగన్మోహనరెడ్డి, ప్రిన్సిపాల్స్, డీన్స్ విశ్వవిద్యాలయ అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 10 January 2021
https://epaper.andhrajyothy.com/

## నన్నయ ప్రగతికి పాటుపడదాం : విసి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఉభయగోదావరి జిల్లాలకు విద్యాపరంగా తలమాణికమైన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రగతికి సమిష్టిగా పాటుపడాలని విసి ఆచార్య మొక్కా, జగన్నాథరావు అన్నారు. '2020లో విశ్వవిద్యాలయ పురోగతిపై సమీక్ష, 2021లో విద్యాపరమైన అభివృద్ధి వ్యూహాలు-లక్ష్యాలు' అంశంపై శనివారం స్థానిక విశ్వవిద్యాలయ కన్వెన్షన్ సెంటర్‌లో వర్క్‌షాపును నిర్వహించారు. ఉపకులపతిగా విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు బాధ్యతలు స్వీకరించి ఏడాదైన సందర్భంగా నన్నయ వాణి పత్రిక ప్రచురించిన వార్షిక ప్రగతి నివేదిక సంచిక, విశ్వవిద్యాలయ నివేదిక పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు విసి జగన్నాథరావుకు అభినందనలు తెలియజేశారు. అనంతరం అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విసిని ఘనంగా సన్మానించి అభినందలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఇసి మెంబర్లు కొట్టి శ్రీరమేష్, టి.అశోక్, డా.బి.జగన్మోహనరెడ్డి, పిన్సిపాల్స్ ఎస్.టేకి, డాక్టర్ కె.రమణేశ్వరి డాక్టర్ వి.పెర్సిస్, డీన్స్ డాక్టర్ ఎ.మట్టారెడ్డి, ఎం.కమలకుమారి, డైరెక్టర్ ఆఫ్ ఆఫ్ అడ్మిషన్స్ డి.జ్యోతిర్మయి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ బి.కెజియారాణి, యుజిసి కో-ఆర్డినేటర్ పి.విజయనిర్మల, ఫైనాన్స్ ఆఫీసర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి Sun, 10 January 2021
epaper.prajasakti.com/c/576

ఈనాడు
epaper.eenadu.net

## సమష్టి కృషితోనే 'నన్నయ' ప్రగతి



**నన్నయవాణి వార్షిక నివేదికను ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు తదితరులు**

నన్నయ విశ్వవిద్యాలయం, (రాజానగరం) న్యూస్‌టుడే: విద్యాపరంగా ఉభయగోదావరి జిల్లాలకు తలమానికమైన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రగతికి సమష్టిగా పాటుపడాలని ఉపకులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు పిలుపునిచ్చారు. 2020లో విశ్వవిద్యాలయ పురోగతిపై సమీక్ష, 2021లో విద్యాపరమైన అభివృద్ధి వ్యూహాలు, లక్ష్యాలు అనే అంశంపై శనివారం ఇక్కడ కార్యశాల నిర్వహించారు. ఆచార్య జగన్నాథరావు వీసీగా బాధ్యతలు స్వీకరించి ఏడాది గడిచిన సందర్భంగా నన్నయ వాణి పత్రిక ప్రచురించిన వార్షికప్రగతి నివేదిక సంచికను, విశ్వవిద్యాలయ నివేదిక పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. కొవిడ్ కారణంగా విశ్వవిద్యాలయాన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫాం వైపు నడిపించి విజ్ఞాన విజయాలను సాధించామని వీసీ తెలిపారు. 2020లో లక్ష్యంగా నిర్ణయించుకున్న ఐఎస్‌వో గుర్తింపును సాధించామన్నారు. ఈ ఏడాది న్యాక్ గుర్తింపు సాధనే లక్ష్యంగా పనిచేయాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, ప్రిన్సిపల్స్, డీన్స్ తదితరులు మాట్లాడారు. అనంతరం అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది వీసీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈసీ సభ్యులు ఆచార్య కె.ఎస్.రమేష్, డా.బి.జగన్‌మోహన్ రెడ్డి, ఆచార్య టి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

Date : 10/01/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 08

## తరగతుల నిర్వహణపై ప్రతీ వారం నివేదిక ఇవ్వాలి

**'నన్నయ' ఉప కులపతి జగన్నాథరావు**


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

దివాన్‌చెరువు, జనవరి 19: తరగతుల నిర్వహణపై ప్రతీ వారం నివేదిక సమర్పించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు కోరారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్‌ల్లో నూతన ప్రవేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, డీన్స్, ప్రత్యేకాధికారులు, హాస్టళ్ల వార్డెన్లతో మంగళవారం ఆయన సమీక్షించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పక్కా ప్రణాళిక రూపొందించాలన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో కొవిడ్ నిబంధనలు పాటిస్తూ తరగతుల నిర్వహణ, హాస్టల్ వసతులకు పక్కా ప్రణాళిక తయారుచేయాలని విశ్వవిద్యాలయ అధికారులకు సూచించారు. పీహెచ్‌డీ ప్రవేశాలు, పరిశోధనాంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. పరిశోధనాపరమైన అంశాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. మంచి వాతావరణంలో పరిశోధనలు చేసుకునేందుకు స్కాలర్‌లకు మార్గనిర్దేశం చేయాలన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థుల తరగతుల ఆధారంగా యూజీసీ కోర్సుల తరగతులు రూపొందించాలని చెప్పారు. లెర్నింగ్ మేనేజ్‌మెంట్ పద్ధతిలో డిగ్రీ, విద్యార్థులకు ఈ-కంటెంట్ పాఠ్యాంశాలను అందిస్తున్నామని చెప్పారు. సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Wed, 20 January 2021
https://epaper.andhrajyothy.com/c/57857111

## 18 నుంచి కౌన్సెలింగ్

దివాన్‌చెరువు, జనవరి 12: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పీజీ ప్రవేశాల కోసం రెండో దశ కౌన్సెలింగ్ ఈనెల 18 నుంచి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్టు వీసీ మొక్కా జగన్నాథరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. నన్నయ సెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు ఈనెల 18,19 తేదీల్లో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజ మహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్‌లలో కౌన్సెలింగ్ జరుగు తుందన్నారు. 20 నుంచి 22వ తేదీ వరకూ వెబ్‌ఆప్షన్లు ఎంపిక చేసుకోవచ్చని, 25వ తేదీన సీటు కేటాయిస్తారన్నారు. 26నుంచి 28 వరకూ ఫీజులు చెల్లించి 29నుంచి కళాశాలలకు హాజరుకావాలని తెలిపారు.

ఆంధ్రజ్యోతి Wed, 13 Jan
https://epa

ఈనాడు
epaper.eenadu.net

## విద్యా, పరిశోధనలపై ప్రణాళికలు సిద్ధం చేయాలి: వీసీ

నన్నయ విశ్వవిద్యాలయం: నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో కొవిడ్ నిబంధనలు పాటిస్తూ, తరగతుల నిర్వహణ, వసతి గృహాలు వంటి అంశాలపై పక్కా ప్రణాళికను రూపొందించాలని విశ్వవిద్యాలయ అధికారులకు వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు సూచించారు. వర్సిటీలో ప్రిన్సిపల్స్, డీన్స్, హాస్టల్ వార్డెన్లు, ప్రత్యేకాధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్సిటీ ప్రాంగణంలోని కళాశాల్లోను, తాడేపల్లిగూడెం, కాకినాడ ప్రాంగణాల్లో నూతన ప్రవేశాలు జరగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఆయన చర్చించారు. నాణ్యమైన పరిశోధనలు చేసుకునేందుకు వీలుగా స్కాలర్స్‌కు మార్గ నిర్దేశం చేయాలని సూచించారు. లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా డిగ్రీ, పీజీ విద్యార్థులకు ఈ-కంటెంట్ పాఠ్యాంశాలను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, క్యాంపస్ ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

Date : 20/01/2021 EditionName : ANDHRA PRADESH ( EAST GODAVARI ) PageNo : 07

ఈనాడు
epaper.eenadu.net

## 18 నుంచి కౌన్సెలింగ్

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం): నన్నయ సెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు పీజీ ప్రవేశాల నిమిత్తం ఈ నెల 18, 19 తేదీల్లో రెండో దశ కౌన్సెలింగ్ నిర్వహించనున్నామని వీసీ జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం(వెలుగుబంద), కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాంగణాల్లో కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు. 20నుంచి 22వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లను ఎంపిక చేసుకోవచ్చన్నారు. 25న సీటు మంజూరు చేస్తారని, 26నుంచి 28వరకు ఫీజులు చెల్లించి 29నుంచి కళాశాలలకు హాజరుకావాల్సిఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

Date : 13/01/2021
EditionName :
ANDHRA PRADESH
( EAST GODAVARI ) Pag

ఈనాడు
epaper.eenadu.net

## నన్నయ సెట్ ప్రవేశాలకు స్పందన

**నన్నయ విశ్వవిద్యాలయం, (రాజానగరం):** నన్నయ సెట్ ద్వారా పీజీ కళాశాలల్లో ప్రవేశానికి విశేష స్పందన లభిస్తోందని నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. నన్నయసెట్ 2020-21లో అర్హత సాధించిన విద్యార్థులకు రెండో దశ ఫిజికల్ సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం సోమవారం నుంచి ప్రారంభించామని చెప్పారు. 20 నుంచి 22 వరకు వెబ్ ఆప్షన్లు పెట్టుకోవచ్చని 25న సీటు కేటాయిస్తామని స్పష్టం చేశారు. 26 నుంచి 28 లోపు ఆయా కోర్సులకు సంబంధించిన ఫీజులను చెల్లించి 29న కళాశాలకు హాజరుకావాలని వివరించారు.

Date : 19/01/2021
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 02

# కల్చరల్ మ్యూజియం ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

విద్యా కేంద్రంగా ఉన్న ఆదికవి నన్నయ వర్శిటీలో గోదావరి కల్చరల్ మూజియాన్ని ఏర్పాటు చేయాలని ఎపి ప్రభుత్వ తెలుగు భాషా సంస్కృతిక అభివద్ధి మండలి చైర్మన్ మహ్మద్ అహ్మద్ షరీఫ్ అన్నారు. విశ్వవిద్యాలయంలో బుధవారం మండలి కమిటీ పర్యటించింది. విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అధ్యక్షతన నిర్వహించిన సమీక్షలో అహ్మద్ షరీఫ్, ఎంఎల్‌సిలు, కమిటీ సభ్యులు కత్తి నరసింహారెడ్డి, పివిఎస్.మాధవ్, వి.బాల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రగతి నివేదికను, కోవిడ్ కాలంలో నిర్వహించిన వెబినార్ల విజ్ఞానాన్ని, పరీక్షల నిర్వహణను, ఐఎస్‌ఒ సాధనను గురించి విసి వివరించారు. తెలుగు భాష అభివద్ధికి సంబంధించిన విశ్వవిద్యాలయం ప్రత్యేక దష్టిని సారించిందని అన్నారు. సంస్కృతి సాంప్రదాయాలకు కేంద్రమైన రాజమహేంద్రవరం ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో గోదావరి కల్చలర్ మ్యూజియం, రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నామని చెప్పారు. విశ్వవిద్యాలయ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించేందుకు సహకరించాలని కమిటీని విసి కోరారు. దీనిపై చైర్మన్ మహ్మద్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని ఏడాది కాలంలో ఎంతో అభివద్ధిలోనికి తీసుకువచ్చిందని ఆచార్య మొక్కా జగన్నాథరావును ప్రసంసించారు. తెలుగు భాష, సంస్కృతిని కాపాడేందుకు సమష్టిగా కషి చేద్దామని తెలిపారు. విశ్వవిద్యాలయ తెలుగు శాఖ నిర్వహించిన భాషా సాహిత్య అభివద్ధి అంశాలను కోర్సు కో ఆర్డినేటర్ డాక్టర్ టి.సత్యనారాయణ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.టేకి, డాక్టర్ లక్ష్మీనరసమ్మ పాల్గొన్నారు.



చైర్మన్, విసికి నివేదిక అందిస్తున్న డాక్టర్ సత్యనారాయణ

Thu, 21 January 2021
epaper.prajasakti.com/c/57866721

## 'నన్నయ'లో గోదావరి కల్చరల్ మ్యూజియం ఏర్పాటుకు చర్యలు

**రాజానగరం:** ఉభయ గోదావరి జిల్లాలకు విద్యా కేంద్రంగా ఉన్న ఆదికవి నన్నయ యూనివర్సిటీలో గోదావరి కల్చరల్ మ్యూజియాన్ని ఏర్పాటు చేద్దామని రాష్ట్ర తెలుగు భాష, సాంస్కృతిక మండలి చైర్మన్ మహ్మద్ అహ్మద్ షరీఫ్ అన్నారు. బుధవారం సాయంత్రం యూనివర్సిటీని సందర్శించిన తెలుగు భాష, సాంస్కృతిక మండలి కమిటీ సభ్యుల బృందంతో వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కోవిడ్ 19 సమయంలో యూనివర్సిటీలో నిర్వహించిన వెబినార్లు, పరీక్షల నిర్వహణ, తదితర వాటి గురించి వీసీ వారికి వివరించారు. సాహిత్య, సంస్కృతులకు కేంద్రంగా విరాజిల్లే రాజమహేంద్రవరంలోని 'నన్నయ' వర్సిటీలో గోదావరి కల్చరల్ మ్యూజియం, రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. మండలి చైర్మన్ మహ్మద్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ గోదావరి కల్చరల్ మ్యూజియం, రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు మండలి కమిటీ తరఫున మద్దతు తెలిపారు. యూనివర్సిటీలో తెలుగు శాఖ నిర్వహించిన భాష సాహిత్య అభివృద్ధి అంశాలను కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ టి. సత్యనారాయణ వివరించారు. అనంతరం మండలి చైర్మన్ మహ్మద్ అహ్మద్ షరీఫ్, ఎమ్మెల్సీలు, కమిటీ బృందంలోని సభ్యులు కత్తి నరసింహారెడ్డి, పీవీఎస్ మాధవ్, వి.బాలసుబ్రహ్మణ్యంను వీసీ ఆచార్య జగన్నాథరావు సత్కరించారు.

**తెలుగు భాష తల్లితో సమానం**

**సీటీఆర్ఐ(రాజమహేంద్రవరం):** రాష్ట్రంలో తెలుగు భాషా వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి తెలుగు భాష, సంస్కృతిక అభివృద్ధి కమిటీ చైర్మన్ మహ్మద్ అహ్మద్ షరీఫ్ అన్నారు. బుధవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన ముగ్గురు సభ్యులతో కూడిన తెలుగు భాష, సంస్కృతి అభివృద్ధి కమిటీ రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. కమిటీ చైర్మన్ షరీఫ్ మాట్లాడుతూ తెలుగు భాషను ప్రతి ఒక్కరూ ప్రేమించి, అభిమానించాలని సూచించారు. రాష్ట్రంలో తెలుగు భాషా వికాసానికి చేపట్టాల్సిన చర్యలు ప్రస్తుతం తెలుగు భాష అమలవుతున్న తీరును పరిశీలించడంతో పాటు క్షేత్ర స్థాయిలో ఉన్న ఇబ్బందులను గుర్తించి వాటిని సరిచేసేందుకు సమగ్ర నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. రాజమహేంద్రవరం కాలేజీయట్ ఎడ్యుకేషన్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆర్.డేవిడ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఉన్న తెలుగు అధ్యాపక పోస్టుల వివరాలు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు రాజమహేంద్రవరంలోని గౌతమి ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయాన్ని సందర్శించి, అక్కడ భద్రపరిచిన ప్రాచీన తాళపత్ర గ్రంథాలను, ఇతర గ్రంథాలయాన్ని పరిశీలించారు. అనంతరం తెలుగు విశ్వవిద్యాలయాన్ని సందర్శించి అక్కడ తెలుగు భాషాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర తెలుగు భాష, సాంస్కృతిక మండలి చైర్మన్ మహ్మద్ అహ్మద్ షరీఫ్

సాక్షి Thu, 21 January 2021
https://epaper.sakshi.com/c/57866122

## 'నన్నయ'లో గోదావరి కల్చరల్ మ్యూజియం ఏర్పాటు చేద్దాం

● తెలుగు భాషా సాంస్కృతిక అభివృద్ధి మండలి చైర్మన్ షరీఫ్

దివాన్‌చెరువు, జనవరి 20: ఉభయ గోదావరి జిల్లాలకు కేంద్రంగా వున్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో గోదావరి కల్చరల్ మ్యూజియం ఏర్పాటు చేద్దామని తెలుగు భాషా సాంస్కృతిక అభివృద్ధి మండలి చైర్మన్ మహ్మద్ అహ్మద్ షరీఫ్ పేర్కొన్నారు. బుధవారం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు అధ్యక్షతన జరిగిన సమీక్షలో చైర్మన్ షరీఫ్‌తోపాటు ఎమ్మెల్సీ కమిటీ సభ్యులు కత్తి నరసింహారెడ్డి, పీవీఎస్ మాధవ్, వి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. విశ్వవిద్యాలయం ప్రగతి నివేదికను, కొవిడ్ కాలంలో నిర్వహించిన వెబినార్లు, పరీక్షల నిర్వహణ, ఐఎస్‌వో సాధన గురించి వీసీ వివరించారు. తెలుగుభాష అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. గోదావరి కల్చరల్ మ్యూజియం, పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయ సిబ్బందికి ఉద్యోగభద్రత కల్పించేందుకు సహకరించాలని కమిటీని వీసీ కోరారు. షరీఫ్ మాట్లాడుతూ ఏడాది కాలంలో వీసీ జగన్నాథరావు చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరించి ఆయన్ను ప్రశంసించారు. విశ్వవిద్యాలయం తెలుగుశాఖ నిర్వహించిన భాషా సాహిత్య అభివృద్ధి అంశాలను కోర్సు కో-ఆర్డినేటర్ తరపట్ల సత్యనారాయణ వివరించారు. అనంతరం షరీఫ్, ఎమ్మెల్సీలను వీసీ సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ప్రిన్సిపాల్ ఆచార్యఎస్.టేకి, తెలుగుశాఖ అధ్యాపకులు టి.సత్యనారాయణ, లక్ష్మీనరసమ్మ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న షరీఫ్

ఆంధ్రజ్యోతి Thu, 21 January 2021
https://epaper.andhrajyothy.com/c/57880850

# 'నన్నయ'లో బోర్డు ఆఫ్ స్టడీస్ సమావేశం

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీలో బోర్డు ఆఫ్ స్టడీస్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి ఏపీ ఉన్నత విద్యామండలి ప్రవేశపెట్టిన పాఠ్యాంశాలపై చర్చించి కొన్ని మార్పులు చేశారు. యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న ఉభయ గోదావరి జిల్లాల్లోని 46 డిగ్రీ కళాశాలల్లో అమలు చేస్తున్న సబ్జెక్టులపై కూడా సమీక్షించారు. యూనివర్సిటీ అకడమిక్ అఫైర్స్ డీన్ డాక్టర్ వై. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్, కన్వీనర్లు, సభ్యులు పాల్గొన్నారు.

సాక్షి Sat, 23 January 2021
https://epaper.sakshi.com/c/57930489

ఈనాడు
epaper.eenadu.net



విశ్వవిద్యాలయంలోని కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న వీసీ ఆచార్య జగన్నాథరావు

## నన్నయలో స్నాతకోత్సవ ఏర్పాట్ల పరిశీలన

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 24న జరగనున్న 11, 12 స్నాతకోత్సవ ఏర్పాట్లను వీసీ ఆచార్య మొక్క జగన్నాథ రావు బుధవారం పరిశీలించారు. కన్వెన్షన్ సెంటర్‌లో ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ కార్యక్రమానికి హాజరవుతారన్నారు. ఆరుగురికి పీహెచ్‌డీలు, ఎనిమిది మందికి బంగారు పతకాలు, 567 మందికి పట్టాలు ప్రదానం చేయనున్నామన్నారు. రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్ ఛాన్సలర్ కేసీ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారన్నారు. ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయనున్నామన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.సురేష్‌వర్మ, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.టేకి, ప్రిన్సిపల్స్ కె.శ్రీరమేష్, రమణేశ్వరి, పెర్సిస్, డీన్స్ వై.శ్రీనివాసరావు, ఎ.మట్టారెడ్డి, ఎం.కమలకుమారి, జ్యోతిర్మయి, లింగారెడ్డి పాల్గొన్నారు.

పంట రుణా

Date : 23/01/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI, RAJANAGARAM ) PageNo : 01

## 'నన్నయ'లో బోర్డ్ ఆఫ్ స్టడీస్ సమావేశం



నన్నయ బోర్డ్ ఆఫ్ స్టడీస్ సమావేశంలో చర్చిస్తున్న సభ్యులు

దివాన్‌చెరువు(రాజానగరం), జనవరి 22: నన్నయ బోర్డ్ ఆఫ్ స్టడీస్ సమావేశం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం జరిగింది. ఉభయ గోదావరి జిల్లాల్లోని నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ డిగ్రీ కళాశాలలకు చెందిన 46 మంది డిగ్రీ సబ్జెకులపై చర్చించారు. డీన్ అకడమిక్ అఫైర్స్ డీన్ ఆచార్య వై.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో 2021 సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి ప్రవేశపెట్టిన పాఠ్యాంశాలపై బీఓఎస్ బృందం చర్చించి స్వల్ప మార్పులను చేశారు. ఈ విద్యాసంవత్సరాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని శ్రీనివాసరావు చెప్పారు. కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్లు, కన్వీనర్లు, ఫ్యాకల్టీ అసోషియేట్ ఎం.గోపాలకృష్ణ, వర్శిటీలోని క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 23 January 2021
https://epaper.andhrajyothy.com

ఈనాడు
epaper.eenadu.net

## పాఠ్యాంశాల్లో స్వల్ప మార్పులు

**రాజానగరం:** ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి 2021 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన పాఠ్యాంశాలపై నన్నయ విశ్వవిద్యాలయ బోర్డ్ ఆఫ్ స్టడీస్ బృందం చర్చించి స్వల్ప మార్పులు చేసింది. వర్సిటీలోని కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బీఓఎస్) చైర్మన్లు, కన్వీనర్లు ఆచార్య వై.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఉభయగోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలలకు చెందిన డిగ్రీకి సంబంధించి 46 సబ్జెక్టులపై చర్చించారు. ఫ్యాకల్టీ అసోసియేట్ డాక్టర్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Date : 23/01/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 01

## ‘నన్నయ’ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్‌గా డాక్టర్ అశోక్

**రాజానగరం:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్‌గా డాక్టర్ తమలపాకుల అశోక్‌ను నియమించారు. సంబంధిత ఉత్తర్వులను ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు నుంచి అందుకున్న ఆయన శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆచార్య ఎం.ముత్యాలరావు వీసీగా ఉన్న సమయంలో కూడా కొన్నాళ్లు రిజిస్ట్రార్‌గా వ్యవహరించిన డాక్టర్ అశోక్ ఇంతవరకూ కాకినాడ క్యాంపస్‌లో ప్రత్యేకాధికారిగా వ్యవహరించారు. ఇప్పటి వరకూ ఇక్కడ రిజిస్ట్రార్‌గా పని చేసిన ఆచార్య బి.గంగారావు పదవీ కాలం ముగియడంతో ఈ నియామకం జరిగిందని వీసీ తెలిపారు. ఈసీ హాలులో శనివారం నిర్వహించిన సమావేశంలో ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అశోక్‌తో పాటు ఆయన స్థానంలో కాకినాడ క్యాంపస్ ప్రత్యేకాధికారిగా నియమితులైన డాక్టర్ ఎం.కమలకుమారిని, యూనివర్సిటీ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఇన్‌చార్జ్ అసోసియేట్ డీన్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావులను వీసీ జగన్నాథరావు అభినందించారు.



**వీసీ ఆచార్య జగన్నాథరావు నుంచి ఉత్తర్వులు అందుకుంటున్న ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ అశోక్**

paper.sakshi.com

సాక్షి Sun, 24 January 2021
https://epaper.sakshi.com/c/57938433

## నన్నయ ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా అశోక్

రాజానగరం, జనవరి 23: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా ఆచార్య తుపాకుల అశోక్ నియమితులయ్యారు. ఈ మేరకు వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ఉత్తర్వులు ఇచ్చారు. ఇప్పటివరకు రిజిస్ట్రార్‌గా పనిచేసిన బట్టు గంగారావు పదవీకాలం పూర్తికావడంతో ఇన్‌చార్జిగా అశోక్ నియమితులయ్యారు. విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్, డీన్ కోఆర్డినేటర్ అయా విభాగాల సిబ్బంది అశోక్‌కు అభినందనలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి Sun, 24 January 202
https://epaper.andh

ఈనాడు
epaper.eenadu.net

## నన్నయ వర్సిటీ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్‌గా అశోక్

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం): నన్నయ విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్‌గా ఆచార్య తుపాకుల అశోక్‌ను నియమిస్తూ ఉపకులపతి జగన్నాథరావు ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం విశ్వవిద్యాలయంలో ఆచార్య అశోక్ బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ ఎంఎస్ఎన్ క్యాంపస్ ఇన్‌ఛార్జి ప్రత్యేకాధికారిగా డాక్టర్ ఎం.కమలకుమారిని, యూనివర్సిటీ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఇన్‌ఛార్జిగా అసోసియేట్ డీన్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావును నియమిస్తూ వీసీ ఉత్తర్వులిచ్చారు.



**ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ఆచార్య అశోక్**

Date : 24/01/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net

# స్నాతకోత్సవం సాగిందిలా...

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో 11, 12 స్నాతకోత్సవం శుక్రవారం అట్టహాసంగా జరిగింది. గైట్ కళాశాల ప్రాంగణంలోని హెలీప్యాడ్ నుంచి రోడ్డు మార్గంలో ఉదయం 11.20 గంటలకు విశ్వవిద్యాలయానికి చేరుకున్న గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ కన్వెన్షన్ సెంటర్ వద్ద గౌరవ వందనం స్వీకరించారు. వర్సిటీ ఉప కులపతి ఆచార్య జగన్నాథరావు, రెక్టార్ సురేష్ వర్మ, రిజిస్ట్రార్ టేకి, ఆర్‌జీయూకేటీ ఛాన్సలర్ కేసీ రెడ్డి, ఎంపీ మార్గాని భరత్‌రామ్, కలెక్టర్ మురళీధర్‌రెడ్డి ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎన్‌ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన గవర్నర్ స్నాతకోత్సవ రోబ్ ధరించారు. అక్కడి నుంచి కన్వెన్షన్ సెంటర్‌లోని వేదిక వద్దకు వర్సిటీ రిజిస్ట్రార్, రెక్టార్, వీసీలు గవర్నర్‌ను తీసుకొచ్చారు. గవర్నర్ వెనుక ఇతర డీన్లు, ప్రిన్సిపల్స్ వేదికపైకి వచ్చారు. గవర్నర్ అనుమతితో వీసీ ఆచార్య జగన్నాథరావు స్నాతకోత్సవాన్ని ప్రారంభించారు. రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్, టెక్నాలజీస్ ఛాన్సలర్ ఆచార్య కేసీ రెడ్డికి గవర్నర్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఎనిమిది మందికి పీహెచ్‌డీ పట్టాలు, ఆరుగురికి బంగారు పతకాలను గవర్నర్ అందజేశారు.



స్నాతకోత్సవంలో భాగంగా ప్రమాణం చేస్తున్న పట్టభద్రులు

Date : 25/01/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 12

ఈనాడు
epaper.eenadu.net



## స్నాతక వేడుక

నన్నయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన స్నాతకోత్సవానికి ఛాన్సలర్ హోదాలో హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు సంప్రదాయరీతిలో స్వాగతం పలికి వేదిక వద్దకు తీసుకెళ్తున్న వీసీ జగన్నాథరావు, అధ్యాపకులు

-వివరాలు 11లో

Date : 25/01/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 01

## మహిళా రక్షణ చట్టాలపై వచ్చే నెల 9న వెబినార్

దివాన్‌చెరువు (రాజానగరం), జనవరి 25: మహిళా రక్షణ చట్టాలపై వచ్చే నెల 9న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో జాతీయ స్థాయి వెబినార్ నిర్వహించనున్నట్టు ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను సోమవారం ఆయన ఆవిష్కరించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్, యూనివర్శిటీ మహిళా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో జరిగే సెమినార్‌కు కన్వీనర్లుగా పొలిటికల్ సైన్స్ విభాగ అధ్యాపకురాలు యామిని జ్యోత్స్న, కో-ఆర్డినేటర్ కె.నూకరత్నం వ్యవహరిస్తారన్నారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ పద్మావతి, ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టేకి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 26 January 2021
https://epaper.andhrajyothy.com/c/

ఈనాడు
epaper.eenadu.net



గవర్నర్‌కు వినతిపత్రం అందజేస్తున్న విజయలక్ష్మి

### మూడు రాజధానులకు మద్దతునివ్వాలని గవర్నర్ వినతి

**రాజానగరం, న్యూస్‌టుడే :** ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రాంతాల అభివృద్ధికి వికేంద్రీకరణ జరగాల్సి ఉందని, అందుకుగాను తమ నాయకుడు ప్రతిపాదించిన మూడు రాజధానులకు మద్దతునివ్వాలని కోరుతూ వైకాపా కేంద్ర కమిటీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి ఆంధ్రమహిళా సభ తరపున గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. నన్నయ విశ్వవిద్యాలయంలో స్నాతకోత్సవానికి హాజరైన గవర్నర్‌ను నన్నయ ప్రాంగణంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ఆంధ్ర మహిళా సభ్యులతో కలిసి ఆమె వినతిపత్రం అందజేశారు.

Date : 25/01/2020 EditionName : ANDHRA PRADESH PageNo : 02

### అక్నూ ఎంఎస్ఎన్ క్యాంపస్ ప్రత్యేకాధికారిగా కమలకుమారి



**కాకినాడ రూరల్:** ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ సీడీసీ డీన్‌గా పనిచేస్తున్న డాక్ట కమలకుమారి అక్నూ ఎంఎస్ఎన్ పీజీ సెంటరు ప్రత్యేకాధికారిగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవలే ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ అశోక్‌ను అక్నూ ఇన్‌చార్జి రిజిస్ట్రీగా నియమించడంతో ఆయన స్థానంలో కమలకుమారికి బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన కమలకుమారిని అధ్యాపక సిబ్బంది, బోధనేతర సిబ్బంది అభినందించారు. తనకు అవకాశం కల్పించిన అక్నూ వైస్ చాన్సలర్ ఎం.జగన్నాథరావుకు కృతజ్ఞతలు తెలియజేసి, పీజీ సెంటర్‌లో విద్యార్థులు ఉన్నతికి, క్యాంపస్ అభివృద్ధికి కృషి చేస్తానని కమలకుమారి తెలిపారు.

సాక్షి Tue, 26 January 2021
https://epaper.sakshi.com/c/57990283

### మహిళల చట్టాలపై 'నన్నయ'లో 9న వెబినార్



బ్రోచర్‌ని విడుదల చేస్తున్న వీసీ ఆచార్య జగన్నాథరావు

**రాజానగరం:** దేశంలో మహిళల రక్షణ చట్టాలపై ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఫిబ్రవరి 9న నేషనల్ వెబ్‌నార్ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ని వర్సిటీ వీసీ ఆచార్య ఎం .జగన్నాథరావు సోమవారం విడుదల చేశారు. డిపార్టుమెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్, యూనివర్సిటీ ఉమెన్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి డాక్టర్ యామినీజోత్స్న, డాక్టర్ కె.నూకరత్నం కన్వీనర్లుగా వ్యవహరించనున్నారు. డాక్టర్ ఎస్.టేకి కూడా పాల్గొన్నారు.

సాక్షి Tue, 26 January 2021
https://epaper.sakshi.com/c/57997995

ఈనాడు
epaper.eenadu.net

### మహిళా చట్టాలపై వచ్చే నెల 9న వెబినార్

రాజానగరం: మహిళల రక్షణ చట్టాలపై ఫిబ్రవరి 9న జాతీయ వెబినార్ నిర్వహిస్తామని నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య ఎం.జగన్నాధరావు అన్నారు. వర్సిటీలో సంబంధిత బ్రోచర్ సోమవారం ఆవిష్కరించారు.

Date : 26/01/2021
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 07

# సినిమా రంగానికి గోదావరి జిల్లాలు పుట్టినిల్లు వంటివి

## సినీ దర్శకుడు శంకర్



'నన్నయ' వీసీ ఆచార్య జగన్నాథరావుతో సమావేశమైన సినీ దర్శకుడు శంకర్

**రాజానగరం:** 'సినిమా అంటేనే గోదావరి జిల్లాలు, ఒక విధంగా చెప్పాలంటే సినిమా కళకు ఇవి పుట్టినిల్లు వంటివ'ని తెలంగాణకు చెందిన సినీ దర్శకుడు ఎస్.శంకర్ పేర్కొన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీని సందర్శించిన ఆయన మంగళవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ తాను కొన్ని సినిమాలు భద్రాచలం, గోదావరి పరివాహక ప్రాంతాలలోనే చిత్రీకరించి, మంచి హిట్స్ కొట్టానన్నారు. తెలుగు సినిమా రంగంలో ఎక్కువ మంది గోదావరి జిల్లా వారేనని, వారిలో ఎందరో ప్రముఖులుగా ఉన్నారన్నారు. ఈ ప్రాంతంలోని చాలామందికి కళల పట్ల ఆసక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. ఇందుకు ఇక్కడి వాతావరణం, సహచర్యం, సినిమా పట్ల, కళల పట్ల ఉన్న అభిమానం కారణాలు కావొచ్చన్నారు.

**వీసీ సూచనకు సానుకూల స్పందన**

మరుగున పడిన లోకల్ టాలెంట్‌ని ప్రోత్సహించే విధంగా తక్కువ ఫీజులతో ఫిల్మ్ స్టడీస్‌ను అందిస్తే బాగుంటుందనే వీసీ ఆచార్య జగన్నాథరావు చేసిన సూచనకు దర్శకుడు శంకర్ సానుకూలంగా స్పందించారు. సినిమా రంగంలోని పెద్దలతో చర్చించి, ఇటువంటి కోర్సులను స్థానిక విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావొచ్చన్నారు. నటన, దర్శకత్వం, ఫొటోగ్రఫీ, లలిత కళలు వంటి వాటిపై శిక్షణ అందించేవిధంగా 'నన్నయ' వేదిక కాబోతుందన్నారు. ఈ సందర్భంగా గోదావరి జిల్లాలను ప్రతిబింబించేలా రచించిన యూనివర్సిటీ గీతానికి చిత్రానువాదం చేస్తే బాగుంటుందని వీసీ కోరారు.

సాక్షి Wed, 27 January 2021
https://epaper.sakshi.com/c/58011719



దర్శకుడు శంకర్‌తో మాట్లాడుతున్న విసి జగన్నాథరావు

# 'నన్నయ'లో ఫిల్మ్ కోర్సు ఏర్పాటు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

కళలకు పుట్టినిలైన గోదావరి జిల్లాల్లోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఫిల్మ్ కోర్సును ఏర్పాటు చేస్తామని ప్రముఖ దర్శకుడు ఎన్.శంకర్ అన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయాన్ని డైరెక్టర్ శంకర్ సందర్శించారు విసి ఆచార్య మొక్కా జగన్నాథరావుతో విశ్వవిద్యాలయ అభివద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ సినీ పరిశ్రమలో గోదావరి జిల్లా వాసులకు అపారమైన అనుభవం, అవకాశాలు ఉన్నాయని దానిని సద్వినియోగం చేసుకుంటూ ఫిల్మ్ స్టడీ కోర్సును నన్నయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేస్తే ఎంతో ప్రయోజనం ఉంటుందని వీసీ సూచించారు. లోకల్ టేలెంట్ ను ప్రోత్సహించే విధంగా తక్కువ ఫీజులతో ఫిల్మ్ స్టడీస్, ఫైన్ ఆర్ట్స్ వంటి కోర్సులను ఏర్పాటు చేయవచ్చునని చెప్పారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మరియు తెలుగు చలన చిత్ర పరిశ్రమలోని పెద్దల సహకారంతో ఇటువంటి కోర్సులను విద్యార్థులకు అందుబాటులోనికి తీసుకురావచ్చని తెలిపారు. గోదావరి జిల్లాలను ప్రతిబింబించే విశ్వవిద్యాలయ గీతానికి చిత్రానువాదం చేయాలని విసి కోరారు. దీనిపై డైరెక్టర్ శంకర్ సానుకూలంగా స్పందించారు. కళల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులకు మంచి శిక్షణను అందించి వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలనే విసి జగన్నాథరావు ఆలోచనలను స్వాగతిస్తున్నామని చెప్పారు. విశ్వవిద్యాలయంలో ఫిల్మ్ కోర్సును ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేస్తామని చెప్పారు. నటన, దర్శకత్వం, ఫోటోగ్రఫీ, లలితకళలు వంటి శిక్షణను అందించే చక్కని వేదికగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉండబోతుందని ఆయన తెలిపారు. శంకర్‌ను విసి సన్మానించి, విశ్వవిద్యాలయ జ్ఞాపికతో అభినందించారు. దీనిలో యూనివర్సిటీ లీగల్ ఆఫీసర్ నందెపు నాగేంద్రరావు, పిఆర్‌ఒ పువ్వల ఆనంద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి Wed, 27 January 2021
epaper.prajasakti.com/c/58014499

ఈనాడు
epaper.eenadu.net



దర్శకుడు శంకర్‌తో చర్చిస్తున్న వీసీ జగన్నాథరావు

# నన్నయలో ఫిల్మ్ కోర్సు ఏర్పాటుకు కృషి

**రాజానగరం:** కళలకు పుట్టినిల్లయిన గోదావరి జిల్లాల్లోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉండేలా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఫిల్మ్ కోర్సు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలుగు చిత్ర దర్శకుడు ఎన్.శంకర్ చెప్పారు. విశ్వవిద్యాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించి వీసీ ఆచార్య ఎం.జగన్నాదరావుతో చర్చించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ సినీ పరిశ్రమలో గోదావరి జిల్లావాసులకు అపారమైన అనుభవం, అవకాశాలు ఉన్నాయన్నారు. దాన్ని మరింతగా సద్వినియోగం చేసుకునేందుకు ఫిల్మ్ స్టడీ కోర్సును విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేయదలచామన్నారు. స్థానికుల ప్రతిభను ప్రోత్సహించేలా తక్కువ ఫీజులతో ఫిల్మ్ స్టడీస్, ఫైన్ ఆర్ట్స్ వంటి కోర్సులను ఏర్పాటు చేయవచ్చన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం, తెలుగు చలన చిత్ర పరిశ్రమలోని పెద్దల సహకారంతో ఇటువంటి కోర్సులను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావచ్చన్నారు. గోదావరి జిల్లాలను ప్రతిబింబించే విశ్వవిద్యాలయ గీతానికి చిత్రానువాదం చేయాలని శంకర్‌ను వీసీ కోరారు. నటన, దర్శకత్వం, ఫొటోగ్రఫీ, లలిత కళలు వంటి వాటిపై శిక్షణను అందించే చక్కని వేదికగా నన్నయ వర్సిటీ ఉండబోతోందని శంకర్ పేర్కొన్నారు.

Date : 27/01/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02




నన్నయ వర్సిటీలో జెండా వందనం చేస్తున్న వీసీ ఆచార్య జగన్నాథరావు

సాక్షి Wed, 27 January 2021
https://epaper.sakshi.com/c/58014408

ఈనాడు
epaper.eenadu.net



రాజానగరం: వందనం చేస్తున్న వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు తదితరులు

Date : 27/01/2021
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 07

## నన్నయ వర్శిటీని అభివృద్ధి చేద్దాం: వీసీ

దివాన్‌చెరువు, జనవరి 26: దేశభక్తితో స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో నన్నయ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేద్దామని వీసీ మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో భాగంగా అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. జాతీయజెండాను ఆవిష్కరించి విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహనీయులను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఫలాలను పూర్తిగా అందుకోవాలన్నారు. విధులను, బాధ్యతలను గుర్తెరిగి ఉత్తమపౌరులుగా యువతరం ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్.టేకి, రమణేశ్వరి, డీన్ వై.శ్రీనివాసరావు, వర్శిటీ అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Wed, 27 January 2021
https://epaper.andhrajyothy.c

# లక్ష్యం లేని విద్య వృథా



ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను అభినందిస్తున్న వీసీ జగన్నాథరావు

## నన్నయ వర్శిటీ వీసీ జగన్నాథరావు

పాలకొల్లు సెంట్రల్: లక్ష్య సాధనకు కష్టపడితే దానిని కచ్చితంగా చేరుకోగలమని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఎం.జగన్నాథరావు తెలిపారు. బుధవారం స్థానిక భూపతిరాజు రామచంద్రరాజు అండ్ గోపాలకృష్ణంరాజు చాంబర్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వైస్ చాన్సలర్ జగన్నాథరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికీ క్రమశిక్షణ, లక్ష్యంపై గురి ఉండాలని సూచించారు. అవకాశాలు ఎప్పుడూ సులభంగా రావని, కష్టపడి సాధించుకోవాలని చెప్పారు. చిన్ననాటి నుంచే సరైన లక్ష్యం ఉండాలన్నారు. చదువుతోపాటు సమాజంపై అవగాహనా ముఖ్యమేనని చెప్పారు. ఇప్పటి యువత ఎక్కువగా స్మార్ట్ ఫోన్‌లతో కాలం గడిపేస్తున్నారని, ఇది తగదని హితవు పలికారు. సమయం చాలా విలువైనదని చెప్పారు. అనంతరం వీసీని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కోవిడ్ సమయంలో జరిగిన సెమిస్టర్ పరీక్షల్లో 10/10 ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులకు పతకాలు అందజేశారు. 360 ఆన్‌లైన్ క్లాస్‌లు నిర్వహించిన కళాశాల ప్రిన్సిపల్ కె.వి.కృష్ణవర్మకు, అలాగే కళాశాల సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో చాంబర్ ఇన్‌చార్జ్ అధ్యక్షులు రేపూరి సూర్యనారాయణ, డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ, చీడే సత్యనారాయణ, తటవర్తి కృష్ణమూర్తి, దరిశి శ్రీనివాసగుప్త, మాటూరి నారాయణమూర్తి, వేగేశ్న రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

## నన్నయ వీసీకి తెలంగాణ మంత్రి హరీష్‌రావు శుభాకాంక్షలు

రాజానగరం, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నూతన వీసీగా బాధ్యతలు స్వీకరించిన ఎం.జగన్నాథరావుకు తెలంగాణ ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన వీసీతో చరవాణిలో మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లో విద్యా ప్రమాణాలు పెంచేలా విశ్వవిద్యాలయాలు కృషి చేయాలని సూచించారు. నూతన పరిశోధనలు చేసేలా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు.

**రిజిస్ట్రార్ ఆచార్య గంగారావుకు..**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య బి.గంగారావును గోదావరి లైబ్రరీ సంఘం గౌరవ సలహాదారుడు షేక్ మీరా సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

Date : 28/01/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 03

## సోషల్ వర్క్ కోర్సులో సీట్లు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఎంఏ సోషల్ వర్క్ కోర్సులో సీట్లు ఉన్నాయని, ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ జ్యోతిర్మయి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన వారు దీనికి అర్హులన్నారు. అలాగే 'నన్నయ సెట్ 2021' లో అర్హత సాధించిన వారు ప్రభుత్వ రాయితీలను వినియోగించుకోవచ్చన్నారు.

epaper.sakshi.com
సాక్షి Thu, 28 January 2021
s://epaper.sakshi.com/c/58036029

ఈనాడు
epaper.eenadu.net

## సోషల్ వర్క్ కోర్సుతో ఉపాధి అవకాశాలు

రాజానగరం: నన్నయ సెట్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ప్రభుత్వ రాయితీతో సోషల్ వర్క్ కోర్సులో చేరవచ్చని, కోర్సు పూర్తిచేసిన వారికి డీఆర్‌డీఏ, ఐసీడీఎస్, ఎన్‌ఆర్‌ఈజీఎస్, సీఎస్‌డబ్ల్యూ వంటి సంస్థల్లో ఉద్యోగావకాశాలు లభిస్తాయని వర్సిటీ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డి.జ్యోతిర్మయి తెలిపారు. ఇందుకు సంబంధించి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నన్నయ సెట్ రాయని విద్యార్థులు పూర్తి ఫీజును చెల్లించి కోర్సులో చేరవచ్చన్నారు. డిగ్రీ పూర్తి చేసి పీజీ చేయాలనే ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**ప్రకటన**

Date : 28/01/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

ఈనాడు
epaper.eenadu.net

## వర్శిటీ అభివృద్ధిలో అలూమ్నీ పాత్ర కీలకం

నన్నయ విశ్వవిద్యాలయం (రాజానగరం), న్యూస్‌టుడే: విశ్వవిద్యాలయాల అభివృద్ధిలో అలూమ్నీ (పూర్వ విద్యార్థుల సంఘం) కీలకపాత్ర పోషిస్తోందని, అన్ని విభాగాలల్లోనూ ఏర్పాటు చేయాలని నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. అధికారులు, స్పృహ అలూమ్నీ అసోసియేషన్ సభ్యులతో గురువారం సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ 2021లో న్యాక్ గుర్తింపు కోసం కృషి చేస్తున్నామని, విభాగాలు, కళాశాలలు, విశ్వవిద్యాలయ స్థాయిలో అలూమ్నీలు ఏర్పాటు చేయాలన్నారు. స్పృహ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలో అడ్‌హాక్ అధ్యాపకులకు గైడ్‌షిప్ ఇచ్చి ఎక్కువ మందికి పీహెచ్‌డీ ప్రవేశాలు కల్పించాలని వినతిపత్రాన్ని వీసీకి అందజేశారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, స్పృహ సైకాలజీ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు నాగేంద్ర కిషోర్, కార్యదర్శి రాజేష్‌ఖన్నా, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆచార్య జగన్నాథరావు

Date : 29/01/2021 EditionName : ANDHRA PRADESH ( EAST GODAVARI ) PageNo : 07

## విశ్వవిద్యాలయ అభివృద్ధిలో అలుమ్ని పాత్ర కీలకం

● నన్నయ ఉపకులపతి జగన్నాథరావు



సమావేశంలో మాట్లాడుతున్న నన్నయ వీసీ జగన్నాథరావు

దివాన్‌చెరువు, జనవరి 28: విశ్వవిద్యాలయాల అభివృద్ధిలో అలుమ్ని (పూర్వవిద్యార్థుల సంఘం) కీలకపాత్ర పోషిస్తుందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో గురువారం అలుమ్ని ఏర్పాటుపై విశ్వవిద్యాలయ అధికారులు, స్పృహ అలుమ్ని అసోసియేషన్ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. దీనిలో వీసీ మాట్లాడుతూ 2021లో నాక్ గుర్తింపు సాధించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా విభాగాలు, కళాశాలలు, విశ్వవిద్యాలయ స్థాయిలో అలుమ్నిలు ఏర్పాటుచేయాలని సూచించారు. సైకాలజీ విభాగం స్పృహ అలుమ్ని అసోసియేషన్ సహకారంతో నూతన అలుమ్ని అసోసియేషన్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. విశ్వవిద్యాలయంలో అడహక్ అధ్యాపకులకు గైడ్‌షిప్ ఇచ్చి ఎక్కువ మందికి పీహెచ్‌డీ ప్రవేశాలు కల్పించాలని స్పృహ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని వీసీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, స్పృహ సైకాలజీ పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షుడు నాగేంద్రకిషోర్, కార్యదర్శి రాజేష్ కన్నా, బి.శ్రీనివాస్, రాధిక ప్రత్యేకాధికారులు, ప్రిన్సిపాల్స్, డీన్స్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 29 January 2021
https://epaper.andhrajyothy.com/

## యూనివర్సిటీ అభివృద్ధిలో అలుమ్ని పాత్ర కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

రాజానగరం: యూనివర్సిటీ అభివృద్ధిలో అలుమ్ని (పూర్వ విద్యార్థుల సంఘం) పాత్ర కీలకంగా ఉంటుందని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. అన్ని విభాగాలలో అలుమ్నిలను ఏర్పాటు చేయాలని సూచించారు. యూనివర్సిటీలో అధికారులు స్పృహ అలుమ్ని అసోసియేషన్ సభ్యులతో గురువారం సమావేశమయ్యారు. గత ఏడాదిలో ఐఎస్‌ఓ గుర్తింపు పొందిన స్ఫూర్తితో ఈ ఏడాది నాక్ గుర్తింపును కూడా సాధించే దిశగా ప్రయత్నిస్తున్నామన్నారు. డిపార్టుమెంట్ ఆఫ్ సైకాలజీలో స్పృహ అలుమ్ని సభ్యులు యూనివర్సిటీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నారని కితాబిచ్చారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని ఇతర విభాగాలలో కూడా అలుమ్నిలను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ టి.అశోక్, స్పృహ అలుమ్ని అసోసియేషన్ సభ్యులు, ప్రిన్సిపాల్స్, డీన్స్ పాల్గొన్నారు.

సాక్షి Fri, 29 January 2021
https://epaper.sakshi.com/c/58060549

## ఏకగ్రీవం గ్రామాభివృద్ధికి సోపానం



గ్రామీణ ప్రాంతాలు బాగుంటేనే దేశాభివృద్ధి జరుగుతుంది. అవకాశం ఉన్నంత మేరకు పంచాయతీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగితే ప్రభుత్వం నుంచి ప్రోత్సాహక నిధులు వచ్చి, అభివృద్ధికి మరింత తోడ్పాటు లభిస్తుంది. ఏకగ్రీవ ఎన్నికల కారణంగా పోటీ చేసే అభ్యర్థుల మధ్య వర్గ వైషమ్యాలకు, ఇతర గొడవలకు, హింసాత్మక వాతావరణానికి చెక్ పెట్టడానికి అవకాశాలు ఉన్నాయి. నిర్వహణ వ్యయం కూడా ఆదా చేయవచ్చు. ఏకగ్రీవాలకు ప్రయత్నించడం మంచిది.

– ఆచార్య ఎస్.టేకి, ప్రిన్సిపాల్, ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల, ఆదికవి నన్నయ యూనివర్సిటీ

సాక్షి Fri, 29 January 2021
https://epaper.sakshi.com/c/58060458

## వర్సిటీ అభివృద్ధిలో అలూమ్ని పాత్ర కీలకం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

విశ్వవిద్యాలయాల అభివద్ధిలో అలూమ్ని (పూర్వ విద్యార్థుల సంఘం) కీలక పాత్ర పోషిస్తోందని విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో గురువారం అలుమ్ని ఏర్పాటుపై విశ్వవిద్యాలయ అధికారులు, స్పృహ అలూమ్ని అసోసియేషన్ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. దీనిలో విసి మాట్లాడుతూ 2020లో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఐఎస్‌ఒ గుర్తింపును సాధించిందని 2021లో నాక్ గుర్తింపు సాధించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. నాక్ సాధనలో భాగంగా విభాగాలు, కళాశాలలు మరియు విశ్వవిద్యాలయ స్థాయిలో అలూమ్నిలు ఏర్పాటు చేయాలని సూచించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైకాలజీలో స్పృహ అలుమ్ని అసోసియేషన్ విశ్వవిద్యాలయ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని, వారి సహకారంతో నూతన అలూమ్ని అసోసియేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. తరువాత స్పృహ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలలో అడ్‌హాక్ అధ్యాపకులకు గైడ్‌షిప్ ఇచ్చి ఎక్కువ మందికి పిహెచ్‌డి ప్రవేశాలు కల్పించాలని వినతి పత్రాన్ని విసికి అందజేశారు. దీనిపై విసి సానుకూలంగా స్పందించారు. దీనిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోర్, స్పృహ సైకాలజీ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు నాగేంద్ర కిషోర్, సెక్రటరీ రాజేష్ కన్నా, బాడి శ్రీనివాస్, నోరి రాధిక, ప్రత్యేకాధికారులు, ప్రిన్సిపల్స్, డీన్స్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి Fri, 29 January 2021
epaper.prajasakti.com/c/58059924

ఈనాడు
epaper.eenadu.net

# పరిశోధనాత్మక విద్యాబోధన అవసరం

నన్నయ ఉపకులపతి ఆచార్య జగన్నాథరావు

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: విద్యార్థులకు పరిశోధనాత్మక విద్యాబోధన అందించే విధంగా అధ్యాపకులు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్క జగన్నాథరావు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్, కామర్స్, ఎడ్యుకేషన్, సైన్సు, టెక్నాలజీ, ఇంజినీరింగ్ కళాశాలల ప్రిన్సిపల్స్, డీన్లు, విభాగాధిపతులతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీలోని అన్ని విభాగాల అధ్యాపకులు పరిశోధన పత్రాల సమర్పణ, ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ కొలాబిరేషన్‌పై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. ప్రస్తుత సమాజంలోని అంశాలకు అన్వయించుకునేలా విద్యాబోధన ఉండాలన్నారు. అప్పుడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. అన్ని విభాగాల వారు ప్రొఫెషనల్‌గా 'స్టూడెంట్ చాప్టర్'ను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. దాని ద్వారా ఆయా పాఠ్యాంశాలపై జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నవీన అంశాలు తెలుస్తాయన్నారు. ముఖ్యంగా పరిశోధనా పరమైన ప్రాజెక్టులపై అధ్యాపకులు దృష్టి సారించాలన్నారు. ఆయా విభాగాలకు సంబంధించిన కేంద్ర, రాష్ట్ర మంత్రిత్వ శాఖలతో ప్రత్యక్షంగా సమన్వయం చేసుకుంటూ ప్రాజెక్టుల పరంగా వారితో అనుసంధానం కావాలని సూచించారు. ఆర్ట్స్, సైన్సు, ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన అధ్యాపకులు పరిశ్రమలతో మంచి సంబంధాలు కలిగి ఉండాలన్నారు. భాషా విభాగాలకు కొన్ని ప్రత్యేక సూచనలు చేశారు. ఫారెన్ లాంగ్వేజ్ డిప్లొమా కోర్సుకు సంబంధించి ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఆయా విభాగాల వారీగా చర్చించిన అంశాలను పది రోజుల్లోగా నివేదిక తయారు చేసి పురోగతిని తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య గంగారావు, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్‌ల ప్రత్యేకాధికారులు, ప్రిన్సిపల్స్, విభాగాధిపతులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఉపకులపతి ఆచార్య జగన్నాథరావు

Date : 30/01/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI, RAJANAGARAM ) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net

## 'నన్నయ'లో సెంటర్ ఫర్ వేదిక్ స్టడీస్‌ను ప్రారంభించాలి

### సీఎం ముఖ్య సలహాదారు అజేయ కల్లం సూచన

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: సాంస్కృతిక రాజధానిగా పేరుగాంచిన రాజమహేంద్రవరంలో సెంటర్ ఫర్ వేదిక్ స్టడీస్‌ను ప్రారంభించాలని సీఎం ముఖ్య సలహాదారు అజేయ కల్లం సూచించినట్లు నన్నయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం వీసీ అమరావతిలో సీఎం ముఖ్య సలహాదారును మర్యాదపూర్వకంగా కలిసి తనను వీసీగా నియమించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. విద్య, పరిశోధన, వర్సిటీ అభివృద్ధికి సంబంధించిన కార్యాచరణ ఆయనకు వివరించారు. అనంతరం అజేయ కల్లం మాట్లాడుతూ వేదాలు, సంస్కృతి, సంస్కరణలకు కేంద్రమైన రాజమహేంద్రవరంలో సెంటర్ ఫర్ వేదిక్ స్టడీస్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నన్నయ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఉభయగోదావరి జిల్లాల్లోని ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్యావేత్తల సహకారం తీసుకుని వర్సిటీని అభివృద్ధి చేయాలని సూచించారు.

గణపతి సార్ సారథ్యంలో రాష్ట్రస్థాయి ఫ్యాకల్టీచే
గ్రామ / వార్డు సచివాలయ ఉద్యోగాలు (ALL)
3 వ బ్యాచ్ రేపే ప్రారంభం | హాస్టల్ కలదు
గణపతి
Opp. JNTU, కాకినాడ
95058 66099
95427 15559

TET+DSC-SGT.SA (Maths, Bio., Phy.Sci. Telugu, Social)
SGT బ్యాచ్ ప్రారంభం : 3-2-2020
బాసర ఇన్‌స్టిట్యూట్
కాకినాడ
9030150123
9030140123

Date : 02/02/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 03

ఈనాడు
epaper.eenadu.net

## నదిని తల్లితో పోల్చితే.. మన బాధ్యత తీరదు

### డాక్టర్ రాజేంద్రసింగ్

రాజమహేంద్రవరం నగరం, న్యూస్‌టుడే: దేశంలోని జీవనదులను తల్లితో పూజించి, గౌరవిస్తే మన బాధ్యత తీరినట్లు కాదని.. వాటిని పరిరక్షించుకోవడమే నిజమైన కర్తవ్యమని మెగసెసే అవార్డు గ్రహీత డాక్టర్ రాజేంద్రసింగ్ తెలిపారు. 'రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ' ఆధ్వర్యంలో నదుల పరిరక్షణ.. అంశంపై గురువారం సాయంత్రం రాజమహేంద్రవరంలోని సరస్వతీఘాట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాలు నదుల పరిరక్షణకు పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తున్నాయని, అవి నదుల పరీవాహక ప్రాంతాల అభివృద్ధికి వినియోగిస్తున్నారన్నారు. నదుల్లోని నీటిని కాలుషితం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. దానిలో ప్రజల భాగస్వామ్యం ముఖ్యమన్నారు. నదులను పరిరక్షించుకోవాలని, లేదంటే భావితరాలకు నదులంటే ఏంటో తెలియని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. గోదావరి నదిని పరిశీలించేందుకు తాము 'అవిరాల్ నిర్మల్ గోదావరి సాక్షరతా-2020' యాత్రను చేపట్టామన్నారు. నన్నయ విశ్వవిద్యాలయ ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కొట్టి శ్రీరమేష్ మాట్లాడుతూ నదుల పరిరక్షణకు డాక్టర్ రాజేంద్రసింగ్ చెక్‌డ్యాంల ఏర్పాటుతో పలు నదులకు పూర్వ వైభవం తెచ్చారన్నారు. గోదావరి నది తీవ్రంగా కలుషితం అవుతోందని తమ అధ్యయనాల్లో వెల్లడైందన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ రివర్ సిటీ అధ్యక్షుడు సుంకర నాగేంద్ర కిషోర్, రంకిరెడ్డి గోపాలకృష్ణ, వి.భాస్కర్‌రామ్, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

Date : 21/02/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 16

ఈనాడు
epaper.eenadu.net

## నన్నయలో ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు చర్యలు



మాట్లాడుతున్న
వీసీ ఆచార్య జగన్నాథరావు

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఇండోర్ స్టేడియం, వ్యాయామశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలోని నాలుగు కళాశాలల విద్యార్థులతో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీలో విద్యార్థులకే మొదటి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. అధిక సంఖ్యలో విద్యార్థినులు వర్సిటీలో ఉండడం హర్షణీయమన్నారు. వర్సిటీలో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని, విద్యార్థులు చదువుపై దృష్టిసారించాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం వర్సిటీ ప్రాంగణంలో వైఫై సదుపాయాన్ని కల్పిస్తామన్నారు. డిజిటల్ లైబ్రరీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య గంగారావు, ప్రిన్సిపల్స్ కె.రమణేశ్వరి, ఆచార్య కె.శ్రీరమేష్, వి.పెర్సిస్, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

EENADU THE ee WAY CLASSIFIEDS
CLASSIFIEDS

Date : 04/02/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net

## క్రీడలతో ఒత్తిడి దూరం

### నన్నయ రిజిస్ట్రార్ ఆచార్య గంగారావు


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న రిజిస్ట్రార్ ఆచార్య గంగారావు

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: క్రీడలతో ఒత్తిడి దూరమై మానసికోల్లాసం కలుగుతుందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య గంగారావు పేర్కొన్నారు. వర్సిటీ ప్రాంగణంలో సోమవారం జోన్-ఏ క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకుని, అనంతరం బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ పట్టు సాధించాలని సూచించారు. దేశంలో క్రికెట్‌కు విపరీతమైన ఆదరణ ఉందని, ప్రతిభ చూపితే అంతర్జాతీయ స్థాయికి వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. నన్నయ వర్సిటీ క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఈ పోటీల్లో 16 జట్లు పాల్గొనగా మొదటి రోజు మూడు మ్యాచ్‌లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ ఆచార్య కె.శ్రీరమేష్, కార్యదర్శి ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

### విజేతలు వీరే..

రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలకు నన్నయ వర్సిటీ జట్లకు జరిగిన మ్యాచ్‌లో ఆర్ట్స్ కళాశాల జట్టు విజయం సాధించింది. రెండో మ్యాచ్‌లో ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల(రాజమహేంద్రవరం), ఐడియల్ కళాశాల(కాకినాడ) జట్లు తలపడగా ఐడియల్ కళాశాల జట్టు విజయకేతనం ఎగురవేసింది. అనపర్తి జీబీఆర్ కళాశాల, రాజమహేంద్రవరంలోని రాజీవ్‌గాంధీ డిగ్రీ కళాశాల జట్ల మధ్య మూడో మ్యాచ్ జరగగా జీబీఆర్ అనపర్తి జట్టు గెలుపొందింది.

Date : 04/02/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI, RAJANAGARAM ) PageNo : 01

# 'నన్నయ'లో ఘనంగా సైన్స్‌డే

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డేను సోమవారం ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య తుపాకుల అశోక్ హాజరయ్యారు. సైన్స్ ప్రదర్శనలను తిలకించారు. సర్ సివి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఫ్యూచర్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇనోవేషన్ - ఇంపెక్ట్స్ ఆన్ ఎడ్యుకేషన్, స్కిల్స్ అండ్ వర్క్' అనే అంశంపై దేశ వ్యాప్తంగా సైన్స్ దినోత్సవం జరుగుతున్నాయని తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాల అభివద్ధి సమాజ హితంగా ఉండాలన్నారు. భవిష్యత్‌లో మరిన్ని ఆవిష్కరణలు సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో రావాలని ఆకాంక్షించారు. సష్టిలో మానవ దేహం అత్యంత విలువైనదన్నారు. అన్ని ఆలోచనలు, ఆవిష్కరణలకు ఇది కేంద్ర బిందువని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని మంచి ఆరోగ్యంతో వినూత్న ఆవిష్కరణలతో దేశాభివద్ధికి పాటుపడాలని



మాట్లాడుతున్న రిజిస్ట్రార్ అశోక్

విద్యార్థులకు సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు, సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రమణేశ్వరి, డీన్ అకడమిక్ అఫైర్స్, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ ఆచార్య వై.శ్రీనివాసరావు, డీన్ ఆచార్య పి.సురేష్‌వర్మ, ఇంజినీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.పెర్సిస్, డీన్ ఎగ్జమినేషన్స్ డాక్టర్ ఎ.మట్టారెడ్డి, డైరెక్టర్ ఐక్యూఏసి డాక్టర్ కెవి.స్వామి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఎన్.ఉదయ్‌భాస్కర్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.కెజియారాణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి Tue, 02 March 2021
epaper.prajasakti.com/c/58799597

# సమాజహితంగా శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధి

## 'నన్నయ' రిజిస్ట్రార్ అశోక్.. నేషనల్ సైన్స్ డే

దివాన్‌చెరువు, మార్చి 1: శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధి సమాజహితంగా ఉండాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో మరిన్ని ఆవిష్కరణలు రావాలని ఆకాంక్షించారు. వర్శిటీలోని సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ డేను సోమవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ కె.రమణేశ్వరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రిజిస్ట్రార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. తొలుత సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులు చేసిన సైన్స్ ప్రయోగాలను తిలకించారు. అనంతరం మాట్లాడుతూ సృష్టిలో మానవదేహం అత్యంత విలువైనదని అన్ని ఆలోచనలు, ఆవిష్కరణలకు ఇది కేంద్ర బిందువని చెప్పారు. మంచి అలవాట్లతో దీనిని కాపాడుకోవాలన్నారు. సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.పెర్సిస్, వివిధ విభాగాల డీన్లు వై.శ్రీనివాసరావు, పి.సురేష్‌వర్మ, ఎ.మట్టారెడ్డి, ఎన్.ఉదయభాస్కర్, ఐక్యూ ఏసీ డైరెక్టర్ కె.వి.స్వామి పాల్గొన్నారు.

**డైట్ కళాశాలలో..**

౦ంద్రవరం రూరల్, మార్చి 1: రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరులోని జిల్లా సంస్థలో ప్రిన్సిపాల్ ఏఎం జయశ్రీ ఆధ్వర్యంలో జాతీయ సైన్సు దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న నన్నయ వర్శిటీ రిజిస్ట్రార్ అశోక్

జరిగింది. ఈ సందర్భంగా ఉదయం కళాశాలలో జరిగిన అసెంబ్లీలో సీవీ రామన్ చిత్రపటానికి ఆమె పూలమాలు వేసి నివాళులర్పించారు. రామన్ ఎఫెక్టు గురించి విద్యార్థులకు వివరించారు. శాస్త్రీయ దృక్పథం, వైఖరి అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు బోధనా అభ్యాసన ప్రదర్శన, మూఢ నమ్మకాలపై లఘునాటికలు ప్రదర్శించారు. కార్యక్రమంలో అధ్యాపకుడు డి.రాములు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 02 March 2021
https://epaper.andhrajyothy.com/c/58800603

# 'నన్నయ'లో సైన్స్ దినోత్సవం

రాజానగరం: సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీలో సోమవారం నేషనల్ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. సర్ సీవీ రామన్ చిత్ర పటానికి ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ టి.అశోక్ పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం సైన్స్ డే ప్రాధాన్యతను వివరిస్తూ 'ఫ్యూచర్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ ఇన్నోవేషన్, ఇంపాక్ట్స్ ఆన్ ఎడ్యుకేషన్ స్కిల్ అండ్ వర్క్' అనే అంశం పై దేశవ్యాప్తంగా సైన్స్ దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధి సమాజ హితంగా ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఆవిష్కరణలు సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో రావాలనే ఆకాంక్షను వెలిబుచ్చారు. సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన క్విజ్, పీపీటీ/డాక్యుమెంటరీ, పోస్టర్ ప్రజెంటేషన్, వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రమణేశ్వరి, డీన్ డాక్టర్ వై.శ్రీనివాసరావు పాల్గొన్నారు. స్థానిక గాయత్రీ, దివ్య విద్యా సంస్థల్లోనూ సైన్స్ డే వేడుకలు జరిగాయి.

**డీఎడ్ కళాశాలలో ..**

**రంపచోడవరం:** స్థానిక ప్రభుత్వం డీఎడ్ కళాశాలలో సోమవారం జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ద్విభాష్యం శ్రీనివాస్ జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

సైన్స్ కార్యదర్శి ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ శిక్షణ పొందుతున్న విద్యార్థులు వివిధ రకాల సైన్సు నమూనా ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జ్ఞానం ప్రతి వ్యక్తిలోనూ ఉంటుందన్నారు. విజ్ఞానాన్ని పరిశోధనల ద్వారా పొందుతామని తెలిపారు.

సాక్షి Tue, 02 March 2021
https://epaper.sakshi.com/c/58799654

# నన్నయలో జాతీయ జానపద విజ్ఞాన సదస్సు నేడు

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని తెలుగు శాఖ ఆధ్వర్యంలో సోమ, మంగళవారాల్లో జాతీయ జానపద విజ్ఞాన సదస్సు నిర్వహించనున్నట్లు సదస్సు కన్వీనర్ టి.సత్యనారాయణ తెలిపారు. 'జానపద విజ్ఞానం- ప్రపంచీకరణ ప్రభావం' అనే అంశంపై దక్షిణ భారతీయ జానపద విజ్ఞాన పరిషత్తు, తెలుగు జానపద విజ్ఞాన పరిషత్తు సంయుక్త సహకారంతో సదస్సు నిర్వహిస్తున్నామని ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. దీనికి ముఖ్యఅతిథిగా ప్రముఖ ప్రజా గాయకుడు వంగపండు ప్రసాదరావు, నన్నయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరుకానున్నారని చెప్పారు. తెలుగు భాషాభిమానులు, పరిశోధక విద్యార్థులు, జానపద సాహిత్య అభిమానులు తప్పక హాజరై సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు కోకన్వీనర్లుగా తలారి వాసు, కేవీఎన్‌డీ ప్రసాద్, లక్ష్మీనరసమ్మ, రాజశేఖర్ వ్యవహరించనున్నారని వివరించారు.

Date : 02/03/2020 EditionName : ANDHRA PRADESH ( EAST GODAVARI ) PageNo : 12

# జియాలజీలో అవకాశాలను అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం


విద్యార్థులతో మాట్లాడుతున్న విసి

జియాలజీలో ఎక్కువ ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకొనే విధంగా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని నన్నయ యూనివర్సిటీ విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. జియాలజీలో అపార అనుభవం కలిగిన మొక్కా జగన్నాథరావు నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతిగా విధులు నిర్వహిస్తూ ఆచార్యునిగా జియాలజీ విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. శుక్రవారం యూనివర్సిటీ అందింపుచ్చుకొనేందుకు అవసరమైన మార్గాలను సూచించారు. జియాలజీపై పట్టు సాధించడం వల్ల కలిగే ప్రయోజనాలను తద్వార లబించి అవకాశాలను క్షుణంగా వివరించారు. భూవనరులు, జియలాజికల్ టైమ్ స్కేల్, జియాలజీ అప్లికేషన్ తదితర అంశాలను బోధించారు. ఇన్విరార్న్‌మెంట్ జియాలజిస్ట్, మైనింగ్ జియాలజిస్ట్, పెట్రోలియం జియాలజిస్ట్ మధ్య వ్యత్యాసాలను తెలిపారు. విద్యార్థులంతా ప్రతి రోజూ పాఠ్యాంశాల్లో నుంచి కొత్త విషయాలను అధ్యయనం చేయాలన్నారు. పాఠ్యాంశాల బోధన అనంతరం విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. సరైన సమాధానాలు చెప్పిన వారికి పుస్తకాలున బహూకరించారు. ఈ కార్యక్రమంలో జియాలజీ విభాగాధిపతి డాక్టర్ కె.నూకరత్నం, ఆచార్య

Sat, 06 February 2021
epaper.prajasakti.com/c/58252730

epaper.eenadu.net

# 'నన్నయ'లో యాప్ ఉపయోగకరం: వీసీ

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం), న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో 'దిశ' యాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను బుధవారం డీజీపీ గౌతం సవాంగ్, ఉపకులపతి ఆచార్య ఎం.జగన్నాథరావుతో కలిసి పరిశీలించారు. విశ్వవిద్యాలయంలోని సభా మందిరాన్ని వారు పరిశీలించారు. వివరాలు తెలుసుకుని అవసరమైన సూచనలిచ్చారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో 'దిశ' పోలీస్‌స్టేషన్ ప్రారంభించిన తర్వాత నన్నయ విశ్వవిద్యాలయంలోని కన్వెన్షన్ సెంటర్లో జరిగే సమావేశానికి సీఎం హాజరవుతారని చెప్పారు. దిశ పోలీస్‌స్టేషన్ల విధివిధానాలతో కూడిన పుస్తకాన్ని ఆయన ఆవిష్కరిస్తారన్నారు. వీసీ ఆచార్య జగన్నాథరావు మాట్లాడుతూ 70 శాతానికి పైగా మహిళలు ఉన్నతవిద్యను అభ్యసిస్తున్న నన్నయ విశ్వవిద్యాలయంలో 'దిశ' యాప్‌ను ప్రారంభించడం ఎంతో ఉపయోగకరమన్నారు. సీఎం విశ్వవిద్యాలయానికి రావడం ఆనందంగా ఉందన్నారు. వారి వెంట డీఐజీ ఏఎస్ ఖాన్, రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా ఎస్పీ షిమోషీ బాజ్‌పాయ్, అదనపు ఎస్పీలు లతామాధురి, మురళీకృష్ణ, రమణకుమార్, డీఎస్పీలు ఏటీవీ రవికుమార్, శ్రీనివాసరెడ్డి, సీఐ ఎం.వి.సుభాష్ తదితరులు ఉన్నారు.

Date : 06/02/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI, RAJANAGARAM ) PageNo : 01

epaper.eenadu.net



# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

## నన్నయ వీసీ ఆచార్య జగన్నాథరావు

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా అధ్యాపకులు కృషి చేయాలని, నూతన విద్యా విధానాలను ఆవిష్కరిస్తూ విద్యార్థులను ప్రోత్సహించాలని నన్నయ విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఇంజినీరింగ్ విభాగంలోని బి.టెక్, ఎంసీఏ విద్యార్థులతో మాట్లాడి పాఠ్యాంశాలు, బోధనా విధానాలను గురించి అడిగి తెలుసుకున్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో కెమిస్ట్రీ, బోటనీ విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్, సైన్స్ అధ్యాపకులతో ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ఉన్న ఆయా కోర్సులకు సంబంధించిన ప్రధాన అంశాలను ప్రదర్శించాలన్నారు. విభాగాల వారీగా సాధించిన విజయాలు, జాతీయ, అంతర్జాతీయ సెమినార్లకు సంబంధించిన వివరాలను చిత్ర రూపంలో ప్రదర్శించాలని చెప్పారు. అధ్యాపకులు విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించే విధంగా నూతన విద్యా విధానాలను అవలంబించాలన్నారు. ప్రిన్సిపల్లు వి.పెర్సిస్, కె.రమణేశ్వరి, అధ్యాపకులు బి.జగన్ మోహన్ రెడ్డి, కె.దీప్తి, పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎకె -జ్ అదికారుల దాడులు

Date : 05/02/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI, RAJANAGARAM ) PageNo : 01

# భూగర్భశాస్త్రంలో ఉపాధి అవకాశాలు ఎక్కువ

## 'నన్నయ' వీసీ జగన్నాథరావు

దివాన్‌చెరువు, ఫిబ్రవరి 5: భూగర్భశాస్త్రంలో ఎక్కువ ఉద్యోగ ఉపాధి అవకాశాలున్నాయని వాటిని అందిపుచ్చుకునే విధంగా విజ్ఞానాన్ని పెంపొందించుకో వాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు చెప్పారు. విశ్వవిద్యాలయంలోని యూనివర్సిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని భూగర్భ శాస్త్ర విభాగాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడారు. ఈ శాస్త్రంపై పట్టు సాధించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. విద్యార్థులంతా ప్రతీరోజూ తమ పాఠ్యాంశాలలో నుంచి కొత్త విషయాలను అధ్యయనం చేయాలన్నారు. పాఠ్యాంశాలు బోధన అనంతరం విద్యార్థులను ప్రశ్నించి సరైన సమాధానాలిచ్చిన విద్యార్థులకు పుస్త కాలను బహూకరించారు. కార్యక్రమంలో హెచ్‌వోడీ కె.నూకరత్నం, అధ్యాపకు లు ఆచార్య వై.శ్రీనివాసరావు, కేవీ స్వామి, కె.సామ్యూల్‌పీటర్ పాల్గొన్నారు.

Sat, 06 February 2021
https://epaper.andhrajyothy.com/

epaper.eenadu.net

# అవకాశాలను అందిపుచ్చుకోవాలి

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం), న్యూస్‌టుడే: జియాలజీలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని నన్నయ ఉపకులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు సూచించారు. ఆయన జియాలజి ఆచార్యుడు కావడంతో అందులో ఉండే అవకాశాలను వివరించారు. దానికి సంబంధించిన అంశాలను బోధించారు. ఆచార్య వై.శ్రీనివాసరావు, డా.కె.వి.స్వామి, డా.కె.శామ్యూల్ పీటర్ తదితరులు పాల్గొన్నారు.

Date : 06/02/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

## జియాలజీలో పుష్కలంగా ఉద్యోగావకాశాలు

రాజానగరం: జియాలజీ విద్యార్థులకు ఉద్యోగావకాశాలకు ఎటువంటి కొదవ ఉండదని, వాటిని అందిపుచ్చుకునే విధంగా నైపుణ్యం పెంచుకోవాలని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు సూచించారు. క్యాంపస్‌లోని సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో జియాలజీ విభాగానికి చెందిన విద్యార్థులు, అధ్యాపకులతో శుక్రవారం సమావేశమైన ఆయన జియాలజీ అధ్యాపకునిగా తనకున్న అనుభవాన్ని వారితో పంచుకున్నారు. భూవనరులు, జియాలజీ టైమ్ స్కేల్, జియాలజీ అప్లికేషన్స్ తదితర అంశాలపై బోధించారు. ఎన్విరాన్మెంట్, మైనింగ్, పెట్రోలియం జియాలజిస్టుల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరించారు. ప్రతి రోజు ఒక కొత్త విషయాన్ని తెలుసుకోవాలనే తపన ఉంటే సబ్జెక్టుపై పట్టు సులువు అవుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఓడీ డాక్టర్ కె.నూకరత్నం, డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ కె.వి.స్వామి, డాక్టర్ కె.శామ్యూల్‌పీటర్ పాల్గొన్నారు.

సాక్షి Sat, 06 February 2021
https://epaper.sakshi.c

## నేషనల్ సైన్స్ దినోత్సవం పోటీలు

దివాన్‌చెరువు, ఫిబ్రవరి 17: జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో వివిధ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఉపకులపతి మొక్కా జగన్నాథరావు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఫ్యూచర్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నొవేషన్ ఇంపేక్ట్స్ ఆన్ ఎడ్యుకేషన్ స్కిల్స్ అండ్ వర్క్ అనే అంశంపై వివిధ పోటీలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుపాకుల అశోక్, ప్రిన్సిపాల్ కె.రమణేశ్వరి, లీగల్ అధికారి నందెపు నాగేంద్రరావు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 18 February 202
https://epaper.andhr

## పరిశోధనలకు అవకాశాలు

రాజానగరం: మెటీరియల్ సైన్స్‌లో పరిశోధనలకు మంచి అవకాశాలున్నాయని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో డిపార్టుమెంట్ ఆఫ్ హుమానిటీస్ ఆధ్వర్యంలో 'మేథో సంపత్తి హక్కులు, సూచనలతో మెటీరియల్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్' అనే అంశంపై బుధవారం వెబినార్ నిర్వహించారు. భునేశ్వర్‌కు చెందిన సీఎస్ఐఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ, సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ కేజే శంకరన్ మాట్లాడారు. విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు.

సాక్షి Thu, 18 February 2021
https://epaper.sakshi.com

## మెటీరియల్ సైన్స్‌లో పరిశోధనలకు అవకాశాలు అపారం: నన్నయ వీసీ

దివాన్‌చెరువు, ఫిబ్రవరి 17: మెటీరియల్ సైన్స్‌లో పరిశోధనలకు అవకాశాలు అపారమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లోని హ్యూమానిటీస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం జాతీయ వెబినార్ నిర్వహించారు. మేథో సంపత్తి హక్కులు సూచనలతో మెటీరియల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ అనే అంశంపై ఈ వెబినార్ జరిగింది. ఈ వెబినార్‌కు అధ్యక్షులుగా ప్రిన్సిపాల్ వి.పెర్సిస్ కన్వీనర్‌గా జి.కీర్తి మారిటా వ్యవహరించారు. వీసీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మెటీరియల్ సైన్స్ మెడికల్, ఇండస్ట్రీ, స్పేస్, సిరామిక్స్ వంటి అన్ని రంగాల్లోను కీలకపాత్ర పోషిస్తోందన్నారు. ఈ వెబినార్‌లో భువనేశ్వర్‌లోని సి.ఎస్.ఐ.ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె.జె.శంకరన్, డాక్టర్ తోగాపూర్ పవన్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ టి.అశోక్, ప్రిన్సిపాల్ వి.పెర్సిస్. కోర్సు కో ఆర్డినేటర్ ఎం.బాలకృష్ణ, కో కన్వీనర్ డి.రాంబాబు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 18 February 2021
https://epaper.andhrajyothy.com/c/58521696

ఈనాడు
epaper.eenadu.net

# 'నన్నయ'లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం), న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, ఇంజినీరింగ్ కార్యశాల భవన నిర్మాణాలకు ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు బుధవారం శంకుస్థాపన చేశారు. విశ్వవిద్యాలయంలో ఆయా భవన నిర్మాణాలకు సంబంధించిన శిలాఫలకాలను వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీలోని హెల్త్ సెంటర్ ఎదురుగా స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ భవనాన్ని రూ.3.6 కోట్ల అంచనా వ్యయంతో, ఇంజినీరింగ్ కళాశాల వెనక కార్యశాల భవనాన్ని రూ.2.45 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్నామన్నారు. విద్యార్థినుల వసతి గృహంలో నీటి సమస్య పరిష్కరించాలనే ఉద్దేశంతో రూ.10 లక్షల అంచనా వ్యయంతో సంపు నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేసి అప్పగించాలని ఇంజనీర్లకు సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, ఇంజినీర్ కె.నూకరత్నం తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న వీసీ తదితరులు

35360 ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్) 1800

Date : 20/02/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI, RAJANAGARAM ) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net

# యువత కొత్త ఆవిష్కరణలపై దృష్టి సారించాలి

## ✪ నన్నయ విశ్వవిద్యాలయం వీసీ జగన్నాథరావు

తిమ్మాపురం(సర్పవరం జంక్షన్), న్యూస్‌టుడే: యువత కొత్త ఆవిష్కరణలపై దృష్టి సారించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి మొక్క జగన్నాథరావు పేర్కొన్నారు. కాకినాడ గ్రామీణం తిమ్మాపురం గ్రామంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ కాకినాడ పీజీ క్యాంపస్‌లో బుధవారం కంప్యూటర్ సైన్స్ డిపార్టుమెంట్ విభాగాధిపతి బీవీఏ స్వామి ఆధ్వర్యంలో ఆవిష్కార్ 2కె20 టెక్నికల్ ఫెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్యాంపస్ ప్రత్యేకాధికారిణి ప్రొఫెసర్ ప్రశాంతిశ్రీ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా వీసీ జగన్నాథరావు, వైకాపా నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ జగన్నాథరావు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, సాంకేతికాభివృద్ధిలో యువత నూతన అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ప్రొఫెసర్ ప్రశాంతిశ్రీ మాట్లాడుతూ ఇలాంటి ఫెస్టలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో దాగియున్న ప్రతిభను వెలికి తీయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు డా.అశోక్, విజయశ్రీ, నానిబాబు, శ్రీరామరాజు, కోకన్వీనర్ నదీమ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

✪ రాష్ట్రంలోనే అత్యుత్తమ ప్రమాణాలు గల విశ్వవిద్యాలయంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని ఉప కులపతి మొక్క జగన్నాథరావు తెలిపారు. కాకినాడ గ్రామీణం తిమ్మాపురంలోని అక్కా పీజీ క్యాంపస్‌లో బుధవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలు గల విద్య, కొత్త కోర్సులు, వసతులు తదితర అంశాలపై దృష్టి సారిస్తున్నామన్నారు.



ఆవిష్కార్ 2కె20 గెజిట్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు, వైకాపా నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి తదితరులు

Date : 20/02/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI, KAKINADA GRAMEENAM ) PageNo : 01

# విద్యాదాత నాయకర్

- పేదలకు ఉన్నత విద్యను అందించిన దాత
- ఎంఎస్ఎన్ ఛార్టీస్‌తో విద్యాభివృద్ధికి కృషి
- కేజీ నుంచి పీజీ వరకూ విద్యాబోధన

ప్రజాశక్తి - కాకినాడ

ఎంతో మంది పేదలకు విద్యానందించిన మహాదాత మల్లాడి సత్య లింగ నాయకర్. ఎంఎస్ఎన్ ఛారిటీస్ పేరుతో ఎన్నో విద్యాసంస్థలు స్థాపించి లక్షలాది మంది పేదలకు విద్యనందించారు. పేదలందరికీ విద్యను అందించాలనే ఆశయంతో 1915లో అద్దెభవనంలో సత్రాన్ని ప్రారంభించారు. విద్యతో పాటు ఉచిత వసతి, ఉచిత ఆహారం అందించారు. 1916లో 40 ఎకరాల స్థలాన్ని సేకరించి ఎంఎస్ఎన్ ఛార్టీస్ సంస్థలను ఏర్పాటు చేశారు. ఈ బాధ్యతలను ధర్మ కర్తలకు అప్పగించారు. ప్రస్తుతం ఇదే స్థలంలోని భవనాల్లో విద్యాసంస్థలు నడుస్తున్నాయి.

**కెజి నుంచి పీజీ వరకూ...**


ప్రస్తుతం వైద్య విద్య, ఇంజినీరింగ్, న్యాయ శాస్త్ర, పోస్ట్ గ్రాడ్యుయేషన్, గ్రాడ్యుయేషన్, పాలిటెక్నిక్, ఐటిఐ, హై స్కూల్, ఎలిమెంటరీ స్కూల్, వేద పాఠశాలలను నిర్వహిస్తున్నారు. 4వ తారీఖు అక్టోబరు నెల,1919లో పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. 1946లో ఉన్నత పాఠశాల స్థాపన, 1946లో ఆంధ్రా పాలిటెక్నిక్ కోసం మూడు భవనాల నిర్మాణం, 1954లో వేద పాఠశాల స్థాపన, 1969లో జూనియర్ కళాశాల ప్రారంభం

1971లో డిగ్రీ కళాశాల స్థాపిన

1986లో కాకినాడ - పిఠాపురం రోడ్డులో అచ్చంపేట జంక్షన్ వద్ద ఎయు పోస్టు గ్రాడ్యుయేషన్ సెంటర్ ఏర్పాటు కోసం 40 ఎకరాల భూమి దానం. అనంతరం మల్లాడి సత్య లింగ నాయకర్ ఆంధ్రా విశ్వ విద్యాలయ పోస్ట్ గ్రాడ్యుయేషన్ సెంటర్‌గా నామకరణం.

**విదేశాల్లో విద్యకు ప్రోత్సాహం**

స్వదేశంలో పేదలకు విద్యాదానం చేయడమే కాకుండా ఎంఎస్ఎన్ ఛారిటీస ద్వారా విదేశాల్లో విద్యను అభ్యసించే పులువురు విద్యార్థులకు ఎంఎస్ఎన్ ఛార్టీస్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నారు. ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు ఈ సంస్థ సాయంతోనే విదేశాల్లో విద్యను అభ్యసించారు. ఆయన రూపొందించిన హెట్రజాన్ డ్రగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తింపు పొందింది. ఫైలేరియా బాధితులకు ఈ డ్రగ్‌ను ఇస్తున్నారు. ఛారిటీస్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకూ లక్షా 20వేల మంది వరకూ విద్యను ఉచితంగా పొందారు. వీరిలో కేజీ నుంచి పీజీ స్థాయి వరకూ విద్యను అభ్యసించిన వారున్నారు.





విద్యార్థుల జానపద నృత్యం

## సాంస్కృతిక నీరాజనం

స్థానిక జగన్నాధపురం ఎంఎస్ఎన్ చారిటీస్ వ్యవస్థాపకులు మహాదాత మల్లాడి సత్యలింగం నాయకర్ 106వ వర్ధంతి ప్రారంభోత్సవంలో కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్.ఎస్.ఎన్ చారిటీస విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులు మహాదాతకు సంస్కృతిక నీరాజనం కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



## నేడు 106వ వర్ధంతి సభ

మల్లాడి సత్యలింగం నాయకర్ 106వ వర్ధంతిని ఈ నెల 25న నిర్వహిస్తామని ఎంఎస్ఎన్ ఛారిటీస్ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణాధికారి డి.సాయిబాబు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 24న విద్యార్థులకు సిబ్బందికి వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ నెల 25వ తేదీ ఉదయం 8 గంటలకు జగన్నాథపురం వీధుల్లో సత్యలింగం నాయకర్ రథంతో ఊరేగింపు ఉంటుందన్నారు. 11 గంటలకు సంస్మరణ సభను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ డి.భ్రమరాంబ, ఉప కమిషనర్ ఎం.విజయరాజు, సహాయక కమిషనర్ కెఎస్‌విడి.ప్రసాద్, ఛైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త మల్లాడి శివరామనాయకర్, ధర్మకర్తల మండలి సభ్యులు పొన్నమండ విజయకుమార్, షుప్పాల నరసింహారావు, నలమాటి సత్యదేవి, మానే చంద్రకళ, సోమాదుల సునీత, ధోని గంగారత్నం, కామతవరపు సత్యదుర్గాదేవి తదితరులు పాల్గొంటారని తెలిపారు. పూర్వవిద్యార్థులందరూ ఈ కార్యక్రమాలకు హాజరు కావాలని ఆయన కోరారు.

ప్రజాశక్తి
Thu, 25 February 2021
epaper.prajasakti.com/c/58684104

## నన్నయలో 3న పాజిటివ్ సైకాలజీపై వర్క్‌షాప్

- ఉపకులపతి జగన్నాథరావు

దివాన్‌చెరువు, ఫిబ్రవరి 24: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మార్చి 3వ తేదీన పాజిటివ్ సైకాలజీపై జాతీయవర్క్‌షాప్ ఏర్పాటుచేసినట్లు ఉపకులపతి మొక్కా జగన్నాథరావు తెలిపారు. ఈ వర్క్‌షాపును అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విశ్వవిద్యాలయంలో బుధవారం ఈ వర్క్‌షాప్‌కు సంబంధించిన బ్రోచర్‌ను వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నన్నయ మనస్తత్వశాస్త్ర విభాగం, స్పృహ సైకాలజీ అలుమ్ని అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పవర్ ఆఫ్ పాజిటివ్ సైకాలజీ అనే అంశంపై ఈ జాతీయవర్క్‌షాప్‌ను విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నామన్నారు. దీనికి మనస్తత్వశాస్త్రం విభాగ సహాయఆచార్యులు ఎస్.వి.వి.ఎస్.నారాయణ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టేకి, కోక న్వీనర్లు పి.రాజశేఖర్, సి.వి.ఎస్.మణిరమణ, స్పృహ అలుమ్ని అసోసి యేషన్ అధ్యక్షుడు ఎస్.నాగేంద్రకిషోర్, లీగల్ అధికారి ఎన్.నాగేంద్రరావు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
Thu, 25 February 2021
https://epaper.andhrajyothy.c

## 4న యాంటీ ర్యాగింగ్‌పై ఓరియంటేషన్

దివాన్‌చెరువు, ఫిబ్రవరి 27: ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో మార్చి4 వతేదీన ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ఆన్ యాంటీ ర్యాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు విద్యార్థి ఎఫైర్స్ డీన్ ఎన్.ఉదయభాస్కర్ శనివారం తెలి పారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఎం.జగన్నాథరావు ముఖ్యఅతిథిగాహాజరవుతారని చెప్పారు. పోలీసు, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికార్లు విచ్చేసి విద్యార్థులకు అవగాహ న కల్పిస్తారన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 28 February 202
https://epaper.andhr

## 4న యాంటీ ర్యాగింగ్‌పై ఓరియంటేషన్ ప్రోగ్రామ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మార్చి 4న 'ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ఆన్ యాంటీ ర్యాగింగ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ డాక్టర్ ఎన్.ఉదయభాస్కర్ తెలిపారు. శనివారం దీనికి సంబంధించిన వివరాలను ఆయన తెలిపారు. మార్చి 4న యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో యాంటీ ర్యాగింగ్‌పై ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ముఖ్య అతిథిగా హాజరై ఉపన్యసిస్తారని అన్నారు. విశ్వవిద్యాలయం క్యాంపస్‌లోని అన్ని కళాశాలల విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని

ప్రజాశక్తి Sun, 28 February 2021
epaper.prajasakti.com/c/

ఈనాడు
epaper.eenadu.net




వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులతో వర్సిటీ అధికారులు

## 'నన్నయ' విశ్వవిద్యాలయంలో..

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: మహిళలు విజ్ఞాన శాస్త్ర రంగంలో రాణించి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య గంగారావు పేర్కొన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఆచార్య వై.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రిజిస్ట్రార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 'సైన్సులో మహిళల పాత్ర' అంశంపై ఈ ఏడాది సైన్సు దినోత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళలను విజ్ఞాన శాస్త్రంలో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. విజ్ఞానశాస్త్రంలో ఉన్నత శిఖరాలు అధిరోహించిన మహిళా శాస్త్రవేత్తల స్ఫూర్తిని అందిపుచ్చుకుని విద్యార్థినులు ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. వర్సిటీ సైన్సు అండ్ టెక్నాలజీ కళాశాల అధ్యాపకులు రిజిస్ట్రార్‌ను సత్కరించి జ్ఞాపిక అందించారు. సైన్సు దినోత్సవం సందర్భంగా పీపీటీ, డాక్యుమెంటేషన్, క్విజ్, ఎలోకేషన్, స్కిట్లు తదితర పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు రిజిస్ట్రార్ చేతులమీదుగా బహుమతులు, ధ్రువపత్రాలు అందించారు.

Date : 29/02/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI, RAJANAGARAM ) PageNo : 01

# 'నన్నయ'లో నేషనల్ సైన్స్ డే

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా వివిధ పోటీలను నిర్వహిస్తున్నారని విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను వీసీ ఆవిష్కరించారు. 'ఫ్యూచర్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇనోవేషన్, ఇంపాక్ట్స్ ఆన్ ఎడ్యుకేషన్, స్కిల్స్ అండ్ వర్క్' అనే అంశంపై వివిధ పోటీలను సైన్స్ కళాశాలలోని ఆయా విభాగాల వారు నిర్వహిస్తున్నారని చెప్పారు. క్విజ్ బోటనీ అండ్ ఫిజిక్స్ విభాగాలు, పిపిటి/డాక్యుమెంటరీ మ్యాథమ్యాటిక్స్, పోస్టర్ ప్రెజెంటేషన్ లైఫ్ సైన్సెస్, ఎలోక్యూషన్ కెమిస్ట్రీ, వ్యాస రచన జియోలజీ విభాగాల వారు నిర్వహిస్తారని తెలిపారు. వీటిలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు నేషనల్ సైన్స్ డే సెలబ్రేషన్స్‌లో బహుమతులను అందిస్తామని తెలిపారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ క్యాంపస్ కళాశాలల విద్యార్థులంతా ఈ పోటీల్లో పాల్గొనవచ్చునని పేర్కొన్నారు. ఈ పోటీలకు కన్వీనర్‌గా డాక్టర్ కె.రమణేశ్వరి, ఆర్గనైజర్స్‌గా డాక్టర్ బి.జగన్మోహనరెడ్డి, డాక్టర్ పి.విజయనిర్మల, డాక్టర్ కె.నూకరత్నం, డాక్టర్ ఎల్.ముత్యాలనాయుడు, వై.సుష్మ ప్రియ, డాక్టర్ కె.రేవతి వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, లీగల్ ఆఫీసర్ నందెపు నాగేంద్రరావు, పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న విసి జగన్నాథరావు

Thu, 18 February 2021
epaper.prajasakti.com/c/58524043

# మెటీరియల్ సైన్స్‌తో అవకాశాలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

మెటీరియల్ సైన్స్‌లో పరిశోధనలకు అపారంగా అవకాశాలు ఉన్నాయని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ విసి మొక్కా జగన్నాథరావు అన్నారు. బుధవారం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, డిపార్టమెంట్ ఆఫ్ హ్యూమానిటీస్ ఆధ్వర్యంలో నేషనల్ వెబినార్ నిర్వహించారు. మేధో సంపత్తి హక్కులు, సూచనలతో 'మెటీరియల్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్' అనే అంశంపై నిర్వహించిన ఈ వెబినార్‌కు అధ్యక్షునిగా ప్రిన్సిపల్ డాక్టర్ వి.పెర్సిస్, కన్వీనర్‌గా డాక్టర్ జి.కీర్తిమారిటా వ్యవహరించారు. ఈ నేషనల్ వెబినార్‌లో ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొనే విధంగా యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రత్యేక ఏర్పాట్లతో ప్రత్యక్ష ప్రసారం చేశారు. వెబినార్‌లో ముఖ్యఅతిథిగా హాజరైన విసి జగన్నాథరావు మాట్లాడుతూ మెటీరియల్ సైన్స్‌లో పరిశోధనలకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని, వాటిని భావి పరిశోధకులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. మెటీరియల్ సైన్స్ మెడికల్, ఇండస్ట్రీ, స్పేస్, సిరామిక్స్ వంటి అన్ని రంగాల్లోను కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. కొత్త మెటీరియల్స్‌ను సృష్టించడంలో అన్ని విభాగాలూ పురోగతి సాధించాలన్నారు. మెటీరియల్స్‌ను సృష్టించడంతో పాటు వాటికి సంబంధించిన పేటెంట్ రైట్స్ పొందాలని చెప్పారు. మేధో సంపత్తి హక్కులను సాధించుకోవడం ద్వారా భారతదేశ ఖ్యాతి పెరుగుతుందని చెప్పారు. ప్రపంచ దేశాల్లోని అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చితే భారతదేశం మేధో సంపత్తి హక్కులను సాధించుకోవడంలో వెనుకబడి ఉందని తెలిపారు. అనేక పరిశోధనలు, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన ఆవిష్కరణలతో పాటు వాటి హక్కులను పొందుకోవాలని సూచించారు. కతిమంగా వజ్రాలను తయారు చేసి వాటి నుంచి ఎలక్ట్రానిక్ వస్తువులను ప్లాస్మా ఆధారంగా ఎలా పని చేస్తాయనే అంశాన్ని భువనేశ్వర్‌కు చెందిన సీనియర్ సైంటిస్టు డాక్టర్ కెజె.శంకరన్ వివరించారు. పేటెంట్స్, కాపీరైట్స్ ఆవిష్కరణలపై హక్కులను పొందడం ద్వారా దేశాభివృద్ధి వంటి అంశాలపై డాక్టర్ తోగాపూర్ పవన్ కుమార్ ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపల్ డాక్టర్ వి.పెర్సిస్, కోర్సు కో ఆర్డినేటర్ ఎం.బాలకృష్ణ, కో కన్వీనర్ డి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



వెబినార్‌లో పాల్గొన్న విద్యార్థులు

Thu, 18 February 2021
epaper.prajasakti.com/c/58524005

# అధ్యాపకురాలు రాజ్యలక్ష్మికి అరుదైన గౌరవం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఫిజిక్స్ విభాగ అధ్యాపకురాలు డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మికి అరుదైన గౌరవం దక్కడం పట్ల ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ఆమెను సన్మానించారు. ఇఎస్ఎన్ పబ్లికేషన్స్ వారు ప్రచురించిన కోవిడ్-19 అండ్ ఇట్స్ ఇంపాక్ట్ అనే పుస్తకానికి లీడ్ ఎడిటర్గా డాక్టర్ రాజ్యలక్ష్మి 34 చాప్టర్లు ఉన్నట్లు చెప్పారు. దీనిలో 25వ చాప్టర్‌కు రాజ్యలక్ష్మి ఎడిటర్గా ఫిజికల్ అండ్ స్టాటస్టిక్స్‌లో 10 ఆర్టికల్స్‌ను రాశారని తెలిపారు. ఈ పుస్తకానికి సంబంధించి డాక్టర్ రాజ్యలక్ష్మికి ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డులు, అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్ 2021, బెస్ట్ ఎడిటర్ అవార్డులు దక్కాయన్నారు. ఈసందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపల్ డాక్టర్ రమణేశ్వరి, ఫిజిక్స్ విభాగ అధ్యాపకులు ఆమెకు అభినందనలు

ప్రజాశక్తి Wed, 10 February 2021
epaper.prajasakti.com/c/58343427

# నేడు, రేపు పీజీ ప్రవేశాలకు స్పాట్ కౌన్సెలింగ్

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ పీజీ కోర్సు ల్లో ప్రవేశాలకు గాను బుధ, గురువారాల్లో స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్‌లతోపాటు అనుబంధ కళాశాలలో మిగిలి ఉన్న సీట్లలో ప్రవేశాలకు ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమకు ఆసక్తి ఉన్న కళాశాలకు, క్యాంపస్‌కు వెళ్లి నేరుగా చేరవచ్చన్నారు. 'నన్నయ' సెట్ రాసిన వారితో పాటు రాయని వారు కూడా ఫీజులు చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు.

సాక్షి తూర్పుగోదావరి Wed, 10 February 2021
https://epaper.sakshi.com/c/58340057

# నేటి నుంచి సైన్స్ లెక్చర్ వర్క్‌షాప్

'నన్నయ' ఉపకులపతి జగన్నాథరావు



వర్క్‌షాప్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న జగన్నాథరావు

దివాన్‌చెరువు, ఫిబ్రవరి 9: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నేషనల్ సైన్స్ అకాడమీస్ లెక్చర్ వర్క్‌షాప్‌ను బుధవారంనుంచి నిర్వహిస్తున్నట్లు ఉపకులపతి మొక్కా జగన్నాథరావు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను విశ్వవిద్యాలయంలో వీసీ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవక్రియ-భావనలు, నియంత్రణ, అనువర్తనాలు అనే అంశంపై 10, 11 తేదీల్లో ఈ వర్క్‌షాప్ జరుగుతుందన్నారు. యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లైఫ్ అండ్ హెల్త్ సైన్సెస్ నిర్వహించే ఈ వర్క్‌షాప్‌నకు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ఆచార్యులు కె.మురళీధర్ కన్వీనర్‌గా స్కూల్ ఆఫ్ లైఫ్ అండ్ హెల్త్ సైన్సెస్ విభాగాధిపతి పి.విజయనిర్మల కన్వీనర్‌గా వ్యవహరిస్తారన్నారు. సైన్స్ విద్యార్థులంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్ కె.రమణేశ్వరి, విభాగాధ్యాపకులు పి.విజయనిర్మల, కళ్యాణి, పద్మావతి, కమలాకరరావు, సతీష్‌కుమార్, చంద్రమౌళి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Wed, 10 February 2021
https://epaper.andhrajyothy.c

# నేడు, రేపు స్పాట్ కౌన్సెలింగ్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఉభయ గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో పీజీ ప్రవేశాలకు బుధ, గురువారాల్లో స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో మగళవారం దీనికి సంబంధించిన వివరాలను విసి వెల్లడించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్‌లతో పాటు అనుబంధ కళాశాలల్లోని ఖాళీ పీజీ సీట్ల భర్తీ కోసం స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు ఏ క్యాంపస్‌లో, ఏ కళాశాలలో సీటు కావాలో నేరుగా అక్కడికే వెళ్ళి ప్రవేశాలను పొందాలని తెలిపారు. నన్నయ సెట్ రాసిన విద్యార్థులు, రాయని విద్యార్థులు కూడా నియమించిన ఫీజులను చెల్లించి ఖాళీ సీట్లలో ప్రవేశాలను పొందవచ్చునని చెప్పారు. 12,13 తేదీల్లో మేనేనజ్‌మెంట్, సెల్ఫ్ ఫైనాన్స్ సీట్లలో ప్రవేశాలను పొందవచ్చునన్నారు. విశ్వవిద్యాలయ క్యాంపస్‌లలో కొన్ని విభాగాల్లో పరిమిత సీట్లలో ప్రవేశాలకు అవకాశం ఉందని అర్హత, ఆసక్తి గల విద్యార్థులు దీన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు.

epaper.prajasakti.com

ప్రజాశక్తి Wed, 10 February 2021
epaper.prajasakti.com/c/58343488

## ఫ్యాకల్టీ అసోసియేట్స్‌గా ఇద్దరి నియామకం

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరీక్షల విభాగంలో ఫ్యాకల్టీ అసోసియేట్స్‌గా ఇద్దరు సహాయకులను నిమించారు. యూజీ పరీక్ష విభాగానికి డాక్టర్ ఆర్. జానకిరావు, ఎగ్జామినేషన్ కాన్ఫిడెన్షియల్ సెక్షన్‌కు డాక్టర్ ఎ.లావణ్యకుమారిని నియమించారు. వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు శనివారం వారికి నియామక పత్రాలు అందజేశారు.

సాక్షి Sun, 14 March 2021
https://epaper.sakshi

## ఫ్యాకల్టీ అసోసియేట్ల నియామకం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరీక్ష విభాగంలో ఫ్యాకల్టీ అసోసియేట్లుగా విధులు నిర్వహించేందుకు విశ్వవిద్యాలయ క్యాంపస్‌కు చెందిన ఇద్దరు సహాయాచార్యులకు ఫ్యాకల్టీ అసోసియేట్లుగా నియమించారు. దీనికి సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు వారికి ఆర్.జానకిరావును నియమించామని అన్నారు. ఎగ్జామినేషన్ కన్ఫిడెన్షియల్ సెక్షన్‌కు ఫ్యాకల్టీ అసోసియేట్‌గా ఎకనా మిక్స్ విభాగ సహాయాచార్యులు డాక్టర్ ఎ.లావణ్యకుమారిని నియమించామని చెప్పారు. నియామక పత్రాలను వారికి అందజేసి సమర్థవంతంగా విధులు నిర్వహించి విశ్వవిద్యాలయ అభివద్ధిలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎస్.లింగారెడ్డి, విభాగ అధ్యాపకులు, సిబ్బంది

ప్రజాశక్తి Sun, 14 March 2021
epaper.prajasakti.com/c/59079165

'నన్నయ' పరీక్షా విభాగంలో

## ఇద్దరు ఫ్యాకల్టీ అసోసియేట్లు

దివాన్‌చెరువు, మార్చి 13: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరీక్షావిభాగంలో ఫ్యాకల్టీ అసోసియేట్లుగా క్యాంపస్‌కు చెందిన ఇద్దరు సహాయాచార్యులను నియమించినట్టు వీసీ మొక్కా జగన్నాథరావు శనివారం తెలిపారు. సోషల్‌వర్క్ విభాగ సహాయాచార్యులు ఆర్.జానకీరావును యూజీ పరీక్షా విభాగానికి, అర్థశాస్త్రం సహాయాచార్యులు ఎ.లావణ్యకుమారిని పరీక్షావిభాగం కాన్ఫిడెన్షియల్ విభాగానికి ఫ్యాకల్టీ అసోసియేట్లుగా నియమించామన్నారు. నియామక పత్రాలను వారికి అందజేసి సమర్థవంతంగా విధులు నిర్వహించి వర్శిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వీసీ కోరారు. కార్యక్రమంలో నన్నయ రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, పరీక్షల కంట్రోలర్ ఎస్.లింగారెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 14 March 2021
https://epaper.andhrajyothy.com/c

ఈనాడు
epaper.eenadu.net

## సమాజహితమైన సేవలందించాలి

**రాజానగరం:** నన్నయ విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో వాలంటీర్లు సమాజహితమైన సేవలందించాలని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు సూచించారు. వర్సిటీలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ సలహా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్‌ఎస్‌ఎస్ అధికారి కె.రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్లు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వాలంటీర్లకు లబ్ధి చేకూరేలా ప్రభుత్వం కొత్త విధానాలను త్వరలో అమలుచేయనుందన్నారు. సమన్వయకర్త బి.కెజియారాణి పాల్గొన్నారు.

Date : 18/03/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 05

## సమాజహితమైన సేవలందించాలి: నన్నయ వీసీ

దివాన్‌చెరువు, మార్చి 17: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో సమాజహితమైన సేవలందించాలని ఉపకులపతి మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ బి.కెజియారాణి ఈ ఏడాదికాలంలో నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. 2021-22కు సంబంధించిన ఎజెండాను, కార్యాచరణ ప్రణాళికను తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన వీసీ మాట్లాడుతూ కొవిడ్ కాలంలో ఉభయగోదావరి జిల్లాల్లో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు విశేష సేవలందించారన్నారు. రాష్ట్రంలోనే ఎక్కువ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లు ఉన్న నన్నయ విశ్వవిద్యాలయానికి ప్రత్యేక ప్రాధాన్యమివ్వాలని సూచించారు. తర్వాత రాష్ట్ర ఎన్‌ఎస్‌ఎస్ అధికారి కె.రమేష్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంచి కార్యక్రమాలు చేపడుతున్నాయని, వాటిని ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. రాష్ట్ర, జాతీయస్థాయి ఎన్‌ఎస్‌ఎస్‌లో నన్నయ విశ్వవిద్యాలయానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్స్ ఎస్.టేకి, కె.రమణేశ్వరి, వి.పెర్సిస్, కె.సుబ్బారావు, ఫైనాన్స్ అధికారి సత్యనారాయణ, ఫిలాంత్రపిస్ట్ అద్దంకి రాజా, క్లస్టర్ అధికారి జె.సురేష్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 18 March 2021
https://epaper.andhraj

# డేటా ఎనలిటిక్స్‌కు అధిక ప్రాధాన్యత

**ప్రజాశక్తి-రాజమహేంద్రవరం**

డేటా ఎనలిటిక్స్ అండ్ క్లౌడ్ కంప్యూటింగ్‌పై అధ్యయనాలు జరుగుతున్నాయని, భవిష్యత్‌లో దీనికి అధిక ప్రాధన్యత ఉంటుందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కంప్యూటర్ విభాగాచార్యులు పి.సురేష్ వర్మ అన్నారు. ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "వినిమయ" లెక్చర్ క్లబ్ లో ఆచార్య పి.సురేష్ వర్మ మూడో ఉపన్యాసాన్ని అందజేసారు. విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఈ లెక్చర్‌లో వీసీ ఆచార్య జగన్నాథరావు, ప్రిన్సిపల్స్, డీన్స్, అధ్యాపకులు హాజరైయ్యారు. ఈ సమావేశంలో ఆచార్య పి.సురేష్ వర్మ మాట్లాడుతూ "డేటా ఎనలిటిక్స్ అండ్ క్లౌడ్ కంప్యూటింగ్ ఫర్ ఆల్" అనే అంశంపై ఉపన్యసించారు. ఆధునిక యుగంలో సమాచార వ్యవస్థ అత్యంత కీలక పాత్రను పోషిస్తుందని, సాంకేతిక పరిజ్ఞానంతో సులవైన సమాచారాన్ని అందుకుంటున్నామన్నారు. డేటా ఎనలిటిక్స్ సంప్రదాయ పద్ధతుల నుంచి ఆధునిక సాంకేతిక పద్ధతుల రూపాంతరం చెందిన తరువాత ఎంతో సులభతరమైందని పరిశోధన అంశాలకు ఇది


ఉపన్యసిస్తున్న ఆచార్య పి.సురేష్ వర్మ

ఉపయోగపడుతుందని తెలిపారు. డేటా విజ్యువలైజేషన్, డేటా చార్ట్ తదితర అంశాలను తెలియజేసారు. క్లౌడ్ కంప్యూటింగ్ ద్వారా ఎక్కువ ప్రయోజనాలను తక్కువ సొమ్ముతోనే పొందవచ్చునన్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అప్లికేషన్‌ను ఉపయోగించి మిని రోబోను తయారు చేసి వివిధ అప్లికేషన్స్‌ను ఏ విధంగా నియంత్రించవచ్చునో ప్రయోగాత్మకంగా వివరించారు. వీసీ మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ ఇలాంటి లెక్చర్ క్లబ్బుల ద్వారా ఆయా విభాగాల్లో నిష్ణాతులైన ఆచార్యుల విజ్ఞానం అందరికీ అందుతుందని తెలియజేసారు. దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయంలో అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# 'సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టులపై పట్టు సాధించాలి'

**ప్రజాశక్తి-రాజమహేంద్రవరం**

సాఫ్ట్ వేర్ ప్రాజెక్టులపై ఇంజనీరింగ్ విద్యార్థులు పట్టు సాధించాలని కెపిఎంజి సాఫ్ట్ వేర్ కన్సల్టెంట్ వై.వి.సునీల్ సుబ్రహ్మణ్యం అన్నారు. విశ్వవిద్యాలయం ఎస్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో "అప్లికేషన్స్ ఆఫ్ ఇండస్ట్రీ ప్రాక్టీసెస్ ఇన్ సాఫ్ట్‌వేర్ డెవలప్మెంట్ లైఫ్ సైకిల్-గెయినింగ్ టువర్డ్స్ డిజిటల్ కాంపిటీటివ్ అడ్వాంటేజ్" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. కన్వీనర్, ఎస్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.కెజియారాణి మాట్లాడుతూ ఆదికవి నన్నయ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ప్రోత్సాహంతో బ్లడ్ డోనార్ హబ్, కోవిడ్ సేవలు, వెబినార్లు, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నామని తెలిపారు. రిసోర్స్ పర్సన్ గా హాజరైన కెపిఎంజి కన్సల్టెంట్ వై.వి.సునీల్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కోవిడ్ కారణంగా డిజిటల్ యుగం ఆవశ్యకత మరింత పెరిగిందన్నారు. విద్య, విజ్ఞానం, వినోదం తదితర అంశాల్లో సాంకేతికత ప్రభావం ఏ విధంగా ఉందో వివరించారు. డిజిటల్ యుగంలో రాణించాలంటే


సమావేశంలో మాట్లాడుతున్న వై.సునీల్

స్వయంగా సాధించిన ప్రాజెక్టులు మంచి ఫలితాలను, ఆనందాన్ని ఇస్తాయని చెప్పారు. ఇంటర్వ్యూల్లో ఎలాంటి మెలుకువలు పాటించాలో తెలిపారు. అజైల్ మెథడాలజీ గుర్చి వివరించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.పెర్సిస్, విభాగాధిపతి డాక్టర్

Sat, 13 March 2021
epaper.prajasakti.com/c/59060846

# సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టులపై పట్టు సాధించండి

**రాజానగరం:** ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టులపై సరైన పట్టుసాధించాలని కేపీఎంజీ సాఫ్ట్‌వేర్ కన్సల్టెంట్ వైవీ సునీల్‌సుబ్రహ్మణ్యం సూచించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో 'అప్లికేషన్స్ అండ్ ఇండస్ట్రీ ప్రాక్టీసెస్ ఇన్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ లైఫ్ సైకిల్ - గెయినింగ్ టూవర్డ్స్ డిజిటల్ కాంపిటేటివ్ అడ్వాంటేజ్' అనే అంశంపై శుక్రవారం నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. కోవిడ్ కారణంగా డిజిటల్ ఆవశ్యకత మరింత పెరిగిందన్నారు. విద్య, విజ్ఞానం, వినోదం, తదితర అంశాల్లో సాంకేతిక ప్రభావం ఏవిధంగా ఉందో తెలిపారు. సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టులపై పట్టుసాధించాలన్నారు. కాపీ పేస్టడ్ ప్రాజెక్టుల కంటే స్వయంగా రూపొందించిన ప్రాజెక్టులు ఆనందాన్ని, ఆత్మ తృప్తిని ఇస్తాయన్నారు. ఈ సందర్భంగా ప్రాంగణ ఎంపికల్లో ఇంటర్వ్యూలను ఎలా ఎదుర్కోవాలో వివరించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.కెజియారాణి కన్వీనర్‌గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.పెర్సిస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాక్షి తూర్పుగోదావరి
Sat, 13 March 2021
https://epaper.sakshi.com/c/59060930

# డేటా ఎనలిటిక్స్‌కు అధిక ప్రాధాన్యం

దివాన్‌చెరువు, మార్చి12: డేటా ఎనలిటిక్స్ అండ్ క్లౌడ్ కంప్యూటింగ్‌పై అధ్యయనాలు జరుగుతున్నాయని, భవిష్యత్‌లో దీనికి అధిక ప్రాధాన్యం ఉంటుందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కంప్యూటర్ విభాగాచార్యులు పి.సురేష్‌వర్మ అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం వినిమయ లెక్చర్ క్లబ్‌లో శుక్రవారం డేటా ఎనలిటిక్స్ అండ్ క్లౌడ్ కంప్యూటింగ్ ఫర్ ఆల్ అనే అంశంపై సురేష్‌వర్మ మాట్లాడారు. ఆధునిక యుగంలో సమాచార వ్యవస్థ అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. వీసీ మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ ఇటువంటి లెక్చర్‌క్లబ్‌ల ద్వారా ఆయా విభాగాల్లో నిష్ణాతులైన ఆచార్యుల విజ్ఞానం అందరికీ అందుతుందని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆంధ్రజ్యోతి
Sat, 13 March 2021
https://epaper.andhrajyothy.com/c/59058490

## ఉన్నత స్థానాల్లో స్థిరపడాలి

### 'నన్నయ' ఉపకులపతి జగన్నాథరావు

దివాన్‌చెరువు, మార్చి 8: మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధించి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి మొక్కా జగన్నాథరావు ఆకాంక్షించారు. అన్నారు. మహిళా విభాగం సమన్వయకర్త కె.నూకరత్నం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. మరో అతిథి అడిషినల్ ఎస్పీ కె.లతామాధురి మాట్లాడుతూ అమ్మాయిలకు చదువు చాలా అవసరమని చెప్పారు. అధ్యాపకులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు. క్యాంపస్‌లోని కళాశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు యోగాసనాలు ప్రదర్శించారు. అడ్వకేట్ వి.ఉమామహేశ్వరి, డి.పద్మజ, వీఎస్‌కే కళాశాల ప్రిన్సిపాల్ ఏవీ రమణ, ప్రిన్సిపాల్ వి.పెర్సిస్, యూజీసీ సమన్వయకర్త పి.విజయనిర్మల, ఈసీ సభ్యురాలు కె.సునీత తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 09 March 2021
https://epaper.andhrajyothy.com/

THE HANS INDIA



Students performing yoga during International Women's Day celebrations at Adikavi Nannaya University in Rajamahendravaram

## Need to increase literacy among women stressed

HANS NEWS SERVICE
RAJAMAHENDRAVARAM

NANNAYA University vice-chancellor Prof Mokka Jagannadha Rao said that women are marching ahead on all fronts on par with men and proving their talent. Women participation is needed in all walks of life. Participating in International Women's Day celebrations held at the campus here on Monday, he underlined the need to increase literacy ratio for their overall development. Women should also put their endeavour to get success in all their efforts. Competing with men, the women are capturing various jobs and discharging their duties successfully.




Nannaya University vice-chancellor Prof Mokka Jagannadha Rao speaking at International Women's Day celebrations in Rajamahendravaram on Monday

Moreover, the women should also know about laws framed for them. Additional superintendent of police K Latha Madhuri asked the women to know about the laws framed for them. The women are proving their mettle in security services including police and defence. Advocate Uma Maheswari, Dr Padmaja, registrar Dr Ashok, Ramaneswari, KV Ramana and others were present.

## పరిశుభ్రమైన సమాజం అవసరం : విసి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

పరిశుభ్రమైన సమాజ నిర్మాణానికి సమష్టిగా పాటు పడదామని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛత యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మాసివ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో బుధవారం నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ బి.కెజియారాణి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు. స్వచ్ఛత యాక్షన్ ప్లాన్ అంటే కేవలం పరిసరాల్లో చెత్తను తొలగించడం మాత్రమే కాదని బహిరంగ ప్రదేశాల్లో ఎవరూ చెత్త, వ్యర్థపదార్థాలను వేయకుండా అవగాహన కల్పించాలని కోరారు. వ్యర్థాలను కేటాయించిన స్థలాల్లో వేయడం అలవాటు చేస్తే సమాజం పరిశుభ్రంగా ఉంటుందని స్వచ్ఛ కార్యక్రమాలతో విద్యార్థులు వ్యర్థాలను తొలగించాల్సిన అవసరం ఉండదని తెలిపారు. కాలుష్య రహిత సమాజాన్ని భవిష్యత్తు తరాలకు అందించేందుకు సమష్టిగా కృషి చేయాలని చెప్పారు. రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ చాగంటి రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు సేవాధక్పథం అలవడుతుందని అన్నారు. స్టేషన్‌ను శుభ్రపరచేందుకు వచ్చిన విశ్వవిద్యాలయ ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లను అధికారులను అభినందించారు. ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో అతిథులను సన్మానించి అభినందనలు తెలిపారు. తరువాత విశ్వవిద్యాలయ ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లతో పాటు ఎస్‌కెవిటి, ఎస్‌కె.ఉమెన్స్, ఆదిత్య కళాశాలలకు చెందిన విద్యార్థులు, ప్రోగ్రామ్ అధికారులు యూనిట్లు వారీగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైలు పట్టాలు, ప్లాట్ ఫారమ్ తదితర ప్రాంతాల్లోని వ్యర్థాలను తొలగించి స్వచ్ఛత యాక్షన్ ప్లాన్ కార్యక్రమాన్ని విజవంతం చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే సిఐ రమేష్ బాబు, వైద్యశాఖ సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న విసి జగన్నాథరావు

ప్రజాశక్తి Thu, 11 March 2021
epaper.prajasakti.com/c/59017363

# జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాలి




యాంటీ ర్యాగింగ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపకులపతి జగన్నాథరావు

దివాన్‌చెరువు, మార్చి 4: సీనియర్ విద్యార్థులు జూనియర్లకు విద్యా, పరిశోధన వంటి అన్ని అంశాల్లో మార్గదర్శకంగా ఉండాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు సూచించారు. కెరియర్ గైడెన్స్ ఇస్తూ సోదరుల్లాగ సహకరించాలన్నారు. వర్శిటీలో గురువారం యాంటీ

### నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి జగన్నాథరావు

ర్యాగింగ్, మద్యపానం, మాదకద్రవ్య దుర్వినియోగంపై స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ ఎస్.ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి వీసీ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. జీరో పర్సంట్ ర్యాగింగ్‌తో నన్నయ విశ్వవిద్యాలయం గుర్తింపు పొందిందన్నారు. ఈ ప్రత్యేకతను భవిష్యత్‌లోను కాపాడే విధంగా విద్యార్థులు మంచి వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. అడిషనల్ ఎస్పీ కె.లతామాధురి మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టంలో కఠినమైన శిక్షలు ఉన్నాయన్నారు. వాటిని గుర్తించి స్నేహభావంతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ యాంటీ ర్యాగింగ్ పోస్టర్‌ను అతిథులు ఆవిష్కరించారు. ర్యాగింగ్, మద్యపానం, మాదకద్రవ్యాలు ఉపయోగించడం వల్ల కలిగే దుష్పరిమాణాలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటకం అందరినీ ఆకర్షించింది. కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఎస్.లక్ష్మీకాంత్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.సోమసుందరరావు, నన్నయ రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్.టేకి, కె.రమణేశ్వరి, వి.పెర్సిస్, ఈసీ సభ్యుడు బి.జగన్మోహనరెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 05 March 2021
https://epaper.andhrajyothy.com/c/58875927

ఈనాడు epaper.eenadu.net

# జానపద విజ్ఞానాన్ని పరిరక్షించాలి

### నన్నయ ఉపకులపతి ఆచార్య జగన్నాథరావు



సదస్సు ముగింపులో భాగంగా జానపద విజ్ఞానంపై పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ ఆచార్య జగన్నాథరావు తదితరులు

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: సాంకేతికతను ఉపయోగించి జానపద విజ్ఞానాన్ని పరిరక్షించి భావితరాలకు అందించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలో 'జానపద విజ్ఞానం- ప్రపంచీకరణ ప్రభావం' అనే అంశంపై తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ సదస్సు మంగళవారం ముగిసింది. దీనికి వీసీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జానపద గేయాలు, కళలకు మన బాల్యం చక్కని ఉదాహరణగా ఉందన్నారు. గోదావరి జానపద మ్యూజియం ఏర్పాటుకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తరఫున పూర్తి సహకారం అందిస్తామన్నారు. వైకాపా నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ జానపద విజ్ఞానం పరిరక్షించుకునేందుకు కృషి చేసిన నేదునూరి గంగాధరం సేవలు ప్రశంసనీయమన్నారు. సదస్సు కన్వీనర్ టి.సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయ సదస్సు విజయవంతానికి సహకరించిన వీసీ, రిజిస్ట్రార్, ప్రిన్సిపల్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆచార్య కృష్ణారెడ్డి, ఆచార్య జయదేవ్, ఎస్.సుధారాణి, బొలుసు వెంకట్రావు పాల్గొన్నారు.

Date : 04/03/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 12

# భారతీయ సంస్కృతీ, సంప్రదాయాల్లో పాజిటివ్ సైకాలజీ భాగం: 'నన్నయ' వీసీ



వర్క్‌షాప్‌లో ప్రసంగిస్తున్న ఉప కులపతి జగన్నాథరావు

దివాన్‌చెరువు, మార్చి 3: భారతీయ సంస్కృతీ, సంప్రదాయాల్లో పాజిటివ్ సైకాలజీ భాగమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి మొక్కా జగన్నాథరావు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలోని మనస్తత్వశాస్త్ర విభాగం, స్పృహ సైకాలజీ అలుమ్ని అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం 'పవర్ ఆఫ్ పాజిటివ్ సైకాలజీ' అంశంపై జాతీయ వర్క్‌షాప్ నిర్వహించారు. మనస్తత్వ శాస్త్ర విభాగ సహాయ ఆచార్యుడు ఎన్వీఎస్ నారాయణ కన్వీనర్‌గా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా హాజరైన వీసీ మాట్లాడుతూ ఒత్తిళ్లతో కూడిన నేటి ఆధునిక సమాజానికి పాజిటివ్ సైకాలజీ అవసరం ఎంతో వుందన్నారు. సృష్టిలో తల్లి తొలి సైకాలజిస్టు అని అభివర్ణించారు. పాజిటివ్ సైకాలజీ పై మరిన్ని పరిశోధనలు జరగాలన్నారు. రిసోర్సుపర్సన్‌గా పాల్గొన్న కోయంబత్తూరులోని పీఎస్‌జీ కళాశాల మనస్తత్వ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రూపసెల్వరాజ్ వివిధ విషయాలను వివరించారు. ముగింపు సమావేశానికి రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ హాజరై వర్క్‌షాప్‌లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టేకి, సహ కన్వీనర్లు పి.రాజశేఖర్, పీవీఎస్ మణిరమణ, పీహెచ్ఎన్‌కే భవానీ, స్పృహ అలుమ్ని అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.నాగేంద్రకిషోర్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 04 March 2021
https://epaper.andhrajyothy.com/c/58846686

# జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాలి

## నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి జగన్నాథరావు



యాంటీ ర్యాగింగ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపకులపతి జగన్నాథరావు

దివాన్‌చెరువు, మార్చి 4: సీనియర్ విద్యార్థులు జూనియర్లకు విద్యా, పరిశోధన వంటి అన్ని అంశాల్లో మార్గదర్శకంగా ఉండాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు సూచించారు. కెరియర్ గైడెన్స్ ఇస్తూ సోదరుల్లాగ సహకరించాలన్నారు. వర్సిటీలో గురువారం యాంటీ ర్యాగింగ్, మద్యపానం, మాదకద్రవ్య దుర్వినియోగంపై స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ ఎస్.ఉదయబాస్కర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి వీసీ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. జీరో పర్సంట్ ర్యాగింగ్‌తో నన్నయ విశ్వవిద్యాలయం గుర్తింపు పొందిందన్నారు. ఈ ప్రత్యేకతను భవిష్యత్‌లోను కాపాడే విధంగా విద్యార్థులు మంచి వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. అడిషనల్ ఎస్పీ కె.లతామాధురి మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టంలో కఠినమైన శిక్షలు ఉన్నాయన్నారు. వాటిని గుర్తించి స్నేహబావంతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ యాంటీ ర్యాగింగ్ పోస్టర్‌ను అతిథులు ఆవిష్కరించారు. ర్యాగింగ్, మద్యపానం, మాదకద్రవ్యాలు ఉపయోగించడం వల్ల కలిగే దుష్పరిమాణాలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటకం అందరినీ ఆకర్షించింది. కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెంట్ ఎస్.లక్ష్మీకాంత్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.సోమసుందరరావు, నన్నయ రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్.టేకి, కె.రమణేశ్వరి, వి.పెర్సిస్, ఈసీ సభ్యుడు బి.జగన్మోహనరెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 05 March 2021
https://epaper.andhrajyothy.com/c/58875927

# విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

**రాజానగరం, ప్రభన్యూస్ :** తల్లిదండ్రుల ఆశయాలనువిద్యార్థులు నెరవేర్చాలని ఆదికవి నన్నయవిశ్వవిద్యాలయ ఉపకులపతి జగన్నాథరావు అన్నారు.గురువారం విశ్వవిద్యాలయంలో యాంటీ ర్యాగింగ్, మద్యపానం మరియు మాదకద్రవ్య దుర్వినియోగం పై అవగాహాన కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ డా.ఎస్.ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, అడిషనల్ ఎస్పీ కె.లతామాధురి ఐ.పి.ఎస్, మెడికల్ సూపర్నటెండెంట్ డాక్టర్ జి.సోమసుందరరావు, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపర్నటెండెంట్ ఎస్.లక్ష్మీకాంత్, రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ లు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరంలో విశ్వవిద్యాలయంలోని వివిధ కోర్సులలో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలను తెలియజేసారు. సినియర్ విద్యార్థులు జూనియర్లకు విద్యా, పరిశోధన వంటి అన్ని అంశాలలో మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. కెరియర్ గైడెన్స్ ఇస్తూ సహోదరుల్లాగా సహకరించాలని అన్నారు. తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను నేరవేర్చి కన్నవారికి, కన్నభూమికి మంచి పేరును తీసుకురావాలని చెప్పారు.



రాజమహేంద్రవరం అడిషనల్ ఎస్పీ కె.లతామాధురి మాట్లాడుతూ ర్యాంగింగ్ కు పాల్పడితే చట్టంలో కఠినమైన శిక్షలు ఉన్నాయని వాటిని గుర్తించి స్నేహభావంతో మెలగాలని అన్నారు. ర్యాగింగ్ సంబంధిత ఫిర్యాదుల కొరకు 9490760794 నెంబర్ ను సంప్రదించాలని తెలియజేసారు. అనంతరం ర్యాగింగ్, మద్యపానం మరియు మాదకద్రవ్య ఉపయోగించడవం వలన కలిగే దుష్పరిణాలమాలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటకం అందరిని ఆకర్షించింది. యూనివర్సిటీ యాంటీ ర్యాగింగ్ పోస్టర్ ను అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్.లక్ష్మీకాంత్, డాక్టర్ జి.సోమసుందరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Fri, 05 March 2021
https://epaper.prabhanews.com/c/58861554

# నేషనల్ థాయ్ బాక్సింగ్‌లో తులసికి స్వర్ణం

- సత్కరించిన 'నన్నయ' వీసీ జగన్నాథరావు

రాజానగరం: నన్నయ యూనివర్సిటీ, పొలిటికల్ సైన్స్ ఫైనలియర్ విద్యార్థిని ఎం.తులసి థాయ్ బాక్సింగ్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించింది. హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన నేషనల్ థాయ్ బాక్సింగ్ పోటీల 50 కిలోల కేటగిరీలో ఆమె సత్తా చాటి, స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుందని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని తులసిని మంగళవారం దుశ్శాలువాతో సత్కరించి, అభినందించారు.

**అంతర్జాతీయ పోటీల్లో స్వర్ణమే లక్ష్యం**

అంతర్జాతీయ పోటీల్లో భారతదేశం తరపున పాల్గొని స్వర్ణ పతకం సాధించడమే తన లక్ష్యమని తులసి పేర్కొంది. ఆమె స్వగ్రామం పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మండలంలోని బంగారుగూడెం. తండ్రి వ్యవసాయందారుడు కాగా, తల్లి గృహిణి. రాజమహేంద్రవరంలోని ఎస్కేవీటీ ఉమెన్స్ కళాశాలలో డిగ్రీ ఫస్టియర్ చదువుతున్నపుడు బాలికలకు ఆత్మరక్షణ కోసం బాక్సింగ్‌లో శిక్షణ ఇచ్చారు. అప్పటి నుంచీ తులసికి బాక్సింగ్‌పై ఆసక్తి పెరిగింది. ఆ తర్వాత బాక్సింగ్ పై గురిపెట్టి, కఠోర సాధన ద్వారా నేడు జాతీయ స్థాయి పోటీల్లో స్వర్ణం సాధించింది.

**పలు మెడల్స్ ఆమె సొంతం**

ప్రారంభంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన జుడో పోటీల్లోను, కత్తిసాములోను కూడా పాల్గొని తులసి మెడల్స్ గెలుచుకుంది. డిగ్రీ ఫైనలియర్‌లో జాతీయ స్థాయిలో పంజాబ్‌లో నిర్వహించిన పోటీల్లో రాష్ట్రం తరపున పాల్గొని గోల్డ్ మెడల్ సొంతం చేసుకుంది. పీజీలోకి వచ్చాక యూనివర్సిటీ స్థాయిలో విశాఖలో నిర్వహించిన బాక్సింగ్ పోటీల్లోనూ గోల్డ్ మెడల్ సాధించి, నేషనల్స్‌కు ఎంపికైంది. ఈ ఏడాది జిల్లాస్థాయిలో రాజమహేంద్రవరంలోను, రాష్ట్రస్థాయిలో తునిలోను, జాతీయస్థాయిలో హైదరాబాద్‌లో నిర్వహించిన మూడు పోటీల్లోనూ తులసి గోల్డ్ మెడల్స్ సాధించి, అంతర్జాతీయ పోటీలకు ఎంపికైంది. త్వరలో అంతర్జాతీయ పోటీలు ముంబైలో జరగనున్నాయి.



బంగారు పతకం సాధించిన తులసిని సత్కరించిన 'నన్నయ' వీసీ ఆచార్య జగన్నాథరావు

సాక్షి Wed, 17 March 2021
https://epaper.sakshi.com/c/59145919

# అంతర్జాతీయ పోటీలకు నన్నయ విద్యార్థి

**థాయ్ బాక్సింగ్‌లో ఎంపిక**



విద్యార్థినిని అభినందిస్తున్న వీసీ జగన్నాథరావు

దివాన్‌చెరువు, మార్చి 16: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్రం ఆఖరి సంవత్సరం విద్యార్థిని ఎం.తులసి జాతీయ స్థాయి థాయ్ బాక్సింగ్‌లో స్వర్ణ పతకాన్ని సాధించి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఉపకులపతి మొక్కా జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో తులసికి మంగళవారం స్వర్ణపతకాన్ని, సర్టిఫికెట్‌ను వీసీ అందించి సత్కరించారు. తులసికి శిక్షణను అందిస్తున్న కోచ్ కె.మధుకుమార్‌ను, సహకారాన్ని అందిస్తున్న రాజనీతి శాస్త్రం అధ్యాపకులు ఎన్.రాజశేఖర్‌ను వీసీ అభినందించారు.

ఆంధ్రజ్యోతి Wed, 17 March 2021
https://epaper.andhrajyothy.com/c/59145805

ఈనాడు
epaper.eenadu.net

# నన్నయ విద్యార్థినికి స్వర్ణం

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం), న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయం పొలిటికల్ సైన్స్ డిగ్రీ విద్యార్థిని ఎం.తులసి నేషనల్ థాయ్ బాక్సింగ్ పోటీల్లో స్వర్ణం సాధించింది. 50 కిలోల విభాగంలో ఆమె పాల్గొంది. మంగళవారం విద్యార్థినికి గోల్డ్‌మెడల్, ధ్రువపత్రం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య జగన్నాథరావు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం మండలం బంగారుగూడెం గ్రామానికి చెందిన తులసి థాయ్ బాక్సింగ్‌లో రాణించడం అభినందనీయమన్నారు. కోచ్ కె.మధుకుమార్, పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు డా.ఎన్.రాజశేఖర్‌ను అభినందించారు.



తులసికి ధ్రువపత్రం అందిస్తున్న ఆచార్య జగన్నాథరావు

Date : 17/03/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

# బాక్సింగ్‌లో నన్నయ విద్యార్థికి స్వర్ణం

ప్రజాశక్తి–రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పొలిటికల్ సైన్స్ ఫైనలియర్ విద్యార్థి ఎం.తులసి నేషనల్ థాయ్ బాక్సింగ్ స్వర్ణ పతకాన్ని సాధించినట్లు విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో మంగళవారం తులసికి విసి స్వర్ణ పతకాన్ని సర్టిఫికెట్‌ను అందించి సాలువాతో సన్మానించి అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ తాడేపల్లిగూడెం మండలం బంగారుగూడెంలో నిరుపేద వ్యవసాయ కుటుంబానికి చెందిన తులసి విశ్వ విద్యాలయంలో చదువుకుంటూ ఎంతో పట్టుదలతో థాయ్ బాక్సింగ్‌లో రాణిస్తోందని తెలిపారు. జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి థాయ్ బాక్సింగ్ పోటీల్లో వరుసగా స్వర్ణ పతకాలను సాధించి ఇప్పుడు జాతీయ స్థాయి పోటీల్లో స్వర్ణపతకాన్ని కైవసం చేసుకుని అంతర్జాతీయ పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. ఫిబ్రవరి 26, 28 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించిన నేషనల్ థాయ్ బాక్సింగ్‌లో 50 కేజీల కేటగిరిలో తులసి సత్తా చాటినట్టు చెప్పారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచీ వచ్చిన అభ్యర్థులతో తలపడి గట్టిపోటీ మధ్య విజయం సాధించిందని అభినందించారు. అంతర్జాతీయ పోటీల్లో కూడా విజయం సాధించి కన్నవారికి, పుట్టిన ఊరికి విద్యాలయానికి విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

ప్రజాశక్తి Wed, 17 March 2021
epaper.prajasakti.com/c/59146064

## సమాజహితమైన సేవలందించాలి: నన్నయ వీసీ

దివాన్‌చెరువు, మార్చి 17: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో సమాజహితమైన సేవలందించాలని ఉపకులపతి మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ బి.కెజియారాణి ఈ ఏడాదికాలంలో నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. 2021-22కు సంబంధించిన ఎజెండాను, కార్యాచరణ ప్రణాళికను తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన వీసీ మాట్లాడుతూ కొవిడ్ కాలంలో ఉభయగోదావరి జిల్లా ల్లో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు విశేష సేవలందించారన్నారు. రాష్ట్రంలోనే ఎక్కువ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లు ఉన్న నన్నయ విశ్వవిద్యాలయానికి ప్రత్యేక ప్రాధాన్యమివ్వాలని సూచించా రు. తర్వాత రాష్ట్ర ఎన్‌ఎస్‌ఎస్ అధికారి కె.రమేష్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంచి కార్యక్రమాలు చేపడుతున్నాయని, వాటిని ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. రాష్ట్ర, జాతీయస్థాయి ఎన్‌ఎస్‌ఎస్‌లో నన్నయ విశ్వవిద్యాలయానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్స్ ఎస్.టేకి, కె.రమణేశ్వరి, వి.పెర్సిస్, కె.సుబ్బారావు, ఫైనాన్స్ అధికారి సత్యనారాయణ, ఫిలాంత్రపిస్ట్ అద్దంకి రాజా, క్లస్టర్ అధికారి జె.సురేష్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 18 March 2021
https://epaper.andhraj

ఈనాడు
epaper.eenadu.net

## సమాజహితమైన సేవలందించాలి

**రాజానగరం:** నన్నయ విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో వాలంటీర్లు సమాజహితమైన సేవలందించాలని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు సూచించారు. వర్సిటీలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ సలహా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్‌ఎస్‌ఎస్ అధికారి కె.రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్లు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వాలంటీర్లకు లబ్ధి చేకూరేలా ప్రభుత్వం కొత్త విధానాలను త్వరలో అమలుచేయనుందన్నారు. సమన్వయకర్త బి.కెజియారాణి పాల్గొన్నారు.

Date : 18/03/2021 EditionName :
ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 05

# ఆంగ్లంపై పట్టు ఆత్మస్థైర్యానికి మెట్టు

'నన్నయ' వీసీ జగన్నాథరావు

దివాన్‌చెరువు, మార్చి 18: ఆంగ్లంపై పట్టు సాధిస్తే ఆత్మస్థైర్యం పెరుగుతుందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు అన్నారు. నన్నయ వర్శిటీలో గురువారం ఆంగ్లోసోఫీ క్లబ్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్లోబల్ లాంగ్వేజ్‌గా గుర్తింపు పొందిన ఆంగ్ల భాషపై విద్యార్థులంతా పట్టు సాధించాలన్నారు. ఈ క్లబ్ ద్వారా విద్యార్థులకు అందించే కార్యక్రమాలను వివరించారు. విద్యార్థుల్లో ఆంగ్లభాషా సామర్థ్యం పెంచేవిధంగా వివిధ కార్యక్రమాలను ప్రతీనెల ఆంగ్లోసోఫీ క్లబ్ ద్వారా నిర్వహిస్తారని చెప్పారు. ప్రిన్సిపాల్ వి.పెర్సిస్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ ఉపయోగపడే విధంగా ఆంగ్లోసోఫీ క్లబ్‌ను రూపొందించామని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్లబ్ కోఆర్డినేటర్‌గా బీబీ అహ్మద్‌అలీబాబా, కో-కోఆర్డినేటర్ డి.విద్యాశ్రీవాణి వ్యవహరిస్తారన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే సైకాలజీ విభాగంలో కంప్యూటర్‌ను వీసీ ప్రారంభించారు. అన్ని విభాగాలకు సాంకేతిక వసతులను కల్పించి వాటిని బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో వర్శిటీలోని 26 కళాశాలలకు ఒక్కోటి చొప్పున



ఆంగ్లో సోఫీ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరించి ప్రారంభించిన వీసీ

కంప్యూటర్లు, యూపీఎస్‌లు, 20 ప్రింటర్లను అందజేశామని చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో ఇంగ్లిషు విభాగాధిపతి పి.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టేకి, వెబ్‌మాస్టర్ ఎం.శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 19 March 2021
https://epaper.andhrajyothy.com/c/59193757

# సాంకేతికతను సద్వినియోగం చేసుకోండి

రాజానగరం: యూనివర్సిటీలో అన్ని విభాగాలకూ అవసరమైన సాంకేతిక సదుపాయాలు సమకూర్చామని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం .జగన్నాథరావు అన్నారు. ఆర్ట్స్ అండ్ కామర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజినీరింగ్, ఎడ్యుకేషన్ కళాశాలల్లోని వివిధ విభాగాలకు 26 కంప్యూటర్లు, 26 యూపీఎస్‌లు, 20 ప్రింటర్లను ఏర్పాటు చేశారు. వీటిని వీసీ లాంఛనంగా గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్‌టేకి, ఎం శ్రీనివాసరావు, డాక్టర్ సీవీఎస్ మణిరమణ, సీహెచ్‌ఎస్‌కే భవాని, డాక్టర్ ఎస్ వీవీఎస్ నారాయణ, డాక్టర్ తలారి వాసు, తదితరులు పాల్గొన్నారు.

**ఆంగ్ల భాష పై పట్టు సాధించండి**

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాల్సిన అవసరం ఉందని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. అప్పుడే ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయగులుగుతారన్నారు. యూనివర్సిటీలో కొత్తగా ఏర్పాటుచేసిన 'ఆంగ్లో సోఫీ క్లబ్'ని గురువారం ఆయన ప్రారంభించారు. గ్లోబెల్ లాంగ్వేజ్‌గా గుర్తింపు పొందిన ఆంగ్ల భాష పై విద్యార్థులందరూ పట్టు సాధించడంతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను డెవలప్ చేసుకోవాలన్నారు. తద్వారా దేశ, విదేశాలలో మంచి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోగలుగుతారన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి



**కంప్యూటర్స్, ప్రింటర్స్‌ను ప్రారంభిస్తున్న వీసీ ఆచార్య జగన్నాథరావు**

నెలా విద్యార్థుల్లో ఆంగ్ల భాష సామర్థ్యం పెంచేలా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.పెర్సిస్, క్లబ్ కోఆర్డినేటర్ బీబీ ఆహ్మద్ అలీబాబా, కో కోఆర్డినేటర్ డి. విద్యాశ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Fri, 19 March 2021
https://epaper.sakshi.com/c/59193889

ఈనాడు
epaper.eenadu.net

## ఆంగ్లంపై పట్టు.. ఆత్మస్థైర్యానికి మెట్టు

నన్నయవిశ్వవిద్యాలయం (రాజానగరం): ఆంగ్లంపై పట్టు సాధిస్తే ఆత్మస్థైర్యం పెరుగుతుందని, అన్ని విషయాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జగన్నాథరావు తెలిపారు. వర్సిటీలో ఆంగ్లోసోఫీ క్లబ్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ ఈ క్లబ్ ద్వారా విశ్వవిద్యాలయంలో ఇంటర్నేషనల్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ టెస్టింగ్ సిస్టమ్ శిక్షణ అందిస్తారని, విద్య, ఉద్యోగాల నిమిత్తం విదేశాలకు వెళ్లాలనుకునే విద్యార్థులకు ఆంగ్లభాషపై చక్కని తర్ఫీదు ఇక్కడ అందుతుందన్నారు. పోటీ పరీక్షలకూ సన్నద్ధం అవ్వచ్చన్నారు. క్లబ్ కోఆర్డినేటర్‌గా బి.బి.అహ్మద్ అలీబాబా, కో కోఆర్డినేటర్‌గా బి.విద్యాశ్రీవాణి వ్యవహరిస్తారని ప్రిన్సిపల్ డాక్టర్ వి.పెర్సిస్ తెలిపారు. అనంతరం పలు పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులందించారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, కోర్స్ కోఆర్డినేటర్లు బాలకృష్ణ, విజయదుర్గ, హనుమంతు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఆంగ్లోసోఫీ క్లబ్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు

(c) eenadu

Date : 19/03/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 09

ఈనాడు
epaper.eenadu.net

శుక్రవారం 19 మార్చి 2021

## వర్సిటీ విభాగాలకు సాంకేతిక వసతులు

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం): నన్నయ విశ్వవిద్యాలయంలోని అన్ని కళాశాలల విభాగాల్లోనూ సాంకేతిక వసతులు కల్పిస్తున్నామని వీసీ జగన్నాథరావు తెలిపారు. వర్సిటీలోని ఆర్ట్స్‌అండ్ కామర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజినీరింగ్, ఎడ్యుకేషన్ కళాశాలల్లోని ఆయా విభాగాలకు 26 కంప్యూటర్లు, 26 యూపీఎస్‌లు, 20 ప్రింటర్లను విభాగానికి ఒకొక్కటి చొప్పున గురువారం అందించారు. అధ్యాపకులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని విద్యార్థులకు నూతన అంశాలను బోధించాలన్నారు. ప్రిన్సిపల్ ఆచార్య టేకి, వెబ్ మాస్టర్ ఎం.శ్రీనివాసరావు, డాక్టర్ మణిరమణి, డాక్టర్ వాసు, భవాని, నారాయణ పాల్గొన్నారు.

Date : 19/03/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 09

# ఈ - జర్నల్ ప్రారంభించాలి

రాజానగరం: ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాలపై అన్ని రకాల గుర్తింపులతో యూనివర్సిటీ ఈ - జర్నల్‌ను ప్రారంభించాలని నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు సూచించారు. క్యాంపస్‌లోని కళాశాలల ప్రిన్సిపాల్స్, డీన్స్, కోఆర్డినేటర్లతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాదికి రెండు సంచికలతో అర్ధ వార్షిక జర్నల్‌గా దీనిని తీసుకు వద్దామన్నారు. ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీలోని విద్య, విజ్ఞాన, పరిశోధన, రివ్యూ ఆర్టికల్స్ వంటి కీలక అంశాలు ఈ జర్నల్‌లో ఉంటాయన్నారు.



క్యాంపస్‌లోని కళాశాలల ప్రిన్సిపాల్స్, డీన్స్, కోఆర్డినేటర్స్‌తో సమావేశమైన వీసీ ఆచార్య జగన్నాథరావు

సాక్షి Sat, 20 March 2021
https://epaper.sakshi.com/c/59218193

# ఈ-జర్నల్ ప్రారంభించాలి

'నన్నయ' ఉపకులపతి జగన్నాథరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఉపకులపతి జగన్నాథరావు

దివాన్‌చెరువు, మార్చి19: విశ్వవిద్యాలయ స్థాయిలో ఇంజనీరింగ్, శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానం అంశాలపై అన్నిరకాల గుర్తింపులతో విశ్వవిద్యాలయం ఈ-జర్నల్ ప్రారంభించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు అన్నారు. దానికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని చెప్పారు. విశ్వవిద్యాలయంలో శుక్రవారం క్యాంపస్ కళాశాలల ప్రిన్సిపాల్స్, డీన్స్, కోఆర్డినేటర్లతో సమావేశాన్ని నిర్వహించారు. దీనిలో వీసీ మాట్లాడుతూ ఏడాదికి రెండు సంచికలతో అర్ధవార్షిక జర్నల్‌గా దీనిని రూపొందించాలని చెప్పారు. దీనిలో ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీలోని విద్య, విజ్ఞాన, పరిశోధన, రివ్యూ ఆర్టికల్స్ వంటి కీలక అంశాలుంటాయని వీసీ చెప్పారు. ఐఎస్ఎస్ఎన్ గుర్తింపు, డిజిటల్ అబ్జెక్టివ్ ఐడెంటిఫికేషన్, యూజీసీ గుర్తింపులతో దీనిని ప్రారంభించాలని తెలిపారు. విశ్వవిద్యాలయంలోని ఆచార్యులతో పాటు బయట నుంచి నిపుణులు, మేధావులు ఈ-జర్నల్ బోర్డులో సభ్యులుగా ఉంటారని చెప్పారు. దీనికి సంబంధించి విశ్వవిద్యాలయ అధికారులంతా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, డీన్స్, కోఆర్డినేటర్లు, ఆయా విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 20 March 2021
https://epaper.andhrajyothy.com/c/59217920

# ఈజర్నల్ ప్రారంభించాలి

..వీసీ జగన్నాథరావు



రాజానగరం, ప్రభన్యూస్ : ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాలపై అన్ని రకాల గుర్తింపులతో యూనివర్సిటీ ఈ జర్నల్‌ను ప్రారంభించాలని, దానికి అవసరమైన కార్యచరణను రూపొందించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో శుక్రవారం క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్స్, డీన్స్, కోఆర్డినేటర్లుతో సమావేశాన్ని నిర్వహించారు. దీనిలో వీసీ మాట్లాడుతూ ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ కి సంబంధించిన అంశాలతో యూనివర్సిటీ ఈ జర్నల్ ను ప్రారంభించాలన్నారు. ఏడాదికి రెండు సంచికలతో అర్ధవార్షిక జర్నల్‌గా దీనిని రూపొందించాలని చెప్పారు. ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీలోని విద్య, విజ్ఞాన, పరిశోధన, రివ్యూ అర్టికల్స్ వంటి కీలక అంశాలు దీనిలో ఉంటాయన్నారు. ఐ.ఎస్.ఎస్.ఎన్ గుర్తింపు, డిజిటల్ అబ్జెక్టివ్ ఐడెంటిఫికేషన్ , యూజీసీ గుర్తింపులతో ప్రతిష్టాత్మకంగా దీనిని ప్రారంభించాలని తెలియజేసారు. విశ్వవిద్యాలయంలోని ఆచార్యులతో పాటు బయట నుండి నిపుణులు, మేధావులు ఈజర్నల్ బోర్డులో సభ్యులుగా ఉంటారని చెప్పారు. దీనికి సంబంధించి విశ్వవిద్యాలయ అధికారులంతా ప్రణాళికలు సిద్ధం చేయాలని విశ్వవిద్యాలయ స్థాయిలో అన్ని గుర్తింపులతో ఈజర్నల్ ను త్వరలో ప్రజల ముందుకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, డీన్స్, కోఆర్డినేటర్లు, ఆయా విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Sat, 20 March 2021
https://epaper.prabhanews.com/c/59218308

ఈనాడు
epaper.eenadu.net

# ఈ-జర్నల్‌ను ప్రారంభించాలి

రాజానగరం: నన్నయ వర్సిటీ ఇంజినీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాలపై యూనివర్సిటీ ఈ-జర్నల్‌ను ప్రారంభించాలని, అవసరమైన కార్యాచరణను రూపొందించాలని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు పేర్కొన్నారు. వర్సిటీలో ప్రాంగణ కళాశాలల ప్రిన్సిపాళ్లు, డీన్లు, కోఆర్డినేటర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు.

Date : 20/03/2021
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

# ఉమెన్స్ హాస్టల్‌ను పరిశీలించిన విసి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని ఉమెన్స్ హాస్టల్‌ను విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు శనివారం పరిశీలించారు. ఉమెన్స్ హాస్టల్లోని విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భోజన వసతులు, పర్యవేక్షణ తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలూ కలగకుండా అన్ని వసతులూ సమకూర్చాలని నిర్వహకులకు సూచించారు. హాస్టల్లో విద్యార్థులకు చదువుకోవడానికి అవసరమైన చక్కని వాతావరణాన్ని కల్పించాలని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడాలకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా ఇండోర్ గేమ్స్‌ను ఏర్పాటు చేయాలని చెప్పారు. త్వరలోనే హాస్టల్‌కు వైఫై సదుపాయం కల్పిస్తామని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలూ తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, చీఫ్ వార్డెన్ డాక్టర్ కె.రమణేశ్వరి, ప్రిన్సిపల్ డాక్టర్ వి.పెర్సిస్, వార్డెన్ సుజాత పాల్గొన్నారు.

Sun, 21 March 2021
epaper.prajasakti.com/c/59242046

# హాస్టల్‌లో అన్ని వసతులు సమకూర్చాలి

## నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి జగన్నాథరావు

దివాన్‌చెరువు, మార్చి20: విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా హాస్టల్‌లో అన్ని వసతులను సమకూర్చాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు నిర్వాహకులకు సూచించారు. విశ్వవిద్యాలయంలోని మహిళల హాస్టల్‌ను శనివారం వీసీ పరిశీలించారు. హాస్టల్‌లోని విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హాస్టల్‌లో విద్యార్థులకు చదువుకోవడానికి అవసరమైన చక్కని వాతావరణాన్ని కల్పించాలన్నారు. విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యమిచ్చే విధం గా ఇండోర్ గేమ్స్‌ను ఏర్పాటు చేయాలని చెప్పారు. త్వరలోనే హాస్టల్‌కు వైఫై సదుపాయం కల్పిస్తామని, దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్ర మంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, చీఫ్ వార్డెన్ కె.రమణేశ్వరి, ప్రిన్సిపాల్ వి.పెర్సిస్, వార్డెన్ సుజాత పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 21 March 2021
https://epaper.andhrajyothy.com/c

ఈనాడు
epaper.eenadu.net

హనుమంతరావు, రాజశేఖరం తదితరులు పాల్గొన్నారు.

### వసతి గృహంలో వీసీ పరిశీలన

రాజానగరం: నన్నయ విశ్వవిద్యాలయంలోని మహిళా వసతి గృహానికి త్వరలో వైఫై సౌకర్యం కల్పించనున్నామని వీసీ జగన్నాధరావు తెలిపారు. శనివారం ఆయన వసతి గృహాన్ని సందర్శించారు. రిజిస్ట్రార్ అశోక్, చీఫ్ వార్డెన్ రామనేశ్వరి, ప్రిన్సిపల్ పెర్సిస్, సుజాత పాల్గొన్నారు

Date : 21/03/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 06

## 'నన్నయ'లో షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్

రాజానగరం: నన్నయ వర్సిటీలో మీడియా సెల్ ఆధ్వర్యంలో 'కోవిడ్- 19 నన్నయ విద్యా వికాసం' అనే అంశం పై షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్ నిర్వహించనున్నామని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. ఆ బ్రోచర్‌ను మంగళవారం ఆయన విడుదల చేశారు. కోవిడ్ వేళ యూనివర్సిటీలో తీసుకున్న జాగ్రత్తలు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారం అభివృద్ధి, వెబినార్ల నిర్వహణ, పరీక్షల నిర్వహణ, ప్రస్తుత పరిస్థితులతోపాటు యూనివర్సిటీ అభివృద్ధికి విద్యార్థుల ఆలోచనలను ప్రతిబింబిస్తూ 5 నిమిషాలు నిడివితో కూడిన షార్ట్ ఫిల్మ్‌ని రూపొందించి, ఏప్రిల్ 14లోగా మీడియా సెల్‌కి అందజేయాలన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మూడింటిని ఎంపిక చేసి, ప్రథమ బహుమతిగా రూ. మూడు వేలు, ద్వితీయ బహుమతిగా రూ. రెండు వేలు, తృతీయ బహుమతిగా రూ, వెయ్యి నగదుతోపాటు ఆయా షార్ట్ ఫిల్మ్‌లో భాగస్వాములైన వారందరికీ ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామన్నారు.

సాక్షి
Wed, 24 March 2021
https://epaper.sakshi.com/c/59308835

## నేడు 'నన్నయ'లో జాబ్‌మేళా: వీసీ జగన్నాథరావు

దివాన్‌చెరువు, మార్చి23: ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో బుధవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు వీసీ మొక్కా జగన్నాథరావు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను విశ్వవిద్యాలయంలో మంగళవారం తెలిపారు. ఫ్లెక్స్ ఇండియా, హీరో మోటార్స్, రైసింగ్ స్టార్ మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, కల్డి గివైర్ కంపెనీల్లో పని చేసేందుకు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్ పూర్తి చేసిన వారంతా అర్హులన్నారు. విశ్వవిద్యాలయం కేంద్ర పరిపాలన భవనంలో ఉదయం 10 గంటల నుంచి రిజిస్ట్రేషన్లు జరుగుతాయన్నారు. ఏపీఎస్ఎస్‌డీసీ.ఇన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని చెప్పారు. మరిన్ని వివరాలకు 7901284277 నెంబరును సంప్రదించాలని వీసీ జగన్నాథరావు చెప్పారు.

ఆంధ్రజ్యోతి
Wed, 24 March 2021
https://epaper.andhrajyothy.com,

## లఘుచిత్ర పోటీలను వినియోగించుకోవాలి

### నన్నయ విశ్వవిద్యాలయం వీసీ జగన్నాథరావు

దివాన్‌చెరువు, మార్చి23: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మీడియా సెల్ ఆధ్వర్యంలో లఘుచిత్ర పోటీలను నిర్వహిస్తున్నామని, ఆసక్తి ఉన్న విద్యార్థులు వీసీ మొక్కా జగన్నాథరావు చెప్పారు. వర్సిటీలో లఘుచిత్ర పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను వీసీ మంగళవారం ఆవిష్కరించారు. కొవిడ్-19 నన్నయ విద్యావికాసం అనే అంశంపై ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 5 నిమిషాల నిడివిలో కాపీరైట్ సమస్యలు రాకుండా విశ్వవిద్యాలయం అభివృద్ధికి అద్దం పట్టే విధంగా రూపొందించాలన్నారు. ఏప్రిల్ 14 నాటికి మీడియాసెల్‌కు సమర్పించాలని చెప్పారు. లఘుచిత్రంలో భాగస్వాములైన వారందరికీ మీడియాసెల్ సర్టిఫికెట్ అందజేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ తుపాకుల అశోక్, అధ్యాపకులు తలారి వాసు, ఎం.గోపాలకృష్ణ, మీడియా సెల్ కోఆర్డినేటర్ పి.ఆనంద్, లీగల్ అధికారి ఎస్.నాగేంద్రరావు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Wed, 24 March 2021
https://epaper.andhrajyothy.

ఈనాడు
epaper.eenadu.net

## 'నన్నయ'లో లఘుచిత్రాల పోటీ

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం): నన్నయ విశ్వవిద్యాలయం మీడియా సెల్ ఆధ్వర్యంలో షార్ట్‌ఫిల్మ్ కాంటెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు పాల్గొనాలన్నారు. దీనికి సంబంధించిన గోడపత్రికను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. కొవిడ్-19-నన్నయ విద్యావికాసం అనే అంశంపై పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అయిదు నిమిషాల నిడివి ఉండాలన్నారు. ఏప్రిల్ 14లోగా మీడియాసెల్‌కు సమర్పించాలన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు బహుమతులు ఇస్తామన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, నన్నయవాణి ఎడిటర్ డా.తలారి వాసు, మీడియా సెల్ కో ఆర్డినేటర్ పి.ఆనంద్, లీగల్ ఆఫీసర్ ఎస్.నాగేంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

Date : 24/03/2021
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 02

## నేడు 'నన్నయ'లో జాబ్ మేళా

రాజానగరం: ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో ఆదికవి నన్నయ యూనివర్సిటీలో బుధవారం జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఫ్లెక్స్ ఇండియా, హీరో మోటార్స్, రైజింగ్ స్టార్ మొబైల్స్, కల్పిగివైర్ వంటి కంపెనీలు పాల్గొనే ఈ జాబ్ మేళాను 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్ పూర్తి చేసిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని వీసీ ఎం.జగన్నాథరావు అన్నారు.

సాక్షి తూర్పుగోదావరి Wed, 24 March 2021
https://epaper.sakshi.co

# నన్నయలో క్రీడాభివృద్ధికి ప్రణాళిక

- రూ.20.80 కోట్లతో ప్రతిపాదనలు
- నేడు శాయ్ పరిశీలకుల బృందం రాక
- ఎంపీ మార్గాని భరత్‌రామ్ వెల్లడి



రవిమిట్టల్‌తో ఎంపీ మార్గాని భరత్‌రామ్

రాజమహేంద్రవరం రూరల్: నన్నయ యూనివర్శిటీలో స్విమ్మింగ్ పూల్‌తో పాటు పలు క్రీడావసతులకు కేంద్ర సాయం సమకూరనుంది. ఇందుకోసం రూ.20.80కోట్లతో ప్రతిపాదనలు సిద్ధమైనట్టు. రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ బుధవారం తెలిపారు. ప్రతిపాదనల పరిశీలనకు నిపుణుల కమిటీ గురువారం యూనివర్శిటిని సందర్శిస్తుందని ఆయన ఢిల్లీ నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. ఖేలో ఇండియా పథకంలో భాగంగా క్రీడా ప్రాంగణాల్లో మౌలిక సదుపాయాలకు ప్రతిపాదనలతో పాటు సాధ్యసాధ్యాలపై నివేదికను శాయ్ కోరిందన్నారు. తాను స్పోర్ట్స్ సెక్రటరీ రవిమిట్టల్‌ను కలిశానన్నారు. అప్పటికే విడుదలైన ఉత్తర్వుల గురించి ఆయన తెలియజేశారన్నారు. రూ.ఏడు కోట్లతో 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, రూ.10 కోట్లతో మల్టీపర్పస్ హాల్, రూ.3.80కోట్లతోస్టాండర్డ్ స్విమ్మింగ్ పూల్ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయన్నారు. ఈ నిర్మాణాల సాధ్యాసాధ్యాలపై ముగ్గురు నిపుణుల కమిటీ క్షేత్రపరిశీలన చేసి ఈనెల 26 లోగా నివేదిక ఇవ్వాల్సి ఉందన్నారు.

సాక్షి Thu, 25 March 2021
https://epaper.sakshi.com/c/59327762

# ఉద్యోగంలో నైపుణ్యం సంపాదించుకోవాలి: 'నన్నయ' రిజిస్ట్రార్

దివాన్‌చెరువు, మార్చి 24: ప్రతీఒక్కరూ ఏదో ఒక ఉద్యోగంలో చేరి నైపుణ్యం, అనుభవం సంపాదించుకోవాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ బుధవారం ఉద్యోగ మేళా నిర్వహించగా ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన 370 మంది నిరుద్యోగ యువతీ, యువకులు పేర్లు నమోదు చేయించుకున్నారు. వీరిలో హీరో మోటార్స్‌కు 22 మంది, ఫ్లెక్స్ ఇండియాకు 17 మంది, రైసింగ్ స్టార్‌కు 31మంది ఎంపికయ్యారు. కల్బిగి వైర్ కంపెనీ 66 మందిని షార్ట్ లిస్ట్ చేసింది. నైపుణ్యాభివృద్ధి విభాగం కో-ఆర్డినేటర్ బి.జగన్మోహన్ రెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారి పి.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ కె.రమణేశ్వరి, డి.హరిశేషు, పెరుమాళ్లరావు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 25 March 2021
https://epaper.andhrajyothy.com/c/59322

ఈనాడు
epaper.eenadu.net

## నైపుణ్యం, అనుభవంతో ఉన్నతోద్యోగాలు

**రాజానగరం:** ప్రతి విద్యార్థి అవకాశాలను అందిపుచ్చుకుని నైపుణ్యం, అనుభవం సంపాదించుకుని ఉన్నతోద్యోగాలలో స్థిరపడాలని, తద్వారా తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్ సూచించారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నన్నయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన స్కిల్ కనెక్ట్ డ్రైవ్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల నుంచి 370 మంది నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. ఆయా కంపెనీలకు ఎంపికైన వారికి రిజిస్ట్రార్ అశోక్, విశ్వవిద్యాలయ స్కిల్ డెవలప్‌మెంట్ కో ఆర్డినేటర్ బి.జగన్మోహన రెడ్డి ఆఫర్ లెటర్లను అందజేశారు. వివిధ సంస్థల నుంచి వచ్చిన హెచ్ఆర్‌లు అభ్యర్థులకు బృంద చర్చలు, వ్యక్తిగత మౌఖిక పరీక్షలు నిర్వహించి 70 మంది అభ్యర్థులను ఎంపికచేశారు. కార్యక్రమంలో వర్సిటీ ప్లేస్‌మెంట్ అధికారి పి.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ కె. రమణేశ్వరి, జిల్లా నైపుణ్యాధికారి డి. హరిశేషు తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రాలు అందజేస్తున్న ఆచార్య అశోక్, జగన్మోహన్ రెడ్డి

(c) eenadu

Date : 25/03/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

## 'నన్నయ'లో క్రీడలకు రూ.20.80 కోట్లు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరంలో యువతకు స్విమ్మింగ్ పూల్‌తోపాటు, పలు క్రీడలకు అవసరమైన సదుపాయాల కోసం రూ.20 కోట్ల పైబడి నిధులు మంజూరు కానున్నాయని ఎంపీ మార్గాని భరత్ రామ్ చెప్పారు. ఇందుకోసం నిపుణుల కమిటీ నన్నయ్య యూనివర్సిటీని సందర్శించేందుకు నగరానికి గురువారం రానుందని ఎంపీ ఢిల్లీ నుంచి విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఆవరణలో 'కేంద్ర ఖేలో ఇండియా' పథకంలో భాగంగా క్రీడా ప్రాంగణాల మౌలిక సదుపాయాల నిర్మాణాలకు నిధులు మంజూరు ప్రతిపాదనలతో పాటు వాటి సాధ్యసాధ్యాలపై నివేదిక కోరుతూ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ కార్యాలయం ఉత్తర్వులు విడుదల చేసిందన్నారు. ఈ మేరకు స్పోర్ట్స్ సెక్రటరీ రవిమిట్టల్‌ను కలిసి క్రీడా విభాగానికి చెందిన అభ్యర్థనలను గుర్తుచేయగా అప్పటికే విడుదలైన ఉత్తర్వుల కాపీ తనకు అందించారన్నారు.

ప్రజాశక్తి Thu, 25 March 2021
epaper.prajasakti.com/c/59334680

## నైపుణ్యంతో ఉద్యోగావకాశాలు

**రాజానగరం:** నైపుణ్యం ఉంటే ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవచ్చని ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ టి.అశోక్ అన్నారు. బుధవారం ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో యూనివర్సిటీలో స్కిల్ కనెక్ట్ డ్రైవ్ నిర్వహించారు. దీనికి ఉభయ గోదావరి జిల్లాల నుంచి 370 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. ఆయా కంపెనీల హెచ్‌ఆర్‌ల ఆధ్వర్యంలో బృంద చర్చలు, ఇంటర్వ్యూల ద్వారా ఎంపికలు జరిగాయి. హీరో మోటార్స్ 22 మందిని, ఫ్లెక్సీ ఇండియా 17, రైజింగ్ స్టార్ 31 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశాయి. కల్బి గివైర్ కంపెనీ ప్రతినిధులు 66 మంది అభ్యర్థులను ఎంపిక చేసి, చివరి పరిశీలన అనంతరం వారిలో ఎంత మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసేది తెలియజేస్తామన్నారు.

సాక్షి Thu, 25 March 2021
https://epaper.sakshi.com/c

# ‘నన్నయ’లో క్రీడాభివృద్ధికి సాయ్ కమిటీ పరిశీలన

దివాన్‌చెరువు, మార్చి 25: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో క్రీడాభివృద్ధికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(సాయ్) కమిటీ గురువారం పర్యటించి క్రీడామైదానాలను, వసతులను పరిశీలించారు. కేంద్ర ఖేలో ఇండియా పథకంలో భాగంగా క్రీడా ప్రాంగణాలలో మౌలిక సదుపాయాల నిర్మాణాలకు నిధులు మంజూరు ప్రతిపాదనలతోపాటు వాటి సాధ్యాసాధ్యాలపై నివేదికను సమర్పించేందుకు సాయ్ సభ్యులు సీనియర్ అథ్లెటిక్ కోచ్ ఇన్చార్జి డీఎన్‌వీ వినాయక ప్రసాద్, సహాయ స్విమ్మింగ్ అకడమిక్ కోచ్ మాథ్యూస్ అబ్రహాం, సీనియర్ వాలీ బాల్ కోచ్ ఇన్చార్జి కేసీ త్రిపాఠి విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో 400 మీటర్ల సింథటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, స్టాండర్డ్ స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేయడానికి సాయ్ నియమించిన కమిటీ పర్యటించిందని అన్నారు. ముగ్గురు నిపుణుల కమిటీ క్షేత్ర పరిశీలన చేసి నివేదికను, సిఫార్సును సమర్పిస్తారని చెప్పారు. కమిటీ సభ్యులు వినాయక ప్ర సాద్ మాట్లాడుతూ పైనిర్మాణాలకు కావాల్సిన వాతావ రణం విశ్వవిద్యాలయంలో వుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్.టేకి, కె.సుబ్బారావు, క్రీడాబోర్డు కార్యదర్శి బి.రామ్‌గోపాల్, పీడీ రాజు, వర్సిటీ వ్యాయామవిద్య అధ్యాపకులు పాల్గొన్నారు.



నన్నయలో క్రీడామైదానాన్ని పరిశీలిస్తున్న సాయ్ కమిటీ

ఆంధ్రజ్యోతి Fri, 26 March 2021
https://epaper.andhrajyothy.com/c/59350609

# నన్నయలో క్రీడాభివృద్ధికి సాయ్ పరిశీలన

**రాజానగరం, ప్రభన్యూస్:**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో క్రీడాభివద్ధికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియ(సాయ్) కమిటీ గురువారం విశ్వవి ద్యాలయంలో పర్యటించి క్రీడా మైదానాలను, వసతులను పరిశీలించారు. కేంద్ర ఖేలో ఇండియా పథకంలో భాగంగా క్రీడా ప్రాంగణాల మౌలిక సదుపాయాల నిర్మాణాలకు నిధులు మంజూరు ప్రతిపాదనలతో పాటు వాటి సాధ్యసాధ్యాలపై నివేదికను సమర్పించేందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియ(సాయ్) సభ్యులు ఏలూరుకు చెందిన సీనియర్ అథ్లెటిక్ కోచ్ ఇన్చార్జి డి.ఎన్.వి వినాయక ప్రసాద్, బెంగళూరు కు చెందిన సహాయ స్విమ్మింగ్ అకడమిక్ కోచ్ మాథ్యూస్ అబ్రహాం, విశాఖపట్నంకు చెందిన సీనియర్ వాలీబాల్ కోచ్ ఇన్చార్జి కె.సి త్రిపాఠి విశ్వవిద్యాలయ ప్రాగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిష్ట్రార్ ఆచార్య టి.అశోక్ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో క్రీడాభివృద్ధికి సహకరిస్తున్న వీసీ జగన్నాథరావుకు, ఎంపి మార్గాని భరత్ రామ్‌కు అభినందనలు తెలియ జేసారు. విశ్వవిద్యాలయంలో



400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం 60ఐ40మీటర్లుఊ నిర్మాణానికి, స్టాండర్డ్ స్విమ్మింగ్ పూల్ నిర్మాణ అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేయడానికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నియమించిన కమిటీ పర్యటించిందని అన్నారు. సాంకేతిక నివేదికను ముగ్గురు నిపుణుల కమిటీ క్షేత్ర పరిశీలన చేసి సిఫార్సును సమర్పిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు డి.ఎన్.వి వినాయక ప్రసాద్ మాట్లాడుతూ పై నిర్మాణానికి కావల్సిన చక్కని వాతావరణం, ప్రాంగణం విశ్వవిద్యాలయంలో ఉందని తెలిపారు. విశ్వవిద్యాలయ ప్రాంగణ పరిశీలనపై సంతృప్తి చెందుతున్నామని సానుకూలంగా స్పందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో క్రీడలను అభివృద్ధి చేయడం ద్వారా విశ్వవిద్యాలయ ప్రగతి మరింత అభివృద్ధి చెందుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్.టేకి, డా.కె.సుబ్బారావు, డా.బి.రామ్ గోపాల్, పీడీ రాజు, విశ్వవిద్యాలయ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Fri, 26 March 2021
https://epaper.prabhanews.com/c/59359445

# 'నన్నయ'ను సందర్శించిన 'సాయ్' కమిటీ

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీని స్పోర్ట్సు అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) కమిటీ గురువారం సందర్శించింది. 'ఖేలో ఇండియా' పథకంలో భాగంగా క్రీడా మైదానాలు, సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులు మంజూరు కోసం ఆ కమిటీ ఇక్కడకు వచ్చింది. ఈ కమిటీలో ఏలూరుకు చెందిన అథ్లెటిక్ సీనియర్ కోచ్ ఇన్చార్జ డీఎస్వీ వినాయక్ ప్రసాద్, బెంగళూరుకు చెందిన సహాయ స్విమ్మింగ్ అకడమిక్ కోచ్ మాథ్యూస్ అబ్రహం, విశాఖపట్నానికి చెందిన వాలీబాల్ సీనియర్ కోచ్ ఇన్చార్జ కేసీ త్రిపాఠిలు సభ్యులు. వారు వర్సిటీలోని క్రీడా మైదానాలు, సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి, స్టాండర్డ్ స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించడానికి సాయ్ కమిటీ సభ్యులు యూనివర్సిటీకి వచ్చారని ఇన్చార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ టి.అశోక్ తెలిపారు. యూనివర్సిటీ



'నన్నయ'లో క్రీడా మైదానాన్ని పరిశీలిస్తున్న 'సాయ్' కమిటీ సభ్యులు

ప్రాంగణంలో క్రీడాభివృద్ధికి అవసరమైన అన్ని హంగులూ ఉన్నాయని 'సాయ్' కమిటీ సభ్యుడు వినాయక్ ప్రసాద్ సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్. టేకి, డాక్టర్ కె.సుబ్బారావు, డాక్టర్ బి.రామ్‌గోపాల్, పీడీ రాజు, పీటీలు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Fri, 26 March 2021
https://epaper.sakshi.com/c/59358568

## 'నన్నయ'లో సాయ్ కమిటీ పర్యటన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో క్రీడాభివద్ధికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియ(సాయ్) కమిటీ గురువారం పర్యటించింది. క్రీడా మైదానాలు, వసతులను బృందం పరిశీలించింది. 'ఖేలో ఇండియా' పథకంలో భాగంగా క్రీడా ప్రాంగణాల మౌలిక సదుపాయాల నిర్మాణాలకు నిధులు మంజూరు ప్రతిపాదనలతో పాటు వాటి సాధ్యసాధ్యాలపై నివేదికను సమర్పించేందుకు సాయ్ సభ్యులు ఏలూరుకు చెందిన సీనియర్ అథ్లెటిక్ కోచ్ డిఎస్వి.వినాయకప్రసాద్, బెంగళూరుకు చెందిన సహాయ స్విమ్మింగ్ అకడమిక్ కోచ్ మాథ్యూస్అబ్రహాం, విశాఖపట్నానికి చెందిన సీనియర్ వాలిబాల్ కోచ్ ఇన్ఛార్జి కెసి.త్రిపాఠి విశ్వవిద్యాలయ ప్రాగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ మాట్లాడారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో క్రీడాభివద్ధికి సహకరిస్తున్న విసి ఆచార్య మొక్కా జగన్నాథరావుకు, ఎంపీ మార్గాని భరత్‌కు అభినందనలు తెలిపారు. విశ్వవిద్యాలయంలో 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి, స్టాండర్డ్ స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడానికి ఈ కమిటీ పర్యటించిందన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వినాయకప్రసాద్ మాట్లాడుతూ పలు నిర్మాణాలకు యూనివర్సిటీలో చక్కని వాతావరణం, ప్రాంగణం ఉందన్నారు. వారి వెంట ప్రిన్సిపల్స్ ఆచార్య ఎస్.టేకి, డాక్టర్ కె.సుబ్బారావు, డాక్టర్ బి.రామ్‌గోపాల్, పీడీ రాజు, విశ్వవిద్యాలయ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి Fri, 26 March
epaper.prajasal

ఈనాడు
epaper.eenadu.net

## నెలాఖరులోగా నిధులు

**కోరుకొండ:** నన్నయ విశ్వవిద్యాలయంలో క్రీడాభివృద్ధికి రూ.20.80 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు ఎంపీ భరత్‌రామ్ చెప్పారు. సాయ్ నియమించిన ప్రత్యేక బృందం గురువారం విమానాశ్రయంలో ఎంపీని కలుసుకుని క్రీడాభివృద్ధి ప్రతిపాదనలపై చర్చించింది. ఎంపీ మాట్లాడుతూ నెలాఖరులోగా నిధులు మంజూరవుతాయన్నారు.

Date : 26/03/2021
EditionName :
ANDHRA PRADESH
( EAST GODAVARI ) Pag

# 'నన్నయ'కు గవర్నర్ అభినందనలు



గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు 'నన్నయ' ప్రగతి నివేదికను అందజేస్తున్న వీసీ ఆచార్య జగన్నాథరావు

రాజానగరం: కోవిడ్–19 సమయంలో విద్యా, అభివృద్ధి పరంగా చేపట్టిన కార్యక్రమాలకు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ నుంచి ఆదికవి నన్నయ యూనివర్సిటీకి అభినందనలు లభించాయి. ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. 2020 యూనివర్సిటీ ప్రగతి నివేదిక అందజేశారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఆన్‌లైన్ తరగతులు నిర్వహించడం, సకాలంలో విద్యార్థులకు పరీక్షలు జరపడం, ఐఎస్ఓ గుర్తింపు సాధించడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ, వర్సిటీ అభివృద్ధికి తన తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని గవర్నర్ భరోసా ఇచ్చారని వీసీ తెలియజేశారు.

సాక్షి తూర్పుగోదావరి
Fri, 26 March 2021
https://epaper.sakshi.com/c

ఈనాడు
epaper.eenadu.net



గవర్నర్‌కు ప్రగతి నివేదికను అందజేస్తున్న ఉపకులపతి జగన్నాథరావు

## వర్సిటీ ప్రగతికి సహకారం

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం): నన్నయ ప్రగతి పట్ల గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అభినందనలు తెలిపారని ఉపకులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. గురువారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను వీసీ మర్యాదపూర్వకంగా కలిశారు. 2020లో వర్సిటీ ప్రగతి నివేదికను సమర్పించినట్లు చెప్పారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి కావాల్సిన సహకారాన్ని అందిస్తానని ఆయన హామీ ఇచ్చారన్నారు.

INTE
&
NH-16, East Gona
www
Position
Professors
Associate Profes
Asst. Professor
Lab Assistants

Date : 26/03/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02



గవర్నర్‌కు ప్రగతి నివేదికను అందజేస్తున్న నన్నయ ఉపకులపతి జగన్నాథరావు

## 'నన్నయ'కు పూర్తి సహకారం

- ఉపకులపతికి గవర్నర్, వర్సిటీ కులపతి హరిచందన్ హామీ
- గవర్నర్‌కు వర్సిటీ ప్రగతి నివేదికను అందజేసిన వీసీ జగన్నాథరావు

దివాన్‌చెరువు, మార్చి 25: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ హామీ ఇచ్చినట్లు ఉపకులపతి మొక్కా జగన్నాథరావు తెలిపారు. గురువారం రాజభవన్‌లో గవర్నర్‌ను కలిసి 2020 సంవత్సరం నన్నయ విశ్వవిద్యాలయం ప్రగతి నివేదికను సమర్పించినట్లు వీసీ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే విశ్వవిద్యాలయంలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలను వివరించడంతోపాటు ప్రస్తుత విద్యా సంవత్సరంలో వర్సిటీ ప్రణాళికను గవర్నర్‌కు తెలిపానన్నారు. దీనిపై గవర్నర్ అభినందనలు తెలపడంతోపాటు కులపతిగా వర్సిటీ అభివృద్ధికి పాటుపడతానని గవర్నర్ హామీ ఇచ్చారని వీసీ తెలిపారు.

ఆంధ్రజ్యోతి
Fri, 26 March 2021
https://epaper.andhrajyothy.com/c/5935

## రూసా నిధులకు దరఖాస్తు చేసుకోండి

**నన్నయ ఉపకులపతి జగన్నాథరావు**

దివాన్‌చెరువు, మార్చి26: రూసా పరిశోధన ప్రాజెక్టులకు సంబంధించిన నిధులు కోసం దరఖాస్తు చేసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలోని రెగ్యులర్ అధ్యాపకులతో వీసీ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ స్పష్టమైన లక్ష్యాలు, ప్రామాణిక పద్ధతి, ఆశించిన ఫలితాల్లో మంచి ప్రతిపాదనలు రాయాలని చెప్పారు. రూసా నిధులతో సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆర్ట్స్ కళాశాలలకు కొన్ని పరిశోధన ప్రాజెక్టులకు తీసుకువచ్చే విధంగా అధ్యాపకులు ప్రయత్నాలు చేయాలని చెప్పారు. తద్వారా విశ్వవిద్యాలయం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్స్, డీన్స్, కో ఆర్డినేటర్లు, అధికార్లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 27 March 2021
https://epaper.andhrajyothy.com/c

## నిధులు వచ్చేలా కృషిచేయాలి

ఈనాడు epaper.eenadu.net

**రాజానగరం:** రూసా పరిశోధన ప్రాజెక్టు నిధులకు దరఖాస్తు చేయాలని నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఎం.జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో రెగ్యులర్ అధ్యాపకులతో శుక్రవారం వీసీ సమావేశం నిర్వహించారు. ఈ పథకం కింద సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆర్ట్స్ కళాశాలల్లో పరిశోధన ప్రాజెక్టులకు నిధులు వచ్చేలా అధ్యాపకులు కృషి చేయాలన్నారు.

Date : 27/03/2021
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 07

## 'సబ్జెక్టుపై పట్టు సాధించాలి'

దివాన్‌చెరువు, ఫిబ్రవరి 26: పరీక్షలకు, ఇంటర్వ్యూలకు సిద్ధపడుతున్న విద్యార్థులు సబ్జెక్టుపై పట్టుసాధించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు అన్నారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో జియోసైంటిస్టు అండ్ జియోలజిస్టు యూపీఎస్సీ పరీక్షల కోసం సమర్థ వంతమైన సన్నాహాలు అనే అంశంపై వర్చువల్ ఇంటరాక్టివ్ సెషన్‌ను నిర్వహించారు. ఈ సదస్సులో భూగర్భశాస్త్రం సీనియర్ ప్రొఫెసర్, నన్నయ వీసీ జగన్నాథరావు ముఖ్యవక్తగా శుక్రవారం మాట్లాడారు. జియోలజీలో ఉన్నత శిఖరాలలో స్థిరపడ్డానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. వాటిని అందిపుచ్చుకునేందుకు సాధన ఎంతో అవసరమన్నారు. అనంతరం జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా శిక్షణా సంస్థ విశ్రాంత డైరెక్టర్ జనరల్ ఎస్.కుటుంబరావు, మేఘాలయ ప్రభుత్వ ఉన్నతాధికారి జి.హెచ్.పి.రాజు మాట్లాడారు.

ఆంధ్రజ్యోతి Sat, 27 February 2021
https://epaper.andhrajyo

## రూసా నిధులకు దరఖాస్తు చేసుకోండి

రాజానగరం: పరిశోధనలకు సంబంధించి 'రూసా' నిధులకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అధ్యాపకులకు సూచించారు. రెగ్యులర్ అధ్యాపకులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్పష్టమైన లక్ష్యాలు, ప్రామాణిక పద్ధతులతో ప్రతిపాదనలు చేయాలన్నారు.

సాక్షి తూర్పుగోదావరి Sat, 27 March 2021
https://epaper.sakshi.co

# జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాలి



యాంటీ ర్యాగింగ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపకులపతి జగన్నాథరావు

## నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి జగన్నాథరావు

దివాన్‌చెరువు, మార్చి 4: సీనియర్ విద్యార్థులు జూనియర్లకు విద్యా, పరిశోధన వంటి అన్ని అంశాల్లో మార్గదర్శకంగా ఉండాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు సూచించారు. కెరియర్ గైడెన్స్ ఇస్తూ సోదరుల్లాగ సహకరించాలన్నారు. వర్సిటీలో గురువారం యాంటీ ర్యాగింగ్, మద్యపానం, మాదకద్రవ్య దుర్వినియోగంపై స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ ఎస్.ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి వీసీ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. జీరో పర్సంట్ ర్యాగింగ్‌తో నన్నయ విశ్వవిద్యాలయం గుర్తింపు పొందిందన్నారు. ఈ ప్రత్యేకతను భవిష్యత్‌లోను కాపాడే విధంగా విద్యార్థులు మంచి వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. అడిషనల్ ఎస్పీ కె.లతామాధురి మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టంలో కఠినమైన శిక్షలు ఉన్నాయన్నారు. వాటిని గుర్తించి స్నేహభావంతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ యాంటీ ర్యాగింగ్ పోస్టర్‌ను అతిథులు ఆవిష్కరించారు. ర్యాగింగ్, మద్యపానం, మాదకద్రవ్యాలు ఉపయోగించడం వల్ల కలిగే దుష్పరిమాణాలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటకం అందరినీ ఆకర్షించింది. కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెంట్ ఎస్.లక్ష్మీకాంత్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.సోమసుందరరావు, నన్నయ రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్.టేకి, కె.రమణేశ్వరి, వి.పెర్సిస్, ఈసీ సభ్యుడు బి.జగన్మోహనరెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 05 March 2021
https://epaper.andhrajyothy.com/c/58875927

ఈనాడు
epaper.eenadu.net

# జానపద విజ్ఞానాన్ని పరిరక్షించాలి

## నన్నయ ఉపకులపతి ఆచార్య జగన్నాథరావు


సదస్సు ముగింపులో భాగంగా జానపద విజ్ఞానంపై పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ ఆచార్య జగన్నాథరావు తదితరులు

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: సాంకేతికతను ఉపయోగించి జానపద విజ్ఞానాన్ని పరిరక్షించి భావితరాలకు అందించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలో 'జానపద విజ్ఞానం- ప్రపంచీకరణ ప్రభావం' అనే అంశంపై తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ సదస్సు మంగళవారం ముగిసింది. దీనికి వీసీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జానపద గేయాలు, కళలకు మన బాల్యం చక్కని ఉదాహరణగా ఉందన్నారు. గోదావరి జానపద మ్యూజియం ఏర్పాటుకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తరఫున పూర్తి సహకారం అందిస్తామన్నారు. వైకాపా నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ జానపద విజ్ఞానం పరిరక్షించుకునేందుకు కృషి చేసిన నేదునూరి గంగాధరం సేవలు ప్రశంసనీయమన్నారు. సదస్సు కన్వీనర్ టి.సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయ సదస్సు విజయవంతానికి సహకరించిన వీసీ, రిజిస్ట్రార్, ప్రిన్సిపల్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆచార్య కృష్ణారెడ్డి, ఆచార్య జయదేవ్, ఎస్.సుధారాణి, బొలుసు వెంకట్రావు పాల్గొన్నారు.

Date : 04/03/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 12

# భారతీయ సంస్కృతీ, సంప్రదాయాల్లో పాజిటివ్ సైకాలజీ భాగం: 'నన్నయ' వీసీ



వర్క్‌షాప్‌లో ప్రసంగిస్తున్న ఉప కులపతి జగన్నాథరావు

దివాన్‌చెరువు, మార్చి 3: భారతీయ సంస్కృతీ, సంప్రదాయాల్లో పాజిటివ్ సైకాలజీ భాగమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి మొక్కా జగన్నాథరావు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలోని మనస్తత్వశాస్త్ర విభాగం, స్పృహ సైకాలజీ అలుమ్ని అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం 'పవర్ ఆఫ్ పాజిటివ్ సైకాలజీ' అంశంపై జాతీయ వర్క్‌షాప్ నిర్వహించారు. మనస్తత్వ శాస్త్ర విభాగ సహాయ ఆచార్యుడు ఎన్వీఎస్ నారాయణ కన్వీనర్‌గా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా హాజరైన వీసీ మాట్లాడుతూ ఒత్తిళ్లతో కూడిన నేటి ఆధునిక సమాజానికి పాజిటివ్ సైకాలజీ అవసరం ఎంతో వుందన్నారు. సృష్టిలో తల్లి తొలి సైకాలజిస్టు అని అభివర్ణించారు. పాజిటివ్ సైకాలజీ పై మరిన్ని పరిశోధనలు జరగాలన్నారు. రిసోర్సుపర్సన్‌గా పాల్గొన్న కోయంబత్తూరులోని పీఎస్‌జీ కళాశాల మనస్తత్వ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రూపసెల్వరాజ్ వివిధ విషయాలను వివరించారు. ముగింపు సమావేశానికి రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ హాజరై వర్క్‌షాప్‌లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందశారు. ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టేకి, సహ కన్వీనర్లు పి.రాజశేఖర్, పీఎంఎస్ మణిరమణ, పీహెచ్ఎన్‌కే భవానీ, స్పృహ అలుమ్ని అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.నాగేంద్రకిషోర్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 04 March 2021
https://epaper.andhrajyothy.com/c/58846686

## ఫ్యాకల్టీ అసోసియేట్స్‌గా ఇద్దరి నియామకం

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరీక్షల విభాగంలో ఫ్యాకల్టీ అసోసియేట్స్‌గా ఇద్దరు సహాయకులను నిమించారు. యూజీ పరీక్ష విభాగానికి డాక్టర్ ఆర్. జానకిరావు, ఎగ్జామినేషన్ కాన్ఫిడెన్షియల్ సెక్షన్‌కు డాక్టర్ ఎ.లావణ్యకుమారిని నియమించారు. వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు శనివారం వారికి నియామక పత్రాలు అందజేశారు.

సాక్షి Sun, 14 March 2021
https://epaper.sakshi

## ఫ్యాకల్టీ అసోసియేట్ల నియామకం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరీక్ష విభాగంలో ఫ్యాకల్టీ అసోసియేట్లుగా విధులు నిర్వహించేందుకు విశ్వవిద్యాలయ క్యాంపస్‌కు చెందిన ఇద్దరు సహాయాచార్యులకు ఫ్యాకల్టీ అసోసియేట్లుగా నియమించారు. దీనికి సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు వారికి ఆర్.జానకిరావును నియమించామని అన్నారు. ఎగ్జామినేషన్ కన్ఫిడెన్షియల్ సెక్షన్‌కు ఫ్యాకల్టీ అసోసియేట్‌గా ఎకనా మిక్స్ విభాగ సహాయాచార్యులు డాక్టర్ ఎ.లావణ్యకుమారిని నియమించామని చెప్పారు. నియామక పత్రాలను వారికి అందజేసి సమర్ధవంతంగా విధులు నిర్వహించి విశ్వవిద్యాలయ అభివద్ధిలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎస్.లింగారెడ్డి, విభాగ అధ్యాపకులు, సిబ్బంది

ప్రజాశక్తి Sun, 14 March 2021
epaper.prajasakti.com/c/59079165

ఈనాడు
epaper.eenadu.net

'నన్నయ' పరీక్షా విభాగంలో

## ఇద్దరు ఫ్యాకల్టీ అసోసియేట్లు

దివాన్‌చెరువు, మార్చి 13: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరీక్షావిభాగంలో ఫ్యాకల్టీ అసోసియేట్లుగా క్యాంపస్‌కు చెందిన ఇద్దరు సహాయాచార్యులను నియమించినట్లు వీసీ మొక్కా జగన్నాథరావు శనివారం తెలిపారు. సోషల్‌వర్క్ విభాగ సహాయాచార్యులు ఆర్.జానకీరావును యూజీ పరీక్షా విభాగానికి, అర్థశాస్త్రం సహాయాచార్యులు ఎ.లావణ్యకుమారిని పరీక్షావిభాగం కాన్ఫిడెన్షియల్ విభాగానికి ఫ్యాకల్టీ అసోసియేట్లుగా నియమించామన్నారు. నియామక పత్రాలను వారికి అందజేసి సమర్థవంతంగా విధులు నిర్వహించి వర్సిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వీసీ కోరారు. కార్యక్రమంలో నన్నయ రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, పరీక్షల కంట్రోలర్ ఎస్.లింగారెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 14 March 2021
https://epaper.andhrajyothy.com/c

## సమాజహితమైన సేవలందించాలి

రాజానగరం: నన్నయ విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో వాలంటీర్లు సమాజహితమైన సేవలందించాలని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు సూచించారు. వర్సిటీలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ సలహా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్‌ఎస్‌ఎస్ అధికారి కె.రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్లు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వాలంటీర్లకు లబ్ధి చేకూరేలా ప్రభుత్వం కొత్త విధానాలను త్వరలో అమలుచేయనుందన్నారు. సమన్వయకర్త బి.కెజియారాణి పాల్గొన్నారు.

Date : 18/03/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 05

## సమాజహితమైన సేవలందించాలి: నన్నయ వీసీ

దివాన్‌చెరువు, మార్చి 17: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో సమాజహితమైన సేవలందించాలని ఉపకులపతి మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ బి.కెజియారాణి ఈ ఏడాదికాలంలో నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. 2021-22కు సంబంధించిన ఎజెండాను, కార్యాచరణ ప్రణాళికను తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన వీసీ మాట్లాడుతూ కొవిడ్ కాలంలో ఉభయగోదావరి జిల్లాల్లో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు విశేష సేవలందించారన్నారు. రాష్ట్రంలోనే ఎక్కువ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లు ఉన్న నన్నయ విశ్వవిద్యాలయానికి ప్రత్యేక ప్రాధాన్యమివ్వాలని సూచించారు. తర్వాత రాష్ట్ర ఎన్‌ఎస్‌ఎస్ అధికారి కె.రమేష్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంచి కార్యక్రమాలు చేపడుతున్నాయని, వాటిని ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. రాష్ట్ర, జాతీయస్థాయి ఎన్‌ఎస్‌ఎస్‌లో నన్నయ విశ్వవిద్యాలయానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్స్ ఎస్.టేకి, కె.రమణేశ్వరి, వి.పెర్సిస్, కె.సుబ్బారావు, ఫైనాన్స్ అధికారి సత్యనారాయణ, ఫిలాంత్రపిస్ట్ అద్దంకి రాజా, క్లస్టర్ అధికారి జె.సురేష్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 18 March 2021
https://epaper.andhraj

## ఉన్నత స్థానాల్లో స్థిరపడాలి

### 'నన్నయ' ఉపకులపతి జగన్నాథరావు

దివాన్‌చెరువు, మార్చి 8: మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధించి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి మొక్కా జగన్నాథరావు ఆకాంక్షించారు. అన్నారు. మహిళా విభాగం సమన్వయకర్త కె.నూకరత్నం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. మరో అతిథి అడిషినల్ ఎస్పీ కె.లతామాధురి మాట్లాడుతూ అమ్మాయిలకు చదువు చాలా అవసరమని చెప్పారు. అధ్యాపకులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు. క్యాంపస్‌లోని కళాశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు యోగాసనాలు ప్రదర్శించారు. అడ్వకేట్ వి.ఉమామహేశ్వరి, డి.పద్మజ, వీఎస్‌కే కళాశాల ప్రిన్సిపాల్ ఏవీ రమణ, ప్రిన్సిపాల్ వి.పెర్సిస్, యూజీసీ సమన్వయకర్త వి.విజయనిర్మల, ఈసీ సభ్యురాలు కె.సునీత తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 09 March 2021 https://epaper.andhrajyothy.com/

THE HANS INDIA




Students performing yoga during International Women's Day celebrations at Adikavi Nannaya University in Rajamahendravaram

## Need to increase literacy among women stressed

HANS NEWS SERVICE
RAJAMAHENDRAVARAM

NANNAYA University vice-chancellor Prof Mokka Jagannadha Rao said that women are marching ahead on all fronts on par with men and proving their talent. Women participation is needed in all walks of life. Participating in International Women's Day celebrations held at the campus here on Monday, he underlined the need to increase literacy ratio for their overall development. Women should also put their endeavour to get success in all their efforts. Competing with men, the women are capturing various jobs and discharging their duties successfully.




Nannaya University vice-chancellor Prof Mokka Jagannadha Rao speaking at International Women's Day celebrations in Rajamahendravaram on Monday

Moreover, the women should also know about laws framed for them.

Additional superintendent of police K Latha Madhuri asked the women to know about the laws framed for them. The women are proving their mettle in security services including police and defence. Advocate Uma Maheswari, Dr Padmaja, registrar Dr Ashok, Ramaneswari, KV Ramana and others were present.

## పరిశుభ్రమైన సమాజం అవసరం : విసి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

పరిశుభ్రమైన సమాజ నిర్మాణానికి సమష్టిగా పాటు పడదామని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛత యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మాసివ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో బుధవారం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ బి.కెజియారాణి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు. స్వచ్ఛత యాక్షన్ ప్లాన్ అంటే కేవలం పరిసరాల్లో చెత్తను తొలగించడం మాత్రమే కాదని బహిరంగ ప్రదేశాల్లో ఎవరూ చెత్త, వ్యర్థపదార్థాలను వేయకుండా అవగాహన కల్పించాలని కోరారు. వ్యర్థాలను కేటాయించిన స్థలాల్లో వేయడం అలవాటు చేస్తే సమాజం పరిశుభ్రంగా ఉంటుందని స్వచ్ఛ కార్యక్రమాలతో విద్యార్థులు వ్యర్థాలను తొలగించాల్సిన అవసరం ఉండదని తెలిపారు. కాలుష్య రహిత సమాజాన్ని భవిష్యత్తు తరాలకు అందించేందుకు సమష్టిగా కృషి చేయాలని చెప్పారు. రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ చాగంటి రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు సేవాధక్పథం అలవడుతుందని అన్నారు. స్టేషన్‌ను శుభ్రపరచేందుకు వచ్చిన విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అధికారులను అభినందించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అతిథులను సన్మానించి అభినందనలు తెలిపారు. తరువాత విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో పాటు ఎస్‌కెవిటి, ఎస్‌కె.ఉమెన్స్, ఆదిత్య కళాశాలలకు చెందిన విద్యార్థులు, ప్రోగ్రామ్ అధికారులు యూనిట్లు వారీగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైలు పట్టాలు, ప్లాట్ ఫారమ్ తదితర ప్రాంతాల్లోని వ్యర్థాలను తొలగించి స్వచ్ఛత యాక్షన్ ప్లాన్ కార్యక్రమాన్ని విజవంతం చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే సిఐ రమేష్ బాబు, వైద్యశాఖ సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న విసి జగన్నాథరావు

ప్రజాశక్తి Thu, 11 March 2021 epaper.prajasakti.com/c/59017363

# జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాలి




యాంటీ ర్యాగింగ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపకులపతి జగన్నాథరావు

**నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి జగన్నాథరావు**

దివాన్‌చెరువు, మార్చి 4: సీనియర్ విద్యార్థులు జూనియర్లకు విద్యా, పరిశోధన వంటి అన్ని అంశాల్లో మార్గదర్శకంగా ఉండాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు సూచించారు. కెరియర్ గైడెన్స్ ఇస్తూ సోదరుల్లాగ సహకరించాలన్నారు. వర్సిటీలో గురువారం యాంటీ ర్యాగింగ్, మద్యపానం, మాదకద్రవ్య దుర్వినియోగంపై స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ ఎస్.ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి వీసీ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. జీరో పర్సంట్ ర్యాగింగ్‌తో నన్నయ విశ్వవిద్యాలయం గుర్తింపు పొందిందన్నారు. ఈ ప్రత్యేకతను భవిష్యత్‌లోను కాపాడే విధంగా విద్యార్థులు మంచి వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. అడిషనల్ ఎస్పీ కె.లతామాధురి మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టంలో కఠినమైన శిక్షలు ఉన్నాయన్నారు. వాటిని గుర్తించి స్నేహభావంతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ యాంటీ ర్యాగింగ్ పోస్టర్‌ను అతిథులు ఆవిష్కరించారు. ర్యాగింగ్, మద్యపానం, మాదకద్రవ్యాలు ఉపయోగించడం వల్ల కలిగే దుష్పరిమాణాలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటకం అందరినీ ఆకర్షించింది. కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెంట్ ఎస్.లక్ష్మీకాంత్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.సోమసుందరరావు, నన్నయ రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్.టేకి, కె.రమణేశ్వరి, వి.పెర్సిస్, ఈసీ సభ్యుడు బి.జగన్మోహనరెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 05 March 2021
https://epaper.andhrajyothy.com/c/58875927

# విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

**రాజానగరం, ప్రభన్యూస్ :** తల్లిదండ్రుల ఆశయాలనువిద్యార్థులు నెరవేర్చాలని ఆదికవి నన్నయవిశ్వవిద్యాలయ ఉపకులపతి జగన్నాథరావు అన్నారు.గురువారం విశ్వవిద్యాలయంలో యాంటీ ర్యాగింగ్, మద్యపానం మరియు మాదకద్రవ్య దుర్వినియోగం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ డా.ఎస్.ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, అడిషనల్ ఎస్పీ కె.లతామాధురి ఐ.పి.ఎస్, మెడికల్ సూపర్నటెండెంట్ డాక్టర్ జి.సోమసుందరరావు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపర్నటెండెంట్ ఎస్.లక్ష్మీకాంత్, రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ లు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరంలో విశ్వవిద్యాలయంలోని వివిధ కోర్సులలో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలను తెలియజేసారు. సినియర్ విద్యార్థులు జూనియర్లకు విద్యా, పరిశోధన వంటి అన్ని అంశాలలో మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. కెరియర్ గైడెన్స్ ఇస్తూ సహోదరుల్లాగా సహకరించాలని అన్నారు. తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను నేరవేర్చి కన్నవారికి, కన్నభూమికి మంచి పేరును తీసుకురావాలని చెప్పారు.



రాజమహేంద్రవరం అడిషనల్ ఎస్పీ కె.లతామాధురి మాట్లాడుతూ ర్యాంగింగ్ కు పాల్పడితే చట్టంలో కఠినమైన శిక్షలు ఉన్నాయని వాటిని గుర్తించి స్నేహభావంతో మెలగాలని అన్నారు. ర్యాగింగ్ సంబంధిత ఫిర్యాదుల కొరకు 9490760794 నెంబర్ ను సంప్రదించాలని తెలియజేసారు. అనంతరం ర్యాగింగ్, మద్యపానం మరియు మాదకద్రవ్య ఉపయోగించడవం వలన కలిగే దుష్పరిణాలమాలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటకం అందరిని ఆకర్షించింది. యూనివర్సిటీ యాంటీ ర్యాగింగ్ పోస్టర్ ను అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్.లక్ష్మీకాంత్, డాక్టర్ జి.సోమసుందరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Fri, 05 March 2021
https://epaper.prabhanews.com/c/58861554

# విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపు ఎంతో అవసరం



నాక్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న ఉపకులపతి

దివాన్‌చెరువు, ఏప్రిల్ 1: విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపు ఎంతో అవసరమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు అన్నారు. నాక్ పనులకు మొదటి ప్రాధాన్యమివ్వాలని సభ్యులకు సూచించారు. వర్శిటీలోని నాక్ కార్యాలయాన్ని గురువారం ఆయన పరిశీలించి, నాక్ కార్యనిర్వాహక కో ఆర్డినేటర్ కేవీ స్వామి, కేటగిరి సభ్యుల పనితీరుపై ఆరాతీశారు.

**» 'నన్నయ' ఉపకులపతి జగన్నాథరావు**

నాక్ గుర్తింపునకు అవసరమైన ఏడు ప్రమాణాల సమాచారాన్ని సేకరించి, నాణ్యతగా స్వీయ అధ్యయన నివేదికను సిద్ధం చేయాలని అన్నారు. మెంటార్ యూనివర్శిటీగా ఉన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ఆచార్యులు వాటిని పరిశీలించి అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తారని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వాటిని క్రోడీకరించి రిపోర్టును సిద్ధం చేయాలన్నారు. ఈ ఏడాదిలోనే నాక్ గుర్తింపు సాధిస్తామని దానికి అందరూ సహకరించి పనులు వేగవంతం చేయాలని సూచించారు.

## నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ డిజైనింగ్ చేయాలి

నన్నయ వర్శిటీ వెబ్‌సైట్‌లో ఎప్పటికప్పుడు సమాచారాన్ని అప్‌డేట్ చేసే విధంగా నాణ్యతప్రమాణాలు పాటిస్తూ డిజైనింగ్ చేయాలని వీసీ జగన్నాథరావు సూచించారు. యూనివర్శిటీ వెబ్‌సైట్ డిజైనింగ్‌పై పలు సూచనలు, సలహాలిచ్చారు. వర్శిటీలో జరుగుతున్న అన్ని సమాచారాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని, విద్యార్థులకు ఆయా కాలమ్స్‌లో పూర్తి సమాచారాన్ని అందించే విధంగా తయారు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో వెబ్ మాస్టర్ ఎం.శ్రీనివాసరావు, ఎంవీ రాఘవులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 02 April 2021
https://epaper.andhrajyothy.com/c/59506533

## నాక్ పనితీరుపై వీసీఆరా

**రాజానగరం,ప్రభన్యూస్:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నాక్ కార్యలయాన్ని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గురువారం పరిశీలిం చారు. నాక్ ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ డా.కె.వి.స్వామి, నాక్ కేటగిరిలకు చెందిన సభ్యుల పని తీరుపై ఆరా తీసారు. నాక్ గుర్తింపుకు అవసరమైన ఏడు ప్రమాణాల సమాచారాన్ని సేకరించి నాణ్యతగా సెల్ఫ్ స్టడీ రిపోర్ట్ ను సిద్ధం చేయాలని అన్నారు. మెంటర్ యూనివర్సిటీగా



ఉన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్యులు వాటిని పరిశీలించి అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తారని తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వాటిని క్రోడీకరించి నాణ్యమైన రిపోర్టును సిద్ధం చేయాలని దిశనిర్దేశం చేసారు. ఈ ఏడాదిలోనే నాక్ గుర్తింపును సాధిస్తామని దానికి అందరూ సహకరించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. నాక్ సభ్యులను ఆయా ప్రమాణాల వారిగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపు ఎంతో అవసరమని నాక్ పనికి మొదటి ప్రాధన్యతను ఇవ్వాలని సభ్యులకు స్పష్టం చేసారు.

ఆంధ్రప్రభ Fri, 02 April 2021
https://epaper.prabh

ఈనాడు
epaper.eenadu.net

గురువారం 8 ఏప్రిల్ 2021

## స్టడీ, రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు కృషి

రాజానగరం: నన్నయ విశ్వవిద్యాలయంలో అంబేడ్కర్ స్టడీ, రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. వర్శిటీలో బుధవారం ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ జయంతి సందర్భంగా 14 వరకు వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు.

Date : 08/04/2021
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 07

# ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి

దివాన్‌చెరువు, ఏప్రిల్ 3: నేటి యువత ఉన్నత లక్ష్యాలతో దేశప్రతిష్టను ఇనుమడింపజేయాలని ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు అన్నారు. కిలిమాంజరో శిఖరాన్ని అధిరోహించిన రాజమహేంద్రవరానికి చెందిన అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు ఆచంట ఉమేష్‌కుమార్‌ను శనివారం ఆయన అభినందించారు. ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో గోదావరి ఆణిముత్యం పురస్కారాన్ని వీసీ అందజేసి ఘనంగా సత్కరించారు. కృషి, పట్టుదల, ఏకాగ్రత, నమ్మకం, క్రమశిక్షణతో ఏదైనా సాధించవచ్చునని, అందుకు ఉమేష్ నిదర్శనమన్నారు. గోదావరి ఖ్యాతిని ఖండాంతరాల్లో ఇనుమడింపజేసినందుకు ఉమేష్‌కు ఈ పురస్కారాన్ని అందజేశామని ఫిలాంత్రోఫిక్ సొసైటీ అధ్యక్షుడు అద్దంకి రాజాయోనా తెలిపారు. ఉమేష్ మాట్లాడుతూ కరోనా మహమ్మారిని అంతం చేద్దాం-సంపూర్ణ ఆరోగ్య ప్రపంచాన్ని నిర్మిద్దామనే నినాదంతో గతనెల 26న ప్రారంభమై 6 రోజుల్లో కిలిమంజారో శిఖరాన్ని అధిరోహించి సరికొత్త రికార్డు సాధించానని చెప్పారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ పాల్గొన్నారు.



ఉమేష్‌ను సత్కరిస్తున్న నన్నయ వర్సిటీ వీసీ జగన్నాథరావు

ఆంధ్రజ్యోతి Sun, 04 April 2021
https://epaper.andhrajyothy.com/c/59555039

ఈనాడు
epaper.eenadu.net

## న్యాక్ గుర్తింపు సాధించాలి: వీసీ

**రాజానగరం:** నన్నయ విశ్వవిద్యాలయంలోని న్యాక్ కార్యాలయాన్ని వీసీ ఆచార్య జగన్నాథరావు గురువారం పరిశీలించారు. ఈ ఏడాది న్యాక్ గుర్తింపు సాధించేలా అధికారులు కృషి చేయాలన్నారు. వర్శిటీలో ఉన్న వెబ్‌సైట్ డిజైనింగ్‌పై వెబ్ మాస్టర్‌కు గురువారం వీసీ పలు సూచనలు చేశారు.

Date : 02/04/2021 EditionName : ANDHRA PRADESH ( EAST GODAVARI ) PageNo : 07

## 'నన్నయ'లో మార్చ్ ఫాస్ట్

రాజానగరం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వారోత్సవాల్లో భాగంగా నన్నయ యూనివర్సిటీలో విద్యార్థులు శుక్రవారం మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. తొలుత సెంట్రల్ లైబ్రరీ వద్ద ఉన్న డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ టి. అశోక్ జెండా ఊపి ప్రారంభించారు. క్యాంప్‌లోని విద్యార్థుల వసతి గృహాల నుంచి యూనివర్సిటీ ప్రధాన ముఖద్వారం వరకు సాగిన ఈ మార్చ్ ఫాస్ట్‌లో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం క్యాంపస్‌లోని ఆర్ట్స్ అండ్ కామర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజినీరింగ్, ఎడ్యుకేషన్ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, గీతాలాపన, తదితర పోటీలు నిర్వహించారు.

సాక్షి Sat, 10 April 2021
https://epaper.sakshi.com/c

## 'లా' కళాశాలలపై త్వరలో పరిశీలన కమిటీలు

రాజానగరం: యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న 'లా' కళాశాలల పై త్వరలోనే ప్రత్యేక పరిశీలన కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. కళాశాలలోని నాణ్యతాప్రమాణాలు తదితర వాటిని ఈ కమిటీలు క్షుణ్ణంగా పరిశీలించి, నివేదికను ఇస్తాయని, వాటి ఆధారంగా ఆయా కళాశాలలపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల న్యాయ కళాశాలలపై వస్తున్న విమర్శల నేపథ్యంలో అనుబంధ కళాశాలల ప్రతినిధులతో శుక్రవారం ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. న్యాయ కళాశాలల్లో తరగతుల నిర్వహణ, వసతులు, కోర్టు రూమ్స్, విద్యార్థులు, అధ్యాపకుల హాజరు, పాఠ్యాంశాల బోధన తదితర అంశాల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ టి.అశోక్, డీన్స్ డాక్టర్ కమలాకుమారి, డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, యూనివర్సిటీ అనుబంధ లా కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

సాక్షి Sat, 10 April 2021
https://epaper.sakshi.c

ఈనాడు
epaper.eenadu.net

## న్యాయ కళాశాలలపై కమిటీలు

**నన్నయ విశ్వవిద్యాలయం, (రాజానగరం):** న్యాయ కళాశాలల నాణ్యత ప్రమాణాలను అధ్యయనం చేసేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తామని నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. కమిటీ నివేదికల ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. న్యాయ కళాశాలలపై వస్తోన్న ఆరోపణలపై అనుబంధ కళాశాలల యాజమాన్యాలతో ఆయన శుక్రవారం సమావేశం నిర్వహించారు. తరగతుల నిర్వహణ, వసతులు, కోర్టురూమ్‌లు, విద్యార్థుల, అధ్యాపకుల హాజరు, బోధనా పద్ధతులు అంశాలపై శ్రద్ధ వహించాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, డా.ఎమ్.కమలకుమారి, డా.పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆచార్య జగన్నాథరావు

Date : 10/04/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 07

ఈనాడు
epaper.eenadu.net

## అంబేడ్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

**నన్నయ విశ్వవిద్యాలయం (రాజానగరం):** డా.బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని రిజిస్ట్రార్ ఆచార్య అశోక్ సూచించారు. నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో అంబేడ్కర్ వారోత్సవాల్లో భాగంగా జరిగిన మార్చ్‌పాస్ట్‌ను ఆయన ప్రారంభించారు. విద్యార్థులు, అధ్యాపకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ప్రాంగణంలో వ్యాసరచన, వక్తృత్వం, గీతాలాపన పోటీలు నిర్వహించారు. ఈసీ సభ్యుడు డా. జగన్మోహనరెడ్డి, డా రమణేశ్వరి, డా. సుబ్బారావు, డా.గోపాలకృష్ణ పాల్గొన్నారు.

Date : 10/04/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 07

## 'అంబేడ్కర్ విజ్ఞానం అపారం'



మార్చ్‌ఫాస్ట్ నిర్వహిస్తున్న విద్యార్థులు, పాల్గొన్న రిజిస్ట్రార్ అశోక్

దివాన్‌చెరువు, ఏప్రిల్ 9: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఎక్కువ పఠనంతో అపారమైన విజ్ఞానాన్ని సంపాదించుకున్నారని, తద్వారా నాయకుడిగా ఎదిగారని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అంబేడ్కర్ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ప్రాంగణంలోని కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, గీతాలాపనతో పాటు ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈసీ సభ్యుడు బి.జగన్మోహనరెడ్డి, ప్రిన్సిపాల్స్ కె.రమణేశ్వరి, కె.సుబ్బారావు, అసోసియేట్ డీన్ పి.వెంకటేశ్వరరావు. సహాయాచార్యులు ఎం.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 10 April 2021
https://epaper.andhrajyothy.com/c

## గొప్ప లాయర్లను అందించాలి

**న్యాయ కళాశాలల యాజమాన్యాలతో నన్నయ వర్సిటీ వీసీ జగన్నాథరావు సమీక్ష**

దివాన్‌చెరువు, ఏప్రిల్ 9: న్యాయ కళాశాలలు సమాజానికి గొప్ప న్యాయవాదులను అందించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి మొక్కా జగన్నాథరావు కోరారు. న్యాయ కళాశాలలపై ఇటీవల వస్తున్న ఆరోపణలకు సంబంధించి అనుబంధ న్యాయ కళాశాలల యాజమాన్యాలతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. సమాజానికి న్యాయాన్ని, ధర్మాన్ని చెప్పాల్సిన న్యాయవాదులకు నాణ్యమైన విద్య బోధించాలన్నారు. మెరుగైన. నాణ్యమైన విద్యనభ్యసించిన లాయర్లను సమాజానికి అందించాలన్నారు. అలాంటప్పుడే బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందన్నారు. అధ్యాపకులు ఆ విధంగా కృషి చేయాలని కోరారు. సమాజంలో ఉన్నత విలువలతో కూడిన న్యాయవాదులు ఎంతో మంది బాధితులకు అండగా నిలుస్తున్నారన్నారు. న్యాయ కళాశాలల్లో వసతుల మెరుగుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా జగన్నాథరావు చెప్పారు. కాకినాడ, రాజమహేంద్రవరం, భీమవరంలోని న్యాయ కళాశాలల్లో తరగతుల నిర్వహణ, వసతులు, కోర్టు గదులు, విద్యార్థులు, అధ్యాపకుల హాజరు, పాఠ్యాంశాల బోధన అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. త్వరలో ప్రత్యేక పరిశీలనా కమిటీ ఏర్పాటు చేస్తామని, ఇది న్యాయ కళాశాలల్లో నాణ్యతా ప్రమాణాలను అధ్యయనం చేసి నివేదిక సమర్పిస్తుందన్నారు. వాటి ఆధారంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, సీడీసీ డీన్ ఎం.కమలకుమారి, అసోసియేట్ డీన్ పి.వెంకటేశ్వరరావు, కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న ఉప కులపతి జగన్నాథరావు

ఆంధ్రజ్యోతి Sat, 10 April 2021
https://epaper.andhrajyothy.com/c/59689621

## 'నన్నయ'లో ఫ్యాకల్టీ అసోసియేట్స్ నియామకం

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లను ఫ్యాకల్టీ అసోసియేట్స్‌గా నియమిస్తూ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు ప్రొసీడింగ్స్ జారీ చేశారు. ప్రస్తుతం మేనేజ్‌మెంట్ విభాగంలో ఉన్న ఎ. శ్రీనివాసరావును పరీక్షల విభాగం, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగాలలోను, జువాలజీ విభాగంలో ఉన్న కె.సతీష్‌కుమార్‌ను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలో ఫ్యాకల్టీ అసోసియేట్స్‌గా నియమించారు. అలాగే యూనివర్సిటీ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ అధికారిగా డాక్టర్ బి. జగన్‌మోహన్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించారు.

సాక్షి Sun, 11 April 2021
https://epaper.sakshi.com/c/59711134

ఈనాడు
epaper.eenadu.net

## ఫ్యాకల్టీ అసోసియేట్లుగా బాధ్యతలు

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం): నన్నయ విశ్వవిద్యాలయంలో ఇద్దరు సహాయ ఆచార్యులను ఫ్యాకల్టీ అసోసియేట్లుగా నియమించామని ఉప కులపతి జగన్నాథరావు తెలిపారు. శనివారం వారికి సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను అందజేశారు.

Date : 11/04/2021 EditionName :
ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 07



దివాన్‌చెరువులో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వీసీ తదితరులు

Mon, 12 April 2021
https://epaper.andhrajyothy.c

## వర్శిటీ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి

'నన్నయ' వీసీ జగన్నాథరావు



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులతో వీసీ జగన్నాథరావు

దివాన్‌చెరువు, ఏప్రిల్ 10: సమర్థవంతంగా విధులు నిర్వహించి విశ్వవిద్యాలయ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో ఇద్దరు సహాయాచార్యులను ఫ్యాకల్టీ అసిస్టెంట్లుగా నియమించి వారికి శనివారం నియామక పత్రాలను శనివారం వీసీ అందజేశారు. మేనేజ్‌మెంట్ సహాయాచార్యులు ఎ.శ్రీనివాసరావును పరీక్షావిభాగం, ఫైనాన్స్, అకౌంట్స్ విభాగంలోను, జంతు శాస్త్ర విభాగానికి చెందిన కె.సతీష్‌కుమార్‌ను బీఆర్ అంబేడ్కర్ కేంద్ర గ్రంథాలయంలోను ఫ్యాకల్టీ అసోసియేట్లుగా నియమించామన్నారు. విశ్వవిద్యాలయం శిక్షణ, నియామక అధికారిగా బి.జగన్మోహనరెడ్డికి బాధ్యతలు అప్పగించామని వీసీ చెప్పారు. ఇంతవరకూ నియామక అధికారిగా సేవలందించిన పి.వెంకటేశ్వరరావును సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ పాల్గొన్నారు.

Sun, 11 April 2021
https://epaper.andhrajyothy.co

## 20న ఉగాది జాతీయ కవి సమ్మేళనం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ, శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యాన ప్లవనామ సంవత్సరాది సందర్భంగా ఈ నెల 20న ఉగాది కవి సమ్మేళనం ఉంటుందని నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. నన్నయ్య విశ్వవిద్యాలయంలో ముఖ్య అతిథిగా విసి ఆచార్య మొక్కా జగన్నాధరావు, రిజిస్ట్రార్ టి.అశోక్, డాక్టర్ రాయవరపు సత్యభామ, తెలుగు శాఖాధిపతి, కన్వీనర్ డాక్టర్ తరపట్ల సత్యనారాయణ పాల్గొంటారని తెలిపారు. కవి సమ్మేళనంలో పాల్గొనేవారు తమ పేర్లను 99080 66242 నెంబరుకు వాట్సాప్ చేసి నమోదు చేసుకోవాలని సూచించారు. సామాజిక అంశాలపై కవితాగానం చేయవచ్చని చెప్పారు.

Sun, 11 April 2021
epaper.prajasakti.com/c/59710927

## 'నన్నయ'లో విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో డాక్టర్ బిఆర్. అంబేద్కర్ నినాదాలతో విద్యార్థులు శనివారం మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. అంబేద్కర్ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్‌ను రిజిస్ట్రార్ ఆచార్య తుపాకుల అశోక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు ప్రోత్సాహంతో అంబేద్కర్ వారోత్సవాలను నిర్వహి స్తున్నామని, దీనిలో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. అంబేద్కర్ వారోత్సవాల్లో వివిధ కార్యక్రమాల్లో విద్యార్థులంతా పాల్గొని మహనీయుడిని స్మరించుకుంటూ ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం వ్యాసరచన, ప్రహేళిక, వక్తృత్వం గీతాలాపన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు డాక్టర్ బి.జగన్మోహనరెడ్డి డాక్టర్ కె.రమణేశ్వరి, డాక్టర్ కె.సుబ్బారావు, డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, డాక్టర్ ఎం.గోపాలకృష్ణ పాల్గొన్నారు.

Sun, 11 April 2021
epaper.prajasakti.com/c/59710

# పూలే ఆశయాలు ఆచరణాత్మకం

- నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి జగన్నాథరావు
- పలుచోట్ల ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి
- రాజమహేంద్రవరంలో పలువురు మహిళలకు సత్కారం

దివాన్‌చెరువు, ఏప్రిల్ 11: మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు ఆచరణాత్మకమైనవని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎం.జగన్నాథరావు అన్నారు. భావితరాలకు వాటిని అందించాలని కోరారు. జిల్లాలో పలు చోట్ల జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. నన్నయ వర్సిటీలో ఆయన చిత్రపటానికి వీసీ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఉన్నతమైన ఆలోచనలతో ప్రతికూల పరిస్థితుల్లో కూడా సమాజ హితం కోసం పనిచేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. స్త్రీవిద్య ఆవశ్యకతను పూలే తెలియజేశారని చెప్పారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్స్ కె.రమణేశ్వరి, కె.సుబ్బారావు, డీన్స్ వై.శ్రీనివాసరావు, ఎ.మట్టారెడ్డి, ఎస్.ఉదయ్‌భాస్కర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బి.కెజియారాణి, సహాయాచార్యులు ఎం.గోపాలకృష్ణ పాల్గొన్నారు.

రెడ్డిమణి, ద్వాసం ప్రసాద్, టీడీపీ పార్లమెంట్ మహిళా కమిటి అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, మజ్జి రాంబాబు పాల్గొన్నారు.

**వైసీపీ కార్యాలయంలో..** స్థానిక వైసీపీ కార్యాలయంలో నగర కోఆర్డినేటర్ ఆకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, నగర అధ్యక్షుడు నందెపు శ్రీనివాస్, దాని వెంకట్రావు, శెట్టిబలిజ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాలిక శ్రీను, కె.సాగర్, బీసీ సెల్ చైర్మన్

ఆంధ్రజ్యోతి Mon, 12 April 2021
https://epaper.andhrajyothy.com/c/59733259

# ప్రకృతి ఒడిగా నన్నయ ప్రాంగణం

దివాన్‌చెరువు, ఏప్రిల్ 11: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణాన్ని పచ్చని ప్రకృతిఒడిగా తీర్చిదిద్దాలన్నదే తమ ఆలోచన అని ఉపకులపతి ఎం.జగన్నాథరావు అన్నారు. వర్సిటీ ప్రాంగణంలో బీఆర్ అంబేద్కర్ గ్రీన్‌డ్రైవ్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్ ఆవరణలో వీసీ మొక్కలు నాటారు. పరిసరాలను కాలుష్యరహితంగా ఉంచడమే నిజమైన స్వచ్ఛభారత్ అన్నారు.

ఆంధ్రజ్యోతి Mon, 12 April 2021
https://epaper.andhrajyothy.com

THE HANS INDIA

# Phule remembered on his birth anniversary

HANS NEWS SERVICE
RAJAMAHENDRAVARAM

ADIKAVI Nannaya University (AKNU) vice-chancellor Prof Mokka Jagannadha Rao paid rich tributes to great social worker Jyotirao Phule on his birth anniversary here on Sunday.

Addressing on the occasion, he said Phule was a torch bearer to society and strived for its wellbeing until his last breath. He also put his efforts for women education despite many problems he faced. Phule believed education that education was very important for women's overall development and to stand on their own feet. Education also brings confidence among women, he felt. Everyone should get inspiration from Phule for his commitment, dedication and service to society, he added.

The vice chancellor advised the students to study the biography of Phule and other great personalities to know many things for their bright future.

University Registrar Dr Ashok, Professors K Ramaneswaro, K Srinivasa Rao, Y Srinivasa Rao, A Matta Reddy and other staff were present.



Nannaya University Vice-ChancellorProf Mokka Jagannadha Rao paying tributes to Jyotirao Phule in Rajamahendravaram on Sunday

# పూలే ఆశయాలు ఆచరణాత్మకం

## వీసీ జగన్నాథరావు

**రాజానగరం, ప్రభన్యూస్** : సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయాలు ఆచరణాత్మకమైనవని భవితరాలకు వాటిని అందిచాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ ఈసీ హాల్‌లో జ్యోతిరావుపూలే జయంతిని కార్యక్రమాన్ని నిర్వహించారు. వీసీ పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతమైన ఆలోచనలతో ప్రతీకూలపరిస్థితుల్లో కూడా సమాజహితం కోసం పని చేసిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని అన్నారు. స్త్రీ విద్య ఆవశ్యకతను తెలియజేసి సంఘ సంస్కరణకు పూనుకున్న మహనీయుడని తెలిపారు. పూలే ఆశయాలకు అనుగుణంగా నడుచుకొని సమాజహితం కోసం పాటుపడాలని సూచించారు. ప్రశ్వించేతత్వం కంటే పనిచేసేతత్వంతోనే ఫలితాలు అధికంగా వస్తాయని తెలియజేసారు. విశ్వ విద్యాలయ సిబ్బంది అంతా తమ పనిని తాము సమగ్రంగా నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్స్ డా.కె.



రమనేశ్వరి, డా.కె.సుబ్బారావు, డీన్స్ ఆచార్య వై.శ్రీనివాసరావు, డా.ఎ.మట్టా రెడ్డి, డా.ఎస్.ఉదయ్ భాస్కర్, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ బి.కెజియారాణి, డా.ఎం.గోపాలకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Mon, 12 April 2021
https://epaper.prabhanews.com/c/59733779

## 'నన్నయ'లో అంబేద్కర్ గ్రీన్ డ్రైవ్ ప్రోగ్రామ్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం


మొక్క నాటుతున్న విసి

ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ ప్రాంగణంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గ్రీన్ డ్రైవ్ ప్రోగ్రామ్ ఆదివారం నిర్వహిం చారు. ఎన్ఎస్-ఎస్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ ఆవరణలో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ మండుతున్న ఎండల నుండి సేదతీరేందుకు, వాతావరణంలోని కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు ఎంతో దోహదపడతాయన్నారు. విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని పచ్చని ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దాలనే ఆలోచనలో భాగంగా ప్రతి కార్యక్రమంలోనూ మొక్కలు నాటడం సాంప్రదాయంగా పాటిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.కెజియారాణి, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి Mon, 12 April 2021
epaper.prajasakti.com/c/59733371

## 'నన్నయ'కు రూ.8.30 కోట్లు


విలేకర్లతో మాట్లాడుతున్న ఎంపీ భరత్‌రామ్. చిత్రంలో వీసీ ఆచార్య జగన్నాథరావు

► ఖేల్ ఇండియా పథకంలో మంజూరు
► ఎంపీ మార్గాని భరత్‌రామ్ వెల్లడి

రాజానగరం: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఖేల్ ఇండియా' పథకం ద్వారా ఆదికవి నన్నయ యూనివర్సిటీకి మొదటి విడతగా రూ.8.30 కోట్లు మంజూరయ్యాయని రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ తెలిపారు. వీటితో వర్సిటీలో క్రీడల అభివృద్ధికి అవసరమైన వివిధ పనులు చేపట్టేందుకు అనుమతి కూడా లభించిందని చెప్పారు. సోమవారం సాయంత్రం వర్సిటీలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రూ.4.50 కోట్లతో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రూ.3.80 కోట్లతో స్విమ్మింగ్‌పూల్ ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. గతంలో ప్రతిపాదించిన విధంగా సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ ఏర్పాటుకు అవసరమైన నిధులు రెండో విడతలో మంజూరు చేసేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే 'నన్నయ'లో ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్, మానవ వనరుల అభివృద్ధి కేంద్రం ఏర్పాటు అవసరాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరుకు ప్రయత్నిస్తానన్నారు. అదేవిధంగా రాజమహేంద్రవరంలో 'నన్నయ' పేరుతో సాంస్కృతిక మ్యూజియం ఏర్పాటుకు, సాంస్కృతిక నగరంగా గుర్తింపు తీసుకువచ్చేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని ఎంపీ తెలిపారు. ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు మాట్లాడుతూ గతంలో యూనివర్సిటీకి మంజూరు చేసిన రూ.40 కోట్లు త్వరితగతిన విడుదల అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వర్సిటీ ప్రగతిని ఎంపీకి వివరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ టి.అశోక్, ప్రిన్సిపాల్స్, డీన్‌లు పాల్గొన్నారు.

సాక్షి Tue, 13 April 2021
https://epaper.sakshi.com/c/59755049

THE HANS INDIA

# AKNU to be developed into best institution, says Bharat Ram

HANS NEWS SERVICE
RAJAMAHENDRAVARAM


MP Margani Bharat Ram along with Nannaya University VC Prof MokkaJagannadha Rao addressing the media on the campus on Monday

STEPS will be initiated to develop AdikaviNannaya University (AKNU) into the best educationalinstitute in the country, which was named after AdikaviNannaya, Member of Parliament (MP)Margani Bharat Ram said.

Speaking to the media along with vice-chancellor Prof MokkaJagannadha Rao on the campus here on Monday, he said the university would also be made as hub for sports. Under Kendra Khelo India programme, an amount of Rs 8.30 crore was released for providing sports facilities.

Out of the total amount of Rs 8.30 crore, an amount of Rs 4.50 crore allotted for constructingmultipurpose stadium and Rs 3.80 crore earmarked for swimming pool. In the second phase, funds will be released for synthetic athletic track and others.

A film department will also be introduced shortly in the university, which is a long-cherished desire of the people as many persons are ready to take training in acting. Moreover, necessaryaction will be taken to merge KandukuriVeeresalingam educational institutions in the university which is a long pending demand.

Vice-Chancellor Prof MokkaJagannadha Rao asked the MP to use his good offices to get Rs 40 crore sanctioned and not released so far. He thanked the MP for his endeavour to make theuniversity as a hub for sports.

Earlier, MP Bharat inspected the ground on the campus with the officials. University registrarDr T Ashok, professors K Ramaneswari, V Persis, KS Rao and others were present.

# 'నన్నయ'ను ఉత్తమ వర్సిటీగా తీర్చిదిద్దుతాం

» విశ్వవిద్యాలయానికి రూ.8.30 కోట్ల 'ఖేలో ఇండియా' నిధులు

» ఎంపీ మార్గాని భరత్.. యూనివర్శిటీ సందర్శన

దివాన్‌చెరువు, ఏప్రిల్ 12: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని దేశంలోనే ఉత్తమ వర్సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ పరంగా పూర్తి సహాయసహకారాలు అందిస్తానని ఎంపీ మార్గాని భరత్ అన్నారు. నన్నయ యూనివర్శిటీని సోమవారం ఆయన సందర్శించి క్రీడాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను పరిశీలించారు. ప్రాంగణంలోని అంబేడ్కర్ విగ్రహానికి అంజలి ఘటించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఖేలో ఇండియా పథకంలో విశ్వవిద్యాలయానికి తొలివిడతగా రూ8.30కోట్ల నిధులతో వివిధ పనులు చేపట్టేందుకు పరిపాలనాపరమైన ఆమోదం లభించిందన్నారు. ఇందులో రూ.4.50 కోట్లతో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రూ.3.80 కోట్లతో 50 మీటర్ల సామర్థ్యంతో స్విమ్మింగ్‌పూల్ ఏర్పాటు చేస్తామన్నారు. గతంలో ప్రతిపాదించిన మేరకు సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌కు రెండోవిడతలో నిధులు విడుదలయ్యేట్టు కృషి చేస్తానన్నారు. వర్సిటీలో ఫిల్మ్ ఇనిస్టిట్యూట్, మానవ వనరులకేంద్రం ఏర్పాటుకు ఉన్న ప్రతిపాదనలు కార్యరూపం దాల్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చిస్తానన్నారు. వీసీ మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ వర్సిటీలో అభివృద్ధి పనులకు గతంలో మంజూరైన రూ.40 కోట్ల నిధులు త్వరగా విడుదల చేయించేందుకు సహకరించాలని ఎంపీని కోరారు. అడహక్ అధ్యాపకుల సమస్యలను అడహక్ సహాయాచార్యులు మణిరమణ ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఎంపీని వీసీ, విశ్వవిద్యాలయ అధికార్లు ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్స్ కె.రమణేశ్వరి, వి.పెర్సిస్, కె.సుబ్బారావు, విశ్వవిద్యాలయ అధికారులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులుఅర్పిస్తున్న ఎంపీ భరత్

## ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎంపీ భరత్ అన్నారు. స్థానిక ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన మీట్ యువర్ ఎంపీ కార్యక్రమంలో భాగంగా పలు సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల నుంచి ఆయన విజ్ఞాపనలు స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

ఆంధ్రజ్యోతి Tue, 13 April 2021
https://epaper.andhrajyothy.com/c/59754444

'నన్నయ'ను ఉత్తమ వర్సిటీగా తీర్చిదిద్దుతాం

» విశ్వవిద్యాలయానికి రూ.8.30 కోట్ల 'ఖేలో ఇండియా' నిధులు

» ఎంపీ మార్గాని భరత్.. యూనివర్శిటీ సందర్శన

దివాన్‌చెరువు, ఏప్రిల్ 12: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని దేశంలోనే ఉత్తమ వర్సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ పరంగా పూర్తి సహాయసహకారాలు అందిస్తానని ఎంపీ మార్గాని భరత్ అన్నారు. నన్నయ యూనివర్శిటీని సోమవారం ఆయన సందర్శించి క్రీడాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను పరిశీలించారు. ప్రాంగణంలోని అంబేడ్కర్ విగ్రహానికి అంజలి ఘటించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఖేలో ఇండియా పథకంలో విశ్వవిద్యాలయానికి తొలివిడతగా రూ8.30కోట్ల నిధులతో వివిధ పనులు చేపట్టేందుకు పరిపాలనాపరమైన ఆమోదం లభించిందన్నారు. ఇందులో రూ.4.50 కోట్లతో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రూ.3.80 కోట్లతో 50 మీటర్ల సామర్థ్యంతో స్విమ్మింగ్‌పూల్ ఏర్పాటు చేస్తామన్నారు. గతంలో ప్రతిపాదించిన మేరకు సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌కు రెండోవిడతలో నిధులు విడుదలయ్యేట్టు కృషి చేస్తానన్నారు. వర్సిటీలో ఫిల్మ్ ఇనిస్టిట్యూట్, మానవ వనరులకేంద్రం ఏర్పాటుకు ఉన్న ప్రతిపాదనలు కార్యరూపం దాల్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చిస్తానన్నారు. వీసీ మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ వర్సిటీలో అభివృద్ధి పనులకు గతంలో మంజూరైన రూ.40 కోట్ల నిధులు త్వరగా విడుదల చేయించేందుకు సహకరించాలని ఎంపీని కోరారు. అడహక్ అధ్యాపకుల సమస్యలను అడహక్ సహాయాచార్యులు మణిరమణ ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఎంపీని వీసీ, విశ్వవిద్యాలయ అధికార్లు ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్స్ కె.రమణేశ్వరి, వి.పెర్సిస్, కె.సుబ్బారావు, విశ్వవిద్యాలయ అధికారులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులుఅర్పిస్తున్న ఎంపీ భరత్

ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎంపీ భరత్ అన్నారు. స్థానిక ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన మీట్ యువర్ ఎంపీ కార్యక్రమంలో భాగంగా పలు సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల నుంచి ఆయన విజ్ఞాపనలు స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

ఆంధ్రజ్యోతి Tue, 13 April 2021
https://epaper.andhrajyothy.com/c/59754444

ఈనాడు
epaper.eenadu.net

## నన్నయకు రూ.8.30కోట్లు మంజూరు


వర్సిటీలో మైదానాన్ని పరిశీలిస్తున్న ఎంపీ

**నన్నయ విశ్వవిద్యాలయం:** నన్నయ విశ్వవిద్యాలయాన్ని దేశంలోనే ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకున్నామని ఎంపీ మార్గాని భరత్ తెలిపారు. సోమవారం ఆయన వర్సిటీని సందర్శించారు. కేంద్ర ఖేలో ఇండియా పథకంలో నన్నయ విశ్వవిద్యాలయంలో రూ.8.30కోట్లతో వివిధ పనులు చేపట్టేందుకు ఆమోదం లభించిందన్నారు. వర్సిటీ అభివృద్ధికి మరింత సహకారం అందించాలని వీసీ జగన్నాథరావు ఎంపీను కోరారు.

Date : 13/04/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 08

## ఎంబిఎ, ఎంసిఎ స్పాట్ కౌన్సెలింగ్

**ప్రజాశక్తి–రాజమహేంద్రవరం**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో శనివారం ఎంబిఎ, ఎంసిఎ సీట్లకు స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఐసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరై నన్నయ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో సీట్లను సంపాదించుకున్నారు. వీరికి విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు ప్రవేశపత్రాలను అందజేసి వివరాలు తెలిపారు. రాజమహేంద్రవరం క్యాంపస్‌లో ఎంబిఎ 4 సీట్లు, ఎంసిఎ 5 సీట్లు, కాకినాడ క్యాంపస్‌లో ఎంబిఎ 8 సీట్లు, ఎంసిఎ 6 సీట్లు, తాడేపల్లిగూడెం క్యాంపస్‌లో ఎంబిఎ 4 సీట్లు భర్తీ అయ్యాయని తెలిపారు. రాజమహేంద్రవరం క్యాంపస్‌లో ఎంబిఎ టూరిజం అండ్ హాస్పిటాలిటీ కోర్సుల్లో, కాకినాడ తాడేపల్లిగూడెం క్యాంపస్‌లో ఎంబిఎ సీట్లు పరిమితంగా ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు.

ప్రజాశక్తి Sun, 18 April 2021
epaper.prajasakti.com/c/59865450

## ఎంబీఏ, ఎంసీఏ స్పాట్ కౌన్సిలింగ్

**రాజానగరం, ప్రభన్యూస్** : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం లో ఎంబీఏ ఎంసీఏ స్పాట్ కౌన్సిలింగ్ ను శనివారం నిర్వహించారు. ఐసెట్ లో అర్హత సాధించిన విద్యార్థులు కౌన్సిలింగ్ కు హాజరై నన్నయ విశ్వవిద్యాలయం క్యాంపస్ లో సీట్లును సంపాదించుకున్నారు. వీరికి వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ప్రవేశ పత్రాలను అందజేసి వివరాలు తెలియజేశారు. ఐసెట్ లో అర్హత సాధించిన విద్యార్థులకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంబీఏ ఎంసీఏ కౌన్సిలింగ్ నిర్వహించామని అన్నారు. రాజమహేంద్రవరం క్యాంపస్ లో ఎంబీఏ 4 సీట్లు ఎంసీఏ 5 సీట్లు, కాకినాడ క్యాంపస్ లో ఎంబీఏ 8 సీట్లు ఎంసీఏ 6 సీట్లు, తాడేపల్లిగూడెం క్యాంపస్ లో ఎంబీఏ 4 సీట్లు భర్తీ అయ్యాయని తెలిపారు. రాజమహేంద్రవరం క్యాంపస్ లో ఎంబీఏ టూరిజం అండ్ హాస్పిటాలిటీ కోర్సులలో , కాకినాడ తాడేపల్లిగూడెం క్యాంపస్ లలో ఎంబీఏ సీట్లు పరిమితంగా ఖాళీలు ఉన్నాయని అర్హత ఆసక్తిగల విద్యార్థులు యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ విభాగాన్ని సంపాదించాలని చెప్పారు. ఎంబీఏ ఎంసీఏ లో ప్రవేశాలు సంపాదించుకున్న విద్యార్థులు ఆయా విభాగాల అధ్యాపకులకు రిపోర్ట్ చేసి ఆన్లైన్ తరగతులకు హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డా.డి. జ్యోతిర్మయి, అసోసియేట్ డైరెక్టర్స్ డా.కె.విస్వామి, డా.కె. దీప్తి పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Sun, 18 April 2021
https://epaper.prabhanews.com/c/59865492

## 'నన్నయ'లో ఎంబీఏ, ఎంసీఏ కౌన్సెలింగ్

దివాన్‌చెరువు, ఏప్రిల్ 17: ఐసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు ఎంబీఏ, ఎంసీఏ కౌన్సెలింగ్ నిర్వహించినట్లు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు తెలిపారు. కౌన్సెలింగ్‌కు హాజరై నన్నయ క్యాంపస్‌లో సీట్లు పొందిన వారికి వీసీ ప్రవేశపత్రాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరం క్యాంపస్‌లో ఎంబీఏ 4 సీట్లు, ఎంసీఏ 5 సీట్లు, కాకినాడ క్యాంపస్‌లో ఎంబీఏ 8 సీట్లు, ఎంసీఏ 6 సీట్లు, తాడేపల్లిగూడెం క్యాంపస్‌లో 4 ఎంబీఏ సీట్లు భర్తీ అయ్యాయని తెలిపారు. ఎంబీఏ, ఎంసీఏలలో ప్రవేశాలు పొందిన విద్యార్థులు ఆయా విభాగాల అధ్యాపకులకు రిపోర్టుచేసి ఆన్‌లైన్‌లో తరగతులకు హాజరుకావాలని సూచించారు. రాజమహేంద్రవరం క్యాంపస్‌లో ఎంబీఏ టూరిజం అండ్ హాస్పిటాలిటీ కోర్సులలోను, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్‌లలో ఎంబీఏ సీట్లు పరిమితంగా ఖాళీలున్నాయని చెప్పారు. అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు విశ్వవిద్యాలయ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ విభాగాన్ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డి.జ్యోతిర్మయి, అసోసియేట్ డైరెక్టర్లు కె.వి.స్వామి, కె.దీప్తి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 18 April 2021
https://epaper.andhrajyothy.c

## సమాజ హితానికి సాహిత్యం దోహదం

» నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి జగన్నాథరావు

» యూనివర్శిటీలో జాతీయ కవి సమ్మేళనం



సమావేశంలో మాట్లాడుతున్న ఉపకులపతి జగన్నాథరావు

దివాన్‌చెరువు, ఏప్రిల్ 20: సమాజ హితానికి సాహిత్యం ఎంతో దోహదపడుతుందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి మొక్కా జగన్నాథరావు అన్నారు. కష్టాలైనా, కన్నీళ్లైనా, కరోనాలైనా సాహిత్యం తనదైన శైలిలో ప్రజలను చైతన్యవంతులను చేస్తుందని చెప్పారు. విశ్వవిద్యాలయంలో ప్లవ నామ సంవత్సర ఉగాది జాతీయ కవి సమ్మేళనాన్ని తెలుగు శాఖ, శ్రీశ్రీ కళా వేదిక సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. తరపట్ల సత్యనారాయణ కన్వీనర్‌గా వ్యవహరించారు. సెట్రాజ్ సీఈవో ఎం.భానుప్రకాష్, శ్రీశ్రీ కళా వేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వస్తున్న సాహిత్యం, కవుల ధోరణి, కథా వస్తువుల ఎంపిక తదితర అంశాలను ప్రస్తావించారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఫిలాంత్రోఫిక్ సొసైటీ అధ్యక్షుడు అద్దంకి రాజా, శ్రీశ్రీ కళా వేదికకు చెందిన చిద్దం సునీత, చిట్టి లలిత, ఐడ్ల సంధ్య వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు, కవయిత్రిలు పాల్గొన్నారు.

### కవి కనకరాజుకు సత్కారం

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 20: రాజమహేంద్రవరానికి చెందిన కవి, ఏలేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకుడు వోలుపు కనకరాజును ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఘనంగా సత్కరించారు. మంగళవారం వర్శిటీలో జరిగిన కవి సమ్మేళనంలో కనకరాజును వీసీ మొక్కా జగన్నాథరావు, రిజిస్ట్రార్ టి.అశోక్, తెలుగు శాఖాధిపతి తరపట్ల సత్యనారాయణ, శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తి మండ ప్రతాప్ సత్కరించారు.

ఆంధ్రజ్యోతి Wed, 21 April 2021
https://epaper.andhrajyothy.com/c/59928502

ఈనాడు
epaper.eenadu.net

## ప్రజలను చైతన్యం చేసేదే సాహిత్యం

**రాజానగరం, ప్రభన్యూస్ :** విద్యార్థి దశ నుండే యువత ఆయా రంగాలకు సంబంధించిన ఉద్యోగ నైపుణ్యాలను అలవర్చుకోవాలని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం విటైగర్ సిస్టమ్స్ ఇండియ సంస్థ ప్లెస్మెంట్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ విద్యార్థిదశలోనే యువత లాగ్వేజ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ పై పట్టు సాధించాలని అన్నారు. నైణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా చక్కని ఉద్యోగావకాశాలు లబిస్తాయని తెలిపారు. అనంతరం విటైగర్ సిస్టమ్స్ ఇండియ ప్రైవేట్ లిమిటెడ్ లో మార్కెటింగ్ మేనేజర్, గ్రాఫిక్ డిజైనర్, వెబ్ డిజైనర్, సాఫ్ట్ వేర్ డెవలప్పర్, బిజినెస్ ఎనలిస్ట్ వంటి వివిధ పోస్టుల భర్తికి సంబంధించి వ్రాత పరీక్షను నిర్వహించారు. బిటెక్, బిఈ, ఎంటెక్, ఎంసిఏ(సిఎస్ లేదా ఐటి విద్యార్థులు)తో పాటు ఎంబిఏ., బిసిఏ., బి.బి.ఎం. విద్యార్థులు హాజరై పరీక్షలు వ్రాసారు. వీటిలో అర్హత సాధించిన వారికి ఆన్‌లైన్ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తారని యూనివర్సిటీ స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ డా.బి.జగన్మోహనరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ డా.బి.జగన్మోహనరెడ్డి, ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్, విటైగర్ సిస్టమ్స్ ఇండియ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్.ఆర్ విద్యాదేవరాజ్ పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Tue, 27 July 2021
https://epaper.prabhanews.com/c/62073676

ఈనాడు
epaper.eenadu.net

## సాంకేతిక భద్రతపై దృష్టిసారించాలి: వీసీ

**రాజానగరం:** ప్రస్తుతం తరుణంలో మానవ జీవితాలు పూర్తిగా సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడి ఉన్నాయని, ఆ సమాచారాన్ని భద్రపరచుకోవడంపై దృష్టిసారించాల్సిన అవసరం ఉందని నన్నయ వర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు పేర్కొన్నారు. వర్సిటీ ఎస్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అయిదు రోజులపాటు నిర్వహించే 'అంతర్జాతీయ ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్' సోమవారం ప్రారంభమైంది.

● విద్యార్థి దశ నుంచే యువత ఉద్యోగ నైపుణ్యాలు పెంచుకోవాలని మరో

Date : 27/07/2021
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 07

## 26న 'నన్నయ'లో ప్లేస్మెంట్ డ్రైవ్

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఈ నెల 26న విటైగర్ సిస్టమ్స్ ఆధ్వర్యంలో ప్లేస్మెంట్ డ్రైవ్ జరగనుందని స్కిల్ డెవలప్‌మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.జగన్ మోహన్‌రెడ్డి తెలిపారు. మార్కెటింగ్ మేనేజర్, గ్రాఫిక్ డిజైనర్, వెబ్ డిజైనర్, సాఫ్ట్‌వేర్ డెవలపర్స్, బిజినెస్ ఎనలిస్ట్ వంటి పోస్టులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారన్నారు. ఎంపికయిన వారికి నెలకు రూ.16 వేల నుంచి రూ.18 వేల వేతనంతో శిక్షణ ఇచ్చి, అనంతరం రూ.20 వేల నుంచి రూ.24 వేలు వరకు వేతనాలు చెల్లిస్తారన్నారు. బీటెక్, ఎంటెక్, బీఈ, ఎంసీఏ (సీఎస్/ఐటీ) ఎంబీఏ, ఎంసీఏ, బీబీఎం విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు.

సాక్షి Sat, 24 July 2021
https://epaper.sakshi.com/c/61

## కణాలు, అణువులపై లోతైన పరిశోధనలు

రాజానగరం: కణాలు, అణువుల స్థాయిలో అవగాహన చేసుకునేందుకు లోతైన పరిశోధనలు జరగుతున్నాయని నన్నయ వర్సిటీ జువాలజీ సహాయ అధ్యాపకుడు డాక్టర్ ఎ.మట్టారెడ్డి తెలిపారు. వర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినియమ్ లెక్చర్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కణాలు, అణువుల స్థాయిలో వివిధ ఔషధాలు ఏ విధంగా పనిచేస్తాయనే అంశాలను వివరించారు. శరీరంలోని అవయవాలు, వాటిలోని కణాలు, అణువుల స్థాయిలో పరిశోధన చేయడం ఎంతో ఆసక్తికరమైన అంశమన్నారు.

సాక్షి తూర్పుగోదావరి
Sun, 01 August 2021
https://epaper.sakshi.c

## కాకినాడ పీఆర్ కళాశాలకు గ్రీన్ చాంపియన్ సర్టిఫికెట్

రాజానగరం: నన్నయ వర్సిటీకి అనుబంధంగా ఉన్న కాకినాడలోని పీఆర్ ప్రభుత్వ కళాశాలకు 'జిల్లా గ్రీన్ చాంపియన్ సర్టిఫికెట్' లభించింది. స్వచ్ఛత కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా భారత ప్రభుత్వం, గాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్, డిపార్టుమెంట్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్స్ ఈ కళాశాలను ఎంపిక చేశాయి. శనివారం ఆన్‌లైన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆ కళాశాలకు సర్టిఫికెట్ అందజేశాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కలెక్టరు చేవూరి హరికిరణ్, 'నన్నయ' వర్సిటీ వీసీ జగన్నాథరావు, పీఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్, ఆర్‌జేడీ డాక్టర్ సి.కృష్ణ పాల్గొన్నారు.

సాక్షి తూర్పుగోదావరి
Sun, 01 August 2021
https://epaper.sakshi.com/

## పిఆర్ కాలేజీకి గ్రీన్ ఛాంపియన్ సర్టిఫికెట్

ప్రజాశక్తి-కాకినాడ

పిఠాపురం రాజాస్ ప్రభుత్వ కళాశాల 'జిల్లా గ్రీన్ ఛాంపియన్ సర్టిఫికెట్' కైవసం చేసుకుంది. స్వచ్ఛత కార్యచరణ ప్రణాళిక, అమలులో జిల్లాలోని పిఆర్.కాలేజీని గుర్తించి సర్టిఫికెట్ ప్రదానం చేశారు. శనివారం ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ చేవూరి హరికిరణ్, నన్నయ యూనివర్సిటీ విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు, పిఆర్ కాలేజ్ ప్రిన్సిపల్, ఆర్‌జెడి డాక్టర్ సి.కష్ణ హాజరయ్యారు. పి.ఆర్ కళాశాల యాజమాన్యానికి శుభాకాంక్షలను తెలిపారు. జిల్లా కలెక్టర్‌గా హరికిరణ్ బాధ్యతలు స్వీకరించి, తొలి సమావేశంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పిఆర్ కాలేజ్ ప్రిన్సిపల్, ఆర్‌జెడి డాక్టర్ సి.కృష్ణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టకర్ టి.కె.వి.శ్రీనివాసరావు, పివి.కృష్ణన్ రావు, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
Sun, 01 August 2021
epaper.prajasakti.com/c/62182630

# విద్యాభివృద్ధికి సమష్టిగా కృషిచేద్దాం

**అనుబంధ కళాశాలల ప్రతినిధులకు సూచించిన 'నన్నయ' వీసీ జగన్నాథరావు**

రాజానగరం: ఉభయ గోదావరి జిల్లాల్లో ఉన్నత విద్యాభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దామని నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. ఇందుకు అవసరమైన పూర్తి సహకారాన్ని యూనివర్సిటీ అందిస్తుందన్నారు. అనుబంధ కళాశాలల మేనేజ్‌మెంట్, ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సోమవారం ఆయన ఆన్‌లైన్‌లో సమావేశమయ్యారు. కళాశాలలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారు వీసీ దృష్టికి తీసుకు వచ్చారు. వాటిపై సానుకూలంగా స్పందించిన వీసీ కాలేజీలకు ఎక్స్టెన్షన్ ఆఫ్ అప్రూవల్ (ఈఓఏ), ఎక్స్టెన్షన్ ఆఫ్ పర్మిషన్ (ఈఓపీ) విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. అలాగే పర్మినెంట్ అఫిలియేషన్, పరీక్ష ఫీజులను తగ్గించే విషయమై సంబంధిత విభాగాల అధికారులతో చర్చించి, నిర్ణయం తీసుకుంటామన్నారు. ఏదిఏమైనా కళాశాలలు యూనివర్సిటీతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుని పనిచేయడం మంచి పరిణామమన్నారు. సమావేశంలో యూనివర్సిటీ కాలేజ్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ ఎం. కమలకుమారి, అసోసియేట్ డీన్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు, ఫ్యాకల్టీ అసోసియేట్ డాక్టర్ పి. రాజశేఖర్, మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు కె.నరసింహారావు, వి. జనార్దనరావు, మహ్మద్ హబీబ్ బాషా, ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ ప్రతినిధులు పి. కృష్ణవర్మ, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Tue, 03 August 2021
https://epaper.sakshi.com/c/62274175

# సహజ వనరుల లభ్యతపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జియోలజీ, జియోఫిజిక్స్ పరిశోధకులు, విద్యార్థులు సహజ వనరుల లభ్యతపై అవగాహన పెంచుకోవాలని ఒఎన్‌జిసి మాజీ జనరల్ మేనేజర్ సివి.రావు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్టమెంట్ ఆఫ్ జియోలజీ, స్టూడెంట్స్ ఛాప్టర్, సొసైటీ ఆఫ్ పెట్రోలియం జియోఫిసిసిస్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ వెబినార్‌ను మంగళవారం నిర్వహించారు. 'సంప్రదాయేతర శక్తి వనరులు: భారతీయ ధృక్పథం' అనే అంశంపై జరిగిన వెబినార్‌కు జియోలజీ విభాగ సహాచార్యులు డాక్టర్ కెవి.స్వామి కన్వీనర్‌గా వ్యవహరించారు. కీలక ఉపన్యాసకులుగా రావు హాజరై మాట్లాడారు. జియోలజీ మరియు జియోఫిజిక్స్ విద్యార్థులు, పరిశోధకులు సంప్రదాయేతర చమురు, గ్యాస్ శక్తి వనరుల లభ్యతపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ వనరులను ఎలా గుర్తించాలి, వెలికితీయడంలో ఎదురయ్యే సవాళ్లను వివరించారు. సహజవనరుల లభ్యతకు అభివద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏ విధంగా ఉపయోగించవచ్చు అనే అంశాలను క్షుణంగా తెలియజేసారు. అనంతరం సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ నిమిషావేదాంతి మాట్లాడారు. గ్యాస్ అన్వేషణపై పలు అంశాలు వివరించారు.

ప్రజాశక్తి Wed, 04 August 2(
epaper.prajasakt:

# విద్యాభివృద్ధికి సమష్టిగా కృషిచేద్దాం

**అనుబంధ కళాశాలల ప్రతినిధులకు సూచించిన 'నన్నయ' వీసీ జగన్నాథరావు**

రాజానగరం: ఉభయ గోదావరి జిల్లాల్లో ఉన్నత విద్యాభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దామని నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. ఇందుకు అవసరమైన పూర్తి సహకారాన్ని యూనివర్సిటీ అందిస్తుందన్నారు. అనుబంధ కళాశాలల మేనేజ్‌మెంట్, ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సోమవారం ఆయన ఆన్‌లైన్‌లో సమావేశమయ్యారు. కళాశాలలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారు వీసీ దృష్టికి తీసుకు వచ్చారు. వాటిపై సానుకూలంగా స్పందించిన వీసీ కాలేజీలకు ఎక్స్టెన్షన్ ఆఫ్ అప్రూవల్ (ఈఓఏ), ఎక్స్టెన్షన్ ఆఫ్ పర్మిషన్ (ఈఓపీ) విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. అలాగే పర్మినెంట్ అఫిలియేషన్, పరీక్ష ఫీజులను తగ్గించే విషయమై సంబంధిత విభాగాల అధికారులతో చర్చించి, నిర్ణయం తీసుకుంటామన్నారు. ఏదిఏమైనా కళాశాలలు యూనివర్సిటీతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుని పనిచేయడం మంచి పరిణామమన్నారు. సమావేశంలో యూనివర్సిటీ కాలేజ్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ ఎం. కమలకుమారి, అసోసియేట్ డీన్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు, ఫ్యాకల్టీ అసోసియేట్ డాక్టర్ పి. రాజశేఖర్, మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు కె.నరసింహారావు, వి. జనార్దనరావు, మహ్మద్ హబీబ్ బాషా, ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ ప్రతినిధులు పి. కృష్ణవర్మ, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Tue, 03 August 2021
https://epaper.sakshi.com/c/62274175

epaper.eenadu.net

బుధవారం 4 ఆగస్టు 2021

## వనరుల లభ్యతపై అవగాహన

రాజానగరం, న్యూస్‌టుడే: జియోలజీ, జియోఫిజిక్స్ పరిశోధకులు, విద్యార్థులు సహజ వనరుల లభ్యతపై అవగాహన పెంచుకోవాలని ఓఎన్‌జీసీ పూర్వ జీఎం సి.వి.రావు సూచించారు. నన్నయ వర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జియోలజీ స్టూడెంట్స్ చాప్టర్, సొసైటీ ఆఫ్ పెట్రోలియం జియోఫిజిక్స్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ వెబినార్‌లో మాట్లాడారు. ★ ఇన్‌స్ట్రుమెంటేషన్-కంట్రోల్ ఇంజినీరింగ్‌లో సవాళ్లను సమర్థంగా అధిగమించి అవకాశాలను అందిపుచ్చుకోవాలని కిన్నెర కిరణ్ అన్నారు. నన్నయ వర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్-ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ వెబినార్ నిర్వహించారు.

Date : 04/08/2021 EditionName : ANDHRA PRADESH ( EAST GODAVARI ) PageNo : 07

## ఇంజనీరింగ్‌లో అవకాశాలు అందిపుచ్చుకోవాలి

రాజానగరం: ఇనుస్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్ ఇంజినీరింగ్‌లో సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటూ అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఫెలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలి కమ్యూనికేషన్ ఇంజినీర్స్ సీనియర్ మెంబర్ కిన్నెర కిరణ్ అన్నారు. నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, డిపార్టుమెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇనుస్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో మంగళవారం నేషనల్ వెబినార్ నిర్వహించారు. 'ఇనుస్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్ ఇంజినీరింగ్‌లో సవాళ్లు, అవకాశాలు' అనే అంశంపై నిర్వహించిన ఈ వెబినార్‌లో రీసోర్స్‌పర్సన్‌గా పాల్గొన్న కిన్నెర కిరణ్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు ప్రక్రియలో కొత్తగా వస్తున్న మార్పులు, సవాళ్ల గురించి వివరించారు. ఇందులో ఉన్న ఉపాధి, ఉద్యోగా వకాశాలను వివరిస్తూ అందుకు అవసరమైన మార్గ నిర్దేశం చేశారు. జె. హనుమంతు కన్వీనర్‌గా వ్యవహరించిన ఈ వెబినార్‌లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.పెర్సిస్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Wed, 04 August 2021 https://epaper.sakshi.co

## అవకాశాలను అందిపుచ్చుకోవాలి

### ఐఈటీఈ సీనియర్ సభ్యుడు కిన్నెర కిరణ్

దివాన్‌చెరువు, ఆగస్టు 3: ఇన్స్ట్రుమెంటేషన్, కంట్రోల్ ఇంజనీరింగ్‌లో సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్(ఐఈటీఈ) సీనియర్ సభ్యుడు కిన్నెర కిరణ్ తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లోని ఈఐఈ విభాగం ఆధ్వర్యంలో ఇన్స్ట్రుమెంటేషన్, కంట్రోల్ ఇంజనీరింగ్‌లో సవాళ్లు, అవకాశాలపై మంగళవారం జాతీయ వెబినార్ నిర్వహించారు. కిరణ్ రీసోర్స్ పర్సన్‌గా హాజరై కృత్రిమ మేధస్సు ప్రక్రియలో కొత్తగా వస్తున్న మార్పులు, సవాళ్లను వివరించారు. యంత్రాలను ఉపయోగించడంలో ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజనీర్ల పాత్ర ఆవశ్యకతను తెలిపారు. ఈఐఈ విద్యార్థులకు, పరిశోధకులకు ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.పెర్సిస్, కన్వీనర్ జె.హనుమంతు పాల్గొన్నారు.

# రానున్న కాలం నానో టెక్నాలజీదే

## 'నన్నయ' వీసీ ఆచార్య జగన్నాథరావు

రాజానగరం: శాస్త్ర, సాంకేతిక రంగాల్లో నానో టెక్నాలజీ కీలకపాత్ర పోషిస్తుందని, రాబోయే కాలంలో అన్ని రంగాల్లోనూ దీనిని ఉపయోగిస్తారని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీలో ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో 'అగ్రి నానో టెక్నాలజీస్ అండ్ డైలెక్ట్రిక్ మెటీరియల్స్' అనే అంశంపై బుధవారం నేషనల్ వెబినార్ నిర్వహించారు. ఆహార ఉత్పత్తుల్లో అగ్రి - నానో టెక్నాలజీ ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందన్నారు. ఉత్పత్తి, భద్రత, వాతావరణ మార్పు, రవాణా వంటి అనేక వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ అంశాలపై నానో టెక్నాలజీ ప్రభావం ఉంటుందన్నారు. దీనిపై మరిన్ని పరిశోధనలు చేయవలసిన అవసరం ఉందని, తద్వారా సమాజాభివృద్ధికి అనేక సత్ఫలితాలను అందుకోవచ్చన్నారు. డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి కన్వీనర్‌గా వ్యవహరించిన ఈ వెబినార్‌కి రిసోర్సుపర్సన్‌గా ఆచార్య ఎన్జీరంగా అగ్రి కల్చరల్ యూనివర్సిటీ (తిరుపతి) ప్రిన్సిపాల్ సైంటిస్టు డాక్టర్ టీఎస్‌వీకేవీ ప్రసాద్ వ్యవహరించారు. గీతమ్ స్కూల్ ఆఫ్ సైన్సెస్ (హైదరాబాద్) సహాయాచార్యులు డాక్టర్ టి.విశ్వం తదితరులు మాట్లాడుతూ అగ్రి - నానో టెక్నాలజీస్ అండ్ డైలెక్ట్రిక్ మెటీరియల్స్‌పై పలు విషయాలను తెలియజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ టి.అశోక్, ఈసీ మెంబర్స్ డాక్టర్ కేఎస్ రమేష్, డాక్టర్ బి.జగన్‌మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రమణేశ్వరి, కో కన్వీనర్స్ డాక్టర్ వై.సుష్మప్రియ, వి.రాజశేఖర్, స్పృహ అలూమ్ని అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సాక్షి Thu, 05 August 2021
https://epaper.sakshi.com/c/62271660

ఈనాడు
epaper.eenadu.net

7

## నానో టెక్నాలజీ కీలక పాత్ర

రాజానగరం : శాస్త్ర, సాంకేతిక రంగాలలో నానో టెక్నాలజీది కీలక పాత్ర అని నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. వర్సిటీ ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం అగ్రి-నానో టెక్నాలజీ అండ్ డైలెక్ట్రిక్ మెటీరియల్స్ అంశంపై వెబినార్ నిర్వహించారు. ఫిజిక్స్ విభాగాధ్యాపకురాలు ఎస్.రాజ్యలక్ష్మి కన్వీనర్‌గా వ్యవహరించిన ఈ వెబినార్‌లో వీసీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత ఆధునిక యుగంలో అన్ని రంగాల్లో నానో టెక్నాలజీ విప్లవాత్మక మార్పులను తీసుకు వస్తోందన్నారు. రిసోర్స్ పెర్సన్‌గా ఆచార్య ఎన్‌జీ రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ (తిరుపతి) ప్రిన్సిపల్ సైంటిస్ట్ టీఎస్వీకేవీ ప్రసాద్, గీతమ్ స్కూల్ ఆఫ్ సైన్సెస్ (హైదరాబాద్) సహాయాచార్యులు టి.విశ్వం అగ్రి-నానో టెక్నాలజీపై పలు విషయాలను వివరించారు.

Date : 05/08/2021 EditionName : ANDHRA PRADESH ( EAST GODAVARI ) PageNo : 07

## వేగంగా 'నాక్' గుర్తింపు యత్నాలు

రాజానగరం: యూనివర్సిటీకి 'నాక్' గుర్తింపు కోసం చేస్తున్న యత్నాలను మరింత వేగవంతం చేయాలని నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. 'నాక్' సాధన కమిటీ సభ్యులతో గురువారం సమీక్ష నిర్వహించారు. యూనివర్సిటీ అభివృద్ధికి 'నాక్' ఎంతో అవసరమని, దానిని గుర్తెరిగి ప్రతి ఒక్కరూ పట్టుదలగా పనిచేయాలన్నారు. 'నాక్' మార్గదర్శకాలను ఫాలో అవుతూ అవసరమైన ఏడు అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. సెల్ఫ్ స్టడీ రిపోర్టు (ఎస్ఎస్ఆర్) ద్వారా 70 శాతం మార్కులు వస్తాయి కాబట్టి అందుకు అవసరమైన సమాచారాన్ని చక్కగా ప్రదర్శించాలన్నారు. సమష్టి కృషితో 'నాక్' గుర్తింపును సాధించి, యూనివర్సిటీని అభివృద్ధి పథకంలోకి తీసుకువెళదామన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ టి.అశోక్, నాక్ కమిటీ సభ్యులు డాక్టర్ కేవీస్వామి, డాక్టర్ కె.రమణేశ్వరి, డాక్టర్ పి.విజయనిర్మల పాల్గొన్నారు.

సాక్షి Fri, 06 August 2021
https://epaper.sakshi.com/c/62294363



జక్కంపూడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నన్నయ వీసీ జగన్నాథరావు తదితరులు

సాక్షి Sat, 07 August 2021

# మహనీయుల అడు

- జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే రాజా
- వైఎస్సార్, జక్కంపూడి విగ్రహాల ఆవిష్కరణ



జక్కంపూడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నన్నయ వీసీ జగన్నాథరావు తదితరులు



పురుషోత్తపట్నంలో ఎమ్మెల్యే జక్కంపూ

**సీతానగరం:** ప్రజల గుండెల్లో కొలువైన మహనీయులు దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి, దివంగత మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్‌రావుల అడుగుజాడల్లో పయనిస్తూ, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవలు అందిస్తామని రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పేర్కొన్నారు. శుక్రవారం చినకొండేపూడిలో జక్కంపూడి రామ్మోహన్‌రావు జయంతి వేడుకల్లో భాగంగా వైఎస్సార్, జక్కంపూడి రామ్మోహన్‌రావుల విగ్రహాలను ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, యువ నాయకుడు జక్కంపూడి గణేష్, సీనియర్ నాయకులు కర్రి పాపారాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ చినకొండేపూడికి గడిచిన రెండేళ్లలో కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ఫ్రంతరోడ్డు వేశామన్నారు. రైతుల పంటపొలాలకు వద్దు అనే వరకు సాగునీరు అందించామని తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పెదపాటి డాక్టర్‌బాబు, సర్పంచ్ చెరుకూరి శ్రీనివాస్, ఉపసర్పంచ్ సత్తిపండురాజు, పీపీ రాజు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గ్రామాల్లో దివంగత మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్‌రావు జయంతి ఘనంగా నిర్వహించారు.

**'నన్నయ'లో సెమినార్ హాలు నిర్మిస్తాం**

**రాజానగరం:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రధాన కారకులైన వైఎస్సార్, జేఆర్‌ఎంల పేరిట మల్టీ పర్పస్ సెమినార్ హాలు నిర్మిస్తామని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు వెల్లడించారు. మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు జయంతి పురస్కరించుకుని శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ టి.అశోక్, ఈసీ మెంబర్లు డాక్టర్ బి.జగన్‌మోహన్‌రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ పి.సురేష్‌వర్మ, డాక్టర్ కె.రమణేశ్వరి, డాక్టర్ తలారి వాసు, తదితరులు పాల్గొన్నారు. దివంగత మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు జయంతిని రాజానగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు అనదాసు సాయిరామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మల్లంపూడి ఓల్డేజ్ హోంలోని వృద్ధులకు భోజన సదుపాయం కల్పించారు. ముక్కినాడలో గ్రామ సచివాలయ సిబ్బందితో కలసి కేక్ కట్ చేసి అందరికీ పంచారు. అలాగే జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు అడబాల చినబాబు ఆధ్వర్యంలో సీతారామపురంలో నిర్వహించిన జేఆర్‌ఎం జయంతి వేడుకలో మాజీ సర్పంచ్ అడబాల వీర్రాజు కేక్ కట్ చేశారు. భూపాలపట్నం సొసైటీ

సాక్షి తూర్పుగోదావరి
Sat, 07 August 2021
https://epaper.sakshi.com/c/62317616

ఈనాడు
epaper.eenadu.net

## నన్నయ పరిధి కళాశాలలకు నూతన కార్యవర్గ

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం): నన్నయ వర్సిటీ పరిధిలో ఉభయగోదావరి జిల్లాల్లోని డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నూతన గౌరవ అధ్యక్షుడిగా రాజమహేంద్రి విద్యాసంస్థల అధినేత టి.కె.విశ్వేశ్వరరెడ్డి, అధ్యక్షుడిగా అమలాపురం కళాశాల కరస్పాండెంట్ కె.నరసింహరావు, తణుకు కళాశాల ప్రెసిడెంట్ బ్రహ్మాజీ, కోటనందూరు కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా, అనూప విద్యాసంస్థల అధినేత (అడ్డతీగల) ఆశీర్వాదం కోశాధికారిగా, తాడేపల్లిగూడెం కళాశాల కరస్పాండెంట్ రమణ జనరల్ సెక్రటరీగా, జగ్గంపేట కళాశాల కరస్పాండెంట్ తోట వాసు ఒకటో సంయుక్త కార్యదర్శిగా, జంగారెడ్డిగూడెం కళాశాల కరస్పాండెంట్ జనార్దన్ రెండో సంయుక్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు.


నన్నయ వర్సిటీ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్‌మె
అసోసియేషన్ నూతన కార్యవర్గం

నన్నయ వర్సిటీలో సోమవారం నిర్వహించిన స శంలో నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. విద్యాసంస్థల ఛైర్మన్ శేషారెడ్డి, మాజీ అధ్యక్షుడు యణరావు, తణుకు విద్యాసంస్థల కరస్పాండెంట్ పర్యవేక్షకులుగా వ్యవహరించారు.

Date : 10/08/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVA
PageNo : 02

## 'నన్నయ' కళాశాలల యాజమాన్య సంఘ కార్యవర్గం

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీకి అనుబంధంగా ఉభయ గోదావరి జిల్లాల్లో ఉన్న కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనివర్సిటీలో సోమవారం సాయంత్రం జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో గౌరవాధ్యక్షుడిగా ఎన్నికైన టీకే విశ్వేశ్వరరెడ్డి ఆ వివరాలు విలేకరులకు వెల్లడించారు. అధ్యక్షుడిగా కె.నరసింహారావు (అమలాపురం), ఉపాధ్యక్షులుగా బ్రహ్మాజీ (తణుకు), శ్రీనివాస్ (కోటనందూరు), కోశాధికారిగా ఆశీర్వాదం (అడ్డతీగల) ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా రమణ(తాడేపల్లిగూడెం), తోట వాసు (జగ్గంపేట), జనార్దన్ (జంగారెడ్డిగూడెం)లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ ఎస్.శేషారెడ్డి, మాజీ అధ్యక్షుడు నారాయణరావు, ప్రగతి విద్యాసంస్థల కరస్పాండెంట్ రాజు పర్యవేక్షకులుగా వ్యవహరించారు.

సాక్షి Tue, 10 August 2021
https://epaper.sakshi.com/

## గిరిజన సంస్కృతిని రక్షిద్దాం

రాజానగరం: గిరిజన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అందరూ సమష్టిగా కృషి చేయాలని సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వీసీ ఆచార్య టీవీ కట్టిమణి అన్నారు. ఆదికవి నన్నయ, సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలు సంయుక్తంగా ఇంటర్నేషనల్ ట్రైబల్ డే సెలబ్రేషన్స్ – 2021ను సోమవారం ఆన్‌లైన్‌లో నిర్వహించాయి. కార్యక్రమంలో 'నన్నయ' రిజిస్ట్రార్ డాక్టర్ టి.అశోక్, ఎస్సీ, ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. విజయనిర్మల, డాక్టర్ డి.కల్యాణి, డాక్టర్ పి. వెంకటేశ్వరరావు, ఈసీ మెంబర్సు డాక్టర్ కేఎస్ రమేష్, డాక్టర్ బి. జగన్‌మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్, డీన్స్ పాల్గొన్నారు.

సాక్షి Tue, 10 August 2021
https://epaper.sakshi.

## 'నన్నయ' కళాశాలల యాజమాన్య సంఘ కార్యవర్గం

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీకి అనుబంధంగా ఉభయ గోదావరి జిల్లాల్లో ఉన్న కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనివర్సిటీలో సోమవారం సాయంత్రం జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో గౌరవాధ్యక్షుడిగా ఎన్నికైన టీకే విశ్వేశ్వరరెడ్డి ఆ వివరాలు విలేకరులకు వెల్లడించారు. అధ్యక్షుడిగా కె.నరసింహారావు (అమలాపురం), ఉపాధ్యక్షులుగా బ్రహ్మాజీ (తణుకు), శ్రీనివాస్ (కోటనందూరు), కోశాధికారిగా ఆశీర్వాదం (అడ్డతీగల) ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా రమణ(తాడేపల్లిగూడెం), తోట వాసు (జగ్గంపేట), జనార్దన్ (జంగారెడ్డిగూడెం)


ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం

లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ ఎస్.శేషారెడ్డి, మాజీ అధ్యక్షుడు నారాయణరావు, ప్రగతి విద్యాసంస్థల కరస్పాండెంట్ రాజు పర్యవేక్షకులుగా వ్యవహరించారు.

సాక్షి Tue, 10 August 2021
https://epaper.sakshi.com/c/62380836

ఈనాడు
epaper.eenadu.net

## నన్నయ పరిధి కళాశాలలకు నూతన కార్యవర్గ

**నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం):** నన్నయ వర్సిటీ పరిధిలో ఉభయగోదావరి జిల్లాల్లోని డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నూతన గౌరవ అధ్యక్షుడిగా రాజమహేంద్రి విద్యాసంస్థల అధినేత టి.కె.విశ్వేశ్వరరెడ్డి, అధ్యక్షుడిగా అమలాపురం కళాశాల కరస్పాండెంట్ కె.నరసింహరావు, తణుకు కళాశాల ప్రెసిడెంట్ బ్రహ్మాజీ, కోటనందూరు కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా, అనూప విద్యాసంస్థల అధినేత (అడ్డతీగల) ఆశీర్వాదం కోశాధికారిగా, తాడేపల్లిగూడెం కళాశాల కరస్పాండెంట్ రమణ జనరల్ సెక్రటరీగా, జగ్గంపేట కళాశాల కరస్పాండెంట్ తోట వాసు ఒకటో సంయుక్త కార్యదర్శిగా, జంగారెడ్డిగూడెం కళాశాల కరస్పాండెంట్ జనార్దన్ రెండో సంయుక్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు.



నన్నయ వర్సిటీ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్‌మె అసోసియేషన్ నూతన కార్యవర్గం

నన్నయ వర్సిటీలో సోమవారం నిర్వహించిన స శంలో నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. విద్యాసంస్థల ఛైర్మన్ శేషారెడ్డి, మాజీ అధ్యక్షుడు యణరావు, తణుకు విద్యాసంస్థల కరస్పాండెంట్ పర్యవేక్షకులుగా వ్యవహరించారు.

Date : 10/08/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVA
PageNo : 02

## 'నన్నయ' కళాశాలల యాజమాన్య సంఘ కార్యవర్గం

**రాజానగరం:** ఆదికవి నన్నయ యూనివర్సిటీకి అనుబంధంగా ఉభయ గోదావరి జిల్లాల్లో ఉన్న కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనివర్సిటీలో సోమవారం సాయంత్రం జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో గౌరవాధ్యక్షుడిగా ఎన్నికైన టీకే విశ్వేశ్వరరెడ్డి ఆ వివరాలు విలేకరులకు వెల్లడించారు. అధ్యక్షుడిగా కె.నరసింహారావు (అమలాపురం), ఉపాధ్యక్షులుగా బ్రహ్మాజీ (తణుకు), శ్రీనివాస్ (కోటనందూరు), కోశాధికారిగా ఆశీర్వాదం (అడ్డతీగల) ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా రమణ(తాడేపల్లిగూడెం), తోట వాసు (జగ్గంపేట), జనార్దన్ (జంగారెడ్డిగూడెం)లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎస్.శేషారెడ్డి, మాజీ అధ్యక్షుడు నారాయణరావు, ప్రగతి విద్యాసంస్థల కరస్పాండెంట్ రాజు పర్యవేక్షకులుగా వ్యవహరించారు.

సాక్షి Tue, 10 August 2021
https://epaper.sakshi.com/

## గిరిజన సంస్కృతిని రక్షిద్దాం

**రాజానగరం:** గిరిజన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అందరూ సమష్టిగా కృషి చేయాలని సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వీసీ ఆచార్య టీవీ కట్టిమణి అన్నారు. ఆదికవి నన్నయ, సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలు సంయుక్తంగా ఇంటర్నేషనల్ ట్రైబల్ డే సెలబ్రేషన్స్ – 2021ను సోమవారం ఆన్‌లైన్‌లో నిర్వహించాయి. కార్యక్రమంలో 'నన్నయ' రిజిస్ట్రార్ డాక్టర్ టి.అశోక్, ఎస్సీ, ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. విజయనిర్మల, డాక్టర్ డి.కల్యాణి, డాక్టర్ పి. వెంకటేశ్వరరావు, ఈసీ మెంబర్సు డాక్టర్ కేఎస్ రమేష్, డాక్టర్ బి. జగన్‌మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్, డీన్స్ పాల్గొన్నారు.

సాక్షి Tue, 10 August 2021
https://epaper.sakshi.

## 'నన్నయ' కళాశాలల యాజమాన్య సంఘ కార్యవర్గం

**రాజానగరం:** ఆదికవి నన్నయ యూనివర్సిటీకి అనుబంధంగా ఉభయ గోదావరి జిల్లాల్లో ఉన్న కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనివర్సిటీలో సోమవారం సాయంత్రం జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో గౌరవాధ్యక్షుడిగా ఎన్నికైన టీకే విశ్వేశ్వరరెడ్డి ఆ వివరాలు విలేకరులకు వెల్లడించారు. అధ్యక్షుడిగా కె.నరసింహారావు (అమలాపురం), ఉపాధ్యక్షులుగా బ్రహ్మాజీ (తణుకు), శ్రీనివాస్ (కోటనందూరు), కోశాధికారిగా ఆశీర్వాదం (అడ్డతీగల) ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా రమణ(తాడేపల్లిగూడెం), తోట వాసు (జగ్గంపేట), జనార్దన్ (జంగారెడ్డిగూడెం)



ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం

లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎస్.శేషారెడ్డి, మాజీ అధ్యక్షుడు నారాయణరావు, ప్రగతి విద్యాసంస్థల కరస్పాండెంట్ రాజు పర్యవేక్షకులుగా వ్యవహరించారు.

సాక్షి Tue, 10 August 2021
https://epaper.sakshi.com/c/62380836

# 'నన్నయ'లో మెగా ప్లాంటేషన్ డ్రైవ్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఎస్‌బిఐ ఆధ్వర్యంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఆదివారం మెగా ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించారు. రిజిష్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఎస్‌బిఐ రిజినల్ మేనేజర్ ఎఎస్.వసంత మొక్కలను నాటారు. మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు ప్రోత్సాహంతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని పచ్చని ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. యూనివర్సిటీ గ్రీనరీ డెవలప్మెంట్‌లో అటవీశాఖ అధికారులను, కడియం నర్సరీల యాజమాన్యాలను భాగస్వామ్యం చేశామన్నారు. యూనివర్సిటీలో బోటనీ విభాగం ఆధ్వర్యంలో బొటానికల్ గార్డెన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎపి ప్రభుత్వ సహకారంతో కాకినాడ క్యాంపస్‌లో బయో డైవర్సిటీ పార్క్, మ్యూజియంను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విసి పర్యవేక్షణలో అన్ని వనరులనూ ఉపయోగించుకుని యూనివర్సిటీ గ్రీనరీ డెవలప్మెంట్‌కు పాటుపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆచార్య పి.సురేష్ వర్మ, డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, డిజిఎం ఎస్.సురేష్ బాబు, అధ్యాపకులు డాక్టర్ ఎం.గోపాలకృష్ణ, డాక్టర్ కె.సామ్యూల్, డాక్టర్ బి.రామ్ గోపాల్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి Mon, 09 August 2021
epaper.prajasakti.com/c/62359779

# అక్నా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా విశ్వేశ్వర రెడ్డి

**రాజమహేంద్రవరం, ప్రభన్యూస్, ప్రతినిధి:** ఆదికవి నన్నయ (అక్నా) యూనివర్సిటీ డిగ్రీ మరియు పి.జి కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా రాజమహేంద్రి విద్యా సంస్థలు అధినేత విశ్వేశ్వర రెడ్డి ఎంపిక య్యారు. ఈ మేరకు సోమవారం ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్టీఆర్ కాన్వకేషన్ హాల్లో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించిన ఆదికవి నన్నయ యూని వర్సిటీ డిగ్రీ మరియు పి.జి కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో ఉన్న 400 డిగ్రీ మరియు పీ.జీ కళాశాలల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ లు పాల్గొని నూతన కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా రాజమహేంద్రి విద్యా సంస్థల అధినేత టీ.కే. విశ్వేశ్వరరెడ్డిని,అధ్యక్షులుగా అమలా పురం కళాశాల కరస్పాం డెంట్ కె. నరసింహారావు, ఒకటవ వైస్ ప్రెసిడెంట్ గా తణుకు కళాశాల కరస్పా ండెంట్ బ్రహ్మాజీ , రెండవ వైస్ ప్రెసిడెంట్ గా కోట నందూరు కళాశాల కరస్పాం డెంట్ శ్రీనివాస్, ట్రెజరర్ గా ఆశీర్వాదం అనూప విద్యాసంస్థలు అడ్డతీగల, జనరల్ సెక్రెటరీగా తాడేపల్లిగూడెం కళాశాల కర స్పాండెంట్ రమణ, ఒకటవ జాయింట్ సెక్రటరీ గా జగ్గంపేట కళాశాల కరస్పాం డెంట్ తోట వాసు, రెండవ జాయింట్ సెక్రటరీగా జంగారెడ్డిగూడెం కళాశాల కరస్పాండెంట్ జనార్ధన్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గౌరవాధ్యక్షులు విశ్వేశ్వరరెడ్డితో



పాటు సభ్యులందరూ మాట్లాడుతూ డిగ్రీ మరియు పీ.జీ కళాశాలల కరస్పాండెన్స్ అందరూ కలిసికట్టుగా ఉండి డిగ్రీ మరియు పీ.జీ కళాశాలల సమస్యలు ఏవైనా సాధించవచ్చని నొక్కి వక్కాణిం చారు. అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తో గాని, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ హైయర్ ఎడ్యుకేషన్ తో గాని, మరియు ఆదికవి నన్నయ యూనివర్సిటీ అధికారులతో కానీ చర్చించి మన కళాశాలలకు ఉండే సమస్యలను తొలగించు కుందామని నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సూచించింది. ఈ ఎన్నికలకు ఎన్నికల పర్యవేక్షక కమిటీ సభ్యులుగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ శేషా రెడ్డి, మాజీ అధ్యక్షులు నారాయణ రావు, తణుకు ప్రగతి విద్యాసంస్థల కరస్పాండెంట్ రాజు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో లో మాజీ కమిటీ సభ్యులు గౌతమ్, హబీబ్, లైన్ జీవి రావు గారు మరియు వివిధ కళాశాలల కరస్పాండెంట్ పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Tue, 10 August 2021
https://epaper.prabhanews.com/c/62367482



'నన్నయ' వర్సిటీ ప్రాంగణంలో మొక్క నాటుతున్న ఎస్‌బీఐ ఆర్‌ఎం వసంత, రిజిస్ట్రార్ డాక్టర్ అశోక్

రాజానగరం: పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల మొక్కలు నాటాలనే సంకల్పంతో మెగా ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఆ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఏఎన్ వసంత తెలిపారు. ఇందులో భాగంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఆదివారం 500 మొక్కలు నాటారు. ఎస్‌బీఐ చేపట్టిన మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌లో 'నన్నయ' వర్సిటీకి కూడా ప్రాధాన్యం ఇవ్వడం హర్షణీయమని రిజిస్ట్రార్ డాక్టర్ టి.అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర అటవీ శాఖ, కడియం నర్సరీల యాజమాన్యాల సహకారంతో బొటానికల్ గార్డెన్ ఏర్పాటుచేస్తున్నామంటూ వాటి వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ ఏజీఎం ఎస్ సాయిమోహన్, చీఫ్ మేనేజర్ కె.విజయకుమార్, లోకల్ బ్రాంచ్‌ల మేనేజర్లు, యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

సాక్షి Mon, 09 August 2021
https://epaper.sakshi.com

ఈనాడు
epaper.eenadu.net

రాజానగరం: నన్నయ విశ్వవిద్యాలయంలో మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌ను ఆదివారం ఎస్‌బీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్, ఎస్‌బీఐ ఆర్‌ఎం వసంత మొక్కలు

Date : 09/08/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net



నన్నయలో మొక్క నాటుతున్న రిజిస్ట్రార్ అశోక్ తదితరులు

Date : 09/08/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

● నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధే జక్కంపూడి రామ్మోహనరావుకు నిజమైన నివాళి అని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, సభ్యులు బి.జగన్మోహనరెడ్డి పాల్గొన్నారు.

Date : 07/08/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 06

## కోవిడ్ నిబంధనలతో పరీక్షలు జరపాలి

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలో నిర్వహిస్తున్న డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను కోవిడ్ నిబంధనలను పాటిస్తూ జరిపాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర సమితి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రిజిస్ట్రార్ డాక్టర్ టి.అశోక్‌కి వినతిపత్రం అందజేశామని ఏబీవీపీ రాష్ట్ర సమితి సభ్యుడు కె.కార్తీక్ శుక్రవారం ఇక్కడ విలేకరులకు తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని అన్ని కళాశాలలు కోవిడ్ నిబంధనలతో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ సభ్యులు పాల్గొన్నారు.

సాక్షి Sat, 07 August 2021
https://epaper.sakshi.

# మహనీయుల అడు

- జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే రాజా
- వైఎస్సార్, జక్కంపూడి విగ్రహాల ఆవిష్కరణ

సీతానగరం: ప్రజల గుండెల్లో కొలువైన మహనీయులు దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి, దివంగత మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్‌రావుల అడుగుజాడల్లో పయనిస్తూ, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవలు అందిస్తామని రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పేర్కొన్నారు. శుక్రవారం చినకొండేపూడిలో జక్కంపూడి రామ్మోహన్‌రావు జయంతి వేడుకల్లో భాగంగా వైఎస్సార్, జక్కంపూడి రామ్మోహన్‌రావుల విగ్రహాలను ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, యువ నాయకుడు జక్కంపూడి గణేష్, సీనియర్ నాయకులు కర్రి పాపారాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ చినకొండేపూడికి గడిచిన రెండేళ్లలో కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, పుంతరోడ్డు వేశామన్నారు. రైతుల పంటపొలాలకు వద్దు అనే వరకు సాగునీరు అందించామని తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పెదపాటి డాక్టర్‌బాబు, సర్పంచ్ చెరుకూరి శ్రీనివాస్, ఉపసర్పంచ్ సత్తిపండురాజు, పీపీ రాజు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గ్రామాల్లో దివంగత మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్‌రావు జయంతి ఘనంగా నిర్వహించారు.

**'నన్నయ'లో సెమినార్ హాలు నిర్మిస్తాం**

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రధాన కారకులైన వైఎస్సార్, జేఆర్ఎంల పేరిట మల్టీ పర్పస్ సెమినార్ హాలు నిర్మిస్తామని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు వెల్లడించారు. మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు జయంతి పురస్కరించుకుని శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ టి.అశోక్, ఈసీ మెంబర్లు డాక్టర్ బి.జగన్‌మోహన్‌రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ పి.సురేష్‌వర్మ, డాక్టర్ కె.రమణేశ్వరి, డాక్టర్ తలారి వాసు, తదితరులు పాల్గొన్నారు. దివంగత మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు జయంతిని రాజానగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు అనదాసు సాయిరామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మల్లంపూడి ఓల్డేజ్ హోంలోని వృద్ధులకు భోజన సదుపాయం కల్పించారు. ముక్కినాడలో గ్రామ సచివాలయ సిబ్బందితో కలసి కేక్ కట్ చేసి అందరికీ పంచారు. అలాగే జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు అడబాల చినబాబు ఆధ్వర్యంలో సీతారామపురంలో నిర్వహించిన జేఆర్ఎం జయంతి వేడుకలో మాజీ సర్పంచ్ అడబాల వీర్రాజు కేక్ కట్ చేశారు. భూపాలపట్నం సొసైటీ



జక్కంపూడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నన్నయ వీసీ జగన్నాథరావు తదితరులు




పురుషోత్తపట్నంలో ఎమ్మెల్యే జక్కంపూడి

సాక్షి Sat, 07 August 2021
https://epaper.sakshi.com/c/62317616

# కాకినాడలో బయో డైవర్సిటీ పార్క్

- నన్నయ్య ఎంఎస్ఎన్ క్యాంపస్‌లో ఏర్పాటుకు సన్నాహాలు
- ఐదెకరాలు కేటాయించేందుకు వర్సిటీ ఓకే
- ప్రభుత్వాదేశాలతో చర్యలు ప్రారంభం
- జీవ వైవిధ్య పరిరక్షణ దిశగా కృషి

కాకినాడ రూరల్: కాకినాడ సమీపంలో తిమ్మాపురం పంచాయతీ పరిధిలో అచ్చంపేట జంక్షన్ వద్ద ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్‌లో త్వరలో బయోడైవర్సిటీ పార్కు ఏర్పాటు కానుంది. జీవ వనరులు (బయో రిసోర్సెస్), జీవ వైవిధ్యం (బయోడైవర్సిటీ) పరిరక్షణలో భాగంగా బయోడైవర్సిటీ పార్కు ఏర్పాటుకు జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఏపీ స్టేట్ బయో డైవర్సిటీ బోర్డు అధికారుల మార్గనిర్దేశకంతో దశల వారీగా పనులు చేపట్టనున్నారు. జిల్లా కలెక్టర్ హరికిరణ్ ప్రణాళికయుతంగా ఇందుకోసం చర్యలు తీసుకుంటున్నారు. ఈ పార్కులో వివిధ ఔషధ గుణాలు ఉన్న మొక్కల పెంపకంతో పాటు సీతాకోక చిలుక, ఆరోమాటిక్, ఆక్వాటిక్, స్పైకస్, గృహ వైద్య తదితర గార్డెన్లతో పాటు ఫుడ్ కోర్టు, యోగా (మెడిటేషన్) సెంటరు, కిడ్స్ జోన్ వంటివి ఏర్పాటు చేస్తారు. ఇందుకు ఏడెకరాల భూమి అవసరం అవుతుందని ప్రాథమికంగా అంచనా. భూమి, ల్యాండ్ స్కేప్ అభివృద్ధి, నిర్మాణాలు, ప్రాజెక్టు అంచనా వ్యయం, టెండరు ప్రక్రియ, బయట నుంచి రహదారులు తదితర అంశాలపై చర్యలు మొదలయ్యాయి.



బయోడైవర్సిటీ పార్కు నమూనా

## నన్నయ్య వర్సిటీ సహకారం

యూనివర్సిటీ, అటవీ, రెవెన్యూ అధికారులు సమన్వయంగా పనిచేసి పార్కు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కాకినాడ ఆర్డీవో చిన్నికృష్ణ ఇప్పటికే రెండు దఫాలుగా ఎంఎస్ఎన్ క్యాంపస్‌ను సందర్శించారు. పార్కు ఏర్పాటుకు స్థలం సమకూర్చేందుకు నన్నయ్య యూనివర్సిటీ ముందుకు వచ్చింది. ఐదెకరాల స్థలం అందించేందుకు సమ్మతించింది. ఎంఎస్ఎన్ క్యాంపస్ నుంచి బయటకు వెళ్లేందుకు పిఠాపురం రోడ్డు అనుకూలంగా ఉంది. దీంతో అటువైపు రహదారి ఏర్పాటుకు స్థలం అవసరమైంది. స్థల యజమానులతో అధికారులు సంప్రదిస్తున్నారు.

## స్థలం కేటాయించాం

బయోడైవర్సిటీ పార్కును ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాకినాడ ఎంఎస్ఎన్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించాం. తమ వంతుగా పూర్తి సహకారం అందిస్తున్నాం. బయోడైవర్సిటీ పార్కు రావడం వల్ల విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. సందర్శకులకు గొప్ప అనుభూతిని ఇస్తుంది.

- కమలకుమారి, ప్రత్యేకాధికారి, అక్నూ ఎంఎస్ఎన్ క్యాంపస్

సాక్షి
Fri, 24 September 2021
https://epaper.sakshi.com/c/63307561

## నన్నయ యూనివర్సిటీ తన వంతు సహాయ సహకారాలు అందిస్తాను



### వై వి సుబ్బారెడ్డి...

కాకినాడ సెప్టెంబర్ 2 (సత్యాగ్రహం) : వైవీ సుబ్బారెడ్డిని కలిసిన నన్నయ వీసీటీటీడీ బోర్డు చైర్మన్, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రీజనల్చైర్మన్ ఉభయగోదావరి జిల్లాల రీజనయల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డిని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మర్యాద పూర్వకంగా కలిసారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధి కి సంబంధించిన ప్రగతి నివేధికను వీసీ అందజేసారు. వైవీ సుబ్బారెడ్డిని సాలువాతో సన్మానించికి జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయవిశ్వవిద్యాలయంలో తాను బాధ్యతలు స్వీకరించిన తరువాత చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలనువివరించారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో విజ్ఞానాన్ని వికసింపచేయడానికి నిర్వహించినజాతీయ, అంతర్జాతీయ వెబినార్లు, ఆన్ లైన్ తరగతులు, పరీక్షల నిర్వహణ వంటి అంశాలను వివరించారు.యూనివర్సిటీకి ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్, ఎ.ఐ.సి.టి.ఐ గుర్తింపు వంటివి సాధించామని త్వరలోనాక్ గుర్తింపును సాధించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయంలో వినూత్నంగా నిర్వహిస్తున్న డయల్అప్ నన్నయ, నన్నయవాణి వారపత్రిక, నన్నయన్యూస్ టీవీ యూట్యూబ్ ఛానల్, బ్లడ్ డోనార్ హబ్,వినిమయలెక్చర్ క్లబ్ వంటి ప్రయోజనాలను వివరించామన్నారు. వీటిపై వైవీ సుబ్బారెడ్డి సానుకూలంగాస్పందించి అభినందనలు తెలియజేసారని చెప్పారు. నన్నయ విశ్వవిద్యాలయానికి నాక్ లో మంచిగ్రేడ్ రావాలని ఆకాంక్షించారని అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధిలో తనవంతు సహాయసహకారాలను అందిస్తారనని వైవీ సుబ్బారెడ్డి తెలిపారన్నారు.

---

## ప్రగతి నివేదికను అందజేసిన వైస్ ఛాన్సలర్



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 2 (మనం న్యూస్): ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రగతి నివేదికను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బా రెడ్డికి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ మొక్కా జగన్నాథరావు అందజేశారు. దీనికి సంబంధించిన వివరాలను వైస్ ఛాన్సలర్ మీడియాకు తెలియజేశారు. నన్నయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్గా బాధ్యతలు చేపట్టిన అనంతరం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను టిటిడి ఛైర్మన్ కు వివరించడం జరిగిందని అదేవిధంగా కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో విజ్ఞానాన్ని వికసింపజేయడానికి జాతీయ అంతర్జాతీయ వెబినార్లు,ఆన్లైన్ తరగతులు, పరీక్షల నిర్వహణవంటి అంశాలను వారికి తెలియజేశానని ,విశ్వవిద్యాలయం ఐఎస్ఓ సర్టిఫికేషన్ ,ఏఐసిటిఐ గుర్తింపు వంటివి సాధించామని త్వరలో 'నాక్ 'గుర్తింపును సాధించేందుకు కృషిచేస్తున్నట్లు తెలియపరిచినట్లు వైస్ ఛాన్సలర్ తెలియజేశారు. విశ్వవిద్యాలయంలో వినూత్నంగా నిర్వహిస్తున్న డయల్ ఆఫ్ నన్నయ ,నన్నయవాణి వారపత్రిక, నన్నయ యూట్యూబ్ న్యూస్ ఛానల్ ,బ్లడ్ డోనర్ హబ్ వినిమయ లెక్చర్ క్లబ్ ల గురించి వాటి ఉపయోగాల గురించి టిటిడి ఛైర్మన్ కు వివరించినట్లు తెలిపారు. పై విషయాలపై టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి స్పందిస్తూ నన్నయ విశ్వవిద్యాలయం' నాక్'లో మంచిగ్రేడ్ రావాలని ఆకాంక్షించారని ,విశ్వవిద్యాలయం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చినట్లు వైస్ ఛాన్సలర్ జగన్నాథరావు తెలియజేశారు.

## ఎంఎస్ఎన్ క్యాంపస్‌ను పరిశీలించిన నన్నయ విసి

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్‌ను విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు గురువారం పరిశీలించారు. క్యాంపస్ ప్రత్యేకాధికారి డాక్టర్ ఎం.కమలకుమారి, అధ్యాపకులు విసికి స్వాగతం పలికారు. ఎంఎస్ఎన్ క్యాంపస్‌లో నేషనల్ కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ వారు ఏర్పాటు చేయనున్న బయోడైవర్సిటీ పార్క్ అండ్ మ్యూజియంకు సంబంధించిన స్థలాన్ని విసి పరిశీలించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. దీనిపై యూనివర్సిటీ ఇంజినీర్లకు పలు సూచనలు చేశారు. క్యాంపస్‌లో జరుగుతున్న డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. తరువాత క్యాంపస్‌లోని అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విశ్వవిద్యాలయ క్యాంపస్ అభివద్ధిలో సమష్టిగా కషి చేయాలని చెప్పారు. త్వరలో కాకినాడ క్యాంపస్ బయోడైవర్సిటీ పార్క్ అండ్ మ్యూజియం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లతో ఎంతో అభివద్ధి చెందుతుందని తెలిపారు. జిల్లా కేంద్రమైన కాకినాడకు ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ ప్రత్యేక ఆకర్షణీయంగా ఉంటుందని అన్నారు. బయోడైవర్సిటీ పార్క్ అండ్ మ్యూజియంలతో పాటు రిసెర్చ్ సెల్ ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. త్వరలో నేషనల్ కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ వారితో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటామని తెలియజేసారు. క్యాంపస్ లోని సిబ్బంది, విద్యార్థులు కోవిడ్ నిబంధనలను పాటిస్తూ పరీక్షలు, తరగతులు నిర్వహించాలని సూచించారు.

ప్రజాశక్తి Fri, 03 Sept epaper.praja

## పీజీ సెంటర్లో వైఎస్సార్‌కు ఘన నివాళి

**కాకినాడ రూరల్:** స్థానిక అచ్చంపేట జంక్షన్ వద్ద ఉన్న ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ ఎంఎస్ఎన్ పీజీ సెంటర్లో గురువారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 12వ వర్ధంతి కార్యక్రమంలో వీసీ, ప్రొఫెసర్ మొక్కా జగన్నాథరావు ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా ఉన్నత చదువులు చదువుకుని నేడు దేశ, విదేశాల్లో ఉన్నారంటే దానికి వైఎస్సార్ కారణమన్నారు. ప్రిన్సిపాల్ కమలకుమారి, సత్యనారాయణ, పోచయ్య, ప్రశాంత శ్రీ పాల్గొన్నారు.

సాక్షి Fri, 03 September 2021 https://epaper.sakshi.

www.andhrajyothy.com

## 7న 'నన్నయ'లో జాబ్‌మేళా

దివాన్‌చెరువు, సెప్టెంబరు 4: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఈనెల 7న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఉపకులపతి మొక్కా జగన్నాధరావు శనివారం తెలిపారు. వికాస సంస్థ నన్నయ వర్సిటీలో ఈ జాబ్‌మేళా నిర్వహిస్తాం దన్నారు. హెచ్‌సీఎల్, ఆర్ఎస్ఎంఐపీఎల్, హ్యుండై మోబిస్, డక్కన్ క్రానికల్, కంజెట్ సర్వీసెస్ వంటి కంపెనీల్లో ఉద్యోగావకాశాలకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నారని చెప్పారు. పోస్టుల ఆదారంగా ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ విద్యా ర్థులు అర్హులన్నారు. వర్సిటీ ఈసీ సభ్యుడు బి.జగన్మోహనరెడ్డి జాబ్‌మేళాను పర్యవేక్షిస్తారన్నారు.

## గురువు స్థానాన్ని మరింత పెంచుదాం: 'నన్నయ' వీసీ

**ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం.. పలువురికి సత్కారాలు**

దివాన్‌చెరువు, సెప్టెంబరు 4: భారతీయ సంస్కృతిలో గురువుకు విశేష స్థానం ఉందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాధరావు అన్నారు. దానిని పరిరక్షించుకుంటూ గురువు స్థానాన్ని మరింత ఉన్నత స్థితిలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో పలుచోట్ల ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. నన్నయ వర్సిటీలో జరిగిన కార్యక్రమానికి వీసీ ముఖ్యఅతిధిగా విచ్చేసి తొలుత భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురువు సమాజానికి మార్గదర్శి కావాలన్నారు. రిజిస్ట్రార్ అచార్య టి.అశోక్ గురువు గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డీన్స్ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



దివాన్‌చెరువులో సర్వేపల్లి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వీసీ

ఎడ్మినిస్ట్రేషన్ అవార్డుతోపాటు నాడు-నేడు కార్యక్రమాల్లో పాఠశాలను అత్యున్నతంగా అభివృద్ధి చేశారని వారు అన్నారు.

**రాజానగరం:** మండలంలోని ఐఎస్‌టీఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో అత్యుత్తమ డాక్టరేట్ సాధించిన సీహెచ్ విజయకుమార్, మెకానికల్ విభాగం

# గురువు స్థానాన్ని మరింత పెంచుదాం

## -వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు



రాజానగరం,విద్యానిధి: తల్లిదండ్రులతోను, దైవంతోను సమానంగా గురువుకు స్థానాన్ని కల్పించే గొప్ప సంస్కృతి భారతదేశ సంస్కృతి అని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో శనివారం ఉపాధ్యయ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ భారతదేశ సంస్కృతిలో గురువుకు విశేష స్థానం ఉందని, దానిని పరిరక్షించుకుంటూ గురువు స్థానాన్ని మరింత ఉన్నత స్థితిలో నిలిపేంకురు కృషి చేయాలన్నారు. దేశ ఉత్తమ పౌరులను తీర్చిదిద్దాల్సిన కీలక బాధ్యత గురువులపై ఉందని చెప్పారు. గురువు సమాజానికి మార్గదర్శి కావాలన్నారు. విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులంతా విశ్వజనీనమైన ఆలోచనలతో ముందుకు సాగాలని తెలిపారు. ఉత్తమ గురువులకు శిష్యులే తొలిప్రాధాన్యమని, శిష్యుల ఉన్నతిని కోరుకునే వాడే నిజమైన గురువని చెప్పారు. విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులు విద్యార్థులకు అవసరమైన విజ్ఞానాన్ని అందించేందుకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలోను, విద్యాబోధనలోను అప్ డేట్ గా ఉండాలని అన్నారు. యూనివర్సిటీలో హెచ్.ఆర్.డి సెంటర్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామని, తద్వారా ఉభయగోదావరి జిల్లాల్లోని 430 కళాశాలల్లోని అధ్యాపకులకు విద్య, విజ్ఞానం, బోధన, నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన శిక్షణ తరగతులను నిర్వహిస్తామని తెలిపారు. విశ్వవిద్యాలయానికి త్వరలో నాక్ గుర్తింపు వస్తుందని, విశ్వవిద్యాలయానికి అవసరమైన వనరులు, వసతులు పూర్తిగా సమకూడతాయని తెలిపారు. విశ్వవిద్యాలయంలో నాణ్యమైన విద్యబోధన అందించడమే లక్ష్యంగా ప్రతీ అధ్యాపకుడు పని చేయాలని వీసీ సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అధ్యాపకులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేసి, గురువు గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఈసీ మెంబర్, ప్రిన్సిపాల్స్, డీన్స్, అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## 7న నన్నయలో మినీ జాబ్ మేళా

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్రాంగణంలో వికాస సంస్థ సహకారంతో ఈ నెల 7వ తేదీన మినీ జాబ్ మేళా నిర్వహించనున్నామని ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను శనివారం ఆయన విడుదల చేశారు. డెక్కన్ క్రానికల్, హెచ్‌సీఎల్, ఆర్ఎస్ఎంఐపీఎల్, హుండైమోబిస్, కంజెట్ సర్వీసెస్ వంటి కంపెనీల్లో ఉద్యోగాల భర్తీకి నిర్వహిస్తున్న ఈ జాబ్‌మేళా ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది. ఆయా కంపెనీల్లో పోస్టుల ఆధారంగా ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ అర్హత లున్న అభ్యర్థులకు రాత, మౌఖిక పరీక్షలు నిర్వహించి, ఎంపిక చేస్తారని వీసీ తెలిపారు.

సాక్షి Sun, 05 September 2021 https://epaper.sakshi.

ఈనాడు
epaper.eenadu.net

## దేశ సంస్కృతిలో విశేష స్థానం



సర్వేపల్లి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న వీసీ తదితరులు

రాజానగరం: దేశ సంస్కృతిలో గురువుకు విశేష స్థానం ఉందని, దానిని పరిరక్షించుకుంటూ మరింత ఉన్నత స్థితిలో నిలిపేందుకు కృషి చేయాలని నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం. జగన్నాథరావు పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం వర్సిటీలో నిర్వహించిన కార్యక్రమంలో డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్ అధ్యాపకులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈసీ సభ్యులు, ప్రిన్సిపాల్స్, డీన్లు, అధికారులు పాల్గొన్నారు.

Date : 05/09/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 03

# గురువుకు విశిష్ట స్థానాన్నిచ్చిన సంస్కృతి మనది




డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వీసీ జగన్నాథరావు, తదితరులు

**రాజానగరం:** తల్లిదండ్రులు, దైవం తరువాత అంతటి విశేషమైన స్థానాన్ని గురువుకు ఇచ్చిన సంస్కృతి మన దేశ సంస్కృతి అని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. అందుకనే భారత దేశ సంస్కృతి, సంప్రదాయాలపై విదేశీయులు సైతం ఎంతో మక్కువ చూపిస్తుంటారన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని యూనివర్సిటీ క్యాంపస్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. మన దేశం గురువుకు ఇచ్చిన గౌరవాన్ని పదిలం చేసుకుంటూ ఆ స్థానానికి మరింత వన్నెతెచ్చేలా గురువులు మార్గదర్శకులుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ టి.అశోక్, ప్రిన్సిపాళ్లు, డీన్లు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Sun, 05 September 2021
https://epaper.sakshi.com/c/62917536

# 7న నన్నయలో జాబ్ మేళా

రాజానగరం,విద్యానిధి:ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 7వ తేదిన జాబ్ మేళా నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. దీనికి సంబంధించి శనివారం వీసీ ఒక ప్రకటన విడుదల చేసారు. వికాస సంస్థవారు ఆదికవి నన్నయ విశ్వవిద్యాల యంలో ఈ నెల 7వ తేది ఉదయం 10 గంటలకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. డెక్కన్ క్రానికల్, హెచ్.సి.ఎల్, ఆర్.ఎస్.ఎం.ఐ.పి.ఎల్, హూండై మోబిన్, కంజెట్ సర్వీసెస్ వంటి కంపెనీలలో ఉద్యోగావకాశాలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నారని చెప్పారు. ఆయా కంపెనీలలో పోస్టుల ఆధారంగా ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ విద్యార్థులు అర్హతలని తెలిపారు. వ్రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. యూనివర్సిటీ ఈసీ మెంబర్ డా.బి.జగన్మోనరెడ్డి జాబ్ మేళాను పర్యావేక్షిస్తారని తెలియజేసారు.




ఈనాడు
epaper.eenadu.net

## నన్నయ వర్సిటీలో 7న ఉద్యోగ మేళా

**రాజానగరం:** నన్నయ విశ్వవిద్యాలయంలో ఈ నెల ఏడో తేదీన వికాస ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా కంపెనీల్లో పోస్టుల ఆధారంగా ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ అభ్యర్థులు పాల్గొనవచ్చన్నారు.

Date : 05/09/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

# ఆఫ్ఘనిస్థాన్ సంక్షోభం పై మెరుగైన సూచనలివ్వండి

**-నన్నయ రౌండ్ టేబుల్ సమావేశంలో వీసీ జగన్నాథరావు**

రాజానగరం,విద్యానిధి: అఫ్ఘనిస్థాన్ సంక్షోభంతో భారతీయ రాజకీయ, ఆర్థిక వ్యవస్థలపై ఏ విధమైన ప్రభావం ఉంటుంది, వాటి నుండి బయటపడే మార్గాలను మేథావులు సూచించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొుక్కా జగన్నాథరావు అన్నారు. బుధవారం యూనివర్శిటీ ఈసీ హాల్ లో "భారతీయ రాజకీయ వ్యవస్థ మరియు ఆర్థిక వ్యవస్థలపై అఫ్ఘనిస్తాన్ సంక్షోభ ప్రభావం" అనే అంశంపై రౌండ్ టేబుల్ చర్చ నిర్వహించారు. డిపార్టమెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ వారు నిర్వహించిన ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి కోర్స్ కోఆర్డినేటర్ డా.ఎన్.రాజశేఖర్ కన్వీనర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ ఆచార్య మొుక్కా జగన్నాథరావు మాట్లాడుతూ అఫ్ఘనిస్థాన్ ను తాలిబన్లు ఆక్రమించుకోవడంతో ఏర్పాడిన సంక్షోభ ప్రభావం భారతదేశంపై అధికంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా భారతదేశంలోని రాజకీయం, ఆర్థిక వ్యవస్థలపై దీని ప్రభావం ఏ విధంగా ఉంటుంది అనే విషయాలపై విశ్వవిద్యాలయంలో చక్కని చర్చ జరుగుతుందన్నారు. మేథావులు, నిపుణులు సంక్షోభ ప్రభావం నుండి బయటపడే మార్గాలను



సూచించాలన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చించిన అంశాలను
సూచనలను ప్రభుత్వాలకు నివేధిస్తామని తెలియజేసారు. తరువా
సంబంధింత అంశాలపై రాజకీయ, ఆర్థిక శాస్త్రాల అధ్యాపకులు మేథావుల
తమ అభిప్రాయాలను పంచుకుంటూ కీలక విషయాలను చర్చించారు. అఫ్ఘ
సంక్షోభం యొుక్క అవలోకనం అనే అంశంపై జె.ఎన్.టి.యు.కె అధ్యాపకుల
డా. ఆలపాటి శ్రీనివాస్, తాలిబాన్ల మూలం మరియు పెరుగుదల అంశం
వర్శిటీ అధ్యాపకులు జె. సురయ్య, తాలిబాన్లు అఫ్ఘనిస్తాన్‌ను ఎలా స్వాధీన
చేసుకున్నారు అనే అంశంపై డా. ఎన్. రాజశేఖర్, భారత విదేశాంగ విధాన
- అఫ్ఘన్ సంక్షోభం ప్రభావం అనే అంశంపై డా.కె.యామినిజ్యోత్స్న, అఫ్ఘ
సంక్షోభం యు.ఎన్.ఓ పాత్ర అనే అంశంపై డా.బి.వి.వి.బాలకృష్ణ, అఫ్ఘనిస్తా
సంక్షోభం -దాని పొరుగు దేశాల పాత్ర అనే అంశంపై -డా.ఎం.సత్యనారాయణ
ఇండో - అఫ్ఘన్ సంబంధాలు అనే అంశంపై డా.ఎన్.నానిబాబు, అఫ్ఘ
సంక్షోభంపై భారతదేశ వైఖరి అనే అంశంపై డా.జె.స్టీఫెన్ కొమ్మూర
అఫ్ఘనిస్తాన్‌లో మానవ హక్కుల ఉల్లంఘన అంశంపై డా.కె.హరిబాబు
అఫ్ఘనిస్తాన్ సంక్షోభంపై ఇస్లామిక్ ప్రపంచ స్టాండ్ అనే అంశంపై డా.ఎం.గో
అఫ్ఘన్ సంక్షోభం: భారతదేశ దిగుమతులు మరియు ఎగుమతులపై ప్రభావ
అనే అంశంపై డా. పి. లక్ష్మినారాయణ, అఫ్ఘనిస్తాన్ సంక్షోభం: భారతీయ
ఆర్థిక వ్యవస్థపై దీని ప్రభావం అనే అంశంపై డా.కె.నిర్మల తమ అభిప్రాయాలన
తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య వై.శ్రీనివాసరావ
అర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టేకి, సుంకర నాగేంద్ర
కిషోర్, ఆయా విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన 6:58 AM

8 విశాఖపట్నం గ్రేటర్

# జియాలజీ పాఠాలు చెప్పిన వీసీ జగన్నాథరావు



రాజమహేంద్రవరం: సెప్టెంబర్6( గ్రేటర్ న్యూస్) : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు సోమవారం యూనివర్సిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలను పరిశీలించారు. దీనిలో భాగంగా జియాలజీ విభాగాన్ని సందర్శించిన వీసీ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి విద్యార్థులతో సంభాషిస్తూ సుమారు గంటసేపు పాఠాలను బోధించారు. ఈ సందర్భంగా వీసీ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ జియాలజీ, జియోఫిజిక్స్ కోర్సులకు దేశ విదేశాలలో ఎంతో డిమాండ్ ఉందని అన్నారు. కెనడా వంటి దేశాలలో జియాలజీపై పట్టు ఉన్న వారికి మెండైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. జియాలజీ, జియోఫిజిక్స్ మధ్య ఉన్న సంబంధాన్ని తెలియజేస్తూ వాటిలోని మెలుకువలను సూచించారు. చమురు, ఖనిజాలు, అభరణాలు ఇలా మానవ జీవితంలో ప్రధాన భూమికను పోషించేవి అన్ని జియాలజీతో సంబంధం ఉన్నవేనని గుర్తు చేసారు. భూమి ఆవిర్భావం, మానవుని పరిణామం వంటి చారిత్రక అంశాలను ప్రస్తావిస్తూ భూమిపై ఉన్న జీవరాశులలో మానవుడు అత్యంత స్వల్పమైన చివరిదశ జీవి అని తెలియజేసారు. జియాలజీ విద్యార్థులు సహజవనరులపై పూర్తి పరిజ్ఞానాన్ని సంపాధించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై పెట్టుకున్న నమ్మకాలను కాపాడుకుంటూ మంచి పిల్లలుగా, ఉత్తమ పౌరులుగా సమాజానికి సేవలందించాలని తెలియజేసారు. విభాగాధ్యాపకులతో మాట్లాడుతూ జియాలజీ క్లబ్ ను ఏర్పాటు చేసి ప్రతీ వారం విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీసేవిధంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అధ్యాపకులు విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాలని, విద్యార్థుల ప్రగతిని గురువులు కోరుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.కె. రమణేశ్వరి, ఆచార్య వై.శ్రీనివాసరావు, డా.కె.నూకరత్నం, డా.కె.వి. స్వామి, డా.పిటర్ మరియు విభాగాధ్యాపకులు పాల్గొన్నారు.

# జియాలజీపై పట్టు సాధిస్తే ఉద్యోగావకాశాలు

**రాజానగరం:** జియాలజీపై పట్టు సాధిస్తే, మెరుగైన ఉద్యోగావకాశాలు అందుకోవచ్చని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు విద్యార్థులకు సూచించారు. క్యాంపస్‌లోని జియాలజీ విభాగాన్ని సోమవారం సందర్శించిన ఆయన కొద్దిసేపు అధ్యాపకుడిగా మారి విద్యార్థులకు జియాలజీ పాఠాలు బోధించారు. చమురు, ఖనిజాలు, ఆభరణాలు ఇలా మానవ జీవితంలో ప్రధాన భూమికను పోషించేవన్నీ జియాలజీతో సంబంధం ఉన్నవేనని గుర్తుచేశారు. కెనాడా వంటి దేశాల్లో జియాలజీపై పట్టు ఉన్న వారికి మెరుగైన ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయ



**జియాలజీ విద్యార్థులకు పాఠం బోధిస్తున్న వీసీ ఆచార్య జగన్నాథరావు**

న్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె రమణేశ్వరి, డాక్టర్ వై. శ్రీనివాసరావు, తదితరులు కూడా ఉన్నారు.

సాక్షి తూర్పుగోదావరి
Tue, 07 September 2021
https://epaper.sakshi.com/c/62965471

ఈనాడు
epaper.eenadu.net

## జియాలజీ, జియోఫిజిక్స్ కోర్సులకు అధిక డిమాండు: వీసీ

రాజానగరం: జియాలజీ, జియోఫిజిక్స్ కోర్సులకు దేశవిదేశాల్లో ఎంతో డిమాండుందని నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జగన్నాథరావు పేర్కొన్నారు. వర్సిటీ ప్రాంగణంలోని సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో సోమవారం వీసీ విద్యార్థులతో మాట్లాడుతూ జియాలజీ, జియోఫిజిక్స్‌లపై వివరించారు. కెనడా తదితర దేశాల్లో జియాలజీపై పట్టున్నవారికి మెండైన ఉద్యోగావకాశాలున్నాయన్నారు. ప్రిన్సిపల్ రమణేశ్వరి, ఆచార్య శ్రీనివాసరావు పాల్గొన్నారు.

Date : 07/09/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 08

## జియాలజీ పాఠాలు చెప్పిన వీసీ జగన్నాథరావు

రాజానగరం,విద్యానిధి: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు సోమవారం యూనివర్సిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలను పరిశీలించారు. దీనిలో భాగంగా జియాలజీ విభాగాన్ని సందర్శించిన వీసీ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి విద్యార్థులతో సంభాషిస్తూ సుమారు గంటసేపు పాఠాలను బోధించారు. ఈ సందర్భంగా వీసీ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ జియాలజీ, జియోఫిజిక్స్ కోర్సులకు దేశ విదేశాలలో ఎంతో డిమాండ్ ఉందని అన్నారు. కెనడా వంటి దేశాలలో జియాలజీపై పట్టు ఉన్న వారికి మెండైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. జియాలజీ, జియోఫిజిక్స్ మధ్య ఉన్న సంబంధాన్ని తెలియజేస్తూ వాటిలోని మెలుకువలను సూచించారు. చమురు, ఖనిజాలు, అభరణాలు ఇలా మానవ జీవితంలో ప్రధాన భూమికను పోషించేవి అన్ని



జియాలజీతో సంబంధం ఉన్నవేనని గుర్తు చేసారు. భూమి ఆవిర్భావం, మానవుని పరిణామం వంటి చారిత్రక అంశాలను ప్రస్తావిస్తూ భూమిపై ఉన్న జీవరాశులలో మానవుడు అత్యంత స్వల్పమైన చివరిదశ జీవి అని తెలియజేసారు. జియాలజీ విద్యార్థులు సహజవనరులపై పూర్తి పరిజ్ఞానాన్ని సంపాధించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై పెట్టుకున్న నమ్మకాలను కాపాడుకుంటూ మంచి పిల్లలుగా, ఉత్తమ పౌరులుగా సమాజానికి సేవలందించాలని తెలియజేసారు. విభాగాధ్యాపకులతో మాట్లాడుతూ జియాలజీ క్లబ్ ను ఏర్పాటు చేసి ప్రతీ వారం విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీసేవిధంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అధ్యాపకులు విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాలని, విద్యార్థుల ప్రగతిని గురువులు కోరుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.కె.రమణేశ్వరి, ఆచార్య వై.శ్రీనివాసరావు, డా.కె.నూకరత్నం, డా.కె.వి.స్వామి, డా.పిటర్ మరియు విభాగాధ్యాపకులు పాల్గొన్నారు.

## సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసిన వీసీ జగన్నాథరావు



రాజానగరం,విద్యానిధి: ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం డిగ్రీ ఐదవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు విడుదల చేశారు. మంగళవారం వీసీ కార్యాలయంలో ఆయన ఫలితాలు విడుదల చేసి వివరాలను తెలియజేశారు. డిగ్రీ ఐదవ సెమిస్టర్ రెగ్యులర్ విద్యార్థుల పరీక్ష ఫలితాలను విడుదల చేసామని అన్నారు. ఉభయగోదావరి జిల్లాల్లోని 24942 మంది విద్యార్థులు డిగ్రీ పరీక్షలు వ్రాసారని వారిలో 17044 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు చెప్పారు. ఉత్తీర్ణతా శాతం 68.33 గా ఉందని తెలిపారు. పరీక్ష ఫలితాల వివరాలను యూనివర్సిటీ వెబ్సైట్ %ఌఌ.ఖనఅబ.వనబ.ఊఅ% ద్వారా పొందవచ్చునని అన్నారు. కొవిడ్ సమయంలో సమర్థవంతంగా మూల్యాంకనం చేసి ఫలితాలు అందించిన విశ్వవిద్యాలయ పరీక్షా విభాగ అధికారులను, సిబ్బందిని వీసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా.ఎ.మట్టారెడ్డి, అసిస్టెంట్ డీన్ డా.డి.కళ్యాణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎస్ లింగారెడ్డి పాల్గొన్నారు.

మనం 5/8

## డిగ్రీ ఫలితాలను విడుదల చేసిన వీసీ



రాజమహేంద్రవరం, సెప్టెంబరు 7, మనం న్యూస్: ఉభయగోదావరి జిల్లాల్లో నన్నయ యూనివర్సిటీ డిగ్రీ ఐదవ సెమిస్టర్ ఫలితాలను మంగళవారం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మొక్కా జగన్నాథరావు విడుదల చేశారు. అనంతరం ఫలితాల వివరాలను తెలియజేస్తూ ఉభయగోదావరి జిల్లాల్లో 24942మంది విద్యార్థులకుగాను 16044మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారని ,ఉత్తీర్ణతాశాతం 68.33గా ఉందని అన్నారు.ఫలితాల వివరాలను యూనివర్సిటీ వెబ్ సైట్ ద్వారా పొందవచ్చని తెలియజేశారు. కోవిడ్ సమయంలో సమర్థవంతంగా మూల్యాంకనం చేసి ఫలితాలు అందించిన పరీక్షా విభాగ అధికారులను సిబ్బందిని విసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ మట్టారెడ్డి అసిస్టెంట్ డీన్ డాక్టర్ డి కళ్యాణి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్ లింగారెడ్డి పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల విడుదల



పరీక్షా ఫలితాలను విడుదల చేస్తున్న వీసీ జగన్నాథరావు

రాజానగరం: ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం డిగ్రీ ఐదో సెమిస్టర్ పరీక్షా ఫలితాలను వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు విడుదల చేశారు. మంగళవారం వీసీ కార్యాలయంలో ఫలితాలను విడుదల చేసి, వివరాలను తెలియజేశారు. డిగ్రీ ఐదో సెమిస్టర్ రెగ్యులర్ విద్యార్థుల పరీక్షా ఫలితాను విడుదల చేశామన్నారు. ఉభయగోదావరి జిల్లాల్లో 24,942 మంది డిగ్రీ పరీక్షలు రాయగా 17,044 మంది ఉత్తీర్ణులయినట్టు తెలిపారు. ఉత్తీర్ణతా శాతం 68.33 శాతం ఉందన్నారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో ఎగ్జామినేషన్ డీన్ డాక్టర్ ఎ.మాట్టారెడ్డి, అసిస్టెంట్ డీన్ డాక్టర్ డి.కళ్యాణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎస్.లింగారెడ్డి పాల్గొన్నారు.

సాక్షి Wed, 08 September 2021
https://epaper.sakshi.com

## మినీ జాబ్‌మేళాలో 84 మందికి ఉద్యోగాలు

రాజానగరం: వికాస సంస్థ సహకారంతో స్థానిక ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మంగళవారం నిర్వహించిన మినీ జాబ్ మేళాలో 84 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్టు వీసీ జగన్నాథరావు తెలిపారు. ఆయన వారికి నియామక పత్రాలు అందజేశారు. కో జెంట్‌లో 60 మంది, డక్కన్ కెమికల్స్‌లో 8 మంది, హుండై మోరిస్‌లో 12 మంది, టెక్ టీమ్ సొల్యూషన్స్‌కు నలుగురు అభ్యర్థులు ఎంపికయ్యారు. అభ్యర్థులందరూ ఉద్యోగాల్లో చేరి, మంచి అనుభవాన్ని సంపాదించుకొని, ఉన్నతోద్యోగాలకు వెళ్లాలని వీసీ సూచించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఈసీ మెంబర్ డాక్టర్ జగన్మోహన్ రెడ్డి, వికాస్ మేనేజర్ పి.శ్రీకాంత్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎన్.పవన్ పాల్గొన్నారు.

సాక్షి Wed, 08 September 2021
https://epaper.sakshi.

ఈనాడు
epaper.eenadu.net

## నన్నయ్య వర్సిటీ బోర్డు సభ్యురాలిగా లావణ్య

**సామర్లకోట:** ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ బోర్డు సభ్యురాలిగా వైఆర్ఎల్ డిగ్రీ కళాశాల ప్రధాన అధ్యాపకురాలు చింతలపూడి లావణ్య ఎంపికయ్యారు. ఆమె మూడేళ్ల పాటు సభ్యురాలిగా కొనసాగుతారని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది.

Date : 29/09/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 04

## 'నన్నయ' బోర్డు సభ్యురాలిగా లావణ్య



సామర్లకోట: ఆదికవి నన్నయ్య యూనివర్సిటీకి బయోటెక్నాలజీ బోర్డు సభ్యురాలుగా చింతలపూడి లావణ్య ఎంపికయ్యారు. స్థానిక వైఆర్ఎల్ డిగ్రీ కళాశాలలో ప్రధాన అధ్యాపకురాలైన లావణ్యను మూడేళ్ల పాటు బోర్డు సభ్యురాలుగా నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు వచ్చాయని ఆ కళాశాల అధినేత వై.రవిచంద్ తెలిపారు.

సాక్షి
Wed, 29 September 2021
https://epaper.sakshi.com/

## డిగ్రీ ఐదో సెమిస్టర్ ఫలితాలు విడుదల

దివాన్‌చెరువు, సెప్టెంబరు 7: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం డిగ్రీ ఐదో సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో 68.33 ఉత్తీర్ణత నమోదైందని ఉప కులపతి, ఆచార్య మొక్కా జగన్నాధరావు తెలిపారు. తన కార్యాలయంలో మంగళవారం ఆయన ఫలితాలను విడుదల చేశారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని 24,942 మంది విద్యార్థులు డిగ్రీ పరీక్షలు రాయగా వారిలో 17,044 మంది ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. పరీక్షా ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో చూడవచ్చన్నారు. పరీక్షల డీన్ ఎ.మట్టారెడ్డి, అసిస్టెంట్ డీన్ డి.కల్యాణి, పరీక్షల కంట్రోలర్ ఎస్.లింగారెడ్డి పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

## 84 మందికి ఉద్యోగాలు

**రాజానగరం:** నన్నయ విశ్వవిద్యాలయంలో వికాస సంస్థ నిర్వహించిన మినీ ఉద్యోగ మేళాలో 84 మంది ఎంపికయ్యారని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు చెప్పారు. ఈ మేరకు వారికి మంగళవారం నియామక పత్రాలు అందజేశారు. ఈసీ సభ్యుడు బి.జగన్మోహనరెడ్డి, వికాస మేనేజర్ పి.శ్రీకాంత్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎన్.పవన్ పాల్గొన్నారు.

Date : 08/09/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 06

ఈనాడు
epaper.eenadu.net

## డిగ్రీ అయిదో సెమిస్టర్ ఫలితాల విడుదల

**రాజానగరం:** నన్నయ విశ్వవిద్యాలయం డిగ్రీ అయిదో సెమిస్టర్ ఫలితాలను వీసీ జగన్నాథరావు మంగళవారం విడుదల చేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని 24,942 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని, వారిలో 17,044 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఫలితాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో చూడవచ్చన్నారు.

Date : 08/09/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net

## విజ్ఞానవేత్తల సహకారంతో అడవుల అభివృద్ధి

**రాజానగరం:** మడ అడవుల పర్యావరణ వ్యవస్థలకు సంబంధించిన అంశాలపై
శ, విదేశాలలో ఉన్న విజ్ఞానవేత్తల సహకారాలను విశ్వవిద్యాలయ అధ్యాపకులు,
ద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నన్నయ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు
న్నారు. వర్సిటీలో జువాలజీ-ఆక్వాకల్చర్ విభాగం ఆధ్వర్యంలో ఉమ్మడి శాస్త్రీయ
హకార అవకాశాలపై మంగళవారం వెబినార్ సిరీస్‌ను నిర్వహించారు.

Date : 08/09/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 06

## విద్యార్థులకు కౌన్సెలింగ్ అవసరం

- నన్నయ వీసీ ఆచార్య జగన్నాథరావు
- వర్సిటీలో పూర్తయిన వంద వెబినార్లు

రాజానగరం: ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల్లో చాలామందికి సైకలాజికల్ కౌన్సెలింగ్ అవసరమని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. 'ఉన్నత విద్యార్థులు ఎదుర్కొంటున్న సవాళ్లు' అనే అంశంపై సైకాలజీ విభాగం స్పృహ పూర్వ విద్యార్థుల సంఘంతో కలిసి మంగళవారం వెబినార్ నిర్వహించారు. ఆధునిక సమాజంలో ఎదురైన కోవిడ్ సవాళ్లను ఎదుర్కొంటూ విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించడంలో యూనివర్సిటీ నిర్వహిస్తున్న వెబినార్లు దీనితో వంద పూర్తి చేసుకోవడం హర్షణీయమన్నారు. ఈ వెబినార్‌కు సైకాలజీ కోర్సు కోఆర్డినేటర్‌గా పి.రాజశేఖర్, కన్వీనర్‌గా స్పృహ అధ్యక్షుడు నాగేం ద్రకిషోర్ వ్యవహరించారు.

### సృజనాత్మకతను పెంపొందించాలి

విద్యార్థుల్లోని సృజనాత్మకతను ప్రోత్సహించడంలో అధ్యాపకులు మార్గదర్శకులుగా వ్యవహరించాని వీసీ ఆచార్య జగన్నాథరావు అన్నారు. కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో హెచ్ఓడీలు, కోఆర్డినేటర్లు, ఇంజినీరింగ్ క్లబ్ మెంబర్స్‌తో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఐఐటీ, ఎన్ఐటీ విద్యార్థులు మాదిరిగా ప్రొఫెషనల్ బాడీస్‌లోని స్టూడెంట్ చాప్టర్స్‌లో ఇంజినీరింగ్ క్లబ్ వారు సభ్యులుగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, విజయదుర్గ, బాలకృష్ణ, హనుమంతు, బి. లక్ష్మి, సీహెచ్, శ్రీవర్మ, డాక్టర్ వెంకట్రావు, రాహుల్‌ల్వాల్ పాల్గొన్నారు.

సాక్షి Wed, 22 September 2021
https://epaper.sakshi.com

ఈనాడు
epaper.eenadu.net

## మానసిక కౌన్సెలింగ్ సేవలు అవసరం

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం): ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారిలో ఎక్కువ మందికి మానసిక కౌన్సెలింగ్ సేవలు అవసరమని నన్నయ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు పేర్కొన్నారు. 'విద్యార్థులు ఎదుర్కొంటున్న సవాళ్లు - వాటిని అధిగమించడానికి కావలసిన మానసిక, సాంఘిక దృక్పథం' అనే అంశంపై నన్నయ విశ్వవిద్యాలయం సైకాలజీ విభాగం, సైకాలజీ పూర్వ విద్యార్థుల సంఘం స్పృహ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం వెబినార్ నిర్వహించారు. కోర్సు సమన్వయకర్త డా.పి.రాజశేఖర్, స్పృహ అధ్యక్షుడు నాగేంద్ర కిషోర్ వెబినార్‌కు కన్వీనర్‌గా వ్యవహరించారు. వీసీ మాట్లాడుతూ వర్సిటీ దీంతో వంద వెబినార్లు నిర్వహించిందన్నారు. మానసిక వైద్యులు డా.కర్రి రామారెడ్డి, ఆచార్య ఎస్.టేకి తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచాలి

విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీసే విధంగా అధ్యాపకులు వారికి మార్గనిర్దేశం చేయాలని నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార ఎం.జగన్నాథరావు అన్నారు. యూనివర్శిటీ ఇంజినీరింగ్ కళాశాల విభాగాధిపతులు, సమన్వయకర్తలు, ఇంజినీరింగ్ క్లబ్‌ల సభ్యులతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డా.పి.వెంకటేశ్వరరావు, ఎ.విజయదుర్గ, ఎం.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Date : 22/09/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : Page 05

# నన్నయ వర్సిటీలో బయోడైవర్సిటీ పార్కు

ప్రజాశక్తి-కాకినాడ

జీవ వనరులు, జీవ వైవిధ్య పరిరక్షణకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో బయోడైవర్సిటీ పార్కు ఏర్పాటుకు ప్రణాళికాయుత చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ చేవూరి హరికిరణ్ పేర్కొన్నారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో ఎపి స్టేట్ బయోడైవర్సిటీ బోర్డు సభ్య కార్యదర్శి డాక్టర్ నళినీ మోహన్‌తో కలిసి కలెక్టర్ హరికిరణ్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, కాకినాడ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డిఎఫ్ఒ ఐకెవి.రాజు, డిఎఫ్ఒ ఆర్.శ్రీనివాస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. 7.13 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న బయోడైవర్సిటీ పార్కుకు సంబంధించి భూమి, ల్యాండ్‌స్కేప్ అభివద్ధి, నిర్మాణాలు, ప్రాజెక్టు అంచనా వ్యయం, టెండర్ ప్రక్రియ, బయట నుంచి రహదారులు, అంతర్గత జీవ వనరుల పార్కులు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బయోడైవర్సిటీ పార్కులో సీతాకోక చిలుక, ఔషధ, ఆక్వాటిక్, ఫైకస్, ఆరోమాటిక్, గహ వైద్య తదితర గార్డెన్లతో పాటు ఫుడ్‌కోర్టు, ఇంటర్‌ప్రెటేషన్, యోగా మెడిటేషన్ సెంటర్, కిడ్స్ జోన్ వంటివి కూడా ఏర్పాటు కానున్నట్లు చెప్పారు. అటవీ, రెవెన్యూ వర్సిటీ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రాజెక్టు విజయవంతంగా ప్రారంభమయ్యేందుకు కషి చేయాలని సూచించారు. ఎపి స్టేట్ బయోడైవర్సిటీ బోర్డు అధికారుల మార్గనిర్దేశం, సహకారంతో దశల వారీగా పనులు చేపట్టాలన్నారు. ఇప్పటికే జిల్లాస్థాయి ప్రత్యేక బందం భూ తనిఖీలు నిర్వహించినందున తర్వాత చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో జీవ వైవిధ్య పరిరక్షణకు జీవ వైవిధ్య నిర్వహణ కమిటీల ద్వారా సమగ్ర కార్యాచరణ రూపొందించి, అమలు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జంతువులు, పక్షులు, ప్రకతి, పర్యావరణం తదితరాలకు సంబంధించిన నిపుణులను కూడా కమిటీల్లో చేర్చుతున్నట్లు తెలిపారు. ఎపి స్టేట్ బయోడైవర్సిటీ బోర్డు సభ్య కార్యదర్శి డాక్టర్ నళినీ మోహన్ మాట్లాడుతూ ప్రజలు జీవ వైవిధ్యం ఆవశ్యకతపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా జీవ వైవిధ్యాన్ని పరిరక్షించేందుకు కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వివిధ విభాగాల మధ్య సమన్వయం, సహకారం, జీవ వైవిధ్య కార్యాచరణ అమలుకు గ్రామ, మండల స్థాయి కమిటీల సహకారం, ప్రజ్ఞా భాగస్వామ్యం అవసరమని తెలిపారు. జిల్లాలోని ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో బయోడైవర్సిటీ పార్కు, ప్రజల్లో జీవవైవిధ్యంపై అవగాహన పెంపొందించేందుకు, విద్యార్థులు పరిశోధనలు చేసేందుకు ఉపయోగ పడుతుందని వివరించారు. ఈ సమావేశంలో జెడ్‌పి సిఇఒ ఎన్‌వివి. సత్యనారాయణ, కాకినాడ ఆర్‌డిఒ ఎజి.చిన్నికష్ణ, ఆదికవి నన్నయ యూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్ ఎన్.కమలకుమారి పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి Thu, 09 September 2021
epaper.prajasakti.com/c/62999703

ఈనాడు
epaper.eenadu.net

# బయో డైవర్సిటీ పార్కు ఏర్పాటుకు అడుగులు

**కాకినాడ కలెక్టరేట్:** జీవ వనరులు, వైవిధ్య పరిరక్షణకు నన్నయ్య విశ్వ విద్యాలయం.. కాకినాడ క్యాంపస్‌లో బయో డైవర్సిటీ పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ సి.హరికిరణ్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏపీ రాష్ట్ర బయో డైవర్సిటీ బోర్డు సభ్య కార్యదర్శి డాక్టర్ నళినీ మోహన్, జేసీ లక్ష్మీశతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. 7.13 ఎకరాల్లో ఏర్పాటు చేసే ఈ పార్కుకు భూమి, ల్యాండ్ స్కేప్ అభివృద్ధి, నిర్మాణాలు, ప్రాజెక్టు అంచనా వ్యయం, టెండర్లు, అనుసంధాన రహదారులు, అంతర్గత జీవ వనరుల పార్కు తదితర అంశాలపై చర్చించారు. సీతాకోక చిలుకలు, ఔషధ, ఆక్వా టిక్, ఫైకస్, ఆరోమాటిక్, గృహ వైద్య తదితర గార్డెన్లతో పాటు ఫుడ్ కోర్టు, వినోదం, యోగా కేంద్రం, కిడ్స్ జోన్ ఏర్పాటు చేస్తామన్నారు. కమిషనర్ స్వప్నిల్, డీఎఫ్‌వోలు ఐకేవీ రాజు, ఆర్.శ్రీనివాస్, జడ్పీ సీఈవో సత్యనారాయణ, ఆర్డీవో చిన్నికృష్ణ పాల్గొన్నారు.


డాక్టర్ నళినీ మోహన్‌తో చర్చిస్తున్న కలెక్టర్

Date : 09/09/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 01

# నన్నయ కాకినాడ క్యాంపస్‌లో బయోడైవర్సిటీ పార్కు

## కలెక్టర్ హరికిరణ్



బయో డైవర్సిటీ బోర్డు సభ్య కార్యదర్శితో సమావేశమైన కలెక్టర్ తదితరులు

కాకినాడ సిటీ, సెప్టెంబరు 8: అన్ని రకాల అభివృద్ధికి పునాది వంటి జీవ వనరులను, జీవ వైవిధ్యాన్ని పరిరక్షించడంలో భాగంగా ఆక్నూ కాకినాడ క్యాంపస్‌లో బయోడైవర్సిటీ పార్కు ఏర్పాటుకు ప్రణాళికాయుత చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ సి.హరికిరణ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏపీ స్టేట్ బయోడైవర్సిటీ బోర్డు సభ్య కార్యదర్శి నళినీమోహన్‌తో కలిసి కలెక్టర్ హరికిరణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ జి.లక్ష్మీశ, కాకినాడ కార్పొరేషన్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీఎఫ్‌వో (టెరిటోరియస్) ఐకేవీ రాజు, డీఎఫ్‌వో (సోషల్ ఫారెస్ట్) ఆర్.శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 7.13 ఎకరాల్లో ఏర్పాటుచేయనున్న బయోడైవర్సిటీ పార్కుకు సంబంధించి భూమి, ల్యాండ్ స్కేపింగ్, నిర్మాణాలు, ప్రాజెక్టు అంచనా వ్యయం, టెండర్ ప్రక్రియ, రహదారులు, అంతర్గ జీవ వనరుల పార్కులు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బయోడైవర్సిటీ పార్కులో సీతాకోక చిలుక, ఔషధ, ఆక్వాటిక్, ఫైకస్, ఆరోమాటిక్, గృహ వైద్య గార్డెన్లతోపాటు ఫుడ్ కోర్టు, ఇంటర్‌ప్రెటేషన్, యోగా, మెడిటేషన్ సెంటర్, కిడ్స్ జోన్ వంటివి కూడా ఏర్పాటు కానున్నాయన్నారు. అందువల్ల అటవీ, రెవెన్యూ, వర్సిటీ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రాజెక్టు విజయవంతంగా ప్రారంభమయ్యేందుకు కృషి చేయాలని సూచించారు. ఏపీ స్టేట్ బయోడైవర్సిటీ బోర్డు అధికారుల మార్గనిర్దేశం, సహకారంతో దశలవారీగా పనులు చేపట్టాలన్నారు. ఇప్పటికే జిల్లా స్థాయి ప్రత్యేక బృందం భూ తనిఖీ నిర్వహించినందున తర్వాత చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాలన్నారు. అలాగే జిల్లాలో జీవ వైవిధ్య పరిరక్షణకు జీవ వైవిధ్య నిర్వహణ కమిటీల ద్వారా సమగ్ర కార్యాచరణ రూపొందించి అమలు చేయనున్నామన్నారు. ఈ కమిటీల్లో జంతువులు, పక్షులు, ప్రకృతి, పర్యావరణ నిపుణులను చేర్చుతున్నామన్నారు. బోర్డు సభ్య కార్యదర్శి నళినీమోహన్ జీవవైవిధ్య చట్టం- 2002 అమలుకు స్టేట్ బయోడైవర్సిటీ బోర్డు కొత్త నమూనాలో చర్యలు తీసుకుంటోందన్నారు. జడ్పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ, ఆర్డీవో ఏజీ చిన్నికృష్ణ, ఆక్నూ డీన్ ప్రొఫెసర్ ఎస్.కమలకుమారి, ఎంపీడీవో, తహశీల్దార్ పి.నారాయణమూర్తి, వి.మురళీకృష్ణ పాల్గొన్నారు.

epaper.eenadu.net

## సమావేశం.. సదస్సు

**రాజానగరం:** 'భారత రాజకీయ, ఆర్థిక వ్యవస్థలపై అఫ్గానిస్థాన్ సంక్షోభ ప్రభావం' అనే అంశంపై నన్నయ వర్సిటీలో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వర్సిటీలోని ఇంజినీరింగ్ కళాశాల, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ వెబినార్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు పాల్గొని మాట్లాడారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, తదితరులు పాల్గొన్నారు.

Date : 09/09/2021
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 08

2

# జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో విజయాలు సాధించాలి



**రాజానగరం,విద్యానిధి:** నన్నయం విశ్వవిద్యాలయ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీపరీక్షలలో విజయాలు సాధించాలని ఉన్నత స్థానాలలో స్థిరపడాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావుఅన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, డిపార్టమెంట్ ఆఫ్ కెమిస్ట్రీవిభాగం ఆధ్వర్యంలో నెట్(నేషనల్ ఎలిజిబులిటి టెస్ట్), గేట్(గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ కు సంబంధించి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ నెట్, గేట్ పంటి జాతీయ స్థాయి పరీక్షలలో విశ్వవిద్యాలయవిద్యార్థులు విజయాలు సాధించి ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలని అన్నారు. నెట్ పరీక్షలోఅర్హత సాధించడం ద్వారా అధ్యాపకునిగా రాణించవచ్చునని, గేట్ పరీక్షలో అర్హత సాధించడంద్వారా ఓ.ఎన్.జి.సి., గేయిల్, సి.టి.ఆర్.ఐ. వంటి సంస్థలలో అవకాశాలు లభిస్థాయని చెప్పారు.విశ్వవిద్యాలయంలో తొలిసారిగా చేపట్టిని జాతీయ పోటీ పరీక్షల అవగాహన శిక్షణ తరగతులుఅన్ని విభాగాలలో నిర్వహించేందుకు సంబంధింత కళాశాలలు ప్రత్యేక దృష్టిని సారించాలని తెలిపారు.విశ్వవిద్యాలయంలో బోధనతో పాటు విద్యార్థులకు అవపరమయ్యే ఉద్యోగావకాశాలకు మార్గనిర్దేశంచేసే విధంగా గురువులు ఉండాలన్నారు. రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన రాజమహేంద్రవరం ఓ.ఎన్.జి.సికెమిస్ట్ ఎ.అప్పలరాజు మాట్లాడుతూ మొక్కా జగన్నాథరావు లాంటి గురువు వీసీగా రావడం ఆదికవినన్నయ విశ్వవిద్యాలయ విద్యార్థులకు అదృష్టమని అన్నారు. విద్యార్థులను సొంత పిల్లలుగాబావించి వారికి అవసరమైన విద్య, విజ్ఞానం, పరిశోధన, ఉద్యోగావకాశాలకు మార్గనిర్దేశం చేస్తారనిచెప్పారు. జగన్నాథరావు

## జాతీయ స్థాయి పరీక్షల్లో సత్తా చాటాలి

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ విద్యార్థులు నెట్, గేట్ వంటి జాతీయస్థాయి పరీక్షల్లోనూ ప్రతిభ కనబరచి ఉన్నతోద్యోగాలు అందుకోవాలన్న ఆకాంక్షను వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు వెలిబుచ్చారు. కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, డిపార్టుమెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగాల ఆధ్వర్యంలో నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ (నెట్), గ్రాడ్యుయేట్ అప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్) లపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నెట్‌లో అర్హతను సాధిస్తే అధ్యాపకుడిగా రాణించవచ్చని, గేట్‌లో అర్హత సాధిస్తే ఓఎన్‌జీసీ, గెయిల్, సీటీఆర్ఐ వంటి సంస్థలలో ఉద్యోగావకాశాలను పొందడానికి అవకాశాలు ఉంటాయన్నారు. రీసోర్సు పర్సన్, ఓఎన్‌జీసీ కెమిస్ట్ ఎ. అప్పలరాజు మాట్లాడుతూ కెమిస్ట్రీ విద్యార్థులు నెట్, గేట్ పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలో వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రమణేశ్వరి, ఈసీ మెంబరు డాక్టర్ బి.జగన్‌మోహన్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి Fri, 10 September 2021
https://epaper.sakshi.com

ఈనాడు
epaper.eenadu.net

## విజయంతో ఉన్నత స్థానం

**రాజానగరం:** విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించి, ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని వీసీ జగన్నాథరావు ఆకాంక్షించారు. వర్సిటీలోని సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల, కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో నెట్, గేట్‌కు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు.

Date : 10/09/2021
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 0

ఈనాడు
epaper.eenadu.net

## నన్నయలో నేడు అద్విక 2కె21 ఫెస్ట్

**నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం):** ఇంజినీర్స్ డే సందర్భంగా బుధవారం నన్నయ విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో అద్విక 2కె21 ఫెస్ట్ నిర్వహించనున్నామని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు చెప్పారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను ఆయన మంగళవారం వర్సిటీలో బ్రోచర్‌ను ఆవిష్కరించి ఫెస్ట్ వివరాలను వెల్లడించారు. దీనికి ప్రత్యేకాధికారిగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ బి.సుధాకర్‌బాబు హాజరుకానున్నారన్నారు. కార్యక్రమంలో



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న వీసీ తదితరులు

ఫెస్ట్ ఛైర్‌పర్సన్ డా.వి.పెర్సిస్, రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ డా.పి.వెంకటేశ్వరరావు, కన్వీనర్ ఎ.విజయదుర్గ, కో కన్వీనర్లు డా.జి.వెంకటరావు, జె.హనుమంతు, బి.లక్ష్మీ, రాహుల్ పాల్, తదితరులు పాల్గొన్నారు.

Date : 15/09/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 04



...న్ ఖురేషి

...లు

...న్న వలంటీర్
...ర్వహించారు.
...నుంచి ఇంట
...గాపరిండెంట్

## 'నన్నయ'లో నేడు అద్విక 2కె21: వీసీ



అద్విక 2కె21 బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు

దివాన్‌చెరువు, సెప్టెంబరు 14: ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో బుధవారం అద్విక2కె21 ఉత్సవం నిర్వహించనున్నట్టు వీసీ మొక్కా జగన్నాదరావు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిదిగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ బి.సుదాకర్‌బాబు విచ్చేసి ఉపన్యసిస్తారని చెప్పారు. ఇంజనీర్స్ క్లబ్ నిర్వహించిన వివిద పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వరరావు, కన్వీనర్ విజయదుర్గ, కోకన్వీనర్లు వెంకటరావు, హనుమంతు, రాహుల్‌పాల్, లక్ష్మీ పాల్గొన్నారు.

# నన్నయలో నేడు అద్విక ఫెస్ట్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఇంజినీర్స్‌డేను పురస్కరించుకొని బుధవారం ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో అద్విక2కె21 ఫెస్ట్ ను నిర్వహిస్తున్నారని విసి మొక్కా జగన్నాథరావు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను ఆయన మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఫెస్ట్‌కు ప్రత్యేక అతిథిగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ సిఇ సుధాకర్‌బాబు హాజరై మాట్లాడతారాన్నరు. చైర్ పర్సన్‌గా డాక్టర్ వి.పెర్సిస్, కన్వీనర్‌గా ఎ.విజయదుర్గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, కన్వీనర్ ఎ.విజయదుర్గ కోకన్వీనర్లు పాల్గొన్నారు.

Wed, 15 September 2021
epaper.prajasakti.com/c/63126245

epaper.eenadu.net

## మూడువేల మందిలో మనోడే ముందు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ విద్యార్థి సాయికిరణ్ ప్రతిభ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్ కంట్రోల్ విభాగాల్లోని పీసీబీ డిజైనింగ్, కోడింగ్, సోల్డరింగ్, పీసీబీ లేఅవుట్, పీఎల్‌సీ ప్రోగ్రామింగ్ తదితర అంశాల్లో కచ్చితత్వంతో కూడిన అవుట్‌పుట్ ఇవ్వడంతో జిల్లా, రాష్ట్ర స్థాయి దాటుకుని జాతీయ స్థాయికి చేరుకున్నాడు. మూడు వేల మంది దరఖాస్తు చేయగా ఇండస్ట్రియల్ కంట్రోల్‌లో రాష్ట్రస్థాయిలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహించిన పోటీల్లో మొదటి స్థానంలో నిలిచారు. దీంతో జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ నవంబరులో నిర్వహించే సౌత్‌జోన్ పోటీలకు, ఎలక్ట్రానిక్స్‌లో రెండోస్థానంలో నిలిచి నార్త్‌జోన్‌కు రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ప్రిన్సిపల్ పెర్సిస్, విభాగాధిపతి హనుమంతు మరింతగా ప్రోత్సహించడంతో జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ, వరల్డ్ స్కిల్స్ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాయని సాయికిరణ్ చెప్పారు.



పురస్కారం అందుకుంటున్న సాయికిరణ్ (ఎడమ)

Date : 15/09/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

## నేడు 'నన్నయ'లో అద్విక 2 కే 21 ఫెస్ట్

రాజానగరం: ఇంజినీర్స్ డే సందర్భంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ క్యాంపస్‌లోని కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో 'అద్విక 2 కె 21 ఫెస్ట్' బుధవారం నిర్వహిస్తామని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ బి.సుధాకర్‌బాబు హాజరు కానున్నారన్నారు. రెండు రోజులుగా నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ టి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

Wed, 15 September 2021
https://epaper.sakshi.com/c

epaper.eenadu.net

## డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాలకు ప్రకటన 16న

ఈనాడు, అమరావతి: డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాలకు ఈనెల 16న ఉన్నత విద్యామండలి ప్రకటన విడుదల చేయనుంది. విద్యార్థుల ఆన్‌లైన్ నమోదుకు 17 నుంచి అవకాశం కల్పిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో ప్రవేశాలు నిర్వహించనున్నారు.

Date : 14/09/2021 EditionName : ANDHRA PRADESH PageNo : 14

## Post Graduate Common Entrance Tests

(Conducted by Yogi Vemana University, Kadapa on behalf of APSCHE)

### NOTIFICATION

**Online Applications** are invited from the candidates who have passed or appearing for the final semester (year) examination in the qualifying degree for entrance tests and admission into first year of various PG Courses (M.A., M.Com., M.Sc., MCJ, M.Lib.Sc., M.Ed., M.P.Ed., M.Sc.Tech etc) offered by Andhra Pradesh State funded Universites and their Constituent/Affiliated [Government and Private (Aided/Unaided)] Colleges including Minority Educational Institutions in the State. The Entrance test will be conducted online through Computer Based Test (CBT). For further details, go through the Information Brochure available in the websites: **www.yogivemanauniversity.ac.in** (or) **www.yvu.edu.in** (or) **https://sche.ap.gov.in**.

**Registration Fee** for a single subject is **Rs.850/- for OC**, **Rs.750/- for BC** candidates and **Rs.650/- for SC/ST/PH** candidates. The fee may be paid at any APonline centers or through payment gateway (Credit/Debit Cards/ Net Banking). For submission of online application, visit the above websites.

**IMPORTANT DATES**

| | |
|---|---|
| Date of commencement of online registration & Submission of applications | : 15.09.2021 |
| Last date for submitting the online application | : 30.09.2021 |
| Last date with a late fee of Rs.200/- | : 04.10.2021 |
| Last date with a late fee of Rs.500/- | : 08.10.2021 |
| Commencement of Entrance tests tentatively from | : 22.10.2021 |

Date: 15.09.2021
Place: Kadapa

Sd/- Prof. Y. NAZEER AHAMMED
Convener, APPGCET-2021, YV University

Wed, 15 September 2021
https://epaper.sakshi.com/c/63124337

**Adikavi nannaya University : Rajamahendravaram**
**East Godavari District Andhra Pradesh**

Tender Ref No.ANUR/A.VII/Works/2021/2 Date:22.09.2021

**e-Tender Notice**

Online tenders are invited for 4 civil works of worth Rs.33.90 Crores in Adikavi Nannaya University from 24.09.2021 10.00 AM onwards through https://tender.apeprocurement.gov.in Last Date for submission is 18.10.2021 05.00 PM. For further details please contact University Engineer's Office. Tender IDs: 446247, 446273, 446308, 446315

Sd/-Registrar

సాక్షి తూర్పుగోదావరి
Thu, 23 September 2021
https://epaper.sakshi.com/c/63299903

# యూజీ అడ్మిషన్ల గడువు పెంపు

- 25 వరకు రిజిస్ట్రేషన్‌కు అవకాశం
- 26 నుంచి వెబ్ ఆప్షన్ల నమోదు

**అమరావతి, ఆంధ్రప్రభ:** రాష్ట్రంలోని అన్ని డిగ్రీ కళాశాలల్లో యూజీ కోర్సుల్లో ప్రవేశాలకు అడ్మిషన్ల గడువును పొడిగిస్తున్నట్లు ఉన్నత విద్యామండలి ప్రకటించింది. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో గడువు తేదీని ఈ నెల 25 వరకు పెంచినట్లు ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొ. బి. సుధీర్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. పూర్తి ఆన్‌లైన్ విధానంలో ఈ ప్రక్రియ కొనసాగనుంది. యూజీలోని ఆర్ట్స్, సైన్సెస్, సోషల్ సైన్సెస్, కామర్స్, మేనేజ్‌మెంట్, కంప్యూటర్ అప్లికేషన్స్, సోషల్ వర్క్, హానర్స్ విభాగాలకు సంబంధించి అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవచ్చు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ అటానమస్, ప్రైవేట్ ఎయిడెడ్, అన్ఎయిడెడ్, ప్రైవేట్ అటానమస్ డిగ్రీ కళాశాలల్లో ఆన్‌లైన్ విధానంలో అడ్మిషన్లు నమోదు చేసుకోవచ్చు.

ఈ నెల 23, 24 తేదీల్లో స్పెషల్ కేటగిరి వెరిఫికేషన్ కోసం విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిల్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ సెంటర్లకు అభ్యర్థులు హాజరు కావాలి. ఈ నెల 26 నుంచి అక్టోబర్ 2 వరకు వెబ్ ఆప్షన్స్ పరిశీలన ఉండనుంది. అక్టోబర్ 5న సీట్ల కేటాయింపు జరుగుతుంది. సీట్లు పొందిన విద్యార్థులు తమ తమ కళాశాలల్లో అక్టోబర్ ఆరో తేదీన రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని కార్యదర్శి ప్రొ. బి. సుధీర్ ప్రేమ్ కుమార్ సూచించారు.

ఆంధ్రప్రభ
Thu, 23 September 2021
https://epaper.prabhanews.com/c/

# వెబినార్లలో 'నన్నయ' టాప్

దివాన్‌చెరువు, సెప్టెంబరు 22: ఉభయ తెలుగు రాష్ట్రాలలోనే అత్యధిక జాతీయ, అంతర్జాతీయ వెబినార్లను నిర్వహించి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రథమస్థానంలో నిలిచిందని ఉప కులపతి మొక్కా జగన్నాధరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో 100 వెబినార్ల పోస్టర్‌ను బుధవారం వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ కోవిడ్-19, లాక్‌డౌన్ వంటి క్లిష్ట సమయంలో విద్యా, విజ్ఞాన వికాసానికి వినూత్న విధానాలు ఆలోచించాలనే ఉద్దేశంతో వెబినార్ల నిర్వహణకు శ్రీకారం చుట్టామన్నారు. గత ఏడాది మే నెల నుంచి ఇంతవరకూ 100 జాతీయ, అంతర్జాతీయ వెబినార్లను నిర్వహించామన్నారు. కార్యక్రమంలో వెబ్ మాస్టర్ ఎం.శ్రీనివాసరావు, ఈసీ సభ్యుడు బి.జగన్మోహనరెడ్డి, కాకినాడ క్యాంపస్ ప్రత్యేక అధికారి ఎం.కమలకుమారి, ప్రిన్సిపాల్ కె.సుబ్బారావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బి.కెజియారాణి, డీన్స్ పి.వెంకటేశ్వరరావు, పి.విజయనిర్మల, ఎస్.ఉదయబాస్కర్ పాల్గొన్నారు.

## 'నన్నయ' ఖ్యాతిని పెంచేలా పరిశోధనలుండాలి

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ ద్వారా చేపట్టే పరిశోధనలు వర్సిటీ ఖ్యాతిని మరింత పెంచేవిగా ఉండాలని వీసీ ఆచార్య ఎం. జగన్నాథరావు పరిశోధకులకు సూచించారు. యూనివర్సిటీలో తొలిసారిగా ఫుల్ టైమ్ రీసెర్చ్ స్కాలర్స్, గైడ్‌లతో గురువారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వారు చేస్తున్న పరిశోధనలకు సంబంధించిన వివిధ అంశాలపై వీసీ చర్చించారు. సమాజానికి ప్రయోజనకరంగా ఉండే పరిశోధనలు యూనివర్సిటీ నుంచి రావాలన్నారు. మార్గదర్శకులు కూడా విద్యార్థులకు సరైన సహాయ, సహకారాలు అందించాలన్నారు. గైడ్ అధ్యాపకులు ఆచార్య ఎస్.టేకి, డాక్టర్ పి.సురేష్‌వర్మ, డాక్టర్ వై.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Fri, 17 September 2021
https://epaper.sakshi.co

శుక్రవారం 17 సెప్టెంబరు 2021 7

ోడవరం

### పరిశోధనలతో
## 'నన్నయ' ఖ్యాతి పెంచాలి
### ఉపకులపతి జగన్నాథరావు

దివాన్‌చెరువు, సెప్టెంబరు 16: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఖ్యాతిని మరింత పెంచే విదంగా మెరుగైన పరిశోదనలు చేయాలని ఉపకులపతి మొక్కా జగన్నాదరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో ఫుల్‌టైమ్ రీసెర్చ్ స్కాలర్స్ గైడ్‌లతో వీసీ గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు అంశాలను చర్చించారు. మెరుగైన, సమాజ హితమైన పరిశోదనలు విశ్వవిద్యాలయం నుంచి రావాలన్నారు. పరిశోదనా విద్యార్థులకు అవసరమైన పూర్తి సహాయసహకారాలను గైడ్‌లు అందించాలని సూచించారు. విద్యార్థుల ఉన్నతికి నాణ్యమైన పరిశోదనలకు చక్కని మార్గనిర్దేశం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు ఆచార్య పి.సురేష్‌వర్మ, ఆచార్య పి.సురేష్‌వర్మ, ఆచార్య వై.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

## పరిశోధనలతో నన్నయ ఖ్యాతి పెంచాలి

**రాజానగరం:** ప్రజా ఉపయోగకరమైన పరిశోధనలు చేస్తూ నన్నయ విశ్వవిద్యాలయ ఖ్యాతిని మరింత పెంచేందుకు కృషి చేయాలని వీసీ ఆచార్య ఎం. జగన్నాథరావు అన్నారు. పరిశోధక విద్యార్థులతో వీసీ గురువారం సమావేశం నిర్వహించి మార్గనిర్దేశం చేశారు.

Date : 17/09/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 06

www.andhrajyothy.com | ఆంధ్రజ్యోతి | తూర్పుగోదావరి | స్థానిక వార్తలు

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి



నన్నయలో విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేస్తున్న వీసీ, పోలవరం సీఈ

» 'పోలవరం' సీఈ సుధాకర్‌బాబు » ఘనంగా ఇంజనీర్స్ డే

దివాన్‌చెరువు, సెప్టెంబరు 15: విద్యార్థులు ఆశించిన లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని పోలవరం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ బి.సుధాకరబాబు అన్నారు. భారతరత్న, సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి, ఇంజనీర్స్ డే సందర్భంగా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో బుధవారం అద్విక-2కె21 ఉత్సవాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ మొక్కా జగన్నాధరావు, ప్రత్యేకఅతిథిగా చీఫ్ ఇంజనీర్ సుధాకరబాబు హాజరై విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్‌బాబు మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య, సర్ ఆర్థర్ కాటన్ వంటి గొప్ప ఇంజనీర్లు మన దేశానికి విశేష సేవలందించారని కొనియాడారు. ముఖ్యఅతిథిగా హాజరైన వీసీ జగన్నాధరావు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్టులను వారు పరిశీలించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వరరావు, డీన్ ఆచార్య పి.సురేష్‌వర్మ, కన్వీనర్ విజయదుర్గ, కోర్సు కోఆర్డినేటర్లు బాలకృష్ణ, హనుమంతు, శ్రీవర్మ, బి.లక్ష్మి, కోకన్వీనర్లు వెంకట్రావు, రాహుల్‌పాల్, యానీకెజియా, నిరంజన్ పాల్గొన్నారు.

## గైట్‌లో ఘనంగా ఇంజనీర్స్ డే

రాజానగరం, సెప్టెంబరు 15: గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్‌డేను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గైట్ ప్రాంగణంలోని భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి గైట్ ఎండీ శశికిరణ్‌వర్మ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ పీఎంఎంఎస్‌శర్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శశి మాట్లాడారు. వైస్ ప్రిన్సిపాల్ ఎన్.లీలావతి, ఎస్‌వీఎస్ఎన్ మూర్తి, జనరల్ మేనేజర్ సుబ్బరాజు, ఎస్.శ్రీగౌరీరెడ్డి, టి.వంశీకిరణ్ పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు విశ్వేశ్వరయ్య: రామకృష్ణారెడ్డి

అనపర్తి, సెప్టెంబరు 15: ఇంజనీరింగ్ రంగంలో తన మేధాసంపత్తితో దేశ ఉన్నతికి బాటలు వేసిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిరస్మరణీయుడని మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఇంజనీర్స్ డే సందర్భంగా అనపర్తిలో విశ్వేశ్వరయ్య

---

ఎఇలు పాల్గొన్నారు. **రాజమహేంద్రవరం** దేశాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఇంజనీర్స్ డే ను పురస్కరించుకొని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో బుధవారం అద్విక2కె21 ఫెస్ట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విసి, పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్ చీఫ్ ఇంజనీర్ బి.సుధాకర్ బాబు విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, డీన్ ఆచార్య పి.సురేష్ వర్మ, కన్వీనర్ ఎ.విజయదుర్గ, పాల్గొ

ప్రజాశక్తి Thu, 16 September 20
epaper.prajasakti.co

---

ఈనాడు
epaper.eenadu.net

# దేశాభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర కీలకం

**రాజానగరం:** దేశాభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర ఎంతో కీలకమని నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఎం.జగన్నాథరావు అన్నారు. ఇంజినీర్స్ డే సందర్భంగా బుధవారం వర్సిటీలో అద్విక 2కె21 నిర్వహించారు. ముఖ్యఅతిథి పోలవరం ప్రాజెక్టు చీఫ్ ఇంజినీరు బి.సుధాకర్ బాబు మాట్లాడుతూ దేశంలోనే గొప్ప ప్రాజెక్టుగా నిలుస్తుందన్నారు. అద్విక 2కె21 సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న వీసీ, పోలవరం సీఈ

Date : 16/09/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 04

## పర్యాటక రంగ సమస్యలను అధిగమించాలి

### 'నన్నయ' ఉపకులపతి జగన్నాథరావు

దివాన్‌చెరువు, సెప్టెంబరు 27: పర్యాటక రంగంలో ఉన్న సమస్యలను అధిగమించే మార్గాలను నిపుణులు అన్వేషించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా వర్సిటీ కామర్స్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం జాతీయ వెబినార్ నిర్వహించారు. కొవిడ్-19 తర్వాత పర్యాటక రంగం సమస్యలు, సవాళ్లు అంశంపై ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టేకి అధ్యక్షతన జరిగిన వెబినార్‌లో వీసీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కొవిడ్-19 నేపథ్యంలో వినోద పరిశ్రమలు, అనుబంధ వ్యాపారాలతోపాటు పర్యాటక, ఆతిథ్య పరిశ్రమ తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఎన్నో పర్యాటక ప్రాంతాలు భారతదేశంలో ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేస్తే మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయన్నారు. పాండిచ్చేరి యూనివర్సిటీ పర్యాటక నిర్వహణ విభాగం ఆచార్యులు వై.వెంకటరావు మాట్లాడుతూ కొవిడ్-19 సంక్షోభంలో పర్యాటక పరిశ్రమలో సాధ్యమయ్యే కొత్త మార్పులను వివరించారు. కార్యక్రమంలో పి.ఉమామహేశ్వరి దేవి, ఎస్.ఉదయభాస్కర్, వర్సిటీ అధికార్లు, విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

## పర్యాటకాభివృద్ధికి మార్గాలు అన్వేషించాలి

నన్నయ విశ్వవిద్యాలయం, (రాజానగరం) న్యూస్‌టుడే: పర్యాటక రంగంపై కొవిడ్ - 19 ప్రభావం అధికంగా ఉందని, దానిని అధిగమించేందుకు నిపుణులు మార్గాలను అన్వేషించాలని నన్నయ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. వర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సోమవారం జాతీయ వెబినార్‌ను నిర్వహించారు. కొవిడ్ - 19 తరువాత పర్యాటక పరిశ్రమ సమస్యలు, సవాళ్ళు అనే అంశంపై ఆచార్య ఎస్.టేకి అధ్యక్షతన ఈ వెబినార్ నిర్వహించారు. పర్యాటక నిర్వహణ విభాగం (పాండిచ్చేరి విశ్వవిద్యాలయ) ఆచార్యులు వై.వెంకట్రావు మాట్లాడుతూ కొవిడ్ సంక్షోభంలో పర్యాటక పరిశ్రమలో సాధ్యమయ్యే కొత్త మార్పులను వివరించారు. కార్యక్రమంలో వెబినార్ కన్వీనర్లు డా. పి.ఉమామహేశ్వరి దేవి, డా. ఎస్. ఉదయ్‌భాస్కర్, విశ్వవిద్యాలయ అధికారులు, విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు.

Date : 28/09/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

## పర్యాటక రంగ ఉద్దీపనపై దృష్టి పెట్టాలి

**రాజానగరం:** పర్యాటక రంగంపై కోవిడ్ ప్రభావం ఎక్కువగా ఉందని, దానిని అధిగమించేందుకు నిపుణులు సరైన మార్గాలు అన్వేషించాలని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని డిపార్టుమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో 'పర్యాటక రంగం పై కోవిడ్ – 19 ప్రభావం, ఎదురైన సవాళ్లు' అనే అంశంపై సోమవారం నేషనల్ వెబినార్ నిర్వహించారు. కోవిడ్ కారణంగా విధించిన ఆంక్షలతో సినిమా రంగంతో పాటు దానిపై ఆధారపడి ఉన్న థియేటర్లు, థీమ్ పార్కులు, పార్టీ క్లబ్‌లు, ఫంక్షన్ హాళ్లు, హోటల్స్.. ఇలా అనేకం తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. తద్వారా లక్షలాది మంది కార్మికులకు జీవనోపాధి కష్టమవుతోందన్నారు. పర్యాటక రంగాన్ని ఆధారం చేసుకుని ఉన్న ట్రావెల్స్, అనుబంధ వ్యాపార సంస్థలు మూతపడుతున్నాయన్నారు. వీటన్నింటికీ తిరిగి మంచి రోజులు వచ్చేలా నిపుణులు ఆలోచించాలన్నారు. ఆచార్య ఎస్.టేకి అధ్యక్షతన జరిగిన ఈ వెబినార్‌కి డాక్టర్ పి.ఉమామహేశ్వరీదేవి, డాక్టర్ ఎస్.ఉదయ్‌భాస్కర్ కన్వీనర్లుగా వ్యవహరించారు.

సాక్షి Tue, 28 September 2021 https://epaper.sakshi.co

# 'కళాశాలలు క్రీడలకు ప్రాధాన్యమివ్వాలి'



సమావేశంలో మాట్లాడుతున్న ఉపకులపతి జగన్నాథరావు

దివాన్‌చెరువు, డిసెంబరు 1: ఉభయ గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం అనుబంధ కళాశాలలు క్రీడలకు ప్రాధాన్యమివ్వాలని ఉప కులపతి మొక్కా జగన్నాదరావు కోరారు. బుధవారం అనుబంధ కళాశాలల వ్యాయామ విద్య ఉపాధ్యాయులతో వార్షిక సాధారణ సమావేశం నిర్వహించారు. వీసీ మాట్లాడుతూ ఫిజికల్ డైరెక్టర్లు క్రీడల్లో పాల్గొన్న వారికి హాజరు, రాయితీలు, అవసరమైన వసతులు సమకూర్చాలన్నారు. ప్రతిభ కనబరిచిన వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కోవిడ్ ను దృష్టిలో ఉంచుకుని క్రీడాకారులకు హెల్త్ ఇన్సూరెన్స్ చేయించాలని సూచించారు. క్రీడా బోర్డు కార్యదర్శి బి.రామగోపాల్ వార్షిక నివేదికను సమర్పించారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్ కె.సుబ్బారావు, ఫైనాన్స్ అధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

## క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి

**నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం):** నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాలల్లో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు పేర్కొన్నారు. అను బంధ కళాశాలల పిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్‌తో వార్షిక జనరల్ బాడీ సమావేశాన్ని బుధ వారం నిర్వహించారు. వీసీ మాట్లాడుతూ పీడీలు విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను గుర్తించా న్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వివరించాలన్నారు. స్పోర్ట్స్‌బోర్డ్ కార్యదర్శి డా.బి.రామ గోపాల్ వార్షిక నివేదికను వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపల్ డా.కె.సుబ్బా రావు, ఫైనాన్స్ అధికారి సత్యనారాయణ, ఉభయగోదావరి జిల్లాల పీడీలు పాల్గొన్నారు.

Date : 02/12/2021 EditionName : ANDHRA PRADESH ( EAST GODAVARI ) PageNo : 06

**రాజానగరం, ప్రభ న్యూస్** :ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని వీసీ ఆచార్య మొక్క జగన్నాథరావు అన్నారు. బుధవారం యూనివర్సిటీలో అనుబంధ కళాశాలల ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ తో వార్షిక జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వీసీ హాజరై ఉపన్యసించారు. విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలు క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ఫిజికల్ డైరెక్టర్లు విద్యార్థులలోని క్రీడా ప్రతిభను గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పించాలన్నారు. క్రీడల్లో పాల్గొన్న వారికి హాజరు, రాయితీలు, అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. క్రీడల్లో ప్రతిభ కనపరిచిన క్రీడాకారులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కోవిడ్ ను దృష్టిలో పెట్టుకుని క్రీడాకారులకు హెల్త్ ఇన్సూరెన్స్ లను చేయించాలన్నారు. క్రీడల పరంగా అభివృద్ధి చెందిన కళాశాలలు తమ పరిధిలో ఉన్న మిగిలిన కళాశాలల క్రీడా అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలన్నారు. గోదావరి జిల్లాలలో సహజంగా ఉన్న క్రీడా నైపుణ్యాన్యాలపై పీడీలు దృష్టి సారించి తగిన శిక్షణ అందించాలని తెలియజేశారు. క్రీడా అభివృద్ధికి అవసరమైన ప్రోత్సాహాన్ని విశ్వవిద్యాలయం నుండి అందిస్తామని సూచించారు. తరువాత స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డా. బి. రామ్ గోపాల్ వార్షిక నివేదికను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్, స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డా.బి.రామ్ గోపాల్, ప్రిన్సిపాల్ డా. కె. సుబ్బారావు, ఫైనాన్స్ ఆఫీసర్ సత్యనారాయణ మరియు ఉభయ గోదావరి జిల్లాల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Thu, 02 December 2021
https://epaper.prabhanews.com/c/64706632

# కళాశాలలు క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలి

## వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు



కాకినాడ,డిసెంబర్ 01 (గ్రేటర్‌న్యూస్) : ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని వీసీ ఆచార్య మొక్క జగన్నాథరావు అన్నారు. బుధవారం యూనివర్సిటీ లో అనుబంధ కళాశాలల ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ తో వార్షిక జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు. విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలు క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ఫిజికల్ డైరెక్టర్లు విద్యార్థులలోని క్రీడా ప్రతిభను గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పించాలన్నారు. క్రీడల్లో పాల్గొన్న వారికి హాజరు, రాయితీలు, అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. క్రీడల్లో ప్రతిభ కనపరిచిన క్రీడాకారులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కోవిడ్ ను దృష్టిలో పెట్టుకుని క్రీడాకారులకు హెల్త్ ఇన్సూరెన్స్ లను చేయించాలన్నారు. క్రీడల పరంగా అభివృద్ధి చెందిన కళాశాలలు తమ పరిధిలో ఉన్న మిగిలిన కళాశాలల క్రీడా అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలన్నారు. గోదావరి జిల్లాలలో సహజంగా ఉన్న క్రీడా నైపుణ్యాన్యాలపై పీడీలు దృష్టి సారించి తగిన శిక్షణ అందించాలని తెలియజేశారు. క్రీడా అభివృద్ధికి అవసరమైన ప్రోత్సాహాన్ని విశ్వవిద్యాలయం నుండి అందిస్తామని సూచించారు. తరువాత స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డా. బి. రామ్ గోపాల్ వార్షిక నివేదికను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్, స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డా.బి.రామ్ గోపాల్, ప్రిన్సిపాల్ డా. కె. సుబ్బారావు, ఫైనాన్స్ ఆఫీసర్ సత్యనారాయణ మరియు ఉభయ గోదావరి జిల్లాల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి

- 'నన్నయ' వీసీ జగన్నాథరావు
- అనుబంధ కళాశాలల పీఈటీలతో భేటీ

రాజానగరం: తరగతి గదుల్లో పాఠాలు బోధించడంతో పాటు మైదానాల్లో క్రీడలకు కూడా తగిన ప్రాధాన్యం ఇవ్వాలని స్థానిక ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం. జగన్నాథరావు సూచించారు. యూనివర్సిటీ అనుబంధ కళాశాలల పీఈటీలతో బుధవారం వార్షిక సమావేశం నిర్వహించారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులను గుర్తించి, వారిని ప్రోత్సహిస్తే దేశం గర్వించదగిన క్రీడాకారులను తయారు చేయవచ్చన్నారు. అంతేగాక క్రీడలలో రాణించడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందవచ్చన్నారు. క్రీడల అభివృద్ధికి యూనివర్సిటీ నుంచి అవసరమైన ప్రోత్సాహాన్ని అందిస్తామన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ టి.అశోక్, స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డాక్టర్ బి. రామగోపాల్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుబ్బారావు, పీఈటీలు పాల్గొన్నారు.



పీఈటీల సమావేశంలో మాట్లాడుతున్న 'నన్నయ' వీసీ ఆచార్య జగన్నాథరావు

సాక్షి తూర్పుగోదావరి
Thu, 02 December 2021
https://epaper.sakshi.com/c/64703320

## పర్యావరణ రక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి – రాజానగరం

కాలుష్యం కోరల్లో నుండి పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని విసి మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో గురువారం జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో విసి పాల్గొని మాట్లాడారు. 1984 నాటి భయంకరమైన భోపాల్ గ్యాస్ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం డిసెంబర్ 2న జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. కాలుష్య నివారణ అనేది ప్రతి ఇంటి నుంచి ప్రారంభం కావాలని సూచించారు. బాల్యం నుంచే విద్యార్థులకు పర్యావరణ హితంగా జీవించే అలవాట్లను నేర్పించాలన్నారు. పర్యావరణ కాలుష్యానికి కారణాలైన పరిశ్రమలు, సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లక్షలాది మందికి జీవనాధారమైన అఖండ గోదావరిని కాలుష్యం నుంచి రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, గోదావరి పరిరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో త్వరలో కాలుష్యం కోరల్లో నుంచి గోదావరిని రక్షించడం, గోదావరి నదిని శుభ్రపరచడంపై కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ విశ్వవిద్యాలయ అధికారులు అధ్యాపకులు పాల్గొన్నారు.

Fri, 03 December 2021
epaper.prajasakti.com/c/64729064

epaper.eenadu.net

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: కాలుష్యం కోరల నుంచి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలో గురువారం జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం సందర్భంగా రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. బాల్యం నుంచి విద్యార్థులకు పర్యావరణహితంగా జీవించే అలవాట్లను నేర్పించాలన్నారు. కాలుష్యానికి కారణాలైన పరిశ్రమలు, సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లక్షలాది మందికి జీవనాధారమైన అఖండ గోదావరిని కాలుష్యం నుంచి రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం, గోదావరి పరిరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో త్వరలో కాలుష్యం కోరల నుంచి గోదావరిని రక్షించడం, గోదావరి నదిని శుభ్రపరచడంపై కార్యక్రమానికి శ్రీకారం చుడతామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

Date : 03/12/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 10

## నేడు, రేపు 'నన్నయ' వర్సిటీ షటిల్ ఎంపికలు

పెదపూడి: మండలంలోని జి.మామిడాడ డీఎల్ఆర్ డిగ్రీ కాలేజీ ఆధ్వర్యాన శుక్ర, శనివారాల్లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ అంతర్ కళాశాలల షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపికలు నిర్వహిస్తున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసరెడ్డి ఈ విషయం గురువారం విలేకర్లకు తెలిపారు. జి.మామిడాడలోని ఫ్యామిలీ హెల్త్ క్లబ్ ఇండోర్ షటిల్ బ్యాడ్మింటన్ స్టేడియంలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. వర్సిటీ పరిధిలోని వివిధ కాలేజీల్లో చదువుతున్న 17 నుంచి 26 సంవత్సరాల వయసు ఉన్న పురుష, మహిళా క్రీడాకారులు ఈ ఎంపికలకు హాజరు కావాలన్నారు. ఆయా కళాశాలల ధ్రువపత్రాలతో రావాలన్నారు. పురుషుల విభాగంలో ఎంపికైన వారు డిసెంబర్ 6 నుంచి 10 వరకూ కర్నూలు జిల్లా కేఎల్ఎం ఎడ్యుకేషనల్ ఫౌండేషన్‌లో, వుమెన్ విభాగంలో ఎంపికైన వారు డిసెంబర్ 14 నుంచి 18 వరకూ ఇదే జిల్లాలోని రాయలసీమ వర్సిటీలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

Fri, 03 December 2021
https://epaper.sakshi.

## నేడు ఐసెట్ అడ్మిషన్ నోటిఫికేషన్

**అమరావతి, ఆంధ్రప్రభ:**రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం మొదటి దశ అడ్మిషన్ షెడ్యూల్ శుక్రవారం విడుదల కానుంది. ఈ మేరకు గురువారం ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్, ఐసెట్ కన్వీనర్ ప్రొ. కె. రామమోహనరావు విడుదల చేసిన ప్రకటనలో ఈ నెల నాలుగో తేదీ నుంచి 8వ తేదీ వరకు ఎంబీఏ, ఎంసీఏ అడ్మిషన్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అలాగే అవే తేదీల్లో అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుందని తెలిపారు. ఈ నెల 4వ తేదీ నుండుచి 9వ తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకోవాలని, పదో తేదీన ఆప్షన్స్ మార్చుకునేందుకు అవకాశం కల్పిస్తారని స్పష్టం చేశారు. ఈ నెల 13న సీట్ల అలాట్‌మెంట్ ఉంటుందని, సీట్లు పొందిన అభ్యర్థులు ఈ నెల 14వతేదీనుంచి18వతేదీలోపుసంబంధితకళాశాలల్లో రిపోర్ట్ చేయాలని సూచించారు.

Fri, 03 December 2021
https://epaper.prabhanews.com/

# పర్యావరణం రక్షించుకోవడం మన బాధ్యత

Vidhvanidhi



**రాజానగరం, విద్యానిధి :** కాలుష్యం కోరల్లో నుండి పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో గురువారం జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ 1984 నాటి భయంకరమైన భోపాల్ గ్యాస్ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం డిసెంబర్ 2న జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రమాదవశాత్తు విష రసాయన వాయువు మిథైల్ ఐసోసైనేట్ మరియు ఇతర విష వాయువులు విడుదల కావడం వల్ల ఈ దుర్ఘటన జరిగిందన్నారు. పర్యావరణాన్ని కాలుష్యం కోరల్లో నుండి రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కాలుష్య నివారణ అనేది ప్రతి ఇంటి నుండి ప్రారంభం కావాలని సూచించారు. బాల్యం నుండి విద్యార్థులకు పర్యావరణ హితంగా జీవించే అలవాట్లను నేర్పించాలని, తద్వారా భవిష్యత్తులో పర్యావరణం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తారని తెలియజేశారు. పర్యావరణ కాలుష్యానికి కారణాలైన పరిశ్రమలు, సంస్థలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. లక్షలాది మందికి జీవనాధారమైన అఖండ గోదావరి నదిని కాలుష్యం నుండి రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మరియు గోదావరి పరిరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో త్వరలో కాలుష్యం కోరల్లో నుండి గోదావరిని రక్షించడం, గోదావరి నదిని శుభ్రపరచడంపై కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్ విశ్వవిద్యాలయ అధికారులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# నైపుణ్యంతో పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి - వీసీ




**రాజానగరం, విద్యావిధి :** ప్రభుత్వోద్యోగాల కోసమే ఎదురు చూడకుండా నైపుణ్యాలను పెంపొందించుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగి దేశాభివృద్ధిలో కీలక పాతర పోషించాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో శుక్రవారం డిపార్టమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ అధ్వర్యంలో "సావిష్కర2021" మేనేజ్మెంట్ ఫెస్ట్ ను ఘనంగా నిర్వహించారు. ఉభయగోదావరి జిల్లాల్లోని అదికవి నన్నయ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల నుండి సుమారు 11 వందల మంది విద్యార్థులు ఈ ఫెస్ట్ కు హాజరైయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు జ్యోతిప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులనుద్దేశించి వీసీ మాట్లాడుతూ నేటి అధునిక కాలంలో సంస్థల అభివృద్ధిలో మేనేజ్మెంట్ విద్యార్థుల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని అన్నారు. కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విద్యార్థులకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకొనే విధంగా ప్రయత్నాలు చేయాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ ను అభివృద్ధి చేసుకొని ఉన్నత ఉపాధి, ఉద్యోగాలలో స్థిరపడాలని తెలిపారు. ప్రభుత్వోద్యోగాల కోసం ఎదురు చూడకుండా నైపుణ్యాలను పెంచుకొని స్వయం శక్తిపై పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని చెప్పారు. ప్రభుత్వం యువతకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుందని, నూతన పరిశ్రమ ఏర్పాటుకు సహకారాలను అందిస్తుందని తెలియజేసారు. ఉద్యోగాలలో చేరిన విద్యార్థుల ఆయా సంస్థల లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని సంస్థల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. సంస్థలలో హెచ్.ఆర్ లు, మేనేజర్లుగా కీలక పదవులలో సేవలంధిస్తూ సంస్థ భవిష్యత్ కు బంగారు బాటలు వేయాలన్నారు. లక్ష్య సాధనలో, ఒత్తిళ్ళలో కూడా విలువలను కాపాడుకుంటూ జీవించాలన్నారు. గెయిల్ ఆపరేషన్స్ అండ్ మేనేజ్మెంట్ జనరల్ మేనేజర్ బి.ఎన్.రావు మాట్లాడుతూ అదికవి నన్నయ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న ఫెస్ట్ కు విశేష ఆధరణ వచ్చిందని ఇటువంటి కార్యక్రమాలలు విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీస్తాయని శుభాకాంక్షలు తెలియజేసారు. తరువాత డిపార్టమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విద్యార్థులు అధ్వర్యంలో బిజినెస్ గేమ్స్, కామర్స్ అండ్ టూరిజం గేమ్స్, మిని గేమ్స్ అండ్ కల్చలర్స్, సైంట్ గేమ్స్ లలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనపరిచారు. ఫెస్ట్ హాజరైన ఆయా కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఉర్రూతలూగించాయి. ఈ కార్యక్రమంలో గెయిల్ సినియర్ మేనేజర్ బి.బాలాజి, ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టేకి, విభాగాధిపతి డా.వి.ఉమామహేశ్వరి, డీన్ డా.ఎన్.ఉదయభాస్కర్ అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ఈనాడు
epaper.eenadu.net

# వర్సిటీల్లో 'సెల్ఫ్ సపోర్టు' సీట్ల విధానం

- ఫీజులు చెల్లించగలిగే వారికి ప్రవేశం
- శ్రీవేంకటేశ్వర, ఆంధ్ర విశ్వవిద్యాలయాల్లో కోర్సులు

**ఈనాడు, అమరావతి:** విశ్వవిద్యాలయాల్లో 'సెల్ఫ్ సపోర్టు' సీట్ల విధానాన్ని తీసుకొచ్చారు. డబ్బులు చెల్లించగలిగే స్తోమత ఉన్న వారికి ప్రవేశాలు కల్పించేందుకు దీనిని ప్రవేశపెట్టారు. అభ్యర్థుల నుంచి పోటీ ఎక్కువగా ఉంటే ఉమ్మడి ప్రవేశ పరీక్షలో వచ్చిన ర్యాంకులు లేదా విశ్వవిద్యాలయం ప్రత్యేకంగా నిర్వహించే పరీక్ష మార్కుల ఆధారంగా సీట్లు కేటాయిస్తారు. బయట మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో ఫీజులు వసూలు చేసుకునేందుకు దీనిని తీసుకొచ్చారు. ఒక్కో కోర్సులో కొన్ని సీట్లు ఉత్తమ ర్యాంకులు సాధించిన వారికి, మరికొన్ని డబ్బులు చెల్లించే వారికి విడివిడిగా ఉంటాయి. సెల్ఫ్ సపోర్టు సీట్లలో చేరే వారికి బోధన రుసుముల చెల్లింపు వర్తించదు. ప్రైవేటు కళాశాలల్లోని యాజమాన్య కోటాగానే ఇది ఉంటుంది. గతంలో సెల్ఫ్ ఫైనాన్స్ సీట్లు ఉండగా.. వీటికి ప్రభుత్వం బోధన రుసుములు చెల్లించేది. వీటి స్థానంలో ఇప్పుడు ఈ కొత్త విధానాన్ని ప్రవేశపెడుతున్నారు. ఇప్పటికే ఆంధ్ర, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయాలు కొన్ని కోర్సుల్లో సెల్ఫ్ సపోర్టు సీట్లు తీసుకొచ్చాయి. మరికొన్ని ఈ దిశగా కసరత్తు చేస్తున్నాయి.

**ఈ ఏడాది నుంచే అమలు**

సెల్ఫ్ సపోర్టు సీట్ల విధానాన్ని ఈ ఏడాది నుంచి అమలు చేస్తున్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్‌లో ఫీజు చెల్లింపు సీట్లను తీసుకొచ్చింది. బోధన రుసుములు వర్తించే కోర్సుల్లో కంప్యూటర్ సైన్సు (సీఎస్ఈ) బ్రాంచి ఒక్కటే ఉండగా.. సెల్ఫ్ సపోర్టులో మాత్రం సీఎస్ఈ, సీఎస్ఈ (కృత్రిమ మేధ)ను ప్రవేశపెట్టింది. ఈ కోర్సుకు ఏడాదికి రూ.60వేలు ఫీజుగా నిర్ణయించింది. సివిల్, ఈసీఈల్లో 60 సీట్లతో పాటు వీటిల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కోటాను అమలు చేస్తోంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎమ్మెస్సీ మెరైన్ బయాలజీ, ఫిషరీస్‌లో ఫీజుల చెల్లింపు సీట్లను పెంచింది. గతంలో ఈ కోర్సులో 30 సీట్లు ఉండగా.. ఆరు సీట్లను ఫీజు చెల్లింపుదారులకు కేటాయించేవారు. ఇప్పుడు ఇందులో 20 సీట్లు పెంచారు. సైన్సు విభాగంలో సుమారు 10 కోర్సుల్లో సీట్లను పెంచారు. బీటెక్‌తో ఎంటెక్ కోర్సుకు గతంలో విద్యార్థులు ఏడాదికి రూ.1.75లక్షలు చెల్లిస్తుండగా.. ఇప్పుడు దీన్ని రూ.2లక్షలకు పెంచారు. బోధన రుసుముల చెల్లింపు వర్తించే బీటెక్ సీట్ల ఫీజు గతంలో రూ.10వేలు ఉండగా.. దీనిని 29,500 చేశారు. విద్యా దీవెన వర్తించని వారు 29,500 చెల్లించాల్సి ఉంటుంది. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయడం ద్వారా విశ్వవిద్యాలయాలు ఆర్థిక స్వయం సమృద్ధి సాధించేందుకు ఈ విధానాన్ని తీసుకొచ్చారు.

Date : 04/12/2021 EditionName : ANDHRA PRADESH PageNo : 13

ఈనాడు
epaper.eenadu.net

# కుర్రకారు జోష్..


కేరింతలతో మిత్రులకు ప్రోత్సాహం


స్నేహితులతో సెల్ఫీ



మాట్లాడుతున్న వీసీ ఆచార్య జగన్నాథరావు

నన్నయ విశ్వవిద్యాలయంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సావిష్కర 2కె21 టెక్ ఫెస్ట్‌లో ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన సుమారు వెయ్యి మంది పాల్గొన్నారు. బిజినెస్ గేమ్స్, కామర్స్ అండ్ టూరిజం గేమ్స్, మినీ గేమ్స్ అండ్ కల్చరల్, మైండ్ గేమ్స్ నిర్వహించారు. సాంస్కృతిక ప్రదర్శనల్లో కుర్రకారు కేక పుట్టించారు. ఈలలు, అరుపులతో కన్వెన్షన్ సెంటర్ దద్దరిల్లిపోయింది. వర్సిటీ విద్యార్థులు ప్రదర్శించిన ఫ్లాష్‌మాబ్ ఆకట్టుకుంది. ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు మాట్లాడుతూ యువత నైపుణ్యాలు పెంచుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదిగి, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.టేకి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో గెయిల్ జీఎం బి.ఎస్.రావు, సీనియర్ మేనేజర్ బి.బాలాజీ, విభాగాధిపతి డా.పి.ఉమామహేశ్వరి, డీన్ డా.ఎస్.ఉదయభాస్కర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజ్ఞాన, వినోదదాయకంగా సాగిందని విద్యార్థులు 'న్యూస్‌టుడే'తో అభిప్రాయాలు పంచుకున్నారు.

-న్యూస్‌టుడే, నన్నయ విశ్వవిద్యాలయం


సాంస్కృతిక ప్రదర్శన


హాజరైన విద్యార్థులు

Date :

# పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- వీసీ ఆచార్య జగన్నాథరావు
- 'నన్నయ'లో సావిష్కర 2 కే 21 మేనేజ్‌మెంట్ ఫెస్ట్

రాజానగరం: ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా అవసరమైన నైపుణ్యాలను వృద్ధి చేసుకుంటూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు విద్యార్థులకు సూచించారు. క్యాంపస్‌లోని డిపార్టుమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో 'సావిష్కర 2 కె 21' పేరిట శుక్రవారం నిర్వహించిన మేనేజ్‌మెంట్ ఫెస్ట్‌ని వీసీ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. నేటి ఆధునిక కాలంలో సంస్థల అభివృద్ధిలో మేనేజ్‌మెంట్ విద్యార్థుల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో మేనేజ్‌మెంట్ విద్యార్థులు తమలోని వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవచ్చన్నారు. సంస్థలలో హెచ్‌ఆర్‌లు, మేనేజర్లుగా కీలక పదవులలో సేవలందిస్తూ ఆయా సంస్థల ఉన్నతికి కారకులు కావొచ్చన్నారు. ఇదే సమయంలో పారిశ్రామికవేత్తలుగా తయారై, మరికొందరికి ఉపాధిని చూపించే విధంగా కూడా నూతన ఆలోచనలతో అడుగులు వేయవచ్చన్నారు. ఇందుకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాన్ని వినియోగించుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. గెయిల్ ఆపరేషన్స్ అండ్ మేనేజ్మెంట్ జీఎం బీఎం రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు మేనేజ్‌మెంట్ ఫెస్ట్ వంటి కార్యక్రమాలు బాగా ఉపయోగపడతాయన్నారు. బిజినెస్ గేమ్స్, కామర్స్ అండ్ టూరిజం గేమ్స్, మినీ గేమ్స్, కల్చరల్, మైండ్ గేమ్స్‌లో మేనేజ్‌మెంట్ విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. కార్యక్రమంలో పాల్గొన్న అనుబంధ కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు క్యాంపస్‌లో విద్యార్థులను కేరింతలు కొట్టించాయి.



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ ఆచార్య జగన్నాథరావు


సాంస్కృతిక ప్రదర్శనలిస్తున్న మేనేజ్‌మెంట్ విద్యార్థులు

సాక్షి
Sat, 04 December 2021
https://epaper.sakshi.com/c/64748008

# నైపుణ్యంతో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

దివాన్‌చెరువు, డిసెంబరు 3: ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, తద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదిగి దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాయలం ఉప కులపతి మొక్కా జగన్నాదరావు కోరారు.




మేనేజ్‌మెంట్ ఉత్సవంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాధరావు

**'నన్నయ' ఉప కులపతి ఆచార్య జగన్నాథరావు**

యూనివర్శిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆద్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 'సావిష్కర-2కె21' మేనేజ్‌మెంట్ ఉత్సవాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న వీసీ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదునిక కాలంలో సంస్థల అబివృద్ధిలో మేనేజ్‌మెంట్ విద్యార్థుల పాత్ర కీలకమని, అవకాశాలను అందిపుచ్చుకునే ప్రయత్నాలు చేయాలన్నారు. కార్యక్రమంలో గెయిల్ జనరల్ మేనేజరు (ఆపరేషన్స్ అండ్ మేనేజ్‌మెంట్) బీఎస్ రావు, సీనియర్ మేనేజరు బి.బాలాజీ, ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టేకి, మేనేజ్‌మెంట్ విబాగాదిపతి సి.ఉమామహేశ్వరి, డీన్ ఎస్.ఉదయబాస్కర్ తదితరులు పాల్గొన్నారు. బిజినెస్ గేమ్స్, కామర్స్ అండ్ టూరిజం గేమ్స్, మైండ్ గేమ్స్ నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ప్రజాశక్తి - రాజానగరం

యువత ప్రభుత్వోద్యోగాల కోసం ఎదురు చూడకుండా నైపుణ్యం పెంచుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు. విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్‌లో డిపార్ట్‌మెంట్‌ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో 'సావిష్కర2కె21' మేనేజ్మెంట్ ఫెస్ట్‌ను శుక్రవారం నిర్వహించారు. దీనికి ఉపకులపతి ఆచార్య జగన్నాథరావు జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. నేటి ఆధునిక కాలంలో సంస్థల అభివద్ధిలో మేనేజ్మెంట్ విద్యార్థుల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విద్యార్థులకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకొనే విధంగా ప్రయత్నాలు చేయాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ ను అభివద్ధి చేసుకొని ఉన్నత ఉపాధి, ఉద్యోగాలలో స్థిరపడాలని తెలిపారు. యుతకు ఇస్తున్న ప్రోత్సాహం వినియోగించంకోవాలని పరిశ్రమ ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యోగాలలో చేరిన విద్యార్థుల ఆయా సంస్థల లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలన్నారు. లక్ష్య సాధనలో, ఒత్తిళ్ళలో కూడా విలువలను కాపాడుకుంటూ జీవించాలన్నారు. గెయిల్ ఆపరేషన్స్ అండ్ మేనేజ్మెంట్ జనరల్ మేనేజర్ బిఎస్.రావు మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న ఫెస్ట్‌కు విశేష ఆదరణ వచ్చిందని ఇటువంటి




సమావేశంలో మాట్లాడుతున్న నన్నయ్య విసి ఆచార్య జగన్నాథరావు

కార్యక్రమాలలు విద్యార్థులలోని సజనాత్మకతను వెలికితీస్తాయని శుభాకాంక్షలు తెలియజశారు. తరువాత డిపార్టమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విద్యార్థులు ఆధ్వర్యంలో బిజినెస్ గేమ్స్, కామర్స్ అండ్ టూరిజం గేమ్స్, మిని గేమ్స్ అండ్ కల్చలర్స్, మైంట్ గేమ్స్ లలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనపరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉభయగోదావరి అనుబంధం కళాశాలల విద్యార్థులతోపాటు గెయిల్ సినియర్ మేనేజర్ బి.బాలాజి, ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టేకి, విభాగాధిపతి డా.పి.ఉమామహేశ్వరి, డీన్ డాక్టర్ ఎన్.ఉదయభాస్కర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

Sat, 04 December 2021
epaper.prajasakti.com/c/64747071

# 'నన్నయ' అభివృద్ధిలో సిబ్బంది పాత్ర కీలకం

ప్రజాశక్తి -రాజానగరం

విశ్వవిద్యాలయం అభివృద్ధిలో కీలక పాత్రను పోషిస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తామని ఆదియ నన్నయ యూనివర్శిటీ విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్శిటీలో శనివారం ఆల్ యూనివర్శిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై నన్నయ విగ్రహానికి, వైఎస్.రాజశేఖరరెడ్డి, జక్కంపూడి రామ్మోహనరావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ యూనివర్శిటీ ప్రగతిలో నాన్ టీచింగ్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. విశ్వవిద్యాలయంలో విలువలు కలిగి జీవించాలని సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు తాను ముందుంటానని చెప్పారు. కార్యక్రమాన్ని నిర్వహించిన నన్నయ యూనివర్శిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జె.గౌతమ్ నాయుడును విసి అభినందించారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ మాట్లాడుతూ మానవ శారీరంలోని కనిపించని అవయూవాల మాదిరిగా నాన్ టీచింగ్ సిబ్బంది యూనివర్శిటీ కోసం పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ వై.వెంకటప్పారెడ్డి, సెక్రటరీ జి.రవికుమార్, నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ గౌరవ అధ్యక్షురాలు జక్కంపూడి విజయలక్ష్మి,



కార్యక్రమంలో మాట్లాడుతున్న నన్నయ విసి ఆచార్య జగన్నాథరావు

అసోసియేషన్ ప్రెసిడెంట్ జె.గౌతమ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. **రాజానగరం** నన్నయ యూనివర్శిటీ పరిధిలో ఈ నెల 9వ తేదీ యోగా మెన్ అండ్ ఉమెన్, క్రికెట్ ఉమెన్ పోటీలు జరుగుతాయని విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఎంపికైన క్రీడాకారుల జాబితాను ఆయన శనివారం విడుదల చేశారు. 9వ తేదీ యోగా మెస్ అండ్ ఉమెన్ పోటీలను యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు నిర్వహిస్తారని, క్రికెట్ ఉమెన్ పోటీలను ఇంజనీరింగ్ కాలేజ్ వారు నిర్వహిస్తారని అన్నారు. 14,15వ తేదీలలో బాస్కెట్ బాల్ ఉమెన్ పోటీలను యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ వారు నిర్వహిస్తారని చెప్పారు. ఈ పోటీలను స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరి డా.బి.రామ్‌గోపాల్, డా.కె.బాలసత్యనారాయణ, వి.ఎస్.దేవానంద్, సి హెచ్.సుబ్రహ్మణ్యం పర్యావేక్షిస్తారన్నారు.

ప్రజాశక్తి Sun, 05 December 2021
epaper.prajasakti.com/c/64768447

ఈనాడు
epaper.eenadu.net

# బోధనేతర సిబ్బంది సంక్షేమానికి కృషి

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం): విశ్వవిద్యాలయాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే బోదనేతర సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు నన్నయ వీసీ ఆచార్య ఎం.జగన్నాధరావు అన్నారు.



మాట్లాడుతున్న వీసీ ఆచార్య జగన్నాథరావు

ఆల్ యూనివర్శిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశాన్ని శనివారం ఇక్కడ నిర్వహించారు. ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య ఎం.జగన్నాధరావు హాజరై మాట్లాడారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఆల్ యూనివర్శిటీస్ నాన్‌టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.వెంకటప్పారెడ్డి, కార్యదర్శి జి.రవికుమార్, నన్నయ వర్శిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ గౌరవాధ్యక్షురాలు జక్కంపూడి విజయలక్ష్మి, అసోసియేషన్ అధ్యక్షుడు గౌతమ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిది నుంచి క్రీడా పోటీలు

నన్నయ విశ్వవిద్యాలయ పరిధిలో ఈ నెల తొమ్మిదో తేదీ నుంచి యోగా(మహిళలు, పురుషులు), క్రికెట్(మహిళలు) పోటీలు జరుగుతాయని వీసీ ఆచార్య ఎం. జగన్నాధరావు తెలిపారు. విశ్వవిద్యాలయ క్రీడా జట్ల ఎంపికల సమాచారాన్ని వీసీ శనివారం విడుదల చేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపిక కావాలన్నారు. 14, 15 తేదీల్లో బాస్కెట్‌బాల్(మహిళలు) పోటీలు యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. పోటీలను స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి డా.బి. రామ్‌గోపాల్, డా.కె.బాలసత్యనారాయణ, వి.ఎస్.దేవానంద్, సీహెచ్ సుబ్రహ్మణ్యం పర్యవేక్షిస్తారన్నారు.

Date : 05/12/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 07

ఈనాడు
epaper.eenadu.net



నన్నయలో నివాళి అర్పిస్తున్న వీసీ తదితరులు

వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా

Date : 07/12/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 06

ఈనాడు
epaper.eenadu.net

నన్నయ విశ్వవిద్యాలయం, (రాజానగరం): డాక్టర్ అంబేడ్కర్ గొప్ప మానవతావాదని నన్నయ వీసీ ఆచార్య ఎం. జగన్నాథరావు అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలో సోమవారం అంబేడ్కర్ వర్ధంతిని నిర్వహించారు.

Date : 07/12/2021
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 06



అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న 'నన్నయ' వీసీ జగన్నాథరావు తదితరులు

సాక్షి Tue, 07 December 2021 https://epaper.sakshi.com/

## మానవతావాది అంబేడ్కర్

రాజానగరం: నమ్మిన సిద్ధాంతాల కోసం అహర్నిశలూ కష్టపడుతూ, అడ్డంకులను, అవమానాలను సహనంతో ఎదుర్కొన్న మానవతావాది డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. వర్సిటీలోని ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. రిజిస్ట్రార్ డాక్టర్ టి.అశోక్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ కూర్మయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్ర పటానికి తహసీల్దారు జి బాలసుబ్రహ్మణ్యం పూలమాల వేసి, నివాళులర్పించారు.

సాక్షి Tue, 07 December 2021 https://epaper.sakshi.com

## చైతన్య కార్యక్రమాలతో విజ్ఞానాన్ని పెంచాలి

### నన్నయ ఉపకులపతి జగన్నాథరావు



దివాన్‌చెరువు, డిసెంబరు 7: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాలు చైతన్య వంతమైన కార్యక్రమాలతో విద్యార్థుల విజ్ఞానాన్ని పెంచాలని ఉప కులపతి మొక్కా జగన్నాధరావు అన్నారు. వర్శిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ వైబ్రెంట్ కార్యక్రమాన్ని వీసీ మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్ కళా శాలలోని అన్ని విభాగాల వద్ద పోస్టర్స్‌ను ప్రదర్శిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన 278 పోస్టర్లు, ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 122 పోస్టర్లను ప్రదర్శిస్తున్నామన్నారు. విద్యార్థుల భాగ స్వామ్యంతో అధ్యాపకులు మరిన్ని విజ్ఞాన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. పోస్టర్స్‌ను ఏర్పాటు చేసిన జియాలజీ విభాగాధ్యాపకుడు పీటర్‌ను వీసీ అభినందించారు. కార్యక్రమంలో ఈసీ సభ్యుడు బి.జగన్మోహనరెడ్డి, ప్రిన్సి పాల్స్ కె.రమణేశ్వరి, వి.పెర్సిస్, ఎం.కమలకుమారి పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

## చైతన్య కార్యక్రమాలతో విజ్ఞానాన్ని పెంచాలి

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం): నన్నయ విశ్వవిద్యాయలంలోని అన్ని విభాగాలు చైతన్య వంతమైన కార్యక్రమాలతో విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంచాలని వీసీ ఆచార ఎం.జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ ఇంజినీరింగ్‌లో మంగళవారం డిపార్ట్‌మెంటల్ వైబ్రెంట్ యాక్టివిటీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీలోని అన్ని విభాగాలను చైతన్యవంతం చేస్తూ విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో దీనిని ఏర్పాటు చేశామన్నారు. ఆయా విభాగాల ప్రత్యేకతలు, శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞాన అంశాలు అన్ని పోస్టర్ల ద్వారా ప్రదర్శించనున్నట్లు చెప్పారు. చక్కని పోస్టర్లను ఏర్పాటు చేసిన జియాలజీ విభాగ అధ్యాపకుడు డా.పీటర్‌ను వీసీ అభినందించారు. ఈసీ సభ్యుడు డా. బి.జగన్మోహనరెడ్డి ప్రిన్సిపాల్స్ డా. కె.రమణేశ్వరి, డా.వి. పెర్సిస్, డా.ఎం.కమలకుమారి తదితరులు పాల్గొన్నారు.

Date : 08/12/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 06

# చైతన్య కార్యక్రమాలతో విజ్ఞానాన్ని పెంచాలి

**వీసీ జగన్నాథరావు**



**రాజానగరం, ప్రభన్యూస్:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాలు చైతన్యవంతమైన కార్యక్రమాలతో విద్యార్థుల విజ్ఞానాన్ని పెంచాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్ లోని మంగళవారం డిపార్టమెంటల్ వైబ్రెంట్ యాక్టివిటీని వీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ డిపార్టమెంటల్ వైబ్రెంట్ యాక్టివిటీలో భాగంగా అన్ని సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్ కళాశాల లోని అన్ని విభాగాల వద్ద పోస్టర్స్‌ను ప్రదర్శిస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాలను చైతన్యవంతం చేస్తూ విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించాలనే ఉద్దేశంతో పోస్టర్స్ ను ఏర్పాటు చేసామన్నారు. ఒక పాఠ్యాంశాన్ని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఒక చిత్రం రూపంలో ప్రదర్శించడం ద్వారా ఎక్కువ కాలం దానిలో సారాంశం గుర్తుంటుందన్నారు. ఆయా విభాగాల ప్రత్యేకతలు, శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞాన అంశాలు అన్ని ఈ పోస్టర్స్ ద్వారా ప్రదర్శింపబడుతున్నాయన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, సందర్శకులకు ఆయా విభాగాల ప్రత్యేకతలు ఔనత్యాలు ఈ పోస్టర్స్ ద్వారా తెలుస్తాయన్నారు. ప్రస్తుతం సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన 278 పోస్టర్లు, ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 122 పోస్టర్లను ప్రదర్శించామన్నారు. విద్యార్థుల భాగస్వామ్యంతో అధ్యాపకులు మరిన్ని వినూత్న విజ్ఞాన కార్యక్రమాలను నిర్వహించాలని తెలియజేసారు. విద్యార్థులకు గురువులు చక్కని మార్గనిర్దేశం చేయాలని వారి ఉన్నతికి దోహదపడాలని అధ్యాపకులకు సూచించారు.

ఆంధ్రప్రభ Wed, 08 December 2021
https://epaper.prabhanews.com/c/64822558

# చిత్ర రూపంలో బోధించే పాఠ్యాంశాన్ని మరువలేరు

**'నన్నయ' వీసీ ఆచార్య జగన్నాథరావు**

**రాజానగరం:** చిత్రం రూపంలో బోధించే పాఠ్యాంశాలను విద్యార్థులు త్వరగా గ్రహించడంతో పాటు ఎక్కువ కాలం గుర్తుంచుకుంటారని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజినీరింగ్ విభాగాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన 'డిపార్టుమెంటల్ వైబ్రెంట్ యాక్టివిటీ'ని మంగళవారం ప్రారంభించారు. యూనివర్సిటీలో అన్ని విభాగాలు చైతన్యవంతమైన కార్యక్రమాలతో విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంచాలని సూచించారు. ఇదే ఉద్దేశంతో పోస్టర్లను ఏర్పాటు చేశామన్నారు.



**'డిపార్ట్‌మెంటల్ వైబ్రెంట్ యాక్టివిటీ'లో ప్రదర్శించిన పోస్టర్లను తిలకిస్తున్న వీసీ జగన్నాథరావు**

ఆయా విభాగాల ప్రత్యేకతలు, శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞాన అంశాలు అన్నీ పోస్టర్ల ద్వారా ప్రదర్శింపబడుతున్నాయన్నారు. ఈ పోస్టర్ల ద్వారా ఆయా విభాగాల ప్రత్యేకతలు, విశిష్టతలు, ఔన్నత్యాలు విద్యార్థులు, అధ్యాపకులు, సందర్శకులకు తెలుస్తాయన్నారు. ప్రస్తుతం సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన 278 పోస్టర్లు, ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 122 పోస్టర్లను ×డిపార్టుమెంటల్ వైబ్రెంట్ యాక్టివిటీ౯లో ప్రదర్శించారు. కార్యక్రమంలో ఈసీ మెంబర్ డాక్టర్ బి. జగన్‌మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రమణేశ్వరి, డాక్టర్ వి.పెర్సిస్, డాక్టర్ ఎం. కమలా కుమారి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Wed, 08 December 2021
https://epaper.sakshi.com/c/64829385

# చైతన్య కార్యక్రమాలతో విజ్ఞానాన్ని పెంచాలి

**వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు**

రాజానగరం, విద్యానిధి: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాలు చైతన్యవంతమైన కార్యక్రమాలతో విద్యార్థుల విజ్ఞానాన్ని పెంచాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్ లోని మంగళవారం "డిపార్ట్‌మెంటల్ సైంటిఫిక్ యాక్టివిటీ"ని వీసీ ప్రారంభించారు. ఈ






సందర్భంగా వీసీ మాట్లాడుతూ డిపార్ట్‌మెంటల్ సైంటిఫిక్ యాక్టివిటీలో భాగంగా అన్ని సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్ కళాశాలలోని అన్ని విభాగాల వద్ద పోస్టర్స్ ను ప్రదర్శిస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాలను చైతన్యవంతం చేస్తూ విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించాలనే ఉద్దేశంతో పోస్టర్స్ ను ఏర్పాటు చేసామన్నారు. ఒక పాఠ్యాంశాన్ని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఒక చిత్రం రూపంలో ప్రదర్శించడం ద్వారా ఎక్కువ కాలం దానిలో సారాంశం గుర్తుంటుందన్నారు. ఆయా విభాగాల ప్రత్యేకతలు, శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞాన అంశాలు అన్ని ఈ పోస్టర్స్ ద్వారా ప్రదర్శింపబడుతున్నాయన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, సందర్శకులకు ఆయా విభాగాల ప్రత్యేకతలు విశేషాలు ఈ పోస్టర్స్ ద్వారా తెలుస్తాయన్నారు. ప్రస్తుతం సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన 278 పోస్టర్లు, ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 122 పోస్టర్లను ప్రదర్శించామన్నారు. విద్యార్థుల భాగస్వామ్యంతో అధ్యాపకులు మరిన్ని వినూత్న విజ్ఞాన కార్యక్రమాలను నిర్వహించాలని తెలియజేసారు. విద్యార్థులకు గురువులు చక్కని మార్గనిర్దేశం చేయాలని వారి ఉన్నతికి దోహదపడాలని అధ్యాపకులకు సూచించారు. చక్కని పోస్టర్స్ ను ఏర్పాటు చేసిన జియాలజీ విభాగ అధ్యాపకులు డా.పీటర్ ను వీసీ అభినందించారు. విభాగాల వద్ద ఏర్పాటు చేసిన పోస్టర్స్ వివరాలను విద్యార్థులనడిగి తెలుసుకొని వారితో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో ఈసీ మెంబర్ డా.బి.జగన్మోహనరెడ్డి, ప్రిన్సిపాల్స్ డా.కె.రమణేశ్వరి, డా.వి.పెర్సిస్, డా.ఎం.కమలకుమారి తదితరులు పాల్గొన్నారు.

# 'నన్నయ'లో తుప్పలు తొలగించాలి

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్రాంగణంలో విపరీతంగా పెరిగిపోయిన పిచ్చి మొక్కలు తుప్పులను తొలగించాలని నన్నయ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం యూనివర్సిటీ రిజిస్ట్రార్ అశోక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కమిటీ కార్యదర్శి అశోక్ కుమార్ మాట్లాడారు. పిచ్చి మొక్కలు, తుప్పలు పెరిగిపోయి పాములు తెల్లరాత్రి సమయాల్లో హాస్టల్స్ భవనాల్లోకి వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యాజమాన్యం స్పందించి సమస్య పరిష్కరించకపోతే విద్యార్థుల ప్రాణానికే ప్రమాదమన్నారు. గతంలో హాస్టల్ విద్యార్థికి పాము కరిచిందని, విషం లేని పాము కారణంగా విద్యార్థి ప్రాణాపాయం తప్పించుకున్నాడని గుర్తు చేశారు. వెంటనే యూనివర్సిటీ యాజమాన్యం స్పందించి యూనివర్సిటీ ప్రాంగణంలో పిచ్చిమొక్కలు, తుప్పులను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జీ.కిరణ్,పి.గణేష్. పి.వెంకటేష్, కె.మురళి, ఎం.అనిల్ తదితరులు పాల్గొన్నారు.



రిజిస్ట్రార్ అశోక్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి
Thu, 09 December 2021
epaper.prajasakti.com/c/64850744

ఈనాడు
epaper.eenadu.net

## నన్నయ విజ్ఞాన భారతి పోర్టల్ ప్రారంభం

**నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం):** నన్నయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నన్నయ విజ్ఞాన భారతి పేరుతో పబ్లికేషన్ పోర్టల్‌ను వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాలకు సంబంధించిన పుస్తకాలను, జర్నల్స్‌ను ప్రచురించేందుకు నన్నయ విజ్ఞాన భారతిని ప్రారంభించామన్నారు. నాక్ గుర్తింపులో యూనివర్సిటీకి మంచి గ్రేడు సాధించేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలూ చేస్తున్నామన్నారు. నాక్‌లో పబ్లికేషన్ పోర్టల్‌కు ప్రత్యేక పాయింట్లు ఉంటాయన్నారు. హనరెడ్డి. డా. పి. వెకంటేశ్వరరావు ఇందులో రచనలను ప్రచురించేందుకు editor@aknu.sc.in ద్వారా సంప్రదించాలన్నారు.

Date : 09/12/2021
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

# 'నన్నయ'లో పబ్లికేషన్ పోర్టల్

రాజానగరం: తరగతి గదుల్లో విద్యార్థులకు బోధన చేయడమే కాకుండా శాస్త్ర, సాంకేతిక రంగాలకు సంబంధించిన పుస్తకాలను, జర్నల్స్‌ను ముద్రించడానికి ఆదికవి నన్నయ యూనివర్సిటీ శ్రీకారం చుట్టింది. ఇందుకుగాను కేవీఆర్ఎస్ఎస్ గ్రూప్ సహకారంతో 'నన్నయ' విజ్ఞాన భారతి' పేరుతో ఒక పోర్టల్‌ను రూపొందించి, బుధవారం ప్రారంభించారు. 12 బి, ఐఎస్ఓ, ఏఐసీటీఈ గుర్తింపులను సాధించిన యూనివర్సిటీకి 'నాక్' గుర్తింపు ఒక సవాల్‌గా మారింది. ప్రస్తుత వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు పదవిని చేపట్టిన రెండేళ్ల నుంచి 'నాక్' సాధన కోసం తీవ్రంగా కృషి చేస్తూనే ఉన్నారు. అందుకుగాను యూనివర్సిటీకి మంచి గ్రేడ్‌ను సాధించేందుకు అవసరమైన ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 'నాక్' గుర్తింపునకు పబ్లికేషన్ పోర్టల్‌కు కూడా ప్రత్యేక పాయింట్లు లభి



విజ్ఞాన భారతి పోర్టల్‌ని ప్రారంభిస్తున్న వీసీ ఆచార్య జగన్నథరావు

స్తాయని గ్రహించి, 'నన్నయ' విజ్ఞాన భారతి' పేరుతో ఒక పోర్టల్స్‌ని ఏర్పాటు చేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే పెద్ద యూనివర్సిటీగా ఉన్న 'నన్నయ'లోని అధ్యాపకులు, పరిశోధకులకు ప్రచురణలు కీలకంగా ఉంటాయి. ఈ తరుణంలో తక్కువ ఖర్చుతో క్వాలిటీతో కూడిన ప్రచురణలను చేసేందుకు 'నన్నయ' ఒక వేదికగా ఉపయోగపడేలా కృషి చేస్తున్నారు. 'నాక్' బృందం యూనివర్సిటీని సందర్శించే సమయానికి ఈ పోర్టల్‌కి 'ఐఎస్ఎస్' నంబరును కూడా తీసుకువచ్చి, నాణ్యమైన ప్రచురణలు చేసే విధంగా కార్యాచరణను రూపొందిస్తున్నారు. అధ్యాపకులు, పరిశోధకులు, మేధావులు, శాస్త్రవేత్తలకు 'నన్నయ' విజ్ఞాన భారతి పోర్టల్ బాగా ఉపయోగపడుతుందని చెప్పవచ్చు. ఈ పోర్టల్‌కి ఎడిటర్ ఇన్ చీఫ్‌గా వీసీ ఆచార్య జగన్నాథరావు, ఎడిటోరియల్ బోర్డు సభ్యులుగా డాక్టర్ పి.సురేష్‌వర్మ, డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.మట్టారెడ్డి, డాక్టర్ కె.రమణేశ్వరి, డాక్టర్ వి.పెర్సిస్, డాక్టర్ ఎం.కమలాకుమారి, డాక్టర్ కె.స్వామి, డాక్టర్ పి.విజయనిర్మల, డాక్టర్ బి.జగన్మోహన్‌రెడ్డి, డాక్టర్ పి. వెంకటేశ్వరరావు వ్యవహరిస్తున్నారు.

సాక్షి Thu, 09 December 2021
https://epaper.sakshi.com/c/64850082

# నన్నయ విజ్ఞాన భారతి పబ్లికేషన్ పోర్టల్ ప్రారంభం

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 'నన్నయ విజ్ఞాన భారతి' పేరుతో పబ్లికేషన్ పోర్టల్‌ను విసి మొక్కా జగన్నాథరావు బుధవారం ప్రారంభించారు. యూనివర్సిటీ ఈసీ హాల్లో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విసి మాట్లాడారు. శాస్త్ర, సాంకేతిక రంగాలకు సంబంధించిన పుస్తకాలను, జర్నల్స్‌ను ప్రచురించేందుకు నన్నయ విజ్ఞాన భారతిని ప్రారంభించామన్నారు. నాక్ గుర్తింపులో యూనివర్సిటీకి మంచి గ్రేడ్ సాధించేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. నాక్‌లో పబ్లికేష్ పోర్టల్‌కు ప్రత్యేక పాయిట్లు ఉంటాయన్నారు. ఉన్నత విద్యా వ్యవస్థలో అధ్యాపకులకు, పరిశోధకులకు ప్రచురణలు కీలక పాత్రను పోషిస్తాయన్నారు. నాక్ బంద విశ్వవిద్యాలయాన్ని




పోర్టల్‌ను ప్రారంభిస్తున్న విసి జగన్నాథరావు

సందర్శించే నాటికి నన్నయ విజ్ఞాన భారతికి ఐఎస్ఎస్ఎస్ నెంబర్‌ను తీసుకొచ్చి నాణ్యమైన ప్రచురణలను అందిస్తామన్నారు. తక్కువ ఖర్చుతో విశ్వవిద్యా లయ స్థాయిలో ప్రచురణలు చేసుకునేందుకు నన్నయ విజ్ఞాన బారతి చకు.ని పాట్ పారం అని అనారు. అదాపకులు, పరిశోధకులు, మేథావులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్త అందరూ నన్నయ విజ్ఞాన భారతిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎడిటోర్ ఇన్ ఛీఫ్ ఎం.జగన్నాథరావు, ఎడిటో రియల్ బోర్డ్ మెంబర్స్‌గా పి.సురేష్‌వర్మ, వై.శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.మట్టారెడ్డి, డాక్టర్ కె.రమణేశ్వరి, డాక్టర్ వి.పెర్సిస్, డాక్టర్ ఎం.కమలకుమారి, డాక్టర్ కెవి.స్వామి, డాక్టర్ బి.జగన్మోహనరెడ్డి, డాక్టర్ పి.వెంకటేశ్వరరావు వ్యవహరిస్తారని తెలిపారు. నన్నయ విజ్ఞాన భారతిలో తమ అమూల్యమైన రచనలను ప్రచురించేందుకు editor@aknu.ac.in ద్వారా సంప్రదించాలన్నారు. పబ్లికేషన్ పోర్టల్‌ను ఏర్పాటు చేయడానికి సహకరించిన కెవిఆర్ఎస్ఎస్ గ్రూప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. యూనివర్సిటీ సాంకేతిక నిపుణులు ఎం.శ్రీనివాసరావు, బి.బి.అహ్మద్ ఆలీను వీసీ అభినందించారు. ఈ ార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి Thu, 09 December 2021
epaper.prajasakti.com/c/64850790

## పుస్తకాలు, జర్నల్స్ ప్రచురణకు నన్నయ విజ్ఞాన భారతి: నన్నయ వీసీ




నన్నయ విజ్ఞాన భారతి పబ్లికేషన్ పోర్టల్ ను ప్రారంభిస్తున్న వీసీ

దివాన్‌చెరువు, నవంబరు 8: శాస్త్ర, సాంకేతిక రంగాలకు సంబంధించిన పుస్తకాలను, జర్నల్స్‌ను ప్రచురించేందుకు నన్నయ విజ్ఞానభారతి పబ్లికేషన్ పోర్టల్‌ను ప్రారంభించామని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాధరావు అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నన్నయ విజ్ఞాన భారతి పేరుతో పబ్లికేషన్ పోర్టల్‌ను బుధవారం వీసీ ప్రారంభించారు. దీని ఉపయోగాలను వివరించారు. అధ్యాపకులు, పరిశోధకులు, మేధావులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పోర్టల్ ఏర్పాటుకు సహకరించిన కె.వి.ఆర్.ఎస్.ఎస్.గ్రూప్ వారిని విశ్వవిద్యాలయ సాంకేతిక నిపుణులను అభినందించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నన్నయ ప్రాంగణంలో తుప్పలను తొలగించాలి: ఎస్ఎఫ్ఐ

దివాన్‌చెరువు, డిసెంబరు 8: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో విపరీతంగా పెరిగిపోయిన పిచ్చిమొక్కలను తుప్పలను తొలగించి విద్యార్థులకు రక్షణ కల్పించాలని ఎస్ఎఫ్ఐ నన్నయ యూనివర్సిటీ కమిటీ బుధవారం డిమాండ్ చేసింది. ఈ మేరకు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్‌కు వారు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నన్నయ యూనివర్సిటీ కమిటీ కార్యదర్శి అశోక్‌కుమార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలోని అన్ని భవన సముదాయాలవద్ద పిచ్చి మొక్కలు, తుప్పలు పెరిగిపోయి పాములు, తేళ్లకు ఆవాసాలుగా మారాయన్నారు. దీనివల్ల తరచూ విషసర్పాలు హాస్టల్ భవనాల్లోకి వస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కిరణ్, గణేష్, వెంకటేష్, మురళి, అనిల్ పాల్గొన్నారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఈ మేరకు తమకు వినతిపత్రం ఇచ్చారని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నన్నయ విజ్ఞాన భారతి పబ్లికేషన్ పోర్టల్ ను ప్రారంభించిన వీసీ




రాజానగరం,విద్యానిధి: ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో "నన్నయ విజ్ఞాన భారతి" పేరుతో పబ్లికేషన్ పోర్టల్ ను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు బుధవారం ప్రారంభించారు. యూనివర్సిటీ ఈసీ హాల్ లో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాలకు సంబంధించిన పుస్తకాలను, జర్నల్స్ ను ప్రచురించేందుకు నన్నయ విజ్ఞాన భారతి ని ప్రారంభించామని అన్నారు. నాక్ గుర్తింపులో యూనివర్సిటీకి మంచి గ్రేడ్ సాధించేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. నాక్ లో పబ్లికేష్ పోర్టల్ కు ప్రత్యేక పాయింట్లు ఉంటాయన్నారు. ఉన్నత విద్యా వ్యవస్థలో అధ్యాపకులకు, పరిశోధకులకు ప్రచురణలు కీలక పాత్రను పోషిస్తాయన్నారు. నాక్ బృంద విశ్వవిద్యాలయాన్ని సందర్శించే నాటికి నన్నయ విజ్ఞాన భారతికి ఐ.ఎస్.ఎస్.ఎన్ నెంబర్ ను తీసుకువచ్చి నాణ్యమైన ప్రచురణలను అందిస్తామన్నారు. తక్కువ ఖర్చుతో విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రచురణలు చేసుకునేందుకు నన్నయ విజ్ఞాన భారతి చక్కని ప్లాట్ ఫారం అని అన్నారు. అధ్యాపకులు, పరిశోధకులు, మేధావులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్త అందరూ నన్నయ విజ్ఞాన భారతి ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎడిటోర్ ఇన్ చీఫ్ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు, ఎడిటోరియల్ బోర్డ్ మెంబర్స్ గా ఆచార్య పి.సురేష్ వర్మ, ఆచార్య వై.శ్రీనివాసరావు, డా.ఎ.మట్టారెడ్డి, డా.కె.రమణేశ్వరి, డా.వి.పెర్సిస్, డా.ఎం.కమలకుమారి, డా.కె.వి.స్వామి, డా.పి.విజయనిర్మల, డా.బి.జగన్మోహనరెడ్డి, డా.పి.వెంకటేశ్వరరావు లు వ్యవహరిస్తారని తెలిపారు. నన్నయ విజ్ఞాన భారతిలో తమ అమూల్యమైన రచనలను ప్రచురించేందుకు ద్వారా సంప్రదించాలన్నారు. పబ్లికేషన్ పోర్టల్ ను ఏర్పాటు చేయడానికి సహకరించిన కె.వి.ఆర్.ఎస్.ఎస్.గ్రూప్ వారికి యూనివర్సిటీ సాంకేతిక నిపుణులు ఎం.శ్రీనివాసరావు, బి.బి.అహ్మద్ అలీ ను వీసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పుస్తకాలు, జర్నల్స్ ప్రచురణకు నన్నయ విజ్ఞాన భారతి: నన్నయ వీసీ

దివాన్‌చెరువు, నవంబరు 8: శాస్త్ర, సాంకేతిక రంగాలకు సం బంధించిన పుస్తకాలను, జర్నల్స్‌ను ప్రచురించేందుకు నన్నయ విజ్ఞానభారతి పబ్లికేషన్ పోర్టల్‌ను ప్రారంభించామని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాధరావు అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నన్నయ విజ్ఞాన భారతి పేరుతో పబ్లికేషన్ పోర్టల్‌ను బుధవారం వీసీ ప్రారం భించారు. దీని ఉపయోగాలను వివరించారు. అధ్యాపకులు, పరిశో ధకులు, మేధావులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పోర్టల్ ఏర్పాటుకు సహకరించిన కె.వి.ఆర్.ఎస్.ఎస్.గ్రూప్ వారిని విశ్వవిద్యాలయ సాం కేతిక నిపుణులను అభినందించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



నన్నయ విజ్ఞాన భారతి పబ్లికేషన్ పోర్టల్ ను ప్రారంభిస్తున్న వీసీ

## నన్నయ ప్రాంగణంలో తుప్పలను తొలగించాలి: ఎస్ఎఫ్ఐ

దివాన్‌చెరువు, డిసెంబరు 8: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో విపరీతంగా పెరిగిపోయిన పిచ్చిమొక్కలను తుప్పలను తొలగించి విద్యార్థులకు రక్షణ కల్పించాలని ఎస్ఎఫ్ఐ నన్నయ యూనివర్సిటీ కమిటీ బుధవారం డిమాండ్ చేసింది. ఈ మేరకు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్‌కు వారు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నన్నయ యూనివర్సిటీ కమిటీ కార్యదర్శి అశోక్‌కుమార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలోని అన్ని భవన సముదాయాలవద్ద పిచ్చి మొక్కలు, తుప్పలు పెరిగిపోయి పాములు, తేళ్లకు ఆవాసాలుగా మారాయన్నారు. దీనివల్ల తరచూ విషసర్పాలు హాస్టల్ భవనా ల్లోకి వస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కిరణ్, గణేష్, వెంకటేష్, మురళి, అనిల్ పాల్గొన్నారు. రిజి స్ట్రార్ మాట్లాడుతూ ఈ మేరకు తమకు వినతిపత్రం ఇచ్చారని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నన్నయ విజ్ఞాన భారతి పబ్లికేషన్ పోర్టల్ ను ప్రారంభించిన వీసీ




రాజానగరం,విద్యానిధి: ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో "నన్నయ విజ్ఞాన భారతి" పేరుతో పబ్లికేషన్ పోర్టల్ ను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు బుధవారం ప్రారంభించారు. యూనివర్సిటీ ఈసీ హాల్ లో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాలకు సంబంధించిన పుస్తకాలను, జర్నల్స్ ను ప్రచురించేందుకు నన్నయ విజ్ఞాన భారతి ని ప్రారంభించామని అన్నారు. నాక్ గుర్తింపులో యూనివర్సిటీకి మంచి గ్రేడ్ సాధించేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. నాక్ లో పబ్లికేష్ పోర్టల్ కు ప్రత్యేక పాయింట్లు ఉంటాయన్నారు. ఉన్నత విద్యా వ్యవస్థలో అధ్యాపకులకు, పరిశోధకులకు ప్రచురణలు కీలక పాత్రను పోషిస్తాయన్నారు. నాక్ బృంద విశ్వవిద్యాలయాన్ని సందర్శించే నాటికి నన్నయ విజ్ఞాన భారతికి ఐ.ఎస్.ఎస్.ఎస్ నెంబర్ ను తీసుకువచ్చి నాణ్యమైన ప్రచురణలను అందిస్తామన్నారు. తక్కువ ఖర్చుతో విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రచురణలు చేసుకునేందుకు నన్నయ విజ్ఞాన భారతి చక్కని ప్లాట్ ఫారం అని అన్నారు. అధ్యాపకులు, పరిశోధకులు, మేధావులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్త అందరూ నన్నయ విజ్ఞాన భారతి ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎడిటోర్ ఇన్ ఛీఫ్ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు, ఎడిటోరియల్ బోర్డ్ మెంబర్స్ గా ఆచార్య పి.సురేష్ వర్మ, ఆచార్య వై.శ్రీనివాసరావు, డా.ఎ.మట్టారెడ్డి, డా.కె.రమణేశ్వరి, డా.వి.పెర్సిస్, డా.ఎం.కమలకుమారి, డా.కె.వి.స్వామి, డా.పి.విజయనిర్మల, డా.బి.జగన్మోహ నరెడ్డి, డా.పి.వెంకటేశ్వరరావు లు వ్యవహరిస్తారని తెలిపారు. నన్నయ విజ్ఞాన భారతిలో తమ అమూల్యమైన రచనలను ప్రచురించేందుకు ద్వారా సంప్రదించాలన్నారు. పబ్లికేషన్ పోర్టల్ ను ఏర్పాటు చేయడానికి సహకరించిన కె.వి.ఆర్.ఎస్.ఎస్.గ్రూప్ వారికి యూనివర్సిటీ సాంకేతిక నిపుణులు ఎం.శ్రీనివాసరావు, బి.బి.అహ్మద్ అలీ ను వీసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# క్రీడాభివృద్ధికి సంపూర్ణ సహకారం

రాజానగరం: యూనివర్సిటీ క్యాంపస్‌తోపాటు అనుబంధ కళాశాలల్లోను క్రీడల అభివృద్ధికి సహకారాన్ని అందిస్తూ, క్రీడాకారులను ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటామని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం. జగన్నాథరావు అన్నారు. యోగ (మెన్ అండ్ ఉమెన్), క్రికెట్ (ఉమెన్) పోటీలకు ఇంటర్ కాలేజియేట్, యూనివర్సిటీ టీమ్ సెలెక్షన్స్ యూనివర్సిటీలో గురువారం నిర్వహించారు. క్రీడల్లోనూ యూనివర్సిటీకి మంచి గుర్తింపు ఉందని, దానిని కాపాడడంతోపాటు విశ్వవ్యాప్తం చేసేవిధంగా సత్తాను చాటాలని క్రీడాకారులకు సూచించారు. అందుకు అవసరమైన సదుపాయాలను సమకూర్చడంలోను, తగిన ప్రోత్సాహాన్ని అందించడంలోను యూనివర్సిటీ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. యూనివర్సిటీ తరఫున ఆడే క్రీడల్లో మొదటి నాలుగు స్థానాలలో నిలిచిన వారికి నగదు బహుమతులు అందజేస్తామని వీసీ ప్రకటించారు. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు మార్కులు, హాజరులో కొంత మినహాయింపు లభిస్తుందన్నారు. క్రీడలలో పాల్గొన్న సమయంలో పరీక్షలు రాయలేకపోయిన విద్యార్థులకు ప్రత్యేకంగా మరోసారి పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. క్రీడాకారులకు హెల్త్ ఇన్సూరెన్స్ చేయించాలని పీఈటీలకు సూచించారు. క్రీడాభివృద్ధితోపాటు క్రీడాకారుల సంక్షేమం కూడా ముఖ్యమనే విషయాన్ని గుర్తెరిగి, అవసరమైన శ్రద్ధ తీసుకోవాలన్నారు. యోగ (మెన్ అండ్ ఉమెన్)లో ఆరుగురు పురుషులు, ఆరుగురు మహిళలను ఎంపిక చేశారు. ఈ నెల 25 నుంచి 28 వరకు భువనేశ్వర్‌లోని కేఐఐటీ యూనివర్సిటీలో జరిగే పోటీల్లో వీరు పాల్గొంటారు. 16 మందితో కూడిన క్రికెట్ (ఉమెన్) జట్టు మద్రాస్‌లోని సత్యభామ యూనివర్సిటీలో జరిగే పోటీల్లో పాల్గొంటుందని స్పోర్ట్సు బోర్డు డైరెక్టర్ డాక్టర్ బి.రామగోపాల్ తెలిపారు. ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎస్.టేకి, డాక్టర్ కె.సుబ్బారావు, పీఈటీలు, పీడీలు పాల్గొన్నారు.

సాక్షి
తూర్పుగోదావరి
Fri, 10 December 2021
https://epaper.sakshi.com/c/64863920

## క్రీడాభివృద్ధికి సంపూర్ణ సహకారం

'నన్నయ' వీసీ జగన్నాథరావు.. యోగా, క్రికెట్ జట్ల ఎంపికలు



దివాన్‌చెరువు, డిసెంబరు 9: క్రీడాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాదరావు అన్నారు. యోగా పురుషుల, మహిళల, మహిళల క్రికెట్‌కు అంతర్ కళాశాలల, విశ్వవిద్యాలయం జట్టు ఎంపికలను గురువారం నిర్వహించారు. దీనికి వీసీ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. వర్శిటీ తరఫున ఆయా క్రీడల్లో ప్రతిభ కనబరచి మొదటి నాలుగు స్థానాలు కైవసం చేసుకున్న వారికి యూనివర్సిటీ తరఫున నగదు బహుమతిని అందిస్తామన్నారు. క్రీడాభివృద్ధికి కళాశాలలు పూర్తి సహకారాన్ని అందించాలని కోరారు. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు మార్కులు, హాజరులో మినహాయింపు ఇస్తామని, వివిధ సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. అనంతరం ఎంపికలు నిర్వహించి యోగాకు పురుషులు, మహిళల నుంచి ఆరుగురేసి వంతున జట్టును ఎంపిక చేశారు. ఈ జట్టు ఈ నెల 25నుంచి 28 వరకూ భువనేశ్వర్‌లోని కేఐఐటీ యూనివర్సిటీలో జరిగే టోర్నమెంట్‌లో జట్టు పాల్గొంటుందన్నారు. అలాగే మహిళ క్రికెట్‌కు 16 మందితో జట్టును ఎంపిక చేశారు. చెన్నైలోని సత్యబామ యూనివర్సిటీలో జరిగే పోటీల్లో వీరు పాల్గొంటారు. కార్యక్రమంలో సబాధ్యక్షురాలు డి.కల్యాణి, క్రీడా బోర్డు కార్యదర్శి బి.రామగోపాల్, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్.టేకి, కె.సుబ్బారావు, క్రీడా నిర్వాహకులు కె.బాలసత్యనారాయణ, వీఎస్ దేవానంద్, పీడీలు మూర్తి, సుబ్రహ్మణ్యం, శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.

# క్రీడాభివృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహకాలు : విసి

ప్రజాశక్తి - రాజానగరం

క్రీడాభివృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తామని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో మెన్ అండ్ విమెన్ ఇంటర్ కాలేజియట్ టీమ్ సెలక్షన్స్ గురువారం నిర్వహించారు. విసి ముఖ్య అతిథిగా హాజరై విశ్వవిద్యాలయ జట్టు ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. దీనిపై ఆయన మాట్లాడుతూ నన్నయ్య తరుపున ఆయా క్రీడాల్లో ప్రతిభను కనపరచి మొదటి నాలుగు స్థానాలు కైవసం చేసుకున్న వారికి విశ్వవిద్యాలయం తరుపున నగదు బహుమతిని అందిస్తామన్నారు. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు మార్కులు, హాజరులో మినహాయింపు ఇస్తామన్నారు. క్రీడలకు హాజరైన



వీసీని సన్మానిస్తున్న అధికారులు

సందర్భంలో పరీక్షలు రాయలేని విద్యార్థులకు ఉచితంగా రీఎగ్జామ్స్ నిర్వహిస్తామని, ఆరోగ్య భద్రతపై హెల్త్ ఇన్సురెన్స్ చేయించాలని చెప్పారు. క్రీడాకారులకు అందించాల్సిన వసతులను సకాలంలో అందించాలని ఫిజికల్ డైరెక్టర్లకు సూచించారు. ఈ నెల 25 నుండి భువనేశ్వర్‌లో జరిగే జరిగే టోర్నమెంట్‌లో నన్నయ జట్టు పాల్గొంటుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.కళ్యాణి, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ బి.రామగోపాల్, ప్రిన్సిపల్స్ ఆచార్య ఎస్.టేకి, డాక్టర్ కె.సుబ్బారావు, క్రీడానిర్వాహకులు డాక్టర్ కె.బాల సత్యనారాయణ, విఎస్.దేవానంద్, పీడీలు మూర్తి, సుబ్రహ్మణ్యం, శ్యామ్ సుందర్, ఆయా కళాశాలల పీడీలు, క్రీడాకారులు, ఎంపీఈడీ విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలను ప్రోత్సహించేందుకు సంపూర్ణ సహకారం : వీసీ



అక్షరం ప్రతినిధి-రాజమహేంద్రవరం

క్రీడాభివృద్ధికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని, క్రీడాకారులకు విశ్వవిద్యాలయం ప్రోత్సాహాన్ని అందిస్తుందని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. అదికవి నన్నయ యూనివర్సిటీలో యోగా మెన్ అండ్ ఉమెన్, క్రికెట్ ఉమెన్‌కు ఇంటర్ కాలేజియట్ అండ్ యూనివర్సిటీ టీమ్ సెలక్షన్స్‌ను నిర్వహించారు. విశ్వవిద్యాలయ జట్టు ఎంపిక ప్రక్రియను వీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తరుపున ఆయా క్రీడాల్లో ప్రతిభను కనపరచి మొదటి నాలుగు స్థానాలు కైవసం చేసుకున్న వారికి విశ్వవిద్యాలయం తరుపున నగదు బహుమతిని అందిస్తామన్నారు. క్రీడాభివృద్ధికి కళాశాలలు పూర్తి సహకారాన్ని అందించాలని క్రీడాకారులపై ప్రత్యేక దృష్టిని సారించాలని వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ఆయా క్రీడాకారులలో పాల్గొనిన విద్యార్థులకు మార్కులు, హాజరులో మినహాయింపు ఇస్తామన్నారు. క్రీడలకు హాజరైన సందర్భంలో పరీక్షలు వ్రాయలేని విద్యార్థులకు ఉచితంగా రీఎగ్జామ్స్ నిర్వహిస్తామన్నారు. క్రీడాకారులకు అన్ని వసతులు కల్పిస్తామని వారి ఆరోగ్య భద్రతపై హెల్త్ ఇన్సురెన్స్ లు చేయించాలని చెప్పారు. క్రీడాకారులకు అందించాల్సిన వసతులను సకాలంలో అందించాలని ఫిజికల్ డైరెక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సభ్యాధ్యక్షులు డా.డి.కళ్యాణి, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా.బి.రామగోపాల్, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్.టేకి, డా.కె.సుబ్బారావు, క్రీడా నిర్వాహకులు డా.కె.బాలసత్యనారాయణ, వి.ఎస్.దేవానంద్, పీడీలు మూర్తి, సుబ్రహ్మణ్యం, శ్యామ్ సుందర్, ఆయా కళాశాలల పీడీలు, క్రీడాకారులు, ఎంపిఈడీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

## క్రీడాభివృద్ధికి సహకారం : వీసీ

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం): క్రీడాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని, క్రీడాకారులను విశ్వవిద్యాలయం ప్రోత్సహిస్తోందని నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో యోగ, క్రికెట్‌కు సంబంధించి అంతర్ కళాశాలలు, యూనివర్సిటీ బృందాలను గురువారం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆచార్య జగన్నాథరావు మాట్లాడుతూ వర్సిటీ తరపున క్రీడల్లో పోటీల్లో పాల్గొని మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన వారికి నగదు బహుమతి అందిస్తామన్నారు. ఈ సందర్భంగా వీసీని విశ్వవిద్యాలయ క్రీడా విభాగం సన్మానించింది.

Date : 10/12/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 06

epaper.eenadu.net

## పరిశోధనాత్మక విద్యతో ప్రగతి

**నన్నయ విశ్వవిద్యాలయం (రాజానగరం):** విద్యార్థులను పరిశోధనల దిశగా ప్రోత్సహించడం ద్వారా మెరుగైన మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చని ఆదికవి నన్నయ వర్సిటీ ఉపకులపతి ఎం.జగన్నాథరావు సూచించారు. వర్సిటీలో జేస్టోర్, జేగేట్ సేవలను అన్ని విభాగాల విద్యార్థులకు అందుబాటులోకి శుక్రవారం తీసుకొచ్చారు. రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాంగణాల నుంచి అన్ని విభాగాల సమన్వయకర్తలు, సీఆర్‌లు హాజరయ్యారు. ఈ-జర్నల్, ఈ-బుక్స్, ఆడియో విజువల్స్ రూపాల్లో విద్య, విజ్ఞాన సంపద అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాళ్లు ఆచార్య ఎస్.టేకి, కె.రమణేశ్వరి, పెర్సిస్, డీన్స్ ఎ.మట్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Date : 11/12/2021 EditionName : ANDHRA PRADESH ( EAST GODAVARI ) PageNo : 07

epaper.eenadu.net

## డిగ్రీ గణిత పాఠ్యపుస్తకం ఆవిష్కరణ

**నన్నయ విశ్వవిద్యాలయం (రాజానగరం):** డిగ్రీ మొదటి సెమిస్టర్ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా గణితశాస్త్ర పాఠ్యపుస్తకాన్ని నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య జగన్నాథరావు శుక్రవారం ఆవిష్కరించారు. పుస్తకాన్ని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విభాగ అధ్యాపకులు జి.వెంకట్రావు, రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు కె.నవీన్‌కుమార్, గైట్ అధ్యాపకులు వై.విజయశ్రీ రచించారన్నారు.

Date : 11/12/2021 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07